# కావ్యనాయిక గుర్తింపు

ఏకాంతానికి



## కొమ్మనాపల్లి గణపతిరావు మా విడుదలలు

అవ్యక్తం
దగ్ధగీతం

Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAIAHPALEM.

Marriage is like a case
One sees the birds out side
desperate to get in, and those
in-side desperate tc get out

—Montaigng

K.G.R. BOOK CENTRE
D 10 / 141 KATCHERI STREET.
SULLURPET - 524 121
NELLORE DT A.P.

# ఏకాంతానికి అటూ యిటూ

"మా రీటాకి కడుపైంది. అప్పటికిగాని తెలీ లేదు దానికేదో అక్రమ సంబంధముందని."

ఉదయం పదకొండు గంటలకి ఆఫీసులో అడుగుపెట్టిన రెడ్డి వచ్చిన అయిదు నిముషాలకే ఓ స్టేట్‌మెంటు విసిరాడు సంధించి వదిలిన అస్త్రంలా.

రెడ్డికి తాళం వేసే మిత్రబృందమంతా అతడి చుట్టూ చేరారు అదో అసాధారణమైన వార్తలా.

ఓ పబ్లిక్ సెక్టార్‌లో సేల్స్ సూపర్వైజర్‌గా పనిచేసే రెడ్డి నిజానికి ఆఫీసుకి అందరితోబాటు ఎనిమిది గంటలకల్లా రావాలి. కానీ రాడు. అందుకు కారణం అతడు సెంట్రల్ లేబర్ మినిస్టర్‌కి అల్లుడు కావడం.... మేనేజ్‌మెంటుకి క్రమశిక్షణంటే గిట్టదని కాదుగానీ రెడ్డి విషయంలో మాత్రం ఉపేక్షించడాన్ని అలవాటు చేసుకున్నారంతా.

"కడుపైందని ఖచ్చితంగా ఎప్పుడు తెలిసింది రెడ్డిసాబ్?" భజన బృందంలోని ఓ మిత్రుడు ఉత్సాహంగా అడిగాడు.

"ఈ మధ్య సరిగ్గా షడ్డు తినడంలేదు సూరీ.... ఎందుకు చెప్మా అని ఆలోచించాను. ఆ తర్వాత వెటర్నరీ డాక్టరుకి చూపించాను....అతను చెప్పాడు కడుపు విషయం."

"ఆకలి తగ్గితే వెటర్నరీ డాక్టరుకి చూపించడమేమిటి బాస్?" అమాయకంగా అడిగాడింకో మిత్రుడు.

"మరి కుక్కల్ని చూపించాల్సింది పశువుల డాక్టరుకేగా."

"అంటే రీటా అన్నది మీ కుక్క పేరన్న మాట."

"ఎస్!"

పకాల్న నవ్వారంతా.

"కుక్క గురించికాక కూతురి గురించైతే అంత వుత్సాహంగా ఎలా మాట్లాడతాడు" ఓ మూల ఫైల్స్ చూస్తున్న పర్చేజ్ ఆఫీసరు చంద్రహాస ఓ కౌంటర్ వేశాడు. "అయినా రెడ్డిది అంత కూతురుండే వయసు కాదుగా?"

చంద్రహాస రెడ్డికి బాస్ కావడం మాత్రమేగాక మంచి స్పాంటేనిటీ వున్న వ్యక్తి.... పైగా రెడ్డి దూకుడ్ని నిరోధించే ఏకైక వ్యక్తి అతడు.

ఉత్సాహభరితమైన ఓ సన్నివేశం అలా నీరుకారిపోవటంతో చంద్రహాస దానికి కారణం కావడం భరించలేని రెడ్డి వెంటనే చంద్రహాసని సమీపించాడు. "మీరు అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకుంటున్నారు."

రెప్పలార్పకుండా చూశాడు చంద్రహాస. "ఇది ఆఫీసు కాకుండా ఏ బారో అయివుంటే నా జోక్యం అనవసరమైనదని నేనూ అంగీకరిస్తాను



Sri Sai Auto Xerox
Trunk Road,
VARADAIAHPALEM.

రెడ్డీ.... దురదృష్టవశాత్తూ నువ్వు పని చేసే ఆఫీసిది. పైగా నేను నీ పై అధికారిని.... కాబట్టే తలదూర్చక తప్పనిసరైంది.... నీకు కోపం వస్తే ప్రమాదమని మేనేజ్‌మెంటులో చాలామంది పెద్దవాళ్ళు అనుకుంటూ.... నువ్వేం చేసినా భరించడం ఆనవాయితీ అయినా సైలెంట్‌గా కూర్చోవడం నా వల్ల కాదు.... నో.... మీ మామగారికి చెప్పి నన్ను కాశ్మీర్‌లోని మన ఫ్యాక్టరీకి ట్రాన్స్‌ఫర్ చేయించినా నాకు అభ్యంతరం లేదు."

ఈ మధ్య రెడ్డిని మందలించబోయిన పర్సనల్ మేనేజర్‌ని కాశ్మీర్ ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని రెడ్డి బెదిరించడం గుర్తుకొచ్చి ఆ మాటన్నాడు చంద్రహాస.... చంద్రహాస జోక్ చేయడం లేదు.... నిజంగా కాశ్మీర్ ట్రాన్స్‌ఫర్ చేసినా ఆనందంగా వెళ్ళిపోతాడు. కారణం అతడికి వెనకా ముందూ ఎవరూ లేరు.... సరిగ్గా అయిదేళ్ళ క్రితం ఓ కారు ఏక్సిడెంటులో భార్యా, పిల్లలు పోయాక చంద్రహాస చాలా మారిపోయాడు.

రెడ్డి ఆ తర్వాత మాట్లాడలేదు.... ఏదో చేసి తీరాలన్నంత ఉద్వేగంతో వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

"మిస్టర్ రెడ్డీ!" సుమారు నలభై యేళ్ళ వయసున్న చంద్రహాస పాతికేళ్ళు దాటని రెడ్డి ఎంత ఉక్రోషంతో మండిపోతున్నాడో అర్థం చేసుకునే పిలిచాడు. "వెటర్నరీ డాక్టరు చెప్పాక మీ రీటాని నేం చేశావ్...." జోవియల్‌గా అడిగాడు "అబార్షన్ చేయించావా?"

రెడ్డికి ఒళ్ళు మండిపోయింది. సీరియస్‌గా చురక వేయడమేగాక యిప్పుడు జోలపాడటానికి ప్రయత్నిస్తున్నాడు "లేదు చంద్రహాసగారూ! ఆ సంఘటనతో ఓ గొప్ప నిజం తెలుసుకున్నందుకు చాలా ఆనందించాను."

"ఆ గొప్ప నిజమేమిటో మా చెవిన వేయొచ్చుగా."

అప్పుడు చూశాడు రెడ్డి దూరంగా కూర్చున్న లాస్యని.... ఓ వారం రోజుల క్రితం పదిమందిలో అతడ్ని అవమానించింది లాస్య.... ఆమెపై మంటతోనే యిందాక రీటా టాపిక్ ఎత్తింది.

"పర్వాలేదు రెడ్డీ చెప్పు.... నీ రీటా కడుపుతో నువ్వు తెలుసుకున్న ఆ నగ్న సత్యమేమిటి?" చంద్రహాస రెట్టించాడు.

"ఏ వయసులో ముచ్చట్లు ఆ వయసులో తీరకపోతే ఆడకుక్క

జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు

గాని, ఆడపిల్లగానీ ఒకేలా ప్రవర్తిస్తాయని."

లాస్య గభాల్న తల పైకెత్తి చూసింది.... రెడ్డి మాటల్లోని శ్లేష ఆమెను ఎంత కలవరపరిచిందీ అంటే ఆమె కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. కానీ చూస్తున్న ఫైల్స్‌లోకి దృష్టి మళ్ళించుకుని తన మొహంలోని భావాలు ఎవరికీ కనిపించకుండా జాగ్రత్త పడింది.

హఠాత్తుగా అక్కడ నిశ్శబ్దం ఆవరించింది.

టాపిక్‌ని అనవసరంగా పొడిగించినందుకు చంద్రహాస కూడా నొచ్చుకున్నాడేమో యిబ్బందిగా కదిలాడు. వయసూ, అందం వున్న ఆడపిల్ల పెళ్ళికాకపోతే అబ్బాయిలకి ఆకర్షణ అందించే వ్యక్తి. కానీ పెళ్ళయి భర్తకి విడాకులిచ్చిన అమ్మాయి అయితే సంకుచితంగా ఆలోచించే సంఘం దృష్టిలో ఓ బరితెగించిన ఆడపిల్లగా మిగిలిపోతుంది.

లాస్య స్థితీ అదే.

చిన్న వయసులోనే పర్చేజ్ ఆఫీసరు అయిన లాస్య ఇరవైయేళ్ళ వయసులో ఓ వ్యక్తికి భార్యయింది. ఆ తర్వాత భర్తతో సరిపడక పెళ్ళయిన రెండేళ్ళకే అతడి నుంచి చట్టబద్ధంగా విడిపోయింది. అది ఒక ఆడపిల్లని ఎంతటి దురదృష్టవంతురాలిగా మార్చేదీ లాస్యని చూస్తే అర్థమైపోతుంది.

ఎంబియ్యే చేసిన లాస్య కేవలం అందగత్తె మాత్రమే కాదు... మౌనాన్ని హృదయం నిండా నింపుకున్న ఆకర్షణతో ఏ మగాడినైనా ఆకట్టుకోగల గుంభనంగా కనిపించే మధ్యతరగతి యువతి.... బాధల బరువుని సైతం సహనంతో మోస్తూ నక్షత్రాల నిరీక్షణతో తల క్రిందికి వంచుకునే రాత్రిలోని గాంభీర్యం ఒక్కటే కాదు, పుష్పించడం ముగించుకుని శలవు తీసుకున్న వసంతంలోని హుందా కూడా ఆమె సొంతమే అన్నంత ధీమా కూడా వుంది....నిర్నిద్రమైన నీలాకాశంలా ఏ ఆలోచనల మేలిముసుగునో కప్పుకుని అర్థంకాని అందమైన కవితలా కనిపించే ఆమెని చదవాలనుకున్న వాళ్ళకి రసరమ్యంగా అనిపిస్తుంది.... చదవటానికేముందీ అనుకుంటే ఒంటరి నిస్సహాయ స్థితిలో వున్న ఆడపిల్లలా దర్శనమిస్తుంది.

ఆమె పుట్టి పెరిగింది ఎక్కడైనా కానీ కట్టుకున్నదీ, విడిపోయిందీ ఏ మగాడి నుంచైనా కానీ యిప్పుడు ఆమె వుంటున్నది ఓ వర్కింగ్



వుమెన్స్ హాస్టల్లో.

మధ్యాహ్నం లంచవర్‌లో ఫ్యాక్టరీ కేంటీన్‌లో భోంచేసి వచ్చిన లాస్య ఏవో ఫైల్స్ అందుకోబోతూ చూసింది.

ఆమెకు సమీపంలో నిలబడి వున్నాడు సాగర్.... ఆమెకన్నా ఏడాది వయసులో పెద్దవాడే అయినా ఉద్యోగరీత్యా ఆమెకు జూనియర్.

"బాధపడుతున్నారా" అడిగాడు ఆమెకు అభిముఖంగా కూర్చుంటూ.

మామూలుగా అయితే ఆ ప్రశ్నకి జవాబు చెప్పేదామె. కానీ ఆఫీసులో అందరికన్నా ఆమెకు మానసికంగా దగ్గరైన వ్యక్తి సాగర్.

రెండేళ్ళ పరిచయంలో అనవసరమైన విషయాల్లో తలదూర్చకుండా తన పనిలో తను నిమగ్నమయ్యే మనిషిగా సాగర్‌ని అభిమానించే లాస్య ఎప్పుడైనా తన వ్యక్తిగతమైన విషయాల గురించి ఆ మాత్రం చర్చించేది అతడితోనే.

"బాధ దేనికి?" అంది బాధని దిగమింగుకుంటూ.

నిర్వేదంగా నవ్వేశాడు సాగర్. "మిమ్మల్ని చూసి నేను చాలా నేర్చుకోవాలి."

జవాబు రాబట్టటానికి గాని, ఓదార్చటానికి గానీ సాగర్ అందమైన వాక్యాల్ని ప్రయోగించడం ఆమెకి కొత్త కాదు "నిజమా?"

"అవును లాస్యగారూ! మనసులోని భావాలు ముఖంపై కనిపించకుండా దాచేయగలగాలీ అంటే చాలా సాధన కావాలి.... ఖచ్చితంగా ఆ టెక్నిక్కు మీ నుంచే ఏ మనిషైనా నేర్చుకోవాలి."

సాగర్ అడుగుతున్నది దేని విషయమో అర్థమైన లాస్య "స్టాఫ్ అంతా వచ్చేట్టున్నారు" అంది లంచవర్ పూర్తవుతూందన్న విషయం గుర్తుచేస్తూ.

"మీరు టాపిక్ డైవర్ట్ చేస్తున్నారు" ఉన్న చనువుతో మొండిగా రెట్టించాడు సాగర్.

"డైవర్ట్ చేయక...." లాస్య తల వంచుకుంది దుఃఖోద్విగ్నంగా. "ఏం చర్చించమంటారు సాగర్.... రెడ్డి యిందాక కుక్కని అడ్డంపెట్టుకుని నన్ను సాధించాలని ప్రయత్నించినందుకు ఎంత బాధపడ్డానో చెప్పమంటారా.... లేదూ యిదంతా నా తలరాతని దుఃఖాన్ని వెళ్ళగక్క

మంటారా?"

"సారీ" అన్నాడు సాగర్.

"దేనికి?"

"నా తెలివితక్కువతనానికి."

అర్థంకానట్టు చూసింది లాస్య.

"అవును లాస్యా! మీరు బాధపడుతున్నారని వూహించి కూడా బాధపడుతున్నారా అంటూ ప్రశ్నించడం నిజంగా నా తెలివితక్కువతనమేగా. అసలు అలాంటి చచ్చు ప్రశ్న వేయకుండా నేను సైలెంట్‌గా వుంటే సరిపోయేదిగా.... కావాలని టాపిక్ కదిపి మరీ వేధించినట్టున్నాను."

"ఇక నా వంతు మొదలెట్టాలేమో" నవ్వకుండా వుండలేకపోయింది లాస్య "అవును సాగర్! ఏదో మాటవరసకి నన్ను ఓదార్చాలని వచ్చి యిప్పుడు బాధపడుతూన్న మిమ్మల్ని నేను వూరడించాలనుకుంటాను."

"అమ్మో ...నవ్వేసారుగా! ఇక నేను బాధపడే ప్రసక్తిలేదు."

"రక్షించారు."

పంటి బిగువున నవ్వాపుకుంటూ చూస్తున్న లాస్య నుంచి దృష్టి మరల్చుకుంటూ అన్నాడు ఉద్విగ్నంగా "రక్షించే శక్తి నాకు లేదు లాస్యా! ఉంటే రెడ్డికి యిందాకే గట్టిగా జవాబు చెప్పేవాణ్ని."

"అయినా...." మనసులో ఏ ఆలోచనలు ఆమెను అణువంత కలవరపెట్టాయో నెమ్మదిగా అడిగింది "ఎందుకు మీరంత రియాక్ట్ అవుతారు?" నా విషయంలో అనాలనుకుంటూనే ఆ పదాన్ని పెదవిదాటనివ్వకుండా జాగ్రత్త పడింది "ఇదంతా మామూలే అని ఎందుకు సరిపెట్టుకోరు?"

"సరిపెట్టుకునే వాణ్నే" సాగర్‌కున్న సెన్సాఫ్ హ్యూమర్‌తో ఆమెను ప్రసన్నం చేసుకోవాలనుకున్నాడు "క్రీస్తు పూర్వం రెండో శతాబ్దంలో రోమన్ పోయెట్ లూసియన్ ఓ విషయం అన్నారు."

విస్మయంగా చూసింది లాస్య....ఇలా అందమైన రిఫరెన్స్‌తో సాగర్ చాలాసార్లు వాతావరణాన్ని తేలికపరిచాడు "ఏమన్నాడట?" అడిగింది ఫైల్స్‌లోకి చూస్తూ.

"థ్యాంక్స్!"



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAJAHPALEM.

"దేనికి?"

"సోది వినే స్థితిలో లేనని మీరు నన్ను కసురుకోనందుకు"

ఫకాల్న నవ్వేసి వెంటనే సీరియస్‌గా మారి "అదేదో తొందరగా చెప్పండి" అంది.

"మానసిక అనారోగ్యం శరీరాన్ని ప్రభావితం చేస్తుందని తొలిసారి చెప్పింది ఆ రోమన్ కవే అంటుంది వైద్యశాస్త్రం. సో....అలాంటప్పుడు మనం ప్రతి చిన్న సంఘటనకీ మనసు పాడుచేసుకుని అందమైన శరీరానికి అనారోగ్యం కలిగించుకోవడం ఏం బాగుంటుంది చెప్పండి.... పైగా బేకన్ అనే మరో పెద్దమనిషి కూడా 'మనిషి అంటే మనసే' అని కూడా చెప్పాడు."

"అంచేత నేను మనసు పాడుచేసుకుని శరీరానికి అనారోగ్యం తెచ్చుకోకూడదంటారు."

"అవును...." సాగర్ తన వాగ్ధాటిని కొనసాగిస్తూ చెప్పుకుపోయాడు "అలా మీరు అదేపనిగా బాధపడుతూపోతే ఆనక నార్కొలెప్సి నుంచి అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఎప్నియా సోమ్నాంబులిజమ్ లాంటి నిద్రలేమికి సంబంధించిన యిబ్బందులకి గురై...."

"మహానుభావా!" చేతులు జోడించింది లాస్య "మీ అమోఘమైన ఐక్యూకి నా జోహార్లు. కానీ నేను ఆ రేంజ్‌లో బాధపడిపోవడం లేదు కాబట్టి ముందు మీరు మనసు పాడుచేసుకోకండి."

"చాలా థ్యాంక్స్ లాస్యగారూ!" అన్నాడు సాగర్ ఉత్సాహంగా- "ఎందుకంటే పాడవటం మాట అటుంచి ముందు నాకో మనసుందని మీరు ఏక్సెప్ట్ చేసినందుకు. మీ మూడ్ మారింది కాబట్టి ఇక వస్తాను."

సాగర్ వెళ్ళిపోతుంటే రెప్పలార్చకుండా చూసింది.

నిజమే, ఇప్పుడు లాస్య మూడ్ మారింది. ఒకవేళ సాగర్ పరామర్శించి వుండకపోతే సాయంకాలందాకా తనలో తాను మథనపడుతూనే వుండేదేమో.

ఇప్పుడామె అందంగా మాట్లాడ్డం ఓ కళని ఆలోచించడంలేదు. ఒకవేళ అవసరమైనప్పుడు ఆ మాత్రం ఆత్మీయతని ప్రకటించే సాగర్ లాంటి వ్యక్తే ఆఫీసులో లేకపోతే యిక్కడి వాతావరణం ఆమెకు ఎంత

దుర్భరంగా వుండేదో ఆలోచిస్తూంది.

సుమారు రెండు వేలమంది పనిచేసే ఫ్యాక్టరీలో లాస్య పనిచేసే పర్చేజ్ డిపార్టుమెంట్‌లో పదిహేనుమందిదాకా స్టేఫ్ వుంటే అందరిలోనూ ఆమె యిష్టపడేది ముందు సాగర్‌ని. ఆ తర్వాత ఆఫీసు ఇన్‌ఛార్జి అయిన చంద్రహాసని మాత్రమే! సాగర్‌ది ఇంచుమించు ఒకే వయసు కావడంతో అతడి కలుపుగోలుతనం మనసుకి ఆహ్లాదాన్ని కలిగిస్తే, మధ్యవయస్కుడైన చంద్రహాస పలకరింపు పెద్ద దిక్కులా వుంటుంది.

పొజీషన్ రీత్యా చంద్రహాస ఆమె పై అధికారి అయినా అలాంటి భేషజాన్ని ప్రదర్శించడు. జీవితంలో తనవాళ్ళందర్నీ కోల్పోవడంతో ఏర్పడ్డ యాంత్రికత నుంచి బయటపడటానికి ఒక్కోసారి ప్రయత్నిస్తూ వుంటాడు జోవియల్‌గా మాట్లాడుతూ.

నిజానికి లాస్య జీవితమూ చంద్రహాస లాంటిదే. అతడికి ఎవరూ లేరు....లాస్యకి అందరూ వున్నారుకాని ఎవరూ ఆమెకి ఏమీ కారు.... ఒకవేళ ప్రేమించిన వ్యక్తి కోసం కన్న తల్లిదండ్రుల్ని ఆమె ఎదిరించి గడపదాటి బయటికి వచ్చివుండకపోతే వాళ్ళయినా దక్కేవారు. కాని యిప్పుడు కట్టుకున్నవాడికి ఆమె దూరం కావడంతో మొత్తం అందరినీ ఆమె కోల్పోయింది. ఎక్కడో వైజాగ్‌లో వున్న ఆమె తల్లిదండ్రులకి యిప్పుడు లాస్యతో పనిలేదు.

లాస్య దూరంగా టేబుల్ ముందు కూర్చుని కాల్క్యులేటర్‌తో కుస్తీ పడుతున్న సాగర్‌ని గమనించింది.

లంచ్‌వర్ అయిపోయినా యింకా స్టేఫ్ అంతా ఆఫీసులో అడుగు పెట్టకముందే తన పనిలో నిమగ్నమైపోయాడు సాగర్. పరిసరాల్ని మరిచి పోయినంత అతడి ఏకాగ్రతనే చూస్తుందో లేక అతడినే చూస్తుందో ఆమెకే తెలీదు

కాని ఆఫీసులో ఎవరో వచ్చిన అలికిడి కావడంతో గభాలున దృష్టి మరల్చుకుంది.

అలా తప్పు చేసినట్లు ప్రవర్తించడం గిల్టీనెస్‌గా అనిపించింది కూడా....ఇది తొలిసారి కాదు....సాగర్ విషయంలో ఈ మధ్య తరచూ ఆమె యిలానే ప్రవర్తిస్తూంది. అది లాస్యకి మాత్రమే తెలిసిన రహస్యం.



* * * *

"సో....ఈ రోజు ఆఫీసులో అంతా ప్రశాంతంగానే ఉందంటావ్" అడిగింది లీనాగుప్త.

రాత్రి తొమ్మిది గంటలకి హాస్టల్‌కి తిరిగి వచ్చిన లీనా లాస్యకి రూమ్మేట్. కలెక్టరేట్‌లో పి ఏగా పనిచేసే లీనా జన్మతః ఉత్తర భారత దేశానికి చెందినదైనా బాల్యం నుంచీ పెరిగింది తెలుగు రాష్ట్రంలోనే కావడంతో మంచి తెలుగు మాట్లాడగలుగుతుంది. ఆమె తల్లిదండ్రులు ఎవరో, ఎక్కడ వున్నారో, పాతికేళ్ళ వయసొచ్చినా పెళ్ళిమాట తల పెట్టకుండా అందమూ, తెలివీ వున్న లీనా ఒంటరిగా ఎందుకు బ్రతుకుతుందో ఎవరికీ తెలీదు. చివరికి లాస్యకి కూడా. లాస్య అడిగితే చెప్పేదేమోకాని ఆరు నెలల హాస్టల్ పరిచేయంలో లాస్య అలాంటి చర్చ తీసుకురాలేదు. అది ఆసక్తిలేక పోవడం కావచ్చు....లేదూ అలాంటి పరామర్శలు అవసరమనిపించేటంత స్నేహాన్ని లాస్య అభిలషించకపోవడం కావచ్చు లాస్య ఏ రోజూ అవసరానికి మించి మాట్లాడదు. కానీ లీనాకి లాస్య గురించి అంతా తెలుసు. లాస్య చెప్పకుండానే ఆమె తెలుసుకుంది. అలా తెలుసుకోవడంలో ఆమెకు ప్రత్యేకించి ఇంట్రస్టు అంటూ లేకపోయినా లీనాకి లాస్యంటే అమితమైన యిష్టం. ఒక్క లాస్యంటేనే కాదు అలాంటి స్థితిలో వున్న ఏ అమ్మాయినైనా యిష్టపడుతుంది.

"మాట్లాడు లాస్యా!" నైటీ వేసుకోగానే బెడ్ మీద పడుకుని ఏదో నవల చదువుతున్న లాస్యకి జారిగిలబడిపోయింది లీనా "నిజంగా ఈ రోజు ఆఫీసులో ఏ గొడవా జరగలేదూ?"

లీనా రోజూకంటే ఎక్కువ తాగివచ్చినట్లు బోధపడిపోయింది లాస్యకి. అసలు ఆడపిల్లలు తాగడమంటేనే అసహ్యించుకునే లాస్య ఇక నిభాయించుకోలేకపోయింది "ఆఫీసు అన్నాక ఏవో చిన్న చిన్న గొడవలు జరుగుతుంటాయి లీనా."

"నేను అడుగుతున్నది మీ కొలీగ్ రెడ్డి గురించి."

ఉలికిపాటుగా చూసింది లాస్య.

అంటే....

లీనా మగ స్నేహితుల లిస్ట్‌లో రెడ్డి కూడా అడుగుపెట్టాడా....

"రెడ్డి నీకు తెలుసా?"

మగతగా నవ్వింది లీనా. "బాగా డబ్బులున్న రోగ్ కదూ! ఓ మాజీ స్నేహితుడి ద్వారా రెస్టారెంట్లో పరిచయమయ్యాడు ఆ మధ్య. తెగ వెంటపడ్డాడు. పూర్ బోయ్‌ని చూసి జాలేసి ఈ రోజు ఓ గంట అపాయింటుమెంటిచ్చి జూబిలీహిల్స్‌లో అతడితోపాటు స్పెండ్ చేసి వచ్చాను."

జుగుప్సగా బెడ్ దిగింది లాస్య.

"ఏమిటీ? రెడ్డితో స్పెండ్ చేశాననగానే అలర్జీగా వుందా?"

లీనాగుప్తా శీలమన్నా, నైతిక విలువలన్నా పట్టించుకోని ఆడపిల్లని తెలుసు. ఫారిన్ కల్చర్ని జీర్ణించుకున్న లీనా తరచూ తిరిగే సర్కిల్సులో 'డేటింగ్' అనే పదం చాలా మామూలు విషయమని పెళ్ళికి ముందు పరాయి మగాళ్ళతో సంబంధం పెట్టుకోవడం అన్న అంశాన్ని ఆమె ఎంత కేజువల్‌గా తీసుకునేదీ లాస్యకి తెలుసు. కానీ ఈ రోజు రెడ్డితో ఆమె స్పెండ్ చేసి వచ్చిందనగానే శరీరంపై జెర్రులు పాకుతున్నట్టుగా వుంది.

"ఆశ్చర్యంగా వుంది లాస్యా!"

"దేనికి?"

"ఈ రోజే నా గురించి తెలిసినట్టు రియాక్టవుతున్నావు కాబట్టి."

"ఇంతకుముందు నువ్వు ఎవరితో ఎలా తిరిగినా నాకేమీ అనిపించలేదు లీనా. కానీ... "

"నీకు పరిచయమున్నా లేదూ నువ్వు ద్వేషించే రెడ్డితో...." అర్థోక్తిగా అంది లీనా- "సంబంధం పెట్టుకున్నాననేసరికి అసహ్యంగా వుందా?" నవ్వేసింది లీనా. "అంటే నువ్వు నా కేరెక్టరు గురించి కాక, నేను తిరిగే వ్యక్తుల డిటైల్స్ తెలిసినప్పుడు, అదీ ఆ వ్యక్తులు నీకు ఆత్మీయులు కానప్పుడు యిలా జుగుప్సగా ఫీలవుతావన్నమాట. రెడిక్యులస్‌గా వుంది కదూ?"

"ఛఛ! నేననేది అదికాదు" దొరికిపోయినట్టుగా తొట్రుపడింది లాస్య. "అసలు నువ్వు ఎలా తిరిగితే నాకేం?"

"అలా అనుకున్నదానివే అయితే ఎప్పటిలానే నేను చెప్పింది విని సైలెంటుగా వుండిపోయేదానివి కదూ."

అవును....

Sri Sai Auto Xerox & Book Lin
Trunk Road,
VARADAIAH PALEM



ఈ రోజు ఎందుకింత రియాక్టయింది తను?

అసలు తను చెడుగా అనుకుంటున్నది బరితెగించి బ్రతికే లీనా అలవాటు గురించా, లేక కేవలం రెడ్డిలాంటి వాడితో సంబంధం పెట్టుకుంది అనేనా? రెండోదే తననింత కలవరపరిచిన విషయమైతే తన ఆలోచనల్లో ఏదో లోపం వున్నట్టేగా?

"టేకిట్ ఈజీ లాస్యా!" బడలికగా బెడ్ మీద వాలిపోయింది లీనా. "నేనేదో అన్నానని మనసు పాడుచేసుకోకు. నిజానికి నేను రెడ్డితో ఓ గంట స్పెండ్ చేశాను అన్నది వాడితో శారీరకంగా సంబంధం పెట్టుకుని కాదు....జస్ట్! లిక్కర్ తీసుకుంటూ హస్కు వేశానంతే. అఫ్‌కోర్స్! అడ్వాన్స్ కాబోయాడు కాని సీరియస్‌గా వార్న్ చేశాను. బహుశా ఒప్పుకునేదాన్నేమో! కానీ మాటల్లో వాడు పని చేసేది నీ ఆఫీసులోనే అని గ్రహించాను. నేను నీ స్నేహితురాల్నని చెప్పకుండా ఓ పరిచితురాలిగా నీ గురించి అడిగాను. అంతే....తాగిన మైకంలో నీ గురించి ఏదో వాగాడు. అతడి కోసం నువ్వెంత తపించిపోతున్నదీ చెప్పాడు. అదొక్కటే కాదు- ఈ రోజు ఆఫీసులో నీకేదో వార్నింగ్ యిచ్చినట్టూ మాట్లాడాడు దానితో ఒళ్ళుమండి చెడామడా నాలుగు వాయించి యిలా వచ్చేశాను. యూ నో లాస్యా...." బెడ్ మీదనుంచి దిగిన లీనా బయట చీకటిలోకి చూస్తున్న లాస్యని సమీపించింది "నా కేరెక్టర్ గురించి ఎవరయినా లూజ్‌గా మాట్లాడినా బాధపడను. ఎందుకంటే నేనేమిటీ అన్నది నాకు తెలుసు కాబట్టి. నేను అనుకున్నట్టు బ్రతకడమే నాకిష్టం కాబట్టి. కానీ నువ్వేమిటో తెల్సిన నేను నీ గురించి ఎవరయినా కామెంట్ చేస్తే ఎలా టాలరేట్ చేయను-నమ్మలేకపోతున్నావు కదూ?"

"ఛఛ!" భుజంపై చేయి పడగానే వెనక్కి మరలబోతూ ఆగిపోయింది లాస్య. కళ్ళనుంచి వుక్రోషంగా రాలిపడుతున్న నీటిబొట్లు లీనాకి కనిపించడం ఆమెకిష్టంలేదు "అదికాదు లీనా! ఇప్పుడు నేను బాధపడుతున్నది నేనున్న స్థితి గురించి."

"ఐ హేటిట్" ఆవేశంగా అంది లీనా- "ఆడపిల్ల యిలా కంటతడి పెట్టుకోవడమంటే నాకు రోత లాస్యా. అసలేమిటి నీ స్థితి? ఎందుకు ఏదో అగాధంలో కూరుకుపోయినట్టు బాధపడతావు. కట్టుకున్నవాడ్ని విడిచిపెట్టా

వనా? లేక అలా విడిచిపెట్టినందుకు నలుగురి ముందూ ఛీపయ్యావనా?
ఇవ్వే బుల్‌షిట్ లాస్యా! నేను నాలాంటి వ్యభిచారాన్ని బోధిస్తున్నానని
నువ్వు నన్ను అసహ్యించుకున్నా నాకు అభ్యంతరం లేదు. కానీ దాంపత్య
మంటే దానిసలా భర్త నీడలో పడుండి, ఆ మానవుడు ఏం చేసినా భరిస్తూ
ఏ జొన్నన్నం పెట్టినా అదే ప్రసాదమనుకుంటూ బ్రతకడం కాదు. దేవుడూ
అతడి ఆజ్ఞలు, శాస్త్రాలు, పురాణాలు నీతికథలు, ఆదర్శాలు అని ఆత్మవం
చన చేసుకుంటూ మనసు లేని స్వేచ్ఛతో, స్వేచ్ఛలేని మనసుతో హీనంగా
కాలాన్ని వెళ్ళబుచ్చడం కాదు....వెస్టెడ్ ఇంట్రెస్ట్స్‌తో యీ సంఘంలో
మేధావులు చేసిన ప్రోపగండాని పట్టించుకున్నంత కాలమూ వివాహమం
నైతిక విలువగానూ, వివాహంతో అవసరంలేకుండా బ్రతకడమూ అనైతిక
మైనదిగానూ ప్రతి ఆడపిల్లకీ అనిపిస్తుంది. ఆ జాతిలోని ఓ ఆడదానిగా
నేను బ్రతక్కపోవడమే నేను చేసుకున్న అదృష్టం లాస్యా....

నాకు తెలుసు, నలుగురూ నన్నెంత చులకనగా ఆలోచించేది. కా
నా ముందుకు రాగానే ప్రతివాడూ చాటుగా విమర్శించడాన్ని, తను విడిగా
వెక్కిరించడాన్నీ వదిలిపెడతాడు. నంగి మాటలతో, నీచమైన చొంగలో
నిజంగా వాళ్ళ హృదయంలో నేను తప్పమరో ఆడది లేనట్టు వొం
వొంగి నన్ను ట్రాక్‌లోకి లాగాలని ప్రయత్నిస్తాడు ఇలాంటి హిపోక్రిట్
లాస్యా నీ గురించి కామెంట్ చేసేది. వీళ్ళే పెళ్ళాల విషయం వచ్చేసరి
పురాణాల పతివ్రతల గురించి స్పీచ్ చేసి పెద్దమనుషులుగా చలామణీ కా
లనుకునేది. నువ్వు వాళ్ళ గురించి రియాక్టవుతావా? అలా రియాక్టయి, బా
పడీ నీ నూరేళ్ళ జీవితాన్ని బాధతో, దుఃఖంతో, దీనంగా, హీనంగా, ని
శగా మార్చుకుంటావా?

వద్దు లాస్యా!

ఈ కలరాగాళ్ళని కంపేటియస్ బాస్టర్డ్స్‌ని పట్టించుకోకు. వం
సులో వున్న వదిన చీర మార్చుకుంటుంటే చాటుగా చూసి ఆమె స్తన
సైజు గురించి లొట్టలు వేసే క్రాకోడెస్‌గాళ్ళనీ, పెళ్ళాంతో కలిసి అమ్మ
వారి గుడిలోకి భక్తి నటిస్తూ పెళ్ళి అమ్మవారి అనాటమీ గురించి అసంకల్పి
తంగా ఆలోచించి, ఆనక ఇంటికొచ్చి చాటుగా లెంపలేసుకునే లోఫర్స్
ఏ పరాయి ఆడదాని కోసమో ఆశపడి ఆమె లొంగకపోతే హఠాత్తు



సుభాషితాల గురించి మాట్లాడే రాబందుల్ని ఛీ కొట్టి నిబ్బరంగా బ్రతుకు. నాలా కాకపోయినా ఫర్వాలేదు....నీకు తోచినట్టు, నీ మనసుకి నచ్చినట్టు నిన్ను చూసి విమర్శించే వ్యక్తులు అసూయతో నిద్రలేకుండా ఇన్‌సోమ్నియా పేషెంట్స్‌గా మారేట్టు ఆనందంగా బ్రతుకు.

Always keep one thing in mind. You are not in this world in want of sympathy and communion. You got your life with you and it's depths, Hights its glooms and glories its struggles and delights all that is a great language that can speail so you and say hellow."

చెప్పడం ఆపింది లీనా. కాదు....ఓ తుఫానంత మనో బీభత్సాన్ని సృష్టించి యిప్పుడు చల్లబడింది. అది చల్లబడటమో, చల్లబరచడమో లాస్యకి తెలీదు. కానీ భయం గొలిపే చీకటి ఆకాశం తనముందు మొక్క లిల్లి నక్షత్రాలు మెరజల్లుతున్నట్టుగా వుంది. తెరచాప లేని పడవలా సాగి పోతున్న జీవితం హఠాత్తుగా ఒడ్డును చేరి కనురెప్పపాటులో బ్రతుకు జూదం నుంచి బయటపడినట్టుగా వుంది.

ఆర్తిగా చూసింది లాస్య.

లీనా మాటలు ఆమెకెంతటి ధైర్యాన్నిచ్చాయీ అంటే గుండె ఆవలి వైపు నొక్కిపట్టిన అంతర్నిహిత సంగీతం అలలు అలలుగా సాగి వచ్చి బ్రతుకు గమ్యాన్ని నిర్దేశించినంత ఆనందంగా వుంది.

లీనా ఎవరయితేనేం?

ఆమె అలవాట్లు ఏవైతేనేం?

మాటల కీచురాళ్ళ చప్పుడుతో గడుస్తున్న చీకటి చలిరాత్రి మబ్బు గుల్ని గుమ్మరించి చుట్టూ వున్న తెరల్ని దింపి రేపటి వెలుగు రేఖల్ని సూచిస్తుంటే ఆత్మీయంగా లీనాని పెనవేసుకుంది.

"వద్దు" దూరం నెట్టింది లీనా. "ఇలా మీద వాలి ఆడడంటే- ఆధారం వుంటే తప్ప అల్లుకోలేని తీగన్న నిర్వచనాన్ని నాకు గుర్తుచేయొద్దు." లీనా ఆకతాయిగానో, ఎగతాళిగానో అనలేదు. సైకిలాజికల్‌గా మరింత నిబ్బరాన్ని ఇంజెక్ట్ చేస్తూ "దమ్మున్న ఆడపిల్లలా నిలబడు....ఎవరికోసమో బ్రతుకుతున్నట్టుకాక నీ కోసం నువ్వు అన్న సూత్రానికి వుదాహరణగా

"వుండు....ఓ.కె....బై" అంటూ వెళ్ళి బెడ్ మీద వాలిపోయింది.

హఠాత్తుగా నిశ్శబ్దం ఆవరించిన ఆ క్షణాలలో లాస్యకి లీనాపై గౌరవం పెరిగిందో, లేక ఆమె ఆలోచనల్లో అనుకోని మార్పే వచ్చిందో వున్నట్టుండి సాగర్‌ని గుర్తుచేసుకుంది.

* * * * *

"అంటే అంత నికృష్టుడా" అన్నాడు చంద్రహాస ఎదురుగా కూర్చున్న సాగర్‌ని చూస్తూ.

సాగర్ మాట్లాడలేదు. లాస్య గురించే ఆలోచిస్తున్నాడు. చంద్రహాసతో అప్పుడప్పుడూ ఆయన బలవంతం మీద ఇలా అతడికి మందులో కంపెనీ యివ్వడం అలవాటైనా చంద్రహాస ప్రత్యేకించి లాస్య భర్త గురించి అడిగింది ఈ రోజే.

"అయినా ప్రేమించి పెళ్ళాడిన మగాడు అంత దుర్మార్గంగా ఎలా ప్రవర్తించగలడో నాకు అర్థం కావడంలేదు సాగర్" అప్పటికే మూడు పెగ్గులు తాగిన చంద్రహాసకి మరింత వివరంగా లాస్య గతం గురించి తెలుసుకోవాలనిపించింది- "పైగా అతడి కోసం కన్నవాళ్ళని విడిచిపెట్టింది కదూ?"

"అవును సర్! విడిచిపెట్టింది. వైజాగ్ వదిలి యిక్కడ అతడితో కాపరం పెట్టి ఉద్యోగమూ సంపాదించుకుంది. అయితే ఏదో బిజినెస్ చేస్[...]నంటూ ఆమె సంపాదన్ని అనుభవిస్తూ ఆరు నెలలు గడిపిన లాస్య భ[...] ఆ తర్వాత తాగుడికి అలవాటు పడ్డాడట....అక్కడితో ఆగినా ఆమె స[...] పెట్టుకునేదేమో....అమ్మాయిలతో విచ్చలవిడిగా తిరిగేవాడట....మొండ[...] నమ్మలేదు. కానీ ఆమె ఆఫీసుకి వచ్చాక సరాసరి ఆడపిల్లల్ని ఇంటికే తీసు[...]కొచ్చేవాడట. ఓ రోజు బెడ్‌రూంలో రెడ్‌హేండెడ్‌గా దొరికాడు. పైగా [...] ఇష్టం అంటూ సమర్థించుకోవడమేగాక ఉద్యోగం చేసే ఆడవాళ్ళ కేరెక్ట[...] గురించి ఛీప్‌గా మాట్లాడి, ఆ ప్రాస్టిట్యూట్ ముందే లాస్య మీద చెయి[...] చేసుకున్నాడట. ఆ తర్వాత ఆ యిద్దరూ విడిపోవడందాకా వెళ్ళింది[...]

సాగర్ మొత్తం అంతా చెప్పాడు ఏదీ దాచకుండా.

"మొత్తానికి మంచి పని చేసింది."

"ఎస్సర్! ఒకవేళ అలాగే కంటిన్యూ చేసి వుంటే ఆమె [...]



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAIAHPALEM.

[...]దయ్యుండేది....అంత సాత్వికురాలామె."

"మంచి పని చేసిందన్నది అతడ్ని విడిచిపెట్టడం అని కాదు సాగర్. అది మంచి పని అనటానికి పెద్ద మేధస్సు అవసరం లేదు" మృదువుగా నవ్వాడు చంద్రహాస. "అంతకన్నా మంచి పని ఆమె తన కథని నీకు చెప్పడం."

విస్మయంగా చూశాడు సాగర్.

"అవును సాగర్! అలాంటి విషాదాన్ని ఏ ఆడపిల్లైనా పంచుకోగలిగేది తనకు ఆత్మీయులైన వ్యక్తుల దగ్గర మాత్రమే. నిన్ను ఒక మంచి స్నేహితుడని ఆమె జడ్జి చేయగలగడం ఆమె అదృష్టం. నేను మందులో అతిశయోక్తిగా మాట్లాడ్డం లేదు సాగర్! అలాంటి గతం వున్న ఆడపిల్ల కథ తెలిసిన చాలామంది మగాళ్ళు రెడ్డిలాగే ప్రవర్తిస్తారు తప్ప ఇలా ఆలోచించరు. ఆలోచించాలీ అంటే స్పందించగల మనసు కావాలి. విచక్షణ కావాలి."

సాగర్ బిడియంగా నేలచూపులు చూస్తూ వుండిపోయాడు.

తన గురించి అనుభవంలోనూ, వయసులోనూ, పొజిషనులోనూ పెద్దవాడైన ఓ వ్యక్తి యిలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం ఆనందంగా వుంది.

"కానీ!" సంశయంగా అన్నాడు సాగర్-"రెడ్డిలాంటి వ్యక్తుల నుంచి ఆమెను కాపాడగలిగేది మీలాంటివాళ్ళే సర్."

చంద్రహాస నవ్వాడు నిర్లిప్తంగా- "ఈ ప్రపంచంలో ఎవరూ మరొకర్ని కాపాడలేరు సాగర్. ఎవర్ని వారే రక్షించుకోవాలి. ఆసరా, అండా లేకపోయినా బ్రతకొచ్చు కానీ ఆసరా లేని జీవితం నాది అనుకుంటూ బ్రతకడము చాలా కష్టం. నేను మొదటి కోవకి చెందినవాడ్ని కాబట్టే నాకంటూ ప్రపంచంలో ఏమీ లేకపోయినా, బ్రతకటానికింకా ప్రాణం వుంది కాబట్టి అంతకుమించి చచ్చేదాకా బ్రతకాలన్న ఆసక్తి వుంది కాబట్టి, గతంలో కాక వర్తమానంలో బ్రతకడాన్ని అలవాటు చేసుకున్నాను. కానీ లాస్య వేరు. ఆమెకు నిబ్బరం వుంది. కాదనను....కాని అంతకుమించి తను ఆడపిల్లనన్న భావంతో బేలగా బెంగపడే అలవాటూ వుంది. నిబ్బరంతో బేలతనాన్ని ఓడించాలి. ఓడించి ప్రశాంతంగా బ్రతకాలీ అంటే మానసిక

జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు

సాధన కావాలి. అలాంటి సాధన సాధ్యమయ్యేది నీలాంటి మంచి స్నేహి
తుడి మూలంగానే."

ఎప్పుడూ రెండో పెగ్గు తాగే అలవాటులేని సాగర్ ఇప్పుడు చంద్ర
హాస రెండో పెగ్గు తీసుకోమని బలవంతం చేసినా వారించలేదు ఎప్పటిలా.
కొద్దిపాటి మైకం యిచ్చిన స్ఫూర్తినిమించి చంద్రహాస మాటలు అతన్ని
ప్రభావితం చేశాయి. అది కూడా కాదు....ఆర్థికమైన ఇబ్బందుల మధ్య
చిక్కుకుని బ్రతికే మగాడు మందులో ఎంత నిబ్బరంగా ఆలోచించేదీ
సాగర్ స్థితిలో వుంటే తప్ప అర్థం కానిది.

"ఓ కె సర్!" రెండో పెగ్గు కాస్త స్పీడుగా లాగించేసరికి చాలా
ఉత్సాహంగా వుంది. "చెప్పండి....లాస్య విషయంలో నన్నేం చేయమం
టారు?"

ఆ క్షణంలో చంద్రహాస మనసులో ఎలాంటి ఆలోచనలు మెదుల
తున్నదీ అతనికి తెలీదు. "నువ్వు చాలా తెలివైనవాడివి సాగర్."

సాగర్ ఇందాకటిలా వినయంతో తలవంచుకోలేదు. సగర్వంగా త
పైకెత్తి చంద్రహాస కళ్ళలోకి చూశాడు.

"ప్రపంచంకన్నా పుస్తకాలు ఎక్కువ చదివి జ్ఞానాన్ని ఎక్కు
సంపాదించుకున్నవాడివి."

"నాకున్న పెద్ద రిక్రియేషన్ చదవడం సర్....అందుకే ఖాళీ దొ
నప్పుడల్లా లైబ్రరీకెళ్ళి కూర్చుంటూ వుంటాను. చాలామందికి తెలీని వి
యాల్ని తెలుసుకోవాలని తపించిపోతుంటాను."

"కానీ సంపాదించిన విజ్ఞానాన్ని ప్రపంచానికి పంచిపెట్టకపో
ఎవరూ చదవకుండా వదిలిపెట్టిన లైబ్రరీ పుస్తకాల్లా తెలివికీ బూజు ప
ప్రమాదం వుంది."

"ఒప్పుకుంటాను సర్."

"ఒప్పుకుంటే నేను చెప్పినట్టు చెయ్... ప్రతిరోజూ లాస్య మా
సికమైన వ్యాయామానికి అవసరమైన ప్రోత్సాహాన్నివ్వు."

"ఎలా?"

"తెలివైనవాడిలాంటి నువ్వు తెలివితక్కువ ప్రశ్నలు వేయకూడదు."
ఉన్నట్టుండి చంద్రహాస ఇలాంటి స్టేట్‌మెంట్‌తో తనను యిబ్బ



పెట్టడం నచ్చని సాగర్ నిషాలో మగతగా చూస్తూ అన్నాడు- "నేను
తెలివితక్కువగా ఈ ప్రశ్న అడగలేదు సర్! ఆఫీసులో నేను లాస్యతో
అంత చనువుగా వుంటే రెడ్డిలాంటి వాళ్ళు ఆమెను గురించి మరింత
చీప్‌గా అనుకుంటారేమో అని భయం."

"నీకా, లాస్యకా?"

కంగారుపడ్డాడు సాగర్. వెంటనే జవాబు చెప్పడం అతనికి సాధ్యం
కాలేదు.

"అసలు నీకు లాస్యంటే యిష్టముందా?"

మరింత తొట్రుపడ్డాడు సాగర్. "లేకపోతే లాస్య గురించి యింత
సానుభూతిగా ఎలా మాట్లాడగలను?"

"స్నేహమంటే సానుభూతి చూపించడమా?"

ఈ ప్రశ్న కూడా మింగుడు పడలేదు సాగర్‌కి. "లేదు సర్...."
వెంటనే ఎక్కడో చదివిన వాక్యాల్ని గుర్తు చేసుకుంటూ అన్నాడు "తిరిగి
ఏమీ ఆశించకుండా అభిమానాన్ని చూపించడం."

"అలా అభిమానం చూపించడం స్నేహమైతే మరి రెడ్డిలాంటి
వ్యక్తుల గురించి ఎందుకు ఆలోచించాలి?"

అసలు ఖచ్చితంగా ఏ జవాబు ఆశించి చంద్రహాస యిలా మాట్లాడు
తున్నదీ అర్థం కాలేదు సాగర్‌కి. "అవును సర్! అదీ నిజమే."

"ఎవ్రిడే ఈజ్ న్యూ లైఫ్ టు వైజ్ మేన్ అన్న సూత్రాన్ని
నువ్వు అంగీకరిస్తావా సాగర్?"

"తప్పకుండా అంగీకరిస్తాను. అంతేకాదు.... దిసీజ్ ది డే విచ్ ది
లార్డ్ హేత్ మేడ్. వియ్ విల్ ది జాయిస్ అండ్ బి గ్లాడ్‌నిటీ అన్న ఫిలా
సఫీని కూడా ఒప్పుకుంటాను. మహాకవి కాళిదాసు కూడా సంస్కృతంలో
నిన్నంటే జరిగిన కలనీ, రేపు అన్నది యింకా రూపం ఏర్పడనిదని,
వున్నది ఈ రోజే అని....దాన్ని మనం బ్రతికించుకోవాలనీ అన్నాడు."

ఏ టాపిక్ గురించైనా రెచ్చిపోయి మాట్లాడగల సాగర్‌లో ఓ చిన్న
తమ్ముడ్ని చూసుకున్నాడో....లేక నిస్సహాయురాలైన లాస్యలో ఓ కూతు
రునే వూహించుకున్నాడో అరనిమిషం తర్వాత అన్నాడు చంద్రహాస "ఈ

ప్రపంచం ఓ అందమైన ఉద్గ్రంథం సాగర్! చదవకుండా వట్టి చూడటం
తోనే సరిపెడితే వట్టి మకుటం మాత్రమే దర్శనమిస్తుంది. పేజీలు తిప్పి
చదవగలిగినవాడికి బ్రతుకు ఇంద్రధనస్సులోని సప్త వర్ణాలు కనిపించ
'కౌంట్ యువర్ బ్లెస్సింగ్స్ నాట్ ట్రబుల్స్' అన్న థియరీ బోధపడ
తుంది. ఈ సత్యం రేపింకా చాలా జీవితంగల నీకు నాకన్నా ఎక్కువ
అవసరం."

లాస్యకి అందగా వుండమని పరోక్షంగానే కాక యిప్పుడు ప్రత్య
క్షంగా తెలియచెప్పిన చంద్రహాస మాటలు బాగానే పనిచేసినట్టున్నాయి...
ఉద్వేగ్నంగా పైకి లేచాడు రాత్రి పదవుతుండగా.

మరో అరగంటకల్లా ఇంటికొచ్చాడు సాగర్.

పెద్ద చెల్లి రోజా ఎదురైంది ముందుగా. ఇంటర్మీడియట్ చదు
తూంది. "అక్కయ్య వచ్చిందన్నయ్యా!" అంది వుత్సాహంగా.

పెళ్ళయి మెట్టినింటికి వెళ్ళిన సరిత ఎందుకొచ్చిందో అతడి
తెలుసు. తండ్రి పోయాక ఇంటి బాధ్యతలన్నీ నెత్తిన వేసుకున్న సాగ
అక్కయ్య పెళ్ళి జరిపించాడు పెద్ద కొడుగ్గా.

ఇవ్వాల్సిన లాంఛనాలు ముప్పాతిక వంతు అందచేసినా అప
తప్పుడూ అప్పులవాళ్ళని పైకి ఎగదోసినట్టు ఆమె అత్త మామలు సరిత
పుట్టింటికి పంపి మిగతా పాతిక శాతం రావాల్సిందాని గురించి అలా గు
చేస్తుంటారు.

హెచ్చెస్సీ చదువుతున్న తమ్ముడు, ఇంటర్మీడియట్ రెండో సం
త్సరం చదివే రోజా, పిల్లల భవిష్యత్తు గురించి కలలు కంటూ కా
గడిపే తల్లి, నాన్న మిగిల్చిన మూడు గదుల కొంప.... ఇవే యిప్ప
సాగర్‌కున్న ఆస్తులు.

మామూలప్పుడు అవి ఆస్తుల్లా కాక అప్పుల్లా అనిపించినా
వచ్చినప్పుడు మాత్రం ఇల్లు చాలా సుందరంగా కనిపిస్తుందతడికి.

ఉదయం లేవగానే పెద్ద కొడుగ్గా ఏ ఇంటయినా పుట్టడం ఓ శా
అనిపించినా మందులో మాత్రం ఇంటి అధికారమంతా తనదే అన్న
గర్వంగా వుంటుంది.

వసారా దాటి ముందు గదిలో అడుగు పెట్టగానే పెచ్చులూ



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,

గోడలు, దండెం మీద వేలాడుతున్న బట్టలూ, బొమ్మకంటే ఆడియో డిస్ప్లేతో ఎక్కువ చప్పుడు చేస్తున్న బ్లాక్ అండ్ వైట్ టీవీ, దానిముందు కూర్చుని చదువు నటిస్తున్న తమ్ముడూ....అంతా సీరియల్‌గా కనిపించారు.

"ఇదేనట్రా రావడం?" అంది తల్లి నీరసంతో అలవాటుగా.

ఓ మూల కిటికీ దగ్గర నిలబడ్డ అక్కయ్య చుట్టం చూపుకి వచ్చినట్టు కాక అతడి బాధ్యతని గుర్తు చేస్తున్నట్టుగా వుంది.

తల్లి ప్రశ్నకి జవాబు చెప్పలేదు సాగర్. "నువ్వొచ్చి ఎంతసేపు అయ్యిందే?" అన్నాడు సరితని చూస్తూ.

"సాయంకాలం వచ్చాను" అంది సరిత యింకా వెనక్కి తిరగకుండానే.

ఆమె గొంతులోని అలసట, అస్పష్టంగా వినిపించిన చిరాకు అతడ్ని కలవరపరచలేదు. ఈ రోజు ఫ్రీగా మరో పెగ్గు ఎక్కువ తాగిన అతను మనసులోనే చంద్రహాసకి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఒకవేళ మందే తాగి వుండకపోతే సరిత జవాబుకి రెచ్చిపోయి "ఇవ్వాల్సిన స్కూటర్ కోసం మీ మెట్టినింటివాళ్ళు గుర్తుచేయమని పంపారా?" అంటూ ఆవేశంగా మాట్లాడేవాడే.

కానీ ఇప్పుడు ప్రసన్నంగా నవ్వాడు. పుట్టింటికి వచ్చిన ఆడపిల్లని పరామర్శించే తోడబుట్టినవాడిలా సరితని సమీపించి "భోంచేశావా?" అన్నాడు.

సరిత వెంటనే జవాబు చెప్పలేదు. పెళ్ళీడుకొచ్చినా బాధ్యతలు తప్ప అలాంటి ఆలోచనలు పెట్టుకోని తమ్ముడంటే ఆమెకి చాలా యిష్టం.

"చేశాను."

"మరి నిద్రపోకుండా కిటికీ దగ్గర నిలబడ్డావేం?" మధ్యతరగతి కొంపలున్న ఆ వీధిలో చెత్తకుప్పల మీద పొర్లుతున్న కుక్కలు, కిటికీని దాటి బొరవగా లోనికి దూసుకొస్తున్న దోమలు చికాకు కలిగిస్తున్నా ప్రశాంతంగా అన్నాడు "వెళ్ళి పడుకో."

"ఎలా పడుకుంటుందిరా!" తల్లి అంతెత్తున లేచింది హఠాత్తుగా. "అసలు నువ్విచ్చిన మాట నిలబెట్టుకోకుండా అలా వదిలిపెడితే దాని అత్తామామలు వూరుకుంటారా?"

"ఏం చేస్తారు" అనలేదు అనే మూడ్‌లో వున్నా. "అదేమిటే సరితా! నా ప్రావిడెంటు ఫండు లోన్ రాగానే స్కూటర్ కొనిస్తానని బావకి చెప్పానుగా" అన్నాడు గొణుగుతున్నట్టుగా.

"ఇప్పటికిదే మాట ఏడాదిగా చెబుతూనే వున్నావుగా" ఈసా కూడా తల్లే జోక్యం చేసుకుంది. "అసలు అంత చేతకానివాడివి మా చెంది కివ్వాలి....దానికలాంటి సంబంధాన్ని ఎందుకు చూడాలి?"

"అమ్మా!" ఉక్రోషంగా చూశాడు సాగర్. అసలు అంతా తన నేరమన్నట్టు అమ్మ తనని యిలా దూషించడం అతడికి నచ్చడం లేదు అంత గొప్ప సంబంధానికి మనం తూగమే అంటే వెంటపడి వేధించి స అనిపించింది అమ్మే....ఇప్పుడు తనను నేరస్థుడిగా ఆరోపిస్తోంది. "ఏ దిగా నేను ఆ మాట అంటున్న మాట నిజమేనే. కానీ ఈ ఏడాదిలో నే చేయాలనుకున్నది చేసే అవకాశం లేకుండా అడ్డంపడింది నువ్వేగా."

మొదటిసారి ప్రావిడెంటు ఫండు లోన్ తీసుకుని తల్లికి గుం సర్జరీ చేయించాడు. వచ్చిన లోన్ డబ్బు చాలక బయట మరో పదివే వేలు అప్పు చేశాడు కూడా. ఇప్పుడు మరోసారి లోన్ రావాలీ అం వెంటనే సాధ్యం కాదు. మరో ఆరు నెలలైనా ఆగాలి.

"ఇప్పుడు నేనేమన్నానని అలా కంటతడి పెట్టుకుంటున్నావ్" చెరగుతో కన్నొత్తుకుంటున్న తల్లిని బుజ్జగిస్తున్నట్టుగా అన్నాడు సాగ "నేనన్నది నిజమే కదే!"

"అంటే దాని కాపురానికి నేను అడ్డం పడ్డాననేగా నువ్వ తూంట."

"అమ్మా!" తల్లి పక్కనే కూచుని ఆమె చేతులు పట్టుకున్నా కొందరపాటులో తను నోరు జారినట్టు తెలుసు. కానీ దానికి తల్లి అర్థం తీసుకుని బాధపడటం నచ్చలేదు. "నా ఉద్దేశ్యం నిన్ను గాయప టముకాదే....నువ్వే చెప్పు....దాని భర్తకివ్వాల్సిన స్కూటర్ కోసం తల్లి ప్రాణాల్ని పోగొట్టుకుని, సమర్థుడైన తమ్ముడ్ని అనిపించుకో కోసం అసమర్థుడైన కొడుగ్గా నేను మిగిలిపోవాలా?"

ఎందుకో సాగర్ కళ్ళలోనూ నీళ్ళు సుడులు తిరిగాయి. "అ నీకేమన్నా జరిగితే నీ బిడ్డలమైన మేమంతా ఏం కావాలే. పెద్ద



నువ్వే నన్ను అర్థం చేసుకోకపోతే ఎలానే....నేనేమన్నా వేలూ లక్షలూ సంపాదించే ఆఫీసర్నా....మామూలు గుమస్తాలా బ్రతుకుతున్నవాడ్ని.... ముందు మీ అందర్నీ కాపాడుకోవాలి. ఆ తర్వాతనే మిగతాదేదైనా."

అన్నపూర్ణమ్మ మనసూ ద్రవించిందేమో కొడుకుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. నిజమే.... ఒక్కడు సంపాదిస్తూంటే యింతమంది తింటున్న యీ ఇంటిలో వాడ్నిలా ఎంతకాలం తను పోషించాలి? ఇంకా చదువుకుంటూన్న చిన్న కొడుకు చదువుతోబాటు పెళ్ళికెదుగుతున్న రెండో కూతురు వీళ్ళందరి గురించీ ఆలోచించాల్సింది వాడేగా. వయసొచ్చిన నాకు ముఖ్యం నా సుఖం సంతోషమే తప్ప మీతో నాకేమిటీ అని వాడేం పారిపోవటంలేదే.

"తప్పకుండా దాని సమస్య నేను తీరుస్తానమ్మా ...కొంచెం ఆగాలి అన్నాడు. ఇప్పటికి ఇదే మాట సాగర్ చాలాసార్లు అన్నా ఇప్పటి మానసిక స్థితిలో అన్నపూర్ణమ్మకి అది గొప్ప ఓదార్పుగా అనిపించింది.

భోజనం ఎలా చేశాడో అతడికి గుర్తులేదు.

రాత్రి పదకొండు గంటలు కావస్తూంటే బయట అరుగు మీద బొంత పరుచుకుని పడుకున్నాడు సాగర్.

పడుకున్నాడేగాని నిద్ర పట్టటం లేదు.

ఏవో పీడకలల్లాంటి ఆలోచనలు....ఆందోళన....

నిశ్శబ్ద నీరవ వాతావరణం చాలా భయాన్ని కలిగిస్తోంది.

బాధ్యతల నుంచి దూరంగా పారిపోయే మనస్తత్వంగలవాడే అయితే అతడికీ అంతర్మథనం వుండేది కాదు. బయటికి తెలివిగా, హుషారుగా మాట్లాడగలడు. అవసరమైతే ఉచితంగా సలహాల్ని యివ్వగలడు. కానీ తనదాకా వస్తే తట్టుకోలేని మనస్తత్వం అతనిది.

ఒకరకంగా ఆ కుటుంబం చేసుకున్న అదృష్టమూ అదేనేమో!

ఆర్థికమైన యిబ్బందుల మూలంగా తన సంపాదన ఏ పాటిదో తెలిసిన సాగర్ ఏ రోజూ విచ్చలవిడిగా ఖర్చు చేయడు. స్నేహితులతో కలిసి సర్దాగా తాగి తందనాలాడే అలవాటు అతడికి లేదు తన ఖర్చుతో తాగేది ఎప్పుడో ఏడాదికోసారి ఫ్యాక్టరీ బోనస్ అందుకున్నప్పుడు మాత్రమే! అయితే అలా తాగాలనే ముచ్చట అతడు తరచూ తీర్చుకునేది చంద్రహాస

మూలంగా. అదీ ఆయన ప్రోద్బలం మీదనే.

ఒక మధ్యతరగతి మనస్తత్వంగల సాగర్ని చంద్రహాస ఇష్టపడేది అక్కడే! తండ్రి లేని ఆ కుటుంబంలో ఒకే ఒక్క సంపాదనపరుడైన సాగర్ తలచుకుంటే స్వేచ్ఛగా చెలరేగిపోగలడు. కానీ అతడు సెంటిమెంటల్‌గా ఆలోచిస్తాడు. అతడి వయసున్న యువకులకందరికీ భిన్నంగా ప్రవర్తిస్తుంటాడు.

నిద్రలేమితో పక్కకి ఒత్తిగిల్లాడు. కళ్ళు మూసుకున్నాడుగానీ నిద్రరాలేదు.

"మానసికమైన అనారోగ్యం నిద్రపట్టకుండా చేసి శారీరకమైన రుగ్మతలకి కారణమవుతుంది."

పొద్దుట ఆఫీసులో అతడన్న మాటలు అతడికి గుర్తుకురావడంతో పాటు హఠాత్తుగా లాస్య కూడా అతడి ఆలోచనల్లో మెదిలింది.

ఆమెకి ఏది కూడదని చెప్పాలో యిప్పుడు అతడు అదే సమస్యలో గడుపుతున్నాడు.

ఇప్పుడు లాస్య ఏం చేస్తూంటుంది?

ప్రశాంతంగా నిద్రపోతూ వుంటుందా?

లేక....

తనలాగే అశాంతితో నలిగిపోతూ గతాన్నో లేక అర్థంకాని భవిష్యత్తునో తలుచుకుని కుమిలిపోతూ వుంటుందా?

అంతటి అందం, సంస్కారంగల లాస్యని ఆమె భర్త ఎలా మోసం చేయగలిగాడు? పైగా ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడే!

అసలు ఏ మగాడైనా తన జీవితం పంచుకున్న ఆడదానినుంచి కోరుకునేదేమిటి?

దాంపత్య జీవితాలు ఎందుకిలా శిథిలమైపోతుంటాయి?

తనకోసం తన వాళ్ళందర్నీ వదులుకుని వచ్చిన ఆడదని తెలిసీ లాస్యని అంత గాయపరిచాడూ అంటే కారణం- తను ఏం చేసినా చెల్లుతుందని నమ్మే మగాడి అహంకారమా లేక దూరం వున్న అందం చేరువైన తర్వాత అంతా అనుభవించగానే యింకేం వుందనిపించే నిర్లక్ష్యమా?



ఎందుకో ఇలా ఆలోచించడం సాగర్‌కి నచ్చలేదు.

పసుపు పూసిన మేనిలాంటి ఛాయతో కలల కళ్ళాపి జల్లిన మనోద్వారానికి ముందు బాసల ముగ్గులెన్నో పెట్టగల అందమైన రూపురేఖలతో వెన్నెల వెల్లువై మగాడి బ్రతుకుని పాలవెల్లిగా మార్చగల స్నిగ్ధ గంభీరంగా వుంటుందే! ఎందుకు ఆమె బ్రతుకు యిలా ఒలికిపోయిన ఒంటరి నక్షత్రపు ఉనికిగా మారింది?

మనసు ద్రవిస్తుంటే నిస్త్రాణగా బయట చీకటిలోకి చూశాడు.

అంతా లాస్యలాగా కనిపిస్తూంది.

"చెరపబడ్డ జవ్వని విడివడిన వృష శిరోజ భారంలాగ ఈ
నిశీథం మలిన మలినమైన చెదిరిన తన అందాన్ని చీకట్లతో
కప్పుకుంటూంది. ఒంటరిగా నాలో వూహలలో అవ్యక్తంలాగ
ఒదుగుతూంది. అనంతమైన శూన్యాన్ని అలుముకుంటూంది.
ఏకో పాట మాత్రం ఏడుపేదుపుగా సన్నగా, తియ్యగా గాలిలో
ఊగుతోంది. నీరవమైన ఏకాదశి నిశీథాన్ని రెండుగా చీలుస్తోంది."

తిలక్ కవితని గుర్తుచేసే నీరవత....దానికి ఆవలివేపున అస్పష్టంగా కనిపిస్తున్న లాస్య హిమస్నాత మాలతీ లతలా....

దూరంగా కుక్కల అరుపులు.

ఉలికిపాటుగా పైకి లేచాడు సాగర్.

ఏమిటి?

లాస్య గురించి తను ఇంతగా ఆలోచిస్తున్నాడేం?

ఇది కేవలం సానుభూతి మాత్రమేనా?

లేక తను అంతకన్నా ఎక్కువగా హద్దులు దాటి ఆమె తలపుల తలుపుల్ని తోసుకుంటూ ముందుకెళుతున్నాడా?

ఎందుకు?

తన కళ్ళెందుకు వర్షిస్తున్నాయి?

అప్పటికిగానీ గుర్తురాలేదు-

భర్తకి దూరమైన లాస్య జీవితం గురించి ఆలోచిస్తూ, యిప్పుడు అక్క సరిత బ్రతుకూ అలా అయితే ఏం చేయాలి అనుకుంటూ ఉద్విగ్నతని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో లాస్య తలపుల లేహ్యాన్ని మనసు

గాయాలకి అద్దుకుంటున్నాడు అంతేగా....

అవును. నిజమే!

ఒకవేళ సరితని బావ విడిచిపెడితే?

ఇంత ఖర్చుచేసి పెళ్ళి చేశాడే....

పదిమంది మధ్య చిన్న వయసైనా తోడబుట్టినదాని బాధ్యత తండ్రిలా నిర్వర్తించాడని అందరూ అభినందిస్తుంటే మురిసిపోయాడే!

ఇప్పుడు అనుకోనిదేమన్నా జరిగితే ఏం చేయాలి?

కోర్టుకు వెళ్ళాలా?

లేదా లాస్యని చూపించి అలా బ్రతకమని చెప్పాలా?

కానీ సరిత లాస్యంతగా చదువుకోలేదే!

ఎలా?

శరీరంలో కణాలు విడిపోతున్నట్టు, మనసు అణువులుగా చీలిపో[తు]న్నట్టు, కాలం కాలు దువ్వి నువ్వెంత నీ బ్రతుకెంతని పరిహసిస్తున్న[ట్టు] కలవరం కలిగిస్తుంటే- నిజమే....పసిపిల్లాడిలా అతడి కళ్ళనుంచి నీ[ళ్ళు] రాలిపోతున్నాయి.

మోకాళ్ళపై తల పెట్టుకుని కుమిలిపోతున్నాడో లేక రేపటిని తల[చు]కుని ఉద్వేగంతో వెక్కిపడుతున్నాడో అతడికే తెలీదు.

భుజంపై చేయి పడగానే ఉలికిపడి తల పైకెత్తి చూశాడు.

సరిత నిలబడి వుంది సమీపంలో.

మసక వెలుతురులో ఏం కనిపించిందో ఉద్విగ్నంగా అత[డి] ప్రక్కన కూర్చుని "ఏడుస్తున్నావా?" అంది ఆర్తిగా.

ఆ కొద్దిపాటి ఆప్యాయతకే తట్టుకోలేని సాగర్ పసికూన [ త... ] రెక్కల్లోకి ఒదిగినట్టు అక్క ఒడిలో వాలిపోయేవాడే....నిభాయించు[కు]న్నాడు.

తనే ఇంటికి పెద్దదిక్కని గుర్తుకొచ్చిందో లేక తను ఏడిస్తే అక్[క] తట్టుకోలేదనిపించిందో "ఛఛ....కంట్లో నలక పడింది" అన్నాడు వంచుకుంటూ.

సరిత నిశ్శబ్దంగా చూస్తుండిపోయింది పదిలిప్తలపాటు.

"ఎందుకురా బాధపడతావు?"



"అది కాదక్కా" ఇంతదాకా వచ్చాక ఇక దాయలేకపోయాడు.

"బావకి నువ్వంటే చాలా ప్రేమ కదే! పైగా నేను మన యిబ్బందుల గురించి చెప్పాక కూడా యిలా మొండికేస్తే నేనేం చేయను...."

కీళ్ళు విరిగిన నమ్మకాలతో పాతికేళ్ళ వయసు దాటకుండానే.... తండ్రిలా ఒక ఇంటికి ఆసరా కాగలిగిన తమ్ముడి గొంతులోని మార్దవానికి ఆమె కదిలింది. లాలనగా అతడి తల నిమురుతూ అంది "బావకి నేనంటే యిష్టమేరా! కానీ నన్ను యిబ్బంది పెడుతున్నది మా అత్త మామలు...."

"వాళ్ళకి ఆడపిల్లలున్నారుగా?"

నవ్వేసింది నిర్వేదంగా.

ఆడపిల్లలున్న ప్రతి తల్లిదండ్రులూ అంతటి సహృదయంతో ఆలోచిస్తే ఈ ప్రపంచంలో ఏ కోడలూ కన్నవాళ్ళకి బరువై వాళ్ళని బ్రతికినంతకాలమూ చంపుకుతినే దౌర్భాగ్య స్థితికి దిగజారేది కాదు.

చాలా తెలివైన వాడనుకుంటున్న తమ్ముడి బాధ అర్థం చేసుకున్న సరిత నెమ్మదిగా అంది "ఇప్పుడు నన్ను పంపింది మా అత్త మామలు కాదు. మీ బావే...."

ఉక్రోషంగా అన్నాడు "మరి బావకి నువ్వంటే యిష్టమన్నావుగా?"

"నేనంటేనే కాదురా! ఇన్ని బాధ్యతలు తీసుకునే నువ్వన్నా కూడా చాలా యిష్టమే."

"మరి స్కూటర్ కోసం ఎందుకు పంపాడు?"

"పంపింది స్కూటర్‌కి డబ్బు తెమ్మని కాదు"

అర్థంకానట్టు చూశాడు.

"స్కూటర్ కొనటానికి నీకు డబ్బివ్వమని."

ముందు విస్మయంగా చూశాడు వెనువెంటనే ఉద్విగ్నుడైపోయాడు.

"అంటే....బావ డబ్బు పంపాడా?"

"అవున్రా! తల్లిదండ్రుల్ని ఎదిరించలేని మనిషాయన. అందుకే నీ మీద వాళ్ళు తీసుకొచ్చే ఒత్తిడికి తట్టుకోలేక రహస్యంగా తను నీకిమ్మని డబ్బు పంపించారు. ఆ డబ్బుని తెచ్చి మా అత్త మామలకిమ్మన్నారు."

అప్పుడు రాలిపడ్డాయి సాగర్ కళ్ళనుంచి రెండు నీటిబొట్లు.

నమ్మశక్యంగా లేదు. అంతా కలలా వుంది.

పరాయి ఆడపిల్ల భార్య కాగానే బానిసగా భావిస్తూ తను పాడే శృతిలేని పాటకైనా అనుకూలంగా నాట్యమాడాలని భావించే పురుష వ్యవస్థలో చావని మంచికి నిదర్శనంలా యింకా నేనున్నానంటూ నిరూపించే మహోత్కృష్టమైన వ్యక్తిలా బావ యింతపని చేశాడా?

కళ్ళలోని ఆనందబాష్పాలు స్వరలయలు రంగరించుకుని కాలానికి జవాబులా సెలయేటి పాట వెలదులై గలగలల గాంధర్వాలను గు రిస్తుంటే అక్క చేతుల్ని పట్టుకున్నాడు.

"థాంక్సక్కా! డబ్బు తీసుకుంటాను. కానీ ఫ్రీగా కాదు... అప్పుగా."

"నువ్వు చెప్పాల్సింది నాకు కాదురా! మీ బావకి" లోనికి వెళ బోతూ ఆగింది-

"ఒక్క మాట.... ఈ రహస్యం మన యింట్లో ఎవరికీ తెలీకూడదు అది మీ బావ షరతు."

సాలోచనగా వుండిపోయాడు లోనికెళ్ళిన సరితని చూస్తూ.

లాంఛనాల కోసం కట్టుకున్నదాన్ని కిరోసిన్ పోసి తగలబెట్టడ సాంప్రదాయమైన ప్రస్తుత కాలంలో బావ ఓ ఎక్సెప్షన్‌లా ఎంత సహృ యతని పాటించాడు!

కోరివచ్చిన భార్యని హింసించి దూరమైన లాస్య భర్తకన్నా భార కష్టాన్ని తనదిగా భావించిన బావ ఎంత ఉన్నతుడు.

ఆ తర్వాత నిద్ర పట్టలేదు సాగర్‌కి. ఇప్పుడు పట్టలేని ఆన దంతో.

* * * * *

"ఏమిటి చాలా వుత్సాహంగా వున్నారు?"

లంచవర్లో ఆఫీస్ రూంలో ఒంటరిగా వున్న లాస్య అడిగిం సాగర్ని చూస్తూ.

"అబ్బే! అదేంలేదే" తొట్రుపడుతూ జవాబిచ్చాడు సాగర్-"అయినా ఎందుకలా అనుకుంటున్నారు?"

"మీ మొహంలో ఏ ఎక్స్‌ప్రెషన్నయినా సులభంగా గుర్తుపట్ట వచ్చు" లాస్య నవ్వేసింది. "ఈ రోజు ఉదయం-బస్టాప్‌లో నేను నిలబ



D.R. BOOK CENTRE
D 10/141 KATCHERI STREET,
SULLURPET - 524 121
NELLORE DT A.P.

నప్పుడే మీ వుత్సాహాన్ని గమనించాను."

ఈసారి మరింత విస్తుపోయాడతను.

"నా ముందునుంచే మీరు సైకిలు మీద వెళుతుంటే పిలవాలను కున్నాను. మీరు ఆగే మూడ్‌లో వుంటేగా....పక్కన మరెవరో మిమ్మల్ని ఓవర్‌టేక్ చేసుకు వెళుతుంటే నెంబర్ వన్ సినిమాలోని హీరోలా మీరు అతడ్ని అధిగమించటానికి మరీ వేగాన్ని పెంచడాన్ని చూసి పిలవకుండా ఆగిపోయాను."

తన గురించి ఆమె అంతగా పరిశీలించడమన్నది ఆనందమనిపించిందో లేక తన ఆనందం ఆమెకు ఆనందకరమైన విషయంగా తోచటం మరు గర్వానికి కారణమైందో నవ్వుతూ అన్నాడతను- "పట్టలేని ఆనందములో గాని, నిగ్రహించుకోలేని విషాదంలో గాని మధ్యతరగతి మనిషి రోబోట్‌లా ప్రవర్తిస్తాడని ఈ మధ్య ఎక్కడో చదివాను. నిజమే లాస్యగారూ! నేను రెండు ఎక్స్‌ట్రీమిటీస్‌లోనూ పరిసరాల్ని మరిచిపోతుంటాను. అందుకే బస్టాప్‌లో వున్న మిమ్మల్ని గమనించలేదు. రోబోట్‌లా దూసుకుపోయినట్టున్నాను."

"కానీ రోబోట్స్ కూడా ఫీడ్ చేసిన ఇన్ఫర్మేషన్ ప్రకారం ప్రవర్తిస్తాయి తప్ప, సొంతంగా ఆలోచించలేవుగా?" అడిగింది లాస్య.

"మళ్ళీ నేనేదో నా విద్యని ప్రదర్శించుకుంటున్నానని మీరనుకోకపోతే చిన్న సైంటిఫిక్ డేటాని యివ్వబోతున్నాను" క్షణమాగి అన్నాడు- 'కంప్యూటర్స్ గాని, రోబోట్స్ గాని సిలికాన్ చిప్స్‌తో ఫీడ్ చేసిన ప్రోగ్రామింగ్ ప్రకారం పని చేస్తాయి కాని యిప్పుడు ప్రొఫెసర్ రోడ్నీ రగ్లస్ డాక్టర్ మిషామహోవార్డ్ అనే శాస్త్రజ్ఞులు ఓ కొత్తరకం సిలికాన్ చిప్‌ని కనిపెట్టారు ఈ చిప్స్ మెదడులోని కణాల్లాగే పనిచేస్తాయి. వీటి ఆధారంగా బయోలాజికల్ కంప్యూటర్స్‌ని తయారుచేయొచ్చు. అవి పూర్తిగా మనుషుల్లాగే ఆలోచిస్తాయి. బహుశా ఇకముందు మనుషుల్లాగే ప్రవర్తిస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో యిదో పెద్ద ముందడుగు."

విస్ఫారితంగా చూస్తున్న లాస్యతో అన్నాడతను-

"బోర్ కొట్టించానా?"

"లేదు. కన్‌ఫ్యూజ్ చేశారు."

Sri Sai Auto Xerox & Book Links,
Trunk Road,
VARADAIAHPALEM.

"ఏమిటి?"

"మీరు నిజంగానే చాలా వుత్సాహంగా వున్నారని. నిజం సాగ మీరు పట్టలేని ఆనందంగా వుండబట్టే మోడరన్ సైన్స్ మీద యింత మాట్లాడారని నా నమ్మకం" నిట్టూర్పుగా చూసింది. "సో! సైన్సు గురిం చెప్పిన మీరు మీ ఆనందానికి కారణం చెబితే విని సంతోషిస్తాను."

ఇబ్బందిగా చూశాడు- "సమయం వచ్చినప్పుడు చెబుతాను."

"ఏం? నాతో చెప్పటం అనవసరమనుకుంటున్నారా?"

అతడి మనసు చివుక్కుమంది. ఏదన్నా మాట్లాడగల లాస్య తన యింటి విషయం గురించి చెప్పడం సముచితం అవునో కాదో అ చిస్తున్నాడు. అంతే!

అది కాదు లాస్యగారూ...."

"ఓ.కె." అర్థోక్తిగా అంది- అర్థమైంది"

"ఏమిటి?"

"మీరు మహాజ్ఞాని అని."

అది ఉక్రోషం ప్రకటించడమో, లేక అభినందనో అర్థంకాలే "చెబుతాను కాని ఇప్పుడు టైం అంత అనుకూలంగా లేదు" స్టాఫ్ రేమో అన్న సందిగ్ధంగా దిక్కులు చూశాడు.

"పూర్వం కృష్ణా తీరంలో ఓ మహాజ్ఞాని అయిన ఓ గురువు వాడట....ఆయన దగ్గరికి చాలామంది విద్యార్థులు ఎక్కడెక్కడి ను వచ్చి విద్య నేర్చుకునేవారు. కానీ ఆయన దగ్గర శిష్యరికం సంపాదించ చాలా కష్టమట...." ఉన్నట్టుండి ఈ రోజు లాస్య యిలా రెచ్చిపోవ కారణమేమిటో సాగర్‌కి అర్థంకాక విభ్రమంగా అతడు చూస్తుంటే లా చెప్పుకుపోయింది.

"అలాంటి గురువుగారి దగ్గరికి ఓ రోజు ఒక విద్యార్థి వచ్చి త విద్య నేర్పమని అభ్యర్థించాడు....ఆయన దగ్గర సీటు సంపాదించుకోవ కష్టమన్నానుగా!"

"అవును" బుద్ధిమంతుడైన బాలుడిలా తలూపాడు సాగర్.

"అందుకు ప్రిలిమినరీ పరీక్షలా గురువుగారు ఆ విద్యార్థికి ఓ ఇచ్చి యిక్కడికి యిరవై మైళ్ళ దూరంలో వున్న తన శిష్యుడు



దీపుడికి అది అందించి తిరిగి రమ్మన్నాడట. సరే అంటూ పెట్టె అందుకున్నా విద్యార్థి....చాలా శ్రమపడుతూ నడిచి నడిచి అలసిపోయి ఓ పదిహేను మైళ్ళ తర్వాత ఓ చెట్టుకింద చేరాడట విశ్రాంతి కోసం....కాళ్ళు నొప్పి పుడుతుంటే తిక్కగా పెట్టె తీసి చూశాడు....అంత దూరం అర్జంటుగా అందించాల్సిన విశేషం పెట్టెలో ఏముందో తెలుసుకోవాలనుకున్నాడు. అంతరాత్మ మంచిదికాదని హెచ్చరిస్తూనే వుంది. అయినా దాని నోరు నొక్కి తెరిచాడు...."

"లోపల ఏముంది?" సాగర్ కూడా వుత్కంఠగా అడిగాడు.

"సింపుల్! నగల్లాంటివేమీ లేవు....ఓ తాళపత్రం వుంది. దానిపై మనసుని జయించలేనివాడు నా దగ్గర విద్య నేర్చుకోలేడు, జ్ఞాని కాలేడు అని రాసి వుంది."

లాస్యని విస్ఫారితంగా చూస్తూ "ఇప్పుడీ కథ నాకెందుకు చెప్పినట్టు?" అన్నాడు సాగర్.

"మనసుని జయించలేక నేను మీ మనసేమిటో తెలుసుకోటానికి ప్రయత్నించాను కాబట్టి మీరు నాకేదీ చెప్పనవసరం లేదని తెలియచెప్పటానికి."

ఆమె మాటల్లో నిగూఢంగా దాగిన విషయమేమిటో సరిగ్గా అర్థం కాలేదు. "ఛ ఛ! మీరు నన్ను సరిగ్గా అర్థం చేసుకోలేదు లాస్యా! చెప్పేవాడ్నే కాని యిప్పుడు మొత్తం చెప్పేలోగా స్టాఫ్ మెంబర్స్ వస్తే...."

"వస్తే?"

తొట్రుపడ్డాడు. "మధ్యలో ఆపేయాల్సి వస్తుందికదా అని."

"ఎందుకు ఆపడం?"

సాగర్‌కి ముచ్చెమటలు పోశాయి. "అందరూ అపార్థం చేసుకునే అవకాశముందని...." గొణిగాడు నెమ్మదిగా.

"అందరి గురించి భయపడే మీరు నాతో ఎందుకు చనువుగా వుండాలని ప్రయత్నించడం?"

లాస్య యీ మాట ఎందుకన్నాగాని ఉక్కిరిబిక్కిరై పోయాడు.... అసలు నిన్న మధ్యాహ్నం లాస్యే అందరూ వచ్చే టైమైందని కంగారు పడింది....ఇప్పుడు అదే విషయాన్ని గుర్తుచేసుకుంటూ సాగర్ అలా

మాట్లాడాడు.

ఉన్నట్టుండీ లాస్యకేమైంది? ఎందుకిలా మాట్లాడుతోంది?

సమస్యల మధ్య నలిగే నిస్సహాయతలో లాస్యలాంటి ఆడపిల్లకి వచ్చే యిలాంటి మార్పు తాత్కాలికమని ఆమెకీ తెలీదు కాని నిన్న రాత్రి లీనాగుప్త మాటలు ఆమెను చాలా అలజడి పెట్టాయి. అంతకుమించి మొండి నిబ్బరాన్ని అందించాయి. అందుకే జంకుతూ మాట్లాడుతున్న సాగర్ మీద యించుమించు దండయాత్ర జరిపి ఆందోళన పెట్టింది.

గుండె గుహల్లో సాంప్రదాయాల రాపిడితో తనకు తానుగా కొన్ని అక్షరాలను పేర్చుకొని బ్రతుకు నుంచి మృత్యువుదాకా తనలాంటి ఆడపిల్లయినా వల్లెవేయాల్సింది ఆ పలుకుల్నే అన్నట్టు నిన్నటిదాకా మాట్లాడిన లాస్య యిప్పుడు ఒంటరితనం గొంతునో లేక నైతికవిలువ వలువల్నో పీకి పైకి విసిరేట్టు కనిపిస్తుంటే సాగర్ సాలోచనగా అన్నాడు

"ఓ.కె. లాస్యా! నాకు నలుగురి గురించి భయంలేదు. ఈ క్షణందాకా సంకో దించింది మీ సంకోచం మూలంగానే" సాగర్ గొంతు వణికింది కొద్దిగా

"అయినా ఇందాక మీరడిగిన ప్రశ్నకి జవాబు యిక్కడ యీ ఆఫీసులో చెప్పలేను.... విషయం నాకూ, నా కుటుంబానికీ సంబంధించింది కాబట్టి వినే ఓపిక వుంటే ఆఫీసు అయిపోయాక నా కోసం ఓ అరగంట టైమ్ స్పేర్ చేయండి.... ఎక్కడైనా విడిగా కూర్చుందాం. అక్కడ మాట్లాడుకుందాం."

దిగ్భ్రాంతిగా చూసింది లాస్య.

'విడిగా ఎక్కడైనా' అన్న వాక్యం ఆమెను బలంగా కదిలించింది. అలా సాగర్ అనటానికి కారణం తన అసహజమైన ప్రవర్తనే అని ఆమెకీ తెలుస్తూనే వుంది. అయినా జీర్ణించుకోలేకపోయింది వెంటనే.

"చూద్దాం" అంది తల వంచుకుని. సాగర్ ఎదుటి సీటుపై నుంచి లేస్తుంటే "అలాగే కలుసుకుందాం" అంది మళ్ళీ అవకాశం రాదేమో అన్నంత కంగారుతో.

ఆమెకి తెలుస్తూనే వుంది. నుదుటిపై స్వేదం బిందువులుగా పేరుకుని ఆమె శరీరం సన్నగా ప్రకంపిస్తూంది.

అయినా ఇదేదో పెద్ద నేరంలా తానెందుకు ఆలోచించాలి?



ఆలోచిస్తున్నానూ అంటే 'నీ కోసం నువ్వు' అన్న లీనా మాటలు యింకా జీర్ణించుకోలేకనేగా.

నెమ్మదిగా తల పైకెత్తి చూసింది.

సాగర్ లెడ్జరు తిరగేస్తున్నాడు సీరియస్‌గా.

లీనా చెప్పిన అందరి మగాళ్ళ కోవలోకి రాని సాగర్‌తో ఆ మాత్రం చనువుగా బయటికి వెళితేనేం?

ఈ ఆలోచన లాస్యకి చాలా ఆనందాన్నిచ్చింది.

* * * *

సాయంత్రం అయిదున్నర గంటల సమయం....

పార్కు స్టాండ్‌లో సైకిలు వుంచి వస్తున్న సాగర్ని చూస్తూ అంది లాస్య "మీరు అర్జెంటుగా ఓ పని చేస్తే బెటరు"

"చెప్పండి."

ఆమె చెప్పలేదు వెంటనే.... పార్కులో సందడిగా వున్న జంటలని, పసిపిల్లల కేరింతల్ని ఏకాగ్రతగా గమనిస్తూ వుండిపోయింది చాలాసేపటిదాకా.

"మీరేదో చెబుతానని అలా ఆలోచనల్లోకి వెళ్ళడం బాగోలేదు" గుర్తు చేశాడు మొగలిపొదకేసి నడుస్తూ.

"బయట ఏదో మాట్లాడుకుందామని చెప్పి నన్ను అరగంట సేపు నడిపించారు."

"నడిపించేవాడ్ని కాదు" నిజాయితీగా అనేశాడు. "కానీ నా సైకిలు మీద మీరు కూర్చోవడం బాగోదుగా. అందుకని."

"అదే స్కూటరైతే కూర్చోమనేవారా?" టక్కున అడిగింది.

అలా ఎందుకడిగినా తొట్రుపడ్డాడు వెంటనే ఏం జవాబు చెప్పాలో తెలీనట్టు.

"ఎందుకు నీళ్ళు నములుతున్నారు?"

అప్రతిభుడిలా చూశాడు సాగర్.... ఏమైందో ఏమో తెలీదు కాని లాస్యలో చాలా మార్పు కనిపిస్తూంది. ఇంత దూకుడుగా ముందు మాట్లాడేది కాదు.... ఇప్పుడు నిర్మొహమాటంగా మనసులోని మాటని బయటికి చెప్పేయగలుగుతూంది.

"ఏమిటలా చూస్తున్నారు?" అడిగింది లాస్య మళ్ళీ.

"మీలో ఏదో మార్పు కనిపిస్తూంది."

"నిజమా!" విస్ఫారితంగా చూస్తూ అంది లాస్య. నిజమే.... ఆమెకి ఆ విషయం తెలుస్తూనే వుంది "ఖచ్చితంగా ఎలాంటి మార్పు కనిపించిందో చెప్పగలరా?"

తనకి అభిముఖంగా కూర్చున్న లాస్యని పదిసెకండ్లపాటు రెప్ప లార్పకుండా చూశాడు. నిన్న మొన్నటిదాకా కల్లోల తరంగంలా కనిపిస్తూ ఆనవాలు పట్టలేని అందంలా కనిపించే లాస్య యిప్పుడు బ్రతుకు ఘనిపిక్ లోతుల రత్నాల్ని వెలికి తీసినట్లు అనిపిస్తూంది. చిరునవ్వుల్ని చిందిస్తూ కూడా గతపు విషమ సంధ్యల్ని ప్రతి ఫలించే ఆమె రూపం సందిగ్ధాల్ని పీక నులిమేసి బ్రతుకు పుటల్లో కొత్త ఒడంబడిక చేసుకున్న మరో వ్యక్తిగా దర్శనమిస్తూంది.

నాలిక పిడచకట్టుకుపోయే స్థితికి కారణమైన గొంతు పెగలనివ్వని ఏ నీతికో వీడ్కోలు చెప్పి ఆనందం జాలువారే స్నిగ్ధ దరహాసంతో మాట్లా డ్డంలో ఉల్లాసాన్ని యిప్పుడిప్పుడే వెదుక్కుంటున్నట్టుగా వుంది.

"ఏమిటీ తపస్సు చేస్తున్నారు?"

"అబ్బే!" కంగారుపడుతూ అన్నాడు "మీరు ఖచ్చితంగా ఏం మారారో అంచనా వేయటానికి ప్రయత్నిస్తున్నాను."

"అయిపోయిందా? ఇంకా అంచనా వేసే స్థాయిలోనే వున్నారా?"

లాస్యలాంటి తెలివైన అమ్మాయి మౌనంగా వుండక మాటలతో దాడి చేస్తే తట్టుకోవడం ఎంత కష్టమో తెలిసినట్టయింది...మారింది సరే... కాని ఏం మారిందీ అంటే ఎలా చెప్పడం.

"అది సరే లాస్యా! మీరు పార్కులోకి రాగానే నన్నేదో అర్జెంటుగా ఓ పని చేయమన్నారు. ముందు అదేమిటో చెప్పండి."

"ఓ స్కూటరు కొనండి."

విస్మయంగా చూశాడు "దేనికి?"

"సైకిలు బాధ తప్పుతుంది కాబట్టి."

"ఐడియా బాగుంది. కానీ కొనే కెపాసిటీ వుండాలిగా?" ఇందాకటిది. సో....

ఆఫీసులో ఆమె అడిగిన ప్రశ్నకి జవాబు చెప్పటానికి యిదే అవకాశమని 3)



పించిందేమో అతడి కుటుంబం గురించి, సరిత స్కూటరుకి డబ్బు తెచ్చి యివ్వడం గురించి నిస్సంకోచంగా వివరించాడు. "ఇప్పుడు చెప్పండి.... కుటుంబం గడవడమే కష్టమైన నేను మా బావకివ్వాల్సిన స్కూటరు కోసం ఆ బావ నుంచే డబ్బుని తీసుకున్న నేను సొంతంగా స్కూటరు ఎలా కొనుక్కోగలను?"

ఏ భేషజమూ లేకుండా నిజాయితీగా మాట్లాడిన సాగర్ని తదేకంగా చూసి మృదువుగా నవ్వుతూ అంది "పోనీ నేను డబ్బివ్వనా.... అప్పుగానే."

"అంత డబ్బుందా?" జోవియల్‌గా అన్నాడు "పైగా తీసుకున్నా నేను తీర్చగలననే అనుకుంటున్నారా?"

"మీరు తీర్చకపోయినా నాకు అభ్యంతరం లేదు. నిజం సాగర్! నేను సీరియస్‌గానే అంటున్నాను.... అందరూ వున్న మీకు ఆర్థికమైన యిబ్బంది. ఎవరూ లేని నాకు ఆత్మీయులు లేరన్న బాధ.... అలాంటప్పుడు నాకున్నది నాకు యిష్టమైన మనిషికి యివ్వడం తప్పు లేదుగా?"

ఆమె మాటల్లో ఏ అర్థం ధ్వనించిందో విస్తుపోయినట్టుగా చూశాడు. స్నేహం వేరు.... తనకున్నది ఉచితంగా యివ్వటానికి సిద్ధపడటం వేరు. పైగా లాస్య యిస్తానంటున్నది వందలు కాదు.... వేలు.

ఆ క్షణంలో లాస్య మీద అపారమైన గౌరవం పెరిగి అతడ్ని అనోలంటి ఉద్విగ్నతకి గురిచేస్తే అది అతడి తప్పెలా అవుతుంది. "మీ దగ్గర అవసరానికి మించి డబ్బున్నా అది ఉచితంగా యివ్వడంలో అర్థం లేదు లాస్యా!"

"అవసరానికి మించి అని కాదు సాగర్.... ఓ యాభై వేలదాకా అర్జెంట్ బ్యాంకులో దాచుకున్నాను."

"కానీ అది మీకు హఠాత్తుగా అవసరం పడొచ్చు."

"అప్పుడు మీరు నాకు సర్దుతారుగా."

"సర్దగల స్టేజ్‌లో నేను లేకపోతే?"

"కొంపలేం మునగవు.... కనీసం నాకో సంతృప్తి అన్నా దక్కుతుంది. సో.... మీరు డబ్బు తీసుకుంటున్నారు."

ఆ సంతృప్తేమిటో అడగలేదు సాగర్.... కనీసం అడిగే సాహస
చేయాలనిపించలేదు. ఇంతకాలం స్నేహంలో వారి మధ్య డబ్బుకి సంబం
ధించిన టాపిక్ దొర్లటం యిదే తొలిసారి. సాగర్‌కి ఆనందంగా లేదు
బాధగా వుంది. అది తన స్థితి గురించి ఆమెకి తెలియ చెప్పాల్సి వచ్చి
నందుకే కాక తను డబ్బుని తిరస్కరించాల్సి వస్తున్నందుకు కూడా.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" అడిగింది మళ్ళీ.

"ఆ టాపిక్ వదిలేద్దాం" అన్నాడు తల వంచుకుని.

"సో.... మీరు నన్ను స్నేహితురాలిగా అంగీకరించటం లేదన
మాట?"

"అదికాదు లాస్యా.... ఇప్పుడు నాకు స్కూటరు అవసర
ఏమిటి?"

"నేను యిస్తానన్నది మీ స్కూటర్‌కే అని ఎందుకు అనుకుం
న్నారు? డబ్బుంటూ తీసుకుంటే స్కూటరుకి కాకపోయినా మీ కుటుం
అవసరాలకి వుపయోగపడుతుందిగా?"

"సారీ!" సాగర్ గొంతులో ధ్వనించిన అంతవంత కాఠిన్య
ఆమెను చాలా కలవరపరిచింది. "అయాచితంగా వచ్చినంత మాత్రాన
నుంచి డబ్బెలా తీసుకోగలను?"

"పోనీ మీ పెళ్ళయ్యాక తీర్చండి."

లాస్య ఎందుకలా మాట్లాడుతూంది? "నా పెళ్ళయినంత మాత్ర
ఎలా తీర్చగలనంటారు?"

"కట్నం తీసుకుంటారుగా?"

"ఇక మనం చర్చని మళ్ళిస్తే బెటరు లాస్యా!"

"కోపం వచ్చిందా?"

"లేదు. బాధగా వుంది."

నిర్వేదంగా చూసింది లాస్య.

"వానికి చేతకాదు చుక్కల పైపు
చూపుల్ని పరపించడం....
అమృతగానంలో ఆరోహణావరోహణాలు
వానికి అపరిచితాలు



Sri Sai Auto Xerox & ...
Trunk Road,
VARADAIAHPALEM.

ఉషః కాంతిరేఖ, సంధ్యాసమయారుణిమ
ఏమీ పట్టించుకోడు వాడు."

లాస్య చెబుతున్నది వింటూనే అన్నాడు- "కృష్ణశాస్త్రి పాలికుడు కవిత కదూ!"

"ఈ తెలివి మీకు అపారంగా వుంది" అంది లాస్య.

"ఉంటే నన్నో టేస్ట్ లేని మనిషిగా యిలా వివరణ యిచ్చేవారు కాదు."

"అలా ఆ కవిత చెప్పింది మీకు టేస్ట్ లేదని చెప్పటానికి కాదు. సమస్యల నేల వూబిలో కూరుకుపోతూ యిబ్బంది పడ్తే మీరు తెలివైన పాలికుడిలా అవకాశాన్ని వినియోగించుకోమని!"

"ఓ.కె." అన్నాడు అప్పటికే ఆమెను సంతృప్తిపరుస్తున్నట్టుగా. "తప్పకుండా మీ సహాయం తీసుకుంటాను. అవసరమైనప్పుడు ఇక వెళ దామా."

"ఏం బోరు కొట్టిందా?"

"చావగొడుతున్నారు."

"ఎవర్ని?"

"నన్నే" నవ్వుతూ మొహంలోని భావాల్ని కప్పిపుచ్చుకుంటూ అన్నాడు. "అలా కోపంగా చూడకండి. ఈ రోజు నన్ను పనిగట్టుకుని ఎడాపెడా వాయించేస్తున్నారు. కారణం తెలీదు."

ఆమె లేచింది.

"నాకో జోక్ గుర్తొస్తూంది సాగర్! ఇంగ్లీషు చానల్ దిగువన అంటే ఇంగ్లండుకి, ఫ్రాన్స్‌కి మధ్య ఓ టన్నెల్ తవ్వటానికి బ్రిటిష్ ప్రభుత్వం సీరియస్‌గా ప్లాన్ చేసి టెండర్సుకి కాల్‌ఫర్ చేసిందట. నిజానికి అది మిలియన్స్ పౌండ్స్ ఖరీదు చేసే ప్రపోజల్ అయినా ఓ కాంట్రాక్టర్ సీరియస్‌గా వచ్చి అర్జెంటుగా పదివేల పౌండ్స్ యిస్తే వెంటనే టన్నెల్ కార్యక్రమం మొదలుపెట్టి పూర్తి చేస్తానన్నాడట. టన్నెల్ ఛైర్మన్ ఆశ్చర్యంగా చూసి నువ్వడిగింది లేబర్ కాస్ట్‌కే చాలదే అంత స్వల్ప మొత్తంలో టన్నెల్ ఎలా పూర్తిచేస్తావు అన్నాడట."

ఈ కథెందుకు చెబుతుంది. సాగర్ సాలోచనగా వింటున్నాడు.

"దానికి కాంట్రాక్టర్ ఏమన్నాడో తెలుసా?"

"చెప్పండి."

"ఇట్స్ సింపుల్ సర్" నాకు పార్టనర్ వున్నాడు. నేనున్నాను.
ఇద్దరం చెరో పార తీసుకుంటాం. వాడు ఫ్రాన్స్ నుంచి, నేను ఇంగ్లండు
నుంచి తవ్వడం ప్రారంభిస్తాం. డబ్బు ముందే తీసుకున్నాం కాబట్టి టన్నెల్
పూర్తయ్యేదాకా తవ్వుతూనే వుంటాం అన్నాడట."

"అసలు యిద్దరూ ఎప్పటికైనా కలుస్తారా?" అన్నాడు సాగర్.

"టన్నెల్ ఛైర్మన్‌కీ అదే సందేహం వచ్చి అడిగాడట. దానికి
కాంట్రాక్టర్ ఏమన్నాడూ అంటే యిద్దరమూ కలియడమే జరక్కపోతే
మీకు ఒక సొరంగం కాక రెండు సొరంగాలు దక్కుతాయి అని."

ఫకాల్న నవ్వేశాడు సాగర్. "ప్రత్యేకించి యీ కథ నాకెందుకు
చెప్పినట్టు."

"సింపుల్ సాగర్....ఒకే అభిప్రాయం లేని వ్యక్తుల మధ్య
స్నేహం ఒకే గమ్యాన్ని సాధించలేవని."

"నాకు అర్థంకాలేదు."

చెప్పటానికి, వివరించటానికీ చాలా వుంది. లాస్యకి చెప్పాలని
వుంది. కానీ అస్పష్టంగా వున్న తన మనోభిప్రాయం ఆమెకే సరైన అవ
గాహన అందించని స్థితి. అందుకే స్పష్టంగా చెప్పలేకపోయింది.

"ఏముంది సాగర్! మీకు అవసరముంది. నాకు మీ మీద అభిమాన
ముంది. అందుకే డబ్బు యివ్వాలనుకున్నా. కానీ మీరు అభిమానంతో
సంకోచిస్తున్నారు. నేను నా హద్దు దాటి మిమ్మల్ని ఒప్పించలేక విఫ్ర
అయిపోతున్నాను. అలాంటప్పుడు ఒకే రూట్‌లో మనం ప్రయాణించే
అవకాశమెక్కడిది?"

"మీ ఆలోచన యిప్పటికీ నాకు అర్థంకాలేదు."

లాస్య ఉక్రోషంగా చూసింది. తెలివైన వాడనుకుంటున్న సాగర్
ఇంత బుద్ధావతారంలా మాట్లాడటం ఆమెకు నచ్చడంలేదు."

"ఓ.కె! అర్థంకాకపోతే వదిలేద్దాం. వెళ్దాం రండి...." ఆమె నడు
స్తూంది.

లాస్య అప్‌సెట్టయినట్టు అర్థమైంది. స్నేహంలో ఇలాంటి ఉడుకు



మొత్తనం ప్రదర్శించడం అరుదైనదీ కాదనుకున్నాడే తప్ప ఒక పరిధిని
దాటి వెళ్ళని తమ మధ్య యిలాంటి సన్నివేశానికి అర్థం వెదకాలని అతడు
ప్రయత్నించలేకపోయాడు. కనీసం తాత్కాలికంగానైనా.

అందుకే సైకిల్ స్టాండ్‌ని సమీపిస్తుంటే "మాట" అన్నాడు ఏదో
ఆలోచిస్తూ.

లాస్య ఆగింది.

ఆమె ముఖం అప్రసన్నంగా కనిపించేసరికి కొంచెం కంగారు
పడ్డాడు.

"ఇప్పుడొద్దులెండి."

"చెప్పండి" రెట్టించింది.

ఆమె గొంతులోని సాధికారం క్షణంపాటు అతడ్ని యిబ్బందికి గురి
చేసినా ధైర్యాన్ని కూడగట్టుకున్నాడు. "వెళ్ళేముందు నేనూ మీకో కథ
చెప్పాలని వుంది."

రెప్పలార్పకుండా చూసింది.

"మీరు కోపం తెచ్చుకోకూడదు."

అతను అలా సంశయించడం ఆమెకు నచ్చింది. కాదు....ఆమె
అహంకారాన్నో, స్వాభిమానాన్నో ఉజ్జగిస్తున్నట్టు అతడు ప్రవర్తించడం
క్షణమైనా అదోలాంటి ఆహ్లాదాన్ని అందిస్తుంటే "కోపం దేనికి? ప్లీజ్ కేరీ
ఆన్" అంది.

"ఓ యంగ్ ఎగ్జిక్యూటివ్‌కి, అతడికి లేడీ పి.ఏ.తో స్నేహం పెరి
గింది. ఆ స్నేహం యిష్టపడటందాకా వెళ్ళింది...." చెబుతుంటే గొంతు
తడారిపోతున్నట్టుగా వుందతనికి. "ఓ రోజు సినిమా కెళ్దాం అన్నాడట....
ఆమె సరేనంది. ఆ ఎగ్జిక్యూటివ్ ఆనందపడిపోయాడు. ఆఫీసు ప్యూన్ని
పిలిచి డబ్బులిచ్చాడు. థియేటరు పేరు చెప్పి బాల్కనీ వెనక వరుసలో
మూలన వుండే రెండు టిక్కెట్లు రిజర్వ్ చేయించమన్నాడు. అలాగే
చేయించిన ప్యూన్ రెండు టిక్కెట్స్ తెచ్చి ఎగ్జిక్యూటివ్‌కి యిచ్చాడు."

చెబుతున్న సాగర్ ఎందుకు ఆగాడో అర్థంకాలేదు. "ఆ తర్వాత?"
ప్రశ్నించిందామె.

"థియేటరుకి వెళ్ళారిద్దరూ. కానీ ఒకేచోట కూర్చోలేకపోయారు."

"ఎందుకని?"

"మీరు చెప్పాలి."

విస్మయంగా చూసింది. "తెలిసిన వాళ్ళెవరైనా కనిపించారా?"

"లేదు."

"అమ్మాయి మనసు మార్చుకుందా?"

"ఆహా...." అతను ఆకతాయిగా నవ్వడం కనిపిస్తూనే వుంది.

"అలాంటి అవాంతరాలేమీ లేవు. కానీ ఒకేచోట కూర్చోలేక
పోయారు. ఎందుకు కూర్చోలేకపోయారో మీరు ఆలోచించి చెప్పాలి....
ఇప్పుడు కాకపోయినా రేపు...."

ఆమె నిశ్చేష్టతగా చూస్తుండగానే వెళ్ళిపోయాడతను.

* * * *

"ఇట్స్ వండ్రఫుల్ లాస్యా" అంది లీనా నవ్వుతూ.

రాత్రి పది గంటలకి వచ్చిన లీనా అప్పటికే చాలా సేపటి నుంచి
ఆలోచిస్తున్న లాస్య సాగర్ పజిల్ గురించి చెప్పగానే రియాక్టయింది.

అసలు ఏ రోజూ తను మాట్లాడితే తప్ప నోరు విప్పని లాస్య ఆ
రోజు తనంతట తానుగా పలకరించడం ఆమెకు చాలా ఆనందాన్నిచ్చింది.

బహుశా రాత్రి తను ఇచ్చిన లెక్చరు తర్వాత లాస్య నవ్వుతూ
బ్రతకడాన్ని లేక తన గురించి తను ఆలోచించడాన్ని మొదలుపెట్టి,
ముకుళించుకుపోతూ గడిపే స్టేజ్ నుంచి ఓ అబ్బాయితో పార్కుకి వెళ్ళే
దశదాకా తొలిసారి సాహసం చేసింది.

"పజిల్ మాట అటుంచు. నువ్వు నా రూట్‌లో ఆలోచించగలుగు
తున్నావు. అందుకు నా అభినందనలు."

లాస్య వ్యాకులపడిందో, తత్తరపడిందో ఆమెకే తెలీదు "అది
కాదు లీనా...."

"సమర్థించుకోకు పిచ్చిపిల్లా....! నా రూట్‌లో అన్నది నాలా బరి
తెగించి అని చెప్పడం కాదు."

"ఆఫీసులో మాట్లాడటానికి నేను వెనుకాడింది అతడి పర్సనల్
విషయం కాబట్టి."

"పర్సనల్ విషయం అయితే మాత్రం అలా చెబుతానన్న ప్ర



మగాడి వెంటా నువ్వెళ్ళవుగా?"

"అతను అందరిలాంటివాడు కాదు."

"ఎస్....కనీసం అలా అనిపించాడు. కాబట్టే నీ గీత దాటి వెళ్ళ
గలిగావు."

"నేను వెళ్ళింది స్నేహపూర్వకంగానే."

"ప్రతి గొప్ప పరిణామానికి నాంది స్నేహమే లాస్యా!"

ఉక్రోషంగా చూసింది లాస్య. "ఏం చెప్పాలని నీ వుద్దేశ్యం....
అలా నేను వెళ్ళి తప్పు చేశాననా?"

"ఛఛ...." లీనా ఆమెకి అభిముఖంగా కూర్చుంది. ఆమె ముఖ
ములో మారుతున్న రంగుల్ని చూస్తుంటే ముచ్చటగా వుంది. "ఓ బిడ్డ
ఉన్న తల్లి దగ్గరకి జనన మరణాల శాఖకి చెందిన ఓ అధికారి వచ్చి స్టేటి
స్టిక్స్ కలెక్టు చేస్తున్నాడట. అంతా నోట్ చేసుకుంటూ మీ వారు పోయి
తొమ్మిదేళ్ళు గడిస్తే మీ చిన్నబ్బాయికి రెండేళ్ళ వయసెలా సాధ్యమూ
అన్నాడట. దానికామె పోయింది మావారే కాని నేను కాదుగా అందట."

మామూలుగా అయితే ఇలాంటి జోక్ విని లాస్య ముఖం మాడ్చు
కునేదే కాని ఎందుకో ఈ రోజు తనూ నవ్వకుండా వుండలేకపోయింది.
ఇరవై నాలుగుగంటల వ్యవధిలో లీనా ఆమెపై చూపించిన ప్రభావమే అని
అనుకోవడానికి లాస్యకే అభ్యంతరం లేదు. "ఇప్పుడు అర్జెంటుగా ఈ
జోక్ ఎందుకు చెప్పినట్టు?"

"నేను చెప్పిన జోక్‌లోని ఆడదానిలాగే నువ్వు ఇందాక జవాబు
చెప్పావు కాబట్టి."

"నేనేమన్నాను?"

"ఆఫీసులో పర్సనల్ విషయం మాట్లాడటానికి కుదరదని చెప్పిన
నువ్వు అంతకుపూర్వం నీ పర్సనల్ విషయాన్ని ఆఫీసులోనే అతడితో
చర్చించావు కదూ?"

లాస్య ముఖం వివర్ణమైపోయింది.

"కాని ఈ రోజు మాత్రం అతడు పిలవగానే అతడి స్వవిషయం
వినటానికి పార్కుదాకా వెళ్ళావు. వెళ్ళావు సరే....అతడు అందరి మగ
వాళ్ళ లాంటివాడు కాదంటూ అందరికన్నా అతడెంత ఉన్నతుడో చెప్పి

ఆలా నీ కేరెక్టరు గురించి నేను అపార్థం చేసుకోకుండా జాగ్రత్తప
న్నావు" విశ్లేషణగా చెప్పింది లీనా. "ఇలా మాట్లాడి నిన్ను కించ
స్తున్నాననుకోకు లాస్యా! నీకు అర్థమైనా నువ్వేమిటీ అన్నది నాకు అ
పోతావేమో అని స్వీట్ హిపోక్రసీతో చిత్రంగా సమర్థించుకుంటున్నా

"నో...." లాస్య కలవరపడిపోయింది. "నేను....సాగర్ ని
దగ్గరగా వూహించుకోవడంలేదు."

"అదే....అలా నిజాన్ని ఒప్పుకోలేనితనమే ఆడదాన్ని ఓడి
ఓడించబడే ప్రాణిగా మార్చేది లాస్యా! ఏం..ఒక మనిషి స్నేహాన్ని
త్రికరణ శుద్ధిగా యిష్టపడుతున్నానని చెప్పటానికి నువ్వెందుకు
పించాలి....సంఘమంటే భయమా? సో కాల్డ్ పురుష వ్యవస్థలోని
పుంగవులు నిన్ను తప్పు పడతారన్న ఆందోళనా....మైడియర్ పూ
నిన్ను నువ్వు ఆరాధించుకోవడమే నీకు అర్జంటుగా అవసరమైన
యమే. అలాంటి ఆరాధనకి శిరసు వంచి, నమ్రతగా చేతులు జోడించ
నిన్ను బెదిరించే లోకానికి కాదు. అలా చేయలేకపోవడం ఎంత
గ్యమో తెలుసా....మూర్ఖత్వానికి స్వలాభాపేక్షతో మాట్లాడే సంఘానికి
నువ్వు కోరే నీ జీవితానికి, నీ జీవితాన్ని సుఖవంతం చేయగల విజ్ఞా
సౌందర్యానికీ శక్తికీ ప్రణమిల్లడం గొప్ప కాంతిని అందిస్తుందే...
చుట్టూ వున్న సంకుచిత సమాజాన్ని ద్వేషించే మనం మనలోని సౌం
పిపాసకో భోజనానుభవంతో బ్రతకడం, రసానుభవంతో జీవిం
గొప్పదన్న భావానికో చేతులు జోడించకపోతే మనకు మనం సెల్ఫ్
కొట్టుకుపోతాం....ఇది నేను చెప్పింది కాదే....మీ చలమ్."

లీనా లాస్య మొహంకేసి చూడటంలేదు. ఉద్విగ్నంగా చె
పోతూంది- "ఏ మనిషి సన్నిధిలో నీకున్న వ్యక్తిగత సమస్యల్ని
కట్టించి అతడున్న క్షణాలు ఎంత ఆనందదాయకాలు అనిపించేట్టు చేస్తు
ఏ మనిషితో మాట్లాడటం, గుండె గుహల గోడల మీద అద్దిన పంకం
కున్ని మానసికంగా క్షాళనం చేసుకోవడమౌతుందో, ఏ మనిషి అ
సలు కాలాన్ని ఘనీభవింపచేసి అతడి ధ్యాసే ఆధ్యాత్మిక మనిపించే
నిన్ను నెడుతుందో, అలాంటి మనిషి గురించి నిబ్బరంగా వా
అంగీకరించటానికి నువ్వెందుకు సంకోచించాలి. అప్పరే....మరి నీ

Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAIAH PALEM.



మిదే అని నువ్వు నన్ను అడగొచ్చు....నాకు అలాంటి జీవితం దక్కే అవకాశం లేదు. ఎందుకంటే నా దగ్గరికి వచ్చేవాళ్ళు కాని, నేను వెళ్ళేవారు కాని అంతా అవకాశవాదులేనని నాకూ తెలుసు కాబట్టి సావకాశంగా ఆనందించడమే తప్ప, ఆ ఆనందాన్ని శాశ్వతంగా మార్చుకునే ఛాన్సు ఇచ్చినంగాలేదు కాబట్టి....సో. నా సంగతి వదిలెయ్..నీ మనసుకి ఇష్టమైన సాగర్ ని వదిలిపెట్టకు."

లాస్య ఫాలభాగం స్వేదంతో పేరుకుపోయింది.

ఇదేమిటీ....

నిన్న అలా మగజాతిని నిరసిస్తూ మాట్లాడిన లీనా యిప్పుడు ఆ జాతిలోని అరుదైన మనిషని, సాగర్ ,గురించి అంతగా అభినందిస్తూ మాట్లాడుతూందేం. అది కాదు....తన మనసులో సాగర్ కి స్థానమున్నట్టు అతని కోసం తను తెంపర్లాడుతున్నట్టు యింత ధీమాగా తన ఆలోచనల్ని వ్యక్తం చేస్తూందేం....

అసలు తను....

సాగర్ ని అంతగా ఇష్టపడుతుందా?

లేదే....అయితే తను అతడ్ని కేవలం ఒక స్నేహితుడిగానే భావిస్తూందా....అదే నిజమైతే ఇందాక అతడి ఆలోచనలు సమాంతరాలై తన మనసుని చేరుకోవడంలేదు. 'టన్నెల్' కథ చెప్పి హర్ట్ చేయటానికి ప్రయత్నించిందేం....

లాస్య కంపించిపోయింది

అస్పష్టమైన మనసులోని భావాలని అంతా చదివినట్టు లీనా మొండిగా, నిర్భయంగా మాట్లాడుతుంటే ఆందోళనగా వుంది. అదికాదు....లీనా ఈ రోజు మాట్లాడిన మాటలతో యిష్టమైన దానికోసం తలవంచి తీరాలని చెప్పిన విశ్లేషణలో మరో మెట్టు ముందుకు వెళ్ళింది.

ఆమె కళ్ళు తడయ్యాయి. ఏ ఆలోచనల ఉద్విగ్నతలో మరింత ద్రవింప చేస్తూ కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

తల పైకెత్తి చూడటానికి ధైర్యం చాలటం లేదు....కానీ లీనా మాటలు అన్నీ నిజంగానే అనిపిస్తున్నాయి.

కానీ ఎలా....

పాగర్ మనసేమిటో తెలీకుండా....

"చూడు లాస్యా!" లీనా లాస్య మౌనాన్ని ఛేదిస్తూ అంది- "కొన్ని
సకాలంలో సాధించలేకపోతే జీవితం చాలా దూరమైపోతుంది" సీరియస్‌గా
ఇంకా మాట్లాడేదే కాని, నేలపై పడిన అశ్రువులు విద్యుద్దీపపు కాంతి
ప్రతిఫలిస్తుంటే ఆగింది క్షణంపాటు.

సీరియస్‌గా కాక జోవియల్‌గా విషయాన్ని తలకెక్కించాలనుకుం
పచ్చిగా మాట్లాడటం ఆమెకు కొత్త కాదు....నిక్కచ్చిగా విషయా
వ్యక్తం చేయటానికి పచ్చిగా మాట్లాడటం అవసరమనుకునే మనస్తత్వ
లీనాది.

"సుబ్బారావ్ అనే ఓ పెళ్ళయిన మగాడు ఒంటరిగా ఓ అర్ధరా
కారులో ప్రయాణం చేస్తుంటే హఠాత్తుగా టైరు పంక్చరైందట....చు
చూశాడు. రిపేరు చేయించే అవకాశం లేదు....విపరీతంగా వర్షం పడుతూ
సమీపంలో ఓ లోగిలిలాంటిది కనిపిస్తే వెళ్ళి తలుపు తట్టాడు. ఓ వయసు
పున్న వితంతువు రాజ్యం అనే ఆవిడ తలుపు తీసింది. సమస్య గురించి చె
ఈ ఒక్క రాత్రికి యిక్కడ షెల్టర్ యివ్వగలరా అంటే సదరు బాగా అ
పున్న రాజ్యం అలాగే అంటూ అతడ్ని యింటిలోకి రప్పించింది.
తుడుచుకోవటానికి టవల్ యిచ్చింది-తినటానికి ఫుడ్డిచ్చింది. పడుకోటా
బెడ్డిచ్చింది....ఆ రాత్రి అతడికి తన ఒంటినీ అందించింది."

లాస్య ఇబ్బందిగా కదిలింది.

"అలా రియాక్టవకు....చెప్పేది విను" కండీషనులా అన్న లీనా
తర్వాత కథని కొనసాగించింది- "తెల్లవారగానే అతడు వెళ్ళిపోతుం
కంటతడి పెట్టుకుందట. అప్పుడప్పుడూ కలవమూ అని అర్థించి అడ్ర
అడిగిందట. జేబులో వున్న ఆనందరావనే ఓ ఫ్రెండ్ విజిటింగ్ కా
ఇచ్చాడు. తన పేరు ఆనందరావ్ అన్నాడు."

లాస్య విస్మయంగా చూస్తూంది.

"ఆ తర్వాత ఏనాడికి ఆనందరావుని ఎందుకో కలిశాడు సుబ్బారా
ఆ రాత్రి ఇద్దరూ పార్టీ చేసుకుంటూండగా రాజ్యం అనే ఆడదాన్ని
రాత్రి అనుభవించి, మధ్య పెట్టి అతడి కార్డు ఎలా యిచ్చిందీ చెప్పాడట
ఒక్కసారి ఆనందరావు రియాక్టయి చాలా థ్యాంక్స్‌రా అని కావలిం



కున్నాడట."

"ఎందుకు?" అడిగింది లాస్య విస్మయంగా.

"ఆ విజిటింగ్ కార్డే ఆనందరావుని లక్షాధికారిగా మార్చింది కాబట్టి. అవును లాస్యా! ఆ ఒక్క రాత్రి అనుభవాన్ని మరిచిపోలేని రాజ్యం ఆ తర్వాత రెండు నెలలకే ఏదో ప్రమాదంలో చనిపోయింది. చనిపోక ముందే తనకెవరూ లేని రాజ్యం ఆస్తినంతా ఆనందరావుకి చెందేట్టు వీలునామా రాసింది. ప్రసన్నంగా చూసింది." "సో....దీన్నిబట్టి అర్థమైందేమిటి....ఆనందాన్నిచ్చిందొకడు, వాడి మూర్ఖత్వం మూలంగా అదృష్టాన్ని దక్కించుకున్నదింకొకడూ అనేగా....సో! ఫర్‌గెట్ యువర్ పాస్ట్. సాగర్‌ని దక్కించుకో....జీవితాన్ని ఎంజాయ్ చెయ్."

"కానీ...." అది అసహనమో లేక అసాధ్యాన్ని సాధ్యం చేసుకోమంటున్న లీనా మీదక్కోపమో అస్థిమితంగా అంది "సాగర్ మనసేమిటో తెలుసుకోకుండా ఎలా ఆలోచించను?"

"యూ ఆరె ఫూల్" సాలోచనగా అంది "సాగర్‌కి నువ్వంటే ఇష్టం. అందుకే నీతో కలుపుగోలుగా మాట్లాడుతుంటాడు. అందరిలా ఆడదాన్ని వదిలేసే రకం కాదు కారణం అతడు ఆ జాతి వాతావరణంలో పెరిగినట్టు ఇంతవరకూ నీ విషయంలో ప్రవర్తించ లేదు కాబట్టి. ఒక్క మాటలో చెప్పాలీ అంటే సాగర్ ప్రస్తుతం నీ మనసేమిటో తెలుసుకునే ప్రయత్నంలో వున్నాడు."

అప్రతిభురాలై చూసింది లాస్య.

"అవును లాస్యా! ఒక మగాడు అదే పనిగా తన గురించి తను ఇష్టపడే ఆడపిల్ల ఆలోచించాలని కొన్ని గమ్మత్తయిన సిట్యుయేషన్స్ సృష్టిస్తుంటాడు. తెలిప్తైన సాగర్ నీకు పజిల్ ఇవ్వడంలో ఉద్దేశ్యమూ అదే కనీసం రేపటిదాకా అయినా ఆ పజిల్ గురించి ఆలోచిస్తావుగా అంటే అంతవరకూ అతడ్ని ధ్యానిస్తున్నట్టేగా."

లాస్య ప్రాన్పడిపోయింది 'ఇది నిజమా.'

నిజంలానే అనిపిస్తూంది. లేకపోతే ఎప్పుడూ లేనిది ఈ రోజు అందుకిలాంటి పజిల్ గురించి చెప్పాడు?

ఇప్పటికే పూర్తిగా తనపై ఇష్టం ఏర్పడిందా?

అది సూటిగా వ్యక్తం చేయలేక యిలా తన గురించి ఆలో
అవకాశం తీసుకున్నాడా?

మనసులో ఎంత హాయిగా వుందని....

అయినా ఇంకా నమ్మలేకపోతూంది.

సందిగ్ధత....సంశయం....

లీనా మాటల్ని గుర్తుచేసుకుంటూ నిన్న మొన్నటిదాకా ఆలోచిం
సాంప్రదాయాలు, మూఢ విశ్వాసాలకి గుడ్‌బై చెప్పాలని అనుకుం
ఆందోళన పడుతూంది.

ఒకవేళ సాగర్ ఉద్దేశ్యం అది కాకపోతే?

ఆ రాత్రి ఆమె నిద్రపోలేదు.

సాగర్ యిచ్చిన పజిల్‌కి అర్థ తెలుసుకుంది బాగా ఆలోచించి

ఆదే అతడికి చెప్పాలని ఉత్సాహంగా ఆఫీసుకి వెళ్ళింది
సాగర్ రాలేదు.

ఆ రోజే కాదు....మరో రెండు రోజులు.

మనసులో దిగులు....ఏమయ్యాడు? కష్టపడి సాధించిన జ
చెప్పాలనుకుంటుంటే కనిపించడేం?

అయినా అతడు రాకపోతేనేం?

ఇంకా అతడి మనసేమిటో తెలుసుకోకుండా ఇన్ని ఆలో
పేర్చుకుంటూ పోతుందేం?

మూడో రోజు కూడా సాగర్ రాకపోయేసరికి యిక నిగ్రహిం
లేక సరాసరి అతడి ఇంటికి వెళ్ళింది ఆఫీసు కాగానే.

* * *

"మీరు...."

ద్వారం బయట నిలబడి వున్న లాస్యని చూస్తూ అడిగింది
పూర్ణమ్మ....సాగర్ తల్లి.

"నేను మీ అబ్బాయి సాగర్ పనిచేసే...."

లాస్య మాటలింకా పూర్తికాలేదు. ఆప్యాయంగా లోనికి
నించిన అన్నపూర్ణమ్మ పాతబడిన గాడ్రెజ్ కుర్చీని వేసింది.

"అయితే నువ్వు అబ్బాయితో కలిసి పని చేస్తుంటావా అ



అబ్బురంగా అడిగింది ఒద్దికగా కూర్చున్న లాస్యని చూస్తూ. ఆడపిల్లలు పని చేసి సంపాదించడమంటే, ఆమెకో అద్భుతమైన విషయం. పైగా అందంగా, బుద్ధిగా కనిపిస్తున్న లాస్య బాగా చదువుకున్నట్టుగా కూడా అనిపిస్తూంది "ఎన్నాళ్ళనుంచి పని చేస్తున్నావమ్మా?"

"రెండేళ్ళ నుంచండీ!" అంది లాస్య అన్యమనస్కంగా. నిజానికి ఈ చర్చ మీద ఆమెకి ఆసక్తి లేదు. సాగర్ గురించి తెలుసుకోవాలని వుంది.

"జీతం ఎంతిస్తారమ్మా?" మళ్ళీ అడిగింది అన్నపూర్ణమ్మ.

ఒక మధ్యతరగతి కుటుంబంలోని వ్యక్తులు ముందుగా అడిగే ప్రశ్నలు ఎలా వుంటాయో లాస్యకి తెలుసు "అయిదారు వేలదాకా వస్తుందండీ."

తన కొడుక్కన్నా ఎక్కువ సంపాదించే ఆడపిల్లనిపించడంతో మరింత గౌరవం ఏర్పడిపోయింది "అంటే మా అబ్బాయికన్నా బాగా చదువుకున్న పిల్లవన్నమాట."

ఇబ్బందిగా కదిలిన లాస్య మృదువుగా టాపిక్‌ని మళ్ళించాలనుకుంటూ "సాగర్ మూడు రోజులైనా ఆఫీసుకి రాలేదు" అంది సాధ్యమైనంత త్వరగా వెళ్ళిపోవాలనుకుంటూ "కనుక్కుందామని వచ్చాను."

"రావాలమ్మా....ఊరి నుంచి పొద్దుటే వచ్చేయాలి. వస్తానని ముందే చెప్పాడుగాని ఎందుకో ఆలస్యమైంది."

"అంటే వూర్లోలేడన్నమాట?" మరింత విస్మయంగా అడిగింది లాస్య.

అన్నపూర్ణమ్మ అబ్బురంగా చూస్తూంది. సాగర్‌తోబాటు పని చేసే అమ్మాయి పైగా వయసులో వున్న ఆడపిల్ల కొడుకు గురించి అంతలా ఆలోచిస్తుంటే చాలా ముచ్చటేసింది. అంతటితో ఆగలేదు ఆమె ఆలోచనలు....ఆమె మెడకేసి చూసి యింకా పెళ్ళికాలేదేమో అని కూడా అనుకుంది.

అలాంటి పెళ్ళికాని అందమైన పైగా ఎక్కువ సంపాదించే అమ్మాయి పనిగట్టుకుని సాగర్ కోసం వచ్చిందంటే యిద్దరి మధ్య పరిచయం చాలా ఎక్కువే అనుకుంటూ "అయితే నీతో చెప్పలేదా అమ్మా....పెర్రి పెంగ

కాయి! బాధ్యత తెలీదు" అంది. వెంటనే సాగర్ తమ్ముడ్ని, చెల్లెల్ని పిలి
ఇద్దర్నీ లాస్యకి పరిచయం చేసింది.

"ఏం తీసుకుంటావమ్మా?" అడిగింది అన్నపూర్ణమ్మ.

ఆ యింటి పరిస్థితంతా బోధపడిందామెకి. ఒక్కడి సంపాదనతో
గడవాల్సిన ఆ కుటుంబంలో సాగర్ మీదున్న బరువు ఎక్కువగానే అ
పించింది.

"ఫర్వాలేదండీ వెళతాను" అంటూ లేవబోతుంటే వారించింది అన్న
పూర్ణమ్మ "అదేమిటమ్మా! రాక రాక వచ్చావు కాఫీ అయినా తాగకుం
వెళ్ళడం ఏం బాగుంటుంది?"

"నాకు అలవాటు లేదండీ!"

"సాగర్‌కీ అలవాటు లేదమ్మా" చిరు గర్వంగా అంది అన్నపూర్ణ
"ఒక్క కాఫీ మాత్రమే కాదమ్మా...సిగరెట్లు, టీలు, అందరిలా ఇష్ట
కుండా తిరగడాలూ వాడికి చేతకావమ్మా ఎప్పుడూ వాడి ధ్యాస అక్క
చెల్లెలు, తమ్ముడూ, యీ ముసలి తల్లీ తప్ప తన సుఖాల గురించి
వాడికి పట్టదు. వాడు డిగ్రీలో వుండగానే మావారు కన్నుమూస్తే అప్ప
నుంచి ఇంటి బాధ్యతంతా వాడి నెత్తిన పడింది. ఇప్పుడాడు వెళ్ళింది
వాడి అక్క కాపురాన్ని చక్కదిద్దటానికే."

అప్పుడు గుర్తుకొచ్చింది లాస్యకి... ఆ రోజు పార్కులో అ
బావ గురించి, అతడి సహృదయత గురించి చెప్పిన సాగర్ బ
స్కూటరు డబ్బు యివ్వటానికి వెళ్లుంటాడు.

అన్నపూర్ణమ్మ చెప్పిందని కాదు ఆ కుటుంబం కోసం సా
ఎంత శ్రమపడుతున్నదీ అక్కడి వాతావరణంతోనే బోధపడిపోయి
చాలా అనుభవించి ఆనందించాల్సిన వయసులో సాగర్ మొత్తం కుట
భారాన్ని నెత్తినేసుకుని చాలామంది యువకులకి భిన్నంగా ప్రవ
న్నాడు.

మరో అర నిమిషంలో యిక బయలుదేరేదే....

అదుగో సరిగా అప్పుడు ఇంట్లో అడుగు పెట్టాడు సాగర్.

ఆమెనక్కడ చూసిన అతను ఎంత విస్మితుడయ్యిందీ
ముఖకవళికలే చెబుతున్నాయి. "లాస్యగారూ....మీరు...." ప్రశ్



గ్రంథాలయము ... గ్రంథాలయము.

బలికని మరిచిపోయేటంత లాలసత్వం అతడి గొంతులో.

"అమ్మాయి వచ్చి గంటయిందిరా! బలవంతం చేసినా పచ్చి మంచి
నీళ్ళయినా ముట్టుకోవడం లేదు" అన్నపూర్ణమ్మ చెప్పింది. లాస్య వుండ
గానే కొడుకు పూరి నుంచి రావడం ఆవిడకు ఆనందమనిపించింది. అప్ప
టికే ఆవిడ ఆ యిద్దరి గురించి చాలా దూరం ఆలోచించింది.

"వెళదామా?" అంది లాస్య.

ఎక్కడికీ, ఏమిటీ అని అడగలేదతను. బ్రీఫ్‌కేసు ఇంట్లో పెట్టి
స్నానాల గదిలో మొహం కడుక్కోవటానికి వెళ్ళాడు. ఇక బయటికి వచ్చే
వాడే...తల్లి ఎదురైంది.

"అమ్మాయి లక్షణంగా వుందిరా" అంది రహస్యంలా. "పైగా నీకు
పరిచయమని ఇంతవరకూ చెప్పలేదేమిట్రా?"

అతనికి ఒళ్ళు మండిపోయింది తల్లి వుత్సాహంగా చూడగానే.

"ఆఫీసులో నాకు చాలామంది పరిచయమే."

"అయితేమట్టుకు అందరూ నీ కోసం యిలా వచ్చారట్రా!"

అవాక్కయిపోయాడు.

అమ్మ ఏమనుకుంటూంది.... ఒకవేళ యిద్దరూ 'అంత' దగ్గరైన
వ్యక్తులమని భావిస్తూందా....

"అమ్మాయికి నువ్వంటే ఇష్టమైనప్పుడు...."

"అమ్మా...." అర్థోక్తిగా అన్నాడతను చికాకుగా "నువ్వు మరీ
ఎక్కువ వూహించుకోకు. మాది వట్టి స్నేహమే. పైగా...." ఆమె పెళ్ళై
భర్త నుంచి విడిపోయిన ఆడదని చెప్పబోయి ఆగిపోయాడు. అసలు పరి
చయమైన గంటలో అమ్మ ఇలా ఆలోచించడం నచ్చలేదు.

అన్నపూర్ణమ్మ చూస్తుండగానే లాస్యతోబాటు బయటికి వడిచాడు.

ఆమెను బస్‌స్టాండ్‌దాకా సాగనంపాలని వచ్చాడు కాని వున్నట్టుండీ
ఆమె ఆటో పిలిచి "రండి" అంది.

ఆశ్చర్యపోతూనే కూర్చున్నాడు ఆమె పక్కగా.

పదిహేను నిమిషాలలో ఆటో ఇందిరా పార్కుని చేరుకుంది.

డబ్బులు చెల్లించిన లాస్య అప్పటిదాకా పేరుకుని వున్న నిశ్శబ్దాన్ని
భంగపరుస్తూ అంది "ఓ గంటసేపు కూర్చుందామా?"

ఎంత ఆనందమనిపించిందని. నవ్వేశాడు ఉల్లాసంగా.

"ఎందుకు నవ్వుతున్నారు?" అడిగింది

"చెప్పా చెయ్యకుండా పార్కుకి తీసుకొచ్చిన మీరు గంటసేపు కూర్చుందామా అని పర్మిషన్ అడుగుతుంటే నవ్వొచ్చింది."

ఆమె మొహంలో వున్నట్టుండి చికాకు పేరుకుపోయింది. "అయినా మీరేమిటి చెప్పా చెయ్యకుండా మూడు రోజులు అంతర్థానమైపోయారు?"

"చెప్పకపోవడమేమిటి? చంద్రహాసగారికి ఇంటిమేషన్ యిచ్చా నుగా."

"చంద్రహాసగారికి చెప్పడమూ, నాకు చెప్పడమూ ఒకటే నంటారా?"

వశీకరించిన స్వరంలా ఆమె గొంతులో ధ్వనించిన మార్దవం అతన్ని క్షణంపాటు స్తబ్దుణ్ని చేసింది.

"ఒకటే ఎందుకు కాదు?" అని అడగలేదు. కావని ఆమె ఘంటా పథంగా చెప్పక చెబుతుంటే యింకా ఆ విషయాన్ని ఎలా తర్కించ గలడు.

"సారీ!"

"దేనికి?"

"మీకు చెప్పకుండా వెళ్ళినందుకు" క్షణం ఆగి అన్నాడు "పైగా మీరు నాకు సీనియర్‌గా."

చివాల్న తల తిప్పి చూసింది. అంతే....ఆఫీషియల్‌గా ఆలోచి న్నాడు తప్ప అంతకుమించి మరేమీ ఆలోచించడం లేదా.

అనుకున్న మజిలీకి ముందే అలసిపోతున్నట్టు, మొదటి మజి దగ్గరే నిస్త్రాణగా నీరు కారిపోతున్నట్టు మనసేం యిలా అవుతోంది.

నేల జారిన ఏ స్వప్నాల పుష్పాలనో ఏరుకుంటూ ఆదమరిచి అత సమక్షంలో కాసేపు విశ్రమించాలని వస్తే యింత నిర్దయగా మాట్లా తున్నాడేం....

నల్లని వాల్జడలో తెల్లని సన్నజాజుల్లా ఆమె కాటుక కళ్ళలో లిన తడి బిందువులు ఆమె ఉక్రోషాన్ని ద్విగుణీకృతం చేస్తూంటే "ద జాఫ్రికా నల్ల జాతీయుల దృష్టిలో లేబర్ లీడర్‌గా వుంటూ శ్వేత



మైనారిటీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాలీస్ నిర్వహించి యిప్పుడు నెల్సన్ మండేలా గవర్నమెంటులో అభివృద్ధి శాఖామంత్రిగా కీలకమైన పదవిలో వున్న ఓ తెలుగు వ్యక్తి ఎవరో చెప్పగలరా సాగర్?" అంది వున్న ట్టుండి.

సాగర్ తడుముకోలేదు. "అతడి పేరు జైనాయుడు.... అతడి పూర్వీకులెప్పుడో దక్షిణాఫ్రికాలో సెటిల్ కావడంతో అక్కడే పుట్టి, ఆ దేశం పౌరసత్వంతో అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి. అక్కడే డర్బన్ విశ్వవిద్యాలయంలో సైన్స్ డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే యూనియన్ కార్యకలాపాలలో కీలక పాత్ర వహించి డిగ్రీని అర్థాంతరంగా ఆపేసి పంతొమ్మిది వందల ఎనభై మూడుకల్లా అలైడ్ యూనియన్ కార్మికుల ప్రధాన కార్యదర్శిగా మారి అక్కడి నుండి దక్షిణాఫ్రికా ట్రేడ్ యూని యన్స్ మహాసభ క్రిందికి అన్ని యూనియన్లనీ ఏకం చేసి నెల్సన్‌మండేలా దృష్టిని ఆకర్షించిన ఆంధ్రుడు జైనాయుడు."

"ఇమ్యునో సప్రెసెంట్ మెడిసన్స్ అంటే?"

"ఇతరుల అవయవాలను ఒక రోగి శరీరంలో ట్రాన్స్‌ప్లాంట్ చేసి నప్పుడు శరీరం వాటిని నిరాకరించకుండా నిరోధించే ఔషధాల్ని ఇమ్యునో సప్రెసెంట్ మెడిసన్స్ అంటారు.... ఈ మధ్యనే ఢిల్లీ ఇండియన్ ఇన్స్ టిట్యూటాఫ్ మెడికల్ సైన్సెస్‌లో డాక్టర్ వేణుగోపాల్ అనే కార్డియో థెరపిక్ సర్జన్ గుండె మార్పిడిని జయప్రదంగా నిర్వహించింది, ఈ మందులు యిప్పుడు భారతదేశంలో అందుబాటు కావడంతోనే అని తెలియ చేశాడు."

"ఖాట్మండులోని కన్నాలి హోటల్ గురించి తెలుసా?"

"రెండేళ్ళ కి పైగా పాకిస్తాన్ ఇంటర్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్‌కి స్థావరంగా మారిన హోటలు అది."

ఆ తర్వాత లాస్య నిశ్శబ్దంగా వుండిపోవడంతో అడిగాడు సాగర్- "ఇవన్నీ ఎందుకు అడిగినట్టు?"

"మీకున్న పుస్తక పరిజ్ఞానం ఏపాటిదో మరోసారి తెలుసుకోవ టానికి."

అర్థంకానట్టుగా చూశాడు. "హఠాత్తుగా యిదెందుకు తెలుసుకో
లనిపించింది మీకు?"

"ఇంత చదివి తార్కికంగా ఆలోచించే మెచ్యూరిటీని సంపాదిం
కున్న మీరు బయట ప్రపంచాన్నే కాక మనుష్యుల్నీ అర్థం చేసుకోగలి
బాగుండేదని చెప్పటానికి."

లాస్య దేనిని ఉద్దేశించి యిలా మాట్లాడుతున్నదీ బోధపడలే
పార్కుకి తీసుకొచ్చింది తన జనరల్ నాలెడ్జిని పరీక్షించటానికి కా
తెలుసు.... ఆమె తనంతట తానుగా అతడింటికి రావడమే విడ్డూరం
అనిపిస్తోంది, అసలు అలా వచ్చిందీ అంటే ఆఫీసులో ఏదో జరిగితే అ
చర్చించటానికని యింత సేపూ అనుకుంటున్నాడు.... మరి అది చె
యిలా నిగూఢంగా ప్రవర్తించి వుత్కంఠని పెంచుతుందేం?

"మీరు చాలా చిత్రమైన మనిషి మిస్టర్ సాగర్" నిర్లిప్త
నవ్వేసింది. ఇప్పుడు చిత్రంగా మాట్లాడుతున్నది, విచిత్రంగా ప్ర
స్తున్నది మీరే అని అతడు ఆమెతో అనబోతుండగానే అంది "మొన్న
మీ పజిల్‌కి జవాబుని తెలుసుకున్నాను."

సాలోచనగా చూసి వెంటనే గుర్తుచేసుకుంటూ అన్నాడు-

"నిజమా! అయితే సాధించారన్నమాట."

"సాధించాలనేగా మీరు నాకా పజిలిచ్చింది."

"మిమ్మల్ని సాధించటానికి కాదు."

అతడి కళ్ళల్లోకి చూసి వేగంగా తల తిప్పుకుంది లాస్య. స
చకపోవడమేమిటి? చాలా బలంగానే తన ఉనికిని తెలియచెప్పి వే
లాంటి సాధింపుతో అసాధారణమైన ఆరాటానికి గురిచేస్తున్నాడు.

"సరే చెప్పండి."

"ఆ రోజు మీరు చెప్పింది ఓ ఆఫీసరు తన స్టెనోతో ఓ
టరుకి వెళ్ళాడు. బాల్కనీలోని వెనుక వరుసలో రెండు సీట్లు రి
చేయించమని ప్యూన్‌కి చెప్పి రెండు టిక్కెట్లని తెప్పించుకున్నా ఒకే
యిద్దరూ కూర్చోలేకపోయారు. కారణం...." క్షణం ఆగి అంది. "ప్యూ
తెచ్చింది కార్నర్ సీట్స్ టిక్కెట్స్ కానీ అది ఆ వరసలోని రె
చివర్లకి చెందిన రెండు కార్నర్ సీట్లు. అందుకే పక్కపక్కన కూ



అవకాశం లేకుండా పోయింది."

"గుడ్!" అభినందనగా చూశాడు సాగర్. "కరెక్టుగానే వూహించారు."

"నేను మీ సీనియర్ని కాబట్టి కరెక్టే అంటున్నారా?" వ్యంగ్యంగా అడిగింది. "అహ.... చెప్పకుండా వూరెళ్ళారేం అంటే మీకు సీనియర్‌గా నాకు లీవ్ ఇంటిమేషన్ యివ్వకపోవడం తప్పే అన్నట్టు మాట్లాడారుగా. అందుకే యిప్పుడూ అలాంటి గౌరవాన్ని పాటించాలనే నా జవాబు కరెక్ట్ అంటున్నారా అని."

సాగర్ మొహం వివర్ణమైపోయింది.

లాస్య మనసేమిటో కొద్దిగా అర్థమైంది.

ఆమె తనను అభిమానించేది ఆఫీసులో ఓ ఎంప్లాయిగా కాదు.... అంతకంటే ఎక్కువగా. లేదా ప్రత్యేకంగా.

ఇలా ఆలోచించడం ఆనందంగానే వుంది కాని అది అవునో కాదో తెలుసుకునే చర్చకి సిద్ధంగాలేకపోయాడు.

బహుశా అది అతడి వ్యక్తిత్వానికి మించిన పని అయినందుకేమో అడిగి అది నిజం కాదంటే తట్టుకోవడమూ సాగర్‌కి కష్టమే.

"ఇక నుంచి నేను సిస్టమేటిక్‌గా వుంటాను" అన్నాడు.

"దేని విషయంలో" అడగబోయి ఆగిపోయింది. ఇంకా సాగర్ని ఆటపట్టించేట్టు మాట్లాడేదే కాని అతడి సమక్షంలో రిలీఫ్‌గా వుందన్న విషయం ఆమెకి తెలిసిపోవడంతో అతడ్ని బాధపెట్టకూడదనుకుంది.

"వెళదామా" అంది లేస్తూ.

"అసలు ఎందుకు పిలిచినట్టు?" గొణిగినట్టుగా అడిగాడు.

జవాబు సుదీర్ఘమైనదే అయినా దానికి భాష కూర్చగల నిబ్బరం ఆమెకింకా ఏర్పడలేదు.... ఇది కేవలం తనకి తోచని సమస్యయిందో లేక తన స్థానంలో వున్న ప్రతి ఆడదీ యిలానే ఆలోచిస్తుందో ఆమెకి తెలీదు. ఇప్పటి ఆమె స్థితి గుండె కవాటాలు తెరుచుకుంటూ మూసుకుంటున్న శబ్దం వింటూ సద్దులేని విరామం ఎప్పుడా అని ఆలోచిస్తున్నట్టుగా వుంది.

పార్కు బయటిదాకా నడిచాక అంది "మీరు నాకు ఆ రోజో పజిల్ యిచ్చి పని కల్పించారు.... రేపటిదాకా మీకూ అలాంటి శ్రమ

యివ్వాలనుంది."

"చెప్పండి" నిర్లిప్తంగా అన్నాడు.

ఆమె దూరంగా చూస్తూ అంది-

"మామిడిచెట్టు మాధవి లతతో
మాయలో కలిసింది
కామితమిచ్చే మామిడి పండు
కవులకి మిగిలింది."

ఆ తర్వాత "ఇది రాసిందెవరో ఆలోచించి చెప్పాలి" అం
అక్కడి నుంచి కదిలింది లాస్య.

ఆ క్షణంలో లాస్య అతడికీ ఒక్క రాత్రయినా పని కల్పించ
గురించి ఆలోచింపేట్టు చేయాలనుకుంది మొన్న అతడు భావించినట్లుగా

కాని సాగర్‌కి జవాబు తెలిసినా వెంటనే చెప్పలేదని ఆమె పూ
లేకపోయింది.

దూరంగా ఓ వ్యక్తి ఆ యిద్దరూ కలిసి పార్కులో
వడమూ, మాట్లాడుకోవడమూ గమనిస్తున్నాడు ఓ అరగంట నుం

అతడు సూరి. లాస్య, సాగర్‌లు పని చేసే ఆఫీసులోనే
చేస్తున్న వ్యక్తి. ముఖ్యంగా రెడ్డికి స్నేహితుడు.

* * * *

"లాస్యగారూ!"

తల వంచుకుని పని చేస్తున్న లాస్య సాగర్ పిలుపుతో చూ
"చెప్పండి" అంది పరిసరాల్ని గమనించకుండా.

అప్పటికింకా రెడ్డి ఆఫీసుకి రాలేదు.

బహుశా అదే ధైర్యంతో మిగతా ఆఫీసు స్టాఫ్ గురించి
చించకుండా మాట్లాడటానికి సిద్ధపడిందేమో కూడా. "ఆ కవిత
దెవరో కనుక్కోలేకపోయానని చెప్పటానికి వచ్చారా?"

"అహ(...." మృదువుగా నవ్వాడు సాగర్. "నేను క
గలనో లేదో అని మీరు రాత్రి ఎంతసేపు నా గురించి ఆలోచి
తెలుసుకోవాలని వచ్చాను."

తన మనసుని గ్రహించినట్టు అతడు మాట్లాడుతుంటే



పించింది. నిజమే.... అతడికి ఓ పజిల్ యిచ్చిన లాస్య రాత్రంతా జవాబు కోసం అతడెంత మథనపడుతుంటాడో అని ఆలోచిస్తూ నిజానికి తనూ అతడి గురించి ఆలోచిస్తూనే వుంది. "నేను హాస్టల్‌కి వెళ్ళాక ఏకీ గుర్తుంచుకోను"

"నమ్మమంటారు."

"మీరు నమ్మాలీ అంటే నేనేం చేయాలో చెప్పండి."

"అసలు పనిగట్టుకుని ఆ కవిత గురించి నన్నెందుకడిగారు?"

లాస్య ముఖం వివర్ణమైపోయింది. "ఊరికనే" ఊరికనే కాదని ఆమెకీ తెలుసు. ఆ కవితలో తన జీవితానికి సంబంధించిన లేదా అన్వయించుకోదగ్గ భావం వుంది. అందుకే అడిగింది. అయినా ఆ నిజాన్ని ధైర్యంగా చెప్పలేకపోయింది.

"చెప్పటానికి నాకూ అభ్యంతరం లేదు. కాని నేను చెప్పాలీ అంటే ఆ రోజు థియేటర్ దాను, సెక్రటరీ పజిల్ నాకెందుకిచ్చారో అలా ప్రత్యేకించి ఆ పజిల్ ఇవ్వడంలో మీ వుద్దేశ్యమేమిటో ముందు మీరు చెప్పండి."

ఇప్పుడు తత్తరపడటం సాగర్ వంతయింది.

ఆమె చెప్పిన 'టన్నెల్' కథకి ప్రతిగా తను 'కార్నర్ సీట్స్' కథని చెప్పాడు. ఇంచుమించు రెండింటికీ సంబంధముందనిపించింది.... అంతకుమించి మరో వుద్దేశ్యం లేదు.

"ప్రామిస్! నాకంటూ ప్రత్యేకమైన వుద్దేశ్యం లేదు."

"అలానే నాకు కూడా" అంది లాస్య.

ఇక ఆ ప్రసక్తిని పొడిగించడానికి సాహసం చేయలేకపోయాడు.
"విజయవాడలో 1894లో పుట్టి మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బియ్యే పాసై 1916 గాంధీ ఉద్యమంతో సంబంధం పెట్టుకొని జాతీయగీతాలు రాసిన ఓ మహా వ్యక్తి తాజ్‌మహల్ దర్శించినప్పుడు మామిడిచెట్టును అల్లుకున్నది మాధవీ లతొకటి" అనే పాట రాశారు....అది రాసింది బసవరాజు అప్పారావు."

"రాత్రంతా పుస్తకాలు తిరగేశారన్నమాట."

"లేదు. ఇది నాకు ముందే తెలుసు" అనేవాడే కాని ఆమె మనసు విరిచుపడుతుందనిపించి నిభాయించుకున్నాడు.

"అవును....చాలా శ్రమపడాల్సి వచ్చింది."

"థ్యాంక్స్" అంది.

"దేనికి?"

"నా మీద గౌరవంతో అంత శ్రమ తీసుకున్నందుకు."

క్రమంగా ఆఫీసు స్టాఫ్‌తో నిండిపోతుంటే ఆమె యిక చర్చ అ దాం అన్నట్టు తన పనిలో నిమగ్నం కావాలనుకుంది.

బహుశా అయ్యేదేమో కూడా.

కానీ రెడ్డి దూకుడుగా లోనికి అడుగుపెట్టాడు సూరితో సహా.

సాగర్ యిక ఆమె ముందు నిలబడటానికి మనస్కరించనట్టు వె తన సీట్లో కూర్చున్నాడు.

"బాగున్నావా బ్రదర్?" పలకరించాడు రెడ్డి

సామాన్యంగా యిద్దరి మధ్యా యిలాంటి పరామర్శలుండవు. కేకెత్తరు అంటూ లేని రెడ్డన్నా, రెడ్డి బృందమన్నా సాగర్‌కి గిట్టదు.

అసలు రెడ్డి తన భజన బృందంలోని వ్యక్తుల్నికాక మరెవరిన పలకరించాడూ అంటే అర్థం అపహాస్యం చేసి ఆటపట్టించడానికి మాత్ర అని సాగర్‌కి తెలుసు.

"మొత్తానికి ఈ మధ్య అదృష్టవంతుడివై పోతున్నావు."

లాస్యకి వినిపించేట్టు గొంతు స్థాయి పెంచిన రెడ్డి యిప్పుడు సాగ అభిముఖంగా కూర్చున్నాడు.

సాగర్‌కి అసహనంగా వుంది.

ఇంత కాలమూ ఒక మామూలు పరిచయస్థుడిగానే పరామ రెడ్డి యీ రోజు యింత ఆసక్తిని ఎందుకు చూపిస్తున్నాడో అర్థంకా లేదు.

"చెప్పండి" అతన్ని సాధ్యమైనంత త్వరగా వదిలించుకోవా కున్నాడు సాగర్.

"మరేంలేదు బాస్! నువ్వు బ్రహ్మచారివని నేను, కాదు పెళ్ వాడివి మాత్రమే అని మా సూరిగాడు పందెం కాసుకున్నాం. సో! న ఏ కోవలోకి చెందినవాడివో చెబితే సంతోషిస్తాం."

రెడ్డి ఎంత మొండిఘటమో తెలుసు.



తిక్కగా జవాబు చెప్తే యింకా రెచ్చిపోతాడు. పైగా కాపాడటానికి చంద్రహాస కూడా సీటులో లేడు....'జి.యం.'తో మీటింగ్‌కి వెళ్ళినట్టున్నాడు.

"చెప్పు సోదరా?" రెట్టించాడు రెడ్డి.

సాధ్యమైనంత సున్నితంగా సమస్యని పరిష్కరించుకోవాలనుకుంటూ "మీరే కరెక్ట్. నేను బ్రహ్మచారిని" అన్నాడు.

"నేను నమ్మను" అంటూ ముందుకొచ్చాడు సూరి.

"మీ నమ్మకంతో నాకు పనిలేదు" ఘాటుగా జవాబు యిచ్చాడు సాగర్.

"అలా సీరియస్‌గా తీసుకుంటే ఏం బాగుంటుంది సాగర్! పైగా మనమంతా ఒకచోట పనిచేసే వాళ్ళం" నచ్చచెప్పబోయాడు రెడ్డి.

"ఒకచోట పని చేస్తున్నా ఒకేలాంటి వ్యక్తులం కాదుగా" సాగర్ కూడా అంత షార్ప్‌గానే జవాబు చెప్పాడు- "అంచేత యిక నన్నిబ్బంది పెట్టకుండా వదిలేస్తే సంతోషిస్తాను."

"సరైన జవాబు చెప్పకపోతే ఎలా వదిలిపెట్టాలి?" అదో దేశ సమస్యలా రియాక్టవుతున్నాడు రెడ్డి-పైగా నువ్వు బ్రహ్మచారివి కాకపోతే నేను సూరిగాడికి పార్టీ యివ్వాలి."

సాగర్లో సహనం నశించిపోయింది. "చెప్పానుగా రెడ్డీ! నేను పెళ్ళి కానివాణ్ని మాత్రమే కాదు బ్రహ్మచారిని కూడా."

పకాల్న నవ్వాడు రెడ్డి. "ని జవాబు ఎలా వుందో తెలుసా?"

తన అసాధారణమైన వాగ్ధాటిని ప్రదర్శించి తన భజన బృందం ముందు ప్రతిభని నిరూపించుకోవాలనుకుంటూ అన్నాడు- "వెనుకటికి ఓ పెళ్ళయిన మగాడు సీరియస్‌గా యింటికొచ్చి భార్య సుజాతని నిలదీశాడట...."

"ఏమని?" అడిగాడు సూరి.

"ఫలానా రామంగాడు ఈ వీధిలో వున్న ప్రతి ఇంటి ఆడదాన్ని అనుభవించేవాడటగా అని....దానికి సుజాత వెంటనే రియాక్టయి అదేంటి అలా అంటారు? వీధి చివర పుల్లారావు భార్య యింకా అతడికి లొంగలేదుగా అంటూ టక్కున జవాబు చెప్పిందట."

ఘొల్లుమన్న భజన బృందంలోని ఓ వ్యక్తి "అంటే ఆ రాపు
గాడితో సుజాతకీ సంబంధం వున్నట్టేగా?" అన్నాడు రెడ్డి సెన్సా
హ్యూమర్‌కి వుబ్బితబ్బిబ్బవుతూ.

"మరంతేగా....ఇప్పుడు సాగర్ జవాబు నాకు ఆ వైపులోనే ఆ
పించింది

"ప్లీజ్ లీవ్ మి" నచ్చచెప్పాడు సాగర్- "వర్కింగ్ అవర్స్‌లో
ఇలాంటి చర్చ నాకిష్టం వుండదు."

"పిచ్చినాన్నా! చాలా ఒప్పందాలు, అండర్‌స్టాండింగ్స్ వర్కింగ్
అవర్స్‌లో సెటిలవుతాయి. పార్కుల్లో పరాకాష్టకి చేరుకుని ఆ తర్వాత
హోటల్ గదుల్లోనో ఫినిష్ అవుతుంటాయి."

లాస్య స్తబ్ధురాలయినట్టుగా చూసింది.

సాగర్‌తోబాటు తను పార్కులో వుండటాన్ని తెలుసుకున్న
ఇప్పుడు తమ ఇద్దర్నీ ఎగతాళి చేసే కార్యక్రమంలో నిమగ్నమ
పోయాడు.

అవమానభారంతో ఆమె గొంతు పిడచకట్టుకుపోయింది.

అనికాదు....అసలు సాగర్ అలా పిరికివాడిలా ఇంకా చర్చ
పొడిగించడమూ ఆమెకి నచ్చటం లేదు.

"అలా రియాక్ట్ కాకు" రెడ్డి అన్నది లాస్యని వుద్దేశించే.
సాగర్ని చూస్తూ "అవును బ్రదర్! మగాడన్నాక ఆ మాత్రం అనుభ
వుండటం తప్పు కాదు" అన్నాడు లాస్యని ఇంకా రెచ్చగొడుతూ.

"వాట్ డు యు మీన్?" సాగర్ ఆవేశంతో కంపించి
న్నాడే తప్ప. రెడ్డిపై విరుచుకుపడలేకపోయాడు.

బహుశా రెడ్డికున్న బ్యాక్‌గ్రౌండు ఏమిటో తెలిసి సాగర్
హీనుడైపోయాడేమో?

"ఈ మధ్యనే ఎక్కడో ఓ జోక్ చదివాను సాగర్" రెడ్డి
తన ప్రతాపాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేశాడు. మియామీ
హోటల్లో అలెన్ అనే నీలాంటి ఓ పెద్దమనిషి స్టే చేస్తున్నా
రాత్రి రెస్టారెంట్‌లో అతడు మందు కొడుతుంటే ఓ ప్రాస్టిటూ
వచ్చింది. అతడ్ని చూస్తూ రాత్రికి కంపెనీ యివ్వనా అందట. రేటు



గాదు. రాత్రికి వంద డాలర్స్ అంది. అలెన్ ఓ రెండు నిమిషాలు ఆలో
చించాడు. సరే వంద డాలర్లు యివ్వటానికి నాకెలాగూ అభ్యంతరం లేదు.
కాకపోతే రాత్రంతా మొత్తం చీకటిలోనే వ్యవహారం సాగిస్తాను. దానికి
నువ్వు అభ్యంతర పెట్టకూడదూ అన్నాడు. ఓ.కె! అనేసింది. ఆ రాత్రి
పదిగంటలగల్లా అతడి హోటలు రూంకి వచ్చిందావిడ లైట్సు ఆర్పే
రాదు."

ఓ బూతు జోకులోని వినోదాన్ని ఆస్వాదిస్తూ రెడ్డి స్నేహితులు
మంత్రముగ్ధుల్లా అతడు చెబుతున్న కథ వింటున్నారు.

"మొదటిసారి అయింది చీకటిలోనే.... తర్వాత పది నిమిషాలు
రెస్టు చీకటిలోనే....మళ్ళీ మొదలైంది. అలా రెండు గంటల వ్యవధిలో
ఆరుసార్లు ఎన్‌కౌంటర్స్ పూర్తవగానే అలసిపోయిందా స్త్రీ. ఏడోసారి
మళ్ళీ మొదలుకాగానే పైగా యింకా చాలా దమ్ముకోనే కలియబడ్డ
'అలెన్ని' అభినందిస్తూ నీ శక్తికి నా జోహార్లు అనగానే ఓ మగాడి కంఠం
ఇర్రిటేటింగ్‌గా జవాబిచ్చింది."

"ఏమని?" సూరి అడిగాడు.

"చూడు అమ్మాయీ! మీ అలెన్ రెండు గంటలనుంచి బయట నిల
బడి యిప్పటికి ఆరుగుర్ని గదిలోకి పంపాడు. అంచేత యింతవరకూ
చేసింది అలెన్‌గా భావించి నా మగతనాన్ని అవమానించకూడదని తెగేసి
చెప్పాడట."

పగలబడి నవ్వారంతా.

"అయితే ఇప్పుడు ఈ జోక్ చెప్పటంలో నీ ఉద్దేశ్యమేమిటి
రెడ్డీ" అడిగారెవరో.

"సింపుల్ మిత్రమా!" రెడ్డి తోడేలులా నవ్వాడు. "గాడి తప్పిన
ఆడదానితో సంబంధం పెట్టుకున్న మగాడు పైగా ఆర్థికమైన యిబ్బందు
లతో కొట్టుకు చస్తున్నవాడు దొరికిన ఆడదాన్ని అనుభవించడు. దానితో
అతనెలా వ్యాపారం చేస్తాడూ అని చెప్పడం నా ఉద్దేశ్యం."

ఉద్విగ్నంగా పైకి లేచిన సాగర్ యిక ఆఫీసులో నుంచి మరో
సెకనుకి వెళ్ళేవాడే.

అదిగో....

అప్పుడు చూశాడు ఆఫీసు ఎంట్రన్స్ దగ్గర నిలబడ్డ చంద్రహాసని.

అతనొచ్చి ఎంతసేపైందో తెలీదు.

కానీ సాగర్ ముఖకవళికల్ని బట్టి అతనెంత హర్టయిందీ గ్రహించాడు.

"మగాడివయ్యుండీ అలా బెంబేలుపడటం షేమ్ మిస్టర్ సాగర్." పెదవులకి నవ్వు పులుముకుని తన సీటులో కూర్చుని "పైగా రెడ్డి చెప్పిన జోక్ అంత వల్గర్‌గా ఏమీ లేదే" అన్నాడు వాతావరణాన్ని తేలిక పరుస్తూ.

"మీకు తెలీదు సార్" సాగర్ అస్థిమితంగా కదిలాడు. "పనిగట్టుకుని ఎవర్నో హర్ట్ చేస్తున్నాడు."

"రెడ్డి పని అదేగా....అప్పుడు నువ్వేం చేయాలి....సర్దాగా నవ్వేయాలి. లేదా చేతనైతే రెడ్డి అంత డబ్బున్నవాడు కాగలిగింది అలాంటి వృత్తి మూలంగానేనా అని అడగ్గలగాలి....అంతేగా రెడ్డీ!"

రెడ్డి మొహంలో కత్తివాటుకి నెత్తురుచుక్క లేనట్టుగా మారింది.

"మీరు...."

"చెప్పు."

"నన్ను అవమానిస్తున్నారు."

"ఛఛ....నీ వృత్తేమిటో సాగర్‌కి తెలియచెబుతున్నాను."

"నాకు డాఫర్‌లా డబ్బు సంపాదించాల్సిన అవసరం లేదు."

"ఇప్పుడా....ఇంతకుముందా?"

"ఇలా అనడంలో ఏమిటి మీ వుద్దేశ్యం?"

చంద్రహాస ఒక పై అధికారిగానే కాక అనుభవంలో, వయసులో పెద్దవాడిలా చెప్పాడు. "యూ సీ మిస్టర్ రెడ్డీ....ఎప్పుడూ బురదలో తిరిగే పందికి అతి యిష్టమైనది బురద కంపే తప్ప ఫ్రెంచి పెర్‌ఫ్యూమ్ కాదు. నీచంగా బ్రతికేవాడికి నీచమైన ఆలోచనలే తప్ప వేదసారం రుచించదు. ఈ చిన్ని సత్యం తెలుసుకోటానికి పెద్ద మేధస్సు అవసరమంటావా అలా చూడకు....నన్ను ఏ పంజాబ్‌కో, కాశ్మీర్‌కో ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ఛాలెంజ్ చేయకు. చేయించడం నీ వల్ల కాదు. చేయించినా వెళ్ళటానికి సిద్ధపడే నన్ను బెదిరించడం నీ తరం కాదు. సో....ఇకముందు నోరు కంట్రోల్లో వుంచుకో. కల్లు కాంపౌండ్‌లో నాటు తాగే లోఫర్‌లా ఆఫీసు



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAJAMPALEM.

అట్మాస్ఫియర్‌ని పాడుచేయకు. నేను చెప్పిందేమిటో నీకు స్పష్టంగా అర్థమైందనుకుంటాను."

"నేను అట్మాస్ఫియర్‌ని పాడు చేయటంలేదు. పాడవుతున్న ఆఫీసు స్టాఫ్ కథల గురించి తెలుసుకుని పాడుకాకుండా చూడాలని ప్రయత్నిస్తున్నా."

"నువ్వెవడివి నాకు చెప్పటానికి" టక్కున అడిగాడు సాగర్. అది చంద్రహాస సపోర్టు మూలంగా తెచ్చుకున్న ధైర్యమో లేక కుంచించుకుపోతున్న లాస్యని చూస్తుంటే పెరిగిన ఉక్రోషమో ఆవేశంగా అనేశాడు. "నువ్వేమన్నా ఆఫీసుని ఉద్ధరించే సంస్కర్తవా....నీకంటూ ఓ కేరెక్టరు లేదే పార్కులో ఓ ఆడా మగా కలుసుకుని మాట్లాడుకున్నంత మాత్రాన అదేదో నేరమన్నట్టు ఎలా కామెంట్ చేయగలుగుతున్నావ్."

చంద్రహాస విభ్రమంగా చూశాడు ఆ చివరి వాక్యం వింటూ.

లాస్య అప్పటికే చంద్రహాసని సమీపించి "నాకు అర్జెంటుగా లీవ్ కావాలి సర్" అంది.

'ఎందుకూ' అని అడగలేదు చంద్రహాస. అడిగితే జవాబుకన్నా ముందు ఆమె బావురుమనేట్టుంది.

అసలు లాస్య, సాగర్‌లు బయట కలుసుకున్నట్టు ఇంతవరకూ చంద్రహాసకి తెలీదు.

అది నేరమని కాదు.

ఏ విషయమైనా నిరభ్యంతరంగా చర్చించే సాగర్ మాటమాత్రం ఎందుకు చెప్పలేదో అర్థం కానట్టుగా చూసి "ఓకే మిస్ లాస్యా" అన్నాడు వెంటనే పర్మిషన్ ఇస్తున్నట్టుగా.

ఆమె వెంటనే బయటికి నడిచింది ఎవర్నీ చూడకుండా....

సాగర్ గొంతుక్కి ఏదో అడ్డం పడినట్టుగా వుంది.

* * * *

"సో....ఈ రెండు రోజులూ నువ్వు ఆఫీసుకి వెళ్ళకపోవటానికి కారణం ఇదన్నమాట" అంది లీనా ఈజీగా నవ్వేస్తూ.

రాత్రి తొమ్మిది కావస్తూంది.

హాస్టల్ సద్దుమణిగిందీ అప్పటికే.

మొదటిరోజు లాస్యకి ఒంట్లో బాగోలేదేమో అనుకున్న లీనా రెండో రోజు కూడా లాస్య ఆఫీసుకు వెళ్ళకపోయేసరికి సాయంకాలం వస్తూనే డాక్టరు దగ్గరికి వెళదామంది.

లాస్య తప్పించుకోబోయింది.

లీనా బలవంతం చేసేసరికి ఇక లాభం లేదనుకుని జరిగింది చెప్పింది.

"ఇప్పుడు నీ ముఖం చూస్తే ఎలా వుందో తెలుసా లాస్యా? ఇష్టం లేని మగాడితో బలవంతంగా మూడు రాత్రులు గడిపినట్టుంది."

లీనా ఇలా మాట్లాడటం కూడా ఆమెకి నచ్చలేదు.

అలా నిర్లజ్జగా మాట్లాడటం లీనాకి అలవాటని తెలుసు. కా యిప్పటి మానసిక స్థితిలో ఆమె ప్రయోగిస్తున్న మాటలు ఆమెను మరింత గాయపరిచాయి.

"ఎందుకంతగా రియాక్టవుతున్నావు? ఈ సంఘం రెండు నాల్కల నీతితో నాశనం చేసే మేల్ హిపోక్రిట్స్‌తో నిండిపోయి వుందని చెప్తూనే వున్నానే. తొమ్మిదో నెల గర్భవతి ఒంటరిగా దొరికినా లేదా తొమ్మిది సంవత్సరాల ఆడపిల్ల చిక్కినా వయసు తారతమ్యాలు, స్థితిగతులతో ప లేకుండా అనుభవించి వదిలేసే నరహంతకులు మన చుట్టూ వున్న మను షులను గొంతువిప్పుకుని నీవు దెబ్బతిన్న ఆడపులిలా మరీ మోష పెడు తున్నావు.

ఇంకా ఎందుకు బాధపడుతున్నావు? ఎన్ని ముళ్ళను చుట్టూ వుం కున్నా పువ్వులా బ్రతకాలీ అనుకుంటే నవ్వుకి తిలోదకాలిచ్చి కళేబరంలా కాలిపోతే తప్ప సుఖం లేదే అంటే వినవేం? మగాడు ముళ్ళలా నీ మీద దూసుకువచ్చినప్పుడు ఆడపిల్లగానో, పిల్లిగానో కాక ప్రభంజనంలా ప్రతి తిరుగుబాటు చేస్తే తప్ప ముళ్ళకు తునకలు కావని నీ గుండెల్ని మాటల్ చీల్చి సర్జరీ చేస్తున్నానని భావించాను....



ఇంత పిరికిదానిలా పరుగెత్తుకొచ్చేశావేం? అదే నీ ప్లేస్‌లో నేనుంటే వాడి గుండెల మీద తన్నేదాన్ని. లేదూ...." ఆగింది క్షణంపాటు.

"ఆ సాగర్ అనే వ్యక్తి మీద నిజంగా ఇష్టం వుంటే అవునూ ఇద్దరం రోజూ బెడ్ మీద పొర్లుతున్నాం అని చెప్పి రెడ్డిగాడికి షాకిచ్చేదాన్ని. ఇంకా ఒళ్ళు మండితే సాగర్‌ని కలవు పెట్టమని చెప్పి ఆ గ్యాంగు నంతా ఉడికిస్తూ బయటికి వచ్చేదాన్ని. అలా తెల్ల మొహం వేయడం కాదు లాస్యా! ఈ సంఘం నిండా నిన్ను వేపుకుతినే రెడ్డిగాళ్ళే వుంటే ఎంత మందినుంచి ఎంతకాలమని తప్పించుకుంటావే? ఏం....నిన్ను శాసించ దానికి వాడేమన్నా ఈ దేశాన్ని పాలించే డిక్టేటరా....? లేక నిన్ను కాల్చి పారేసే టెర్రరిస్టా?"

ఆమె ఇంకా తలవంచుకునే వుంది.

"అలా తల వంచుకోవడం కాదు లాస్యా! వీలైతే తిరగబడు.... లేదా అంటే రెడ్డిలాంటి వాళ్ళని యింకా ఏడిపించే కార్యక్రమంలో సాగర్‌తో రెచ్చిపోయి ప్రవర్తించు."

"కానీ...." లాస్య కంపించిపోతూ అడిగింది "అలా చేయడం మరి కొందరికి అవకాశం యివ్వడం కాదూ?"

"లేదు. అలా సాగర్ మనసేమిటో కూడా తెలుసుకునే అవకాశం చిక్కుతుంది. ఒకవేళ నీ మీద యిష్టం వున్న మగాడే అయితే నీకు సహకరిస్తాడు. లేదా గుడ్‌బై చెప్పి నీకు దూరమవుతాడు."

ఆమె స్తబ్ధుగా చూసింది.

సాగర్ దూరంకావడమనే ఆలోచన ఆమె జీర్ణించుకోలేకపోతూంది. కానీ ఎందుకు రెడ్డికి గట్టిగా బుద్ధి చెప్పాలని వుంది. లీనా చెప్పినట్లు యీ సంఘంలో ఎక్కువ శాతం రెడ్డిలాంటి వాళ్ళే అయితే వాళ్ళందరి కోసం కుంచించుకుపోతూ బ్రతకడం కాక, అవసరమైతే అవకాశమేర్పడితే

ఆడదానిగా విస్తరించిపోవాలనుంది. తను నమ్మే నైతికవిలువల్ని కాపాడు
కుంటూనే సాగర్ ఏమిటో తెలుసుకోవాలనుకుంది.

సరిగ్గా ఇదే సమయంలో-

చంద్రహాస తన ముందు కూర్చుని పండు కొడుతున్న సాగర్‌ని
అడిగాడు-

"చెప్పు సాగర్! నువ్వూ, లాస్య పార్కుకి వెళ్ళారా?"

తల వంచుకున్నాడు సాగర్.

"అంటే తప్పు చేశారన్నమాట?"

"లేదు సర్!"

"మరి చేసినట్టు తలెందుకు వంచుకుంటున్నావు?" సైకలాజికల్‌గా
డీల్ చేస్తున్నట్టుగా అన్నాడు చంద్రహాస. "అలా ఆడా మగా కలిసి తి
గటం తప్పు కాదు సాగర్! నలుగురూ కామెంట్ చేస్తున్నారని కంగా
పడటం తప్పు ...కంగారుపడ్డారా అంటే వాళ్ళ మనసులు క్లీన్‌గా
లేనట్టే."

ఎందుకో ఖండించలేకపోయాడు సాగర్.

అతడి స్థానంలో మరెవరున్నా ఆర్గ్యూ చేసేవాడేగానీ చంద్రహా
గారి ఫ్రెండ్‌నెస్‌కి జంకాడు.

అసలు ఏ విషయంలో పార్కులో కలుసుకున్నారని అడగలే
చంద్రహాస.

"భయపడుతున్నావా?" అన్నాడు వున్నట్టుండి.

"దేనికి?"

"రెడ్డితో గొడవైనందుకు."

మాట్లాడలేదు అతను.

"ఇంత భయస్థుడివైతే ఎలా సాగర్?"

"అదికాదు సర్! నిజంగా రెడ్డి కక్ష పెట్టుకుని నన్ను ఎక్క
మన బ్రాంచికి ట్రాన్స్‌ఫర్ చేయిస్తే...."



"వెళ్ళాలి."

"కానీ...."

"ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఇంకా నాకు చదువుకోవాల్సిన తమ్ముడు, పెళ్ళికావాల్సిన చెల్లెలూ వున్నారు. ఈ పోటాపోటీ జీతంతో ఇల్లు గడవటం ఎలా సాధ్యమవుతుంది?"

"నీకన్నా తక్కువ సంపాదించేవాళ్ళు ఈ దేశంలో చాలామంది వున్నారు."

సాగర్ మౌనంగా తలదించుకోగానే క్షణం పరిశీలనగా చూసిన చంద్రహాస అన్నాడు "అయినా రెడ్డి అంత సమర్థుడని ఎలా అనుకుంటున్నావు? వాడి మామ సెంట్రల్ మినిస్టర్ అయితే మాత్రం అడగ్గానే అందరినీ ట్రాన్స్‌ఫర్లూ గట్రా చేయించటానికి మన ఫ్యాక్టరీ ఏమైనా వాడి బాబు సొత్తా? పబ్లిక్ సెక్టార్....అంచేత నువ్వేం దిగులుపడకు."

చర్చ అక్కడితో ఆగలేదు. ఆపాలని లేదు చంద్రహాసకి. చాలా రోజుల్నుంచీ అతడి మనసులో వున్న ఆలోచనకి రూపం యివ్వటానికి యింతకన్నా మంచి అదను రాదన్నట్లుగా టక్కున అడిగాడు- "లాస్య గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

ఉలికిపాటుగా చూశాడు సాగర్.

"ఈ ప్రశ్న నేను ఎందుకడిగిందీ తర్వాత చెబుతాను. ముందు నా ప్రశ్నకి జవాబు చెప్పు."

చెప్పకపోతే వదిలిపెట్టేట్టు లేడని బోధపడిపోవడంతో నెమ్మదిగా అన్నాడు "మంచి అమ్మాయి."

"అంటే...." క్షణం ఆగి "మంచి భార్య కాదగ్గ మంచి అమ్మాయి అంటావా?" అన్నాడు అతను.

సాగర్‌కి ముచ్చెమటలు పోశాయి. ఇలాంటి ప్రశ్న అతనూహించలేదు.

"మొహమాటపడకు సాగర్! ఒకవేళ లాస్యని పెళ్ళిచేసుకోవాల్సి పరిస్థితి వచ్చిందనుకో...."

"కానీ...." తత్తరపడిపోతున్నాడు సాగర్.

"షేక్ కైపోకు.... అలాంటి ఆఫర్ వస్తే నీ నిర్ణయం ఏ వుంటుంది?"

అణువణువునా నిక్షిప్తమైన స్వప్నశకలాలు కదిలిన తేనెటీగ విచిత్రమైన అనుభూతికి గురిచేస్తుంటే....

ఆవలి తీరంలో నిలబడ్డ లాస్య రూపం అంతఃస్వరలహరి దూరంకాని దూరాన్ని సృష్టించి గుండె కాన్వాసుపై గోరువెచ్చని రం లను అద్దుతుంటే....

ఏ అసమగ్ర కావ్యానికో అందమైన ముగింపు దొరికినట్టుగా ఊహలు సంగీతం నేర్చుకుని జీవితాన్ని సజీవం చేసే గానానికి సిద్ధ జ్యోత్స్నవల్లరి అల్లరికి మనసు ముకుళించుకుపోతున్నట్లు విడియంగా పిస్తోంది.

"సో....నీకు అభ్యంతరం లేదన్నమాట?"

ఎందుకుండాలి? అడ్డు గీతల్లా సాగిపోతున్న తన ఆలోచనలకి అ ఊహ నిలువు గీతలుగా కలిసి యిద్దరి కోసం అవసరమైన పంజర దర్శనమిస్తుంటే చెయ్యెత్తి చందమామని అందుకున్నంత అదృష్టా తనెలా కాదనగలడు?

"కానీ లాస్య కూడా అంగీకరించాలిగా?"

"అంగీకరిస్తుందన్న నమ్మకం నాకుంది" చంద్రహాస మృదు నవ్వేశాడు. "ఎలా అని నువ్వడిగితే నా దగ్గర జవాబు లేదు సాగర్! అంగీకరించి తీరుతుంది. అయితే ఆమె తనంతట తానుగా నీకు చెప్ప చెప్పలేదు....నువ్వే కదపాలి. ఎందుకంటే ఆమె భర్త నుంచి చట్టబద్ధ విడిపోయినా, కన్నెపిల్లలా కళ్ళను అరమోడ్పులుగా మార్చి తన అ నీకు అర్థమయ్యేట్టు చెప్పలేదు కాబట్టి...."



హఠాత్తుగా అక్కడ నిశ్శబ్దం ఆవరించింది చాలా సేపటిదాకా.

తాగిన మైకంకన్నా లాస్యకి భర్త కావడమనే ఆలోచన సాగర్ని ఎంత ఉత్సాహాన్ని అందించిందీ అంటే బయట చీకటి చాలా అందంగా కనిపిస్తుంది....నిస్సారంగా అనిపించిన జీవితం కొత్త కాంతుల్ని చిమ్ముతున్నట్టు సంబరంగా వుంది.

కాని ఎలా?

లాస్యకి తన మనోభావాల్ని ఎలా చెప్పడం?

ఒకవేళ ఆమె కాదంటే....

కాదనదన్న నమ్మకం వుంది. కాబట్టే తనపై అంత ఆసక్తి చూపిస్తోంది.

అసలు అస్పష్టంగా తన మనసులోని భావానికి యింత స్పష్టమైన రూపాన్నిచ్చింది రెడ్డి తొందరపాటే అయితే యిప్పుడతడి మీద సాగర్కి కోపం లేదు.

ఏం చెయ్యాలో నిర్ణయించుకున్నాడు సాగర్ ఆ క్షణంలోనే.

* * * * *

ఉదయం ఎనిమిది గంటలకల్లా ఆఫీసులో అడుగుపెట్టిన సాగర్ ఎవరో మంత్రించినట్టు సరాసరి లాస్య టేబుల్ దగ్గరికి నడిచాడు.

వస్తుందో రాదో అనుకున్న లాస్య ఆ రోజు వుదయమే కనిపించటంతో పరిస్థితులన్నీ తనకనుకూలంగానే వున్నాయన్నంత సంతోషమనిపించింది సాగర్కి.

రోజూకన్నా లాస్య ఈ రోజు ఎక్కువగా అలంకరించుకుని వచ్చింది. ఆఫీసుకి అప్పటికే వచ్చిన రెడ్డి, అతడి మిత్రబృందం కూడా సాగర్ గురించి అలానే అనుకుంటున్నారని సాగర్కి తెలీదు.

"హల్లో!"

సాగర్కన్నా ముందు లాస్యే పలకరించింది.

"హలోండి!"

ఎప్పుడూ లేనిది అంతగా చూస్తుండగా ఆమె మాట్లాడటానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తోంది.

ఓరకంట అందర్నీ గమనించిన సాగర్ సంకోచించలేదు.
ఆమెకి అభిముఖంగా సెటిలైపోయాడు. "రెండు రోజులూ ఏ
య్యారు?"

సాగర్‌తో చనువుగా వుండాలని, రెడ్డి బృందాన్ని ఇంకా ఏడిపించా
లని బలంగా తీర్మానించుకుని ఆఫీసుకి వచ్చినా యీ క్షణందాకా తన ఆ
చనలకి రూపం ఎలా యివ్వాలో తెలీక మథనపడిన లాస్య ఇప్పుడు సా
దూకుడ్ని చూసి తనూ రెచ్చిపోయింది.

అతడూ తనలానే ఆలోచిస్తున్నాడా?

"మీరు మాట్లాడ్డం లేదు."

తనకు సమీపంలో చంద్రహాసలాంటి ఓ బాస్ సపోర్ట్‌గా వు
దన్న ధీమా అతనికి వుత్సాహాన్ని కలిగిస్తుంది. "వూరెళ్ళారా?"

"లేదు....హాస్టల్లోనే వున్నాను."

"వెళ్ళారనుకున్నాను."

"ఎక్కడ?"

"హాస్టల్లో."

విస్మయంగా చూస్తోంది- "అలాగా!"

"అవును....వెళ్ళారనుకున్నాను."

"ఎక్కడికి?"

"ఊరికి."

"వెళ్ళలేదంటున్నాగా?"

"ఇప్పుడు తెలిసింది."

"ఏమని?"

"హాస్టల్లోనే వున్నారని."

టాపిక్ ఒకేచోట దొర్లుతూంది. అయినా వుత్సాహంగానే
లాస్యకి.

ఆడదానిగా తనేం చేసి రెడ్డిని ఉడికించాలని ఆలోచించిందో
తంగా అదే పని తను చేస్తూ సాగర్ అందర్నీ కలవరపరుస్తున్నా
పిరికివాడనుకుంటున్న సాగర్ ఇలా ప్రవర్తించడం ఆమెకు
వుంది.



"సో! హాస్టల్లోనే వున్నారన్నమాట."

"మరేం...."

"ఎందుకున్నారు?"

"ఊరెళ్ళలేదు కాబట్టి."

"ఎందుకు వెళ్ళలేదు?"

"హాస్టల్లో వుండాలనిపించింది కాబట్టి."

"ఎందుకలా అనిపించింది?"

"ఊరెళ్ళాలనిపించలేదు కాబట్టి!" అనేసిన లాస్య యింకా సాగర్ అదే టాపిక్‌ని పొడిగించబోతుంటే గొంతు స్థాయి తగ్గించి నెమ్మదిగా అంది-"ఏమిటీ రెచ్చిపోతున్నారు?"

తొట్రుపడ్డాడు సాగర్. నిజమే! రెడ్డి బృందం ఫ్రీజ్ అయినట్టు రెప్పలార్చకుండా చూస్తున్నారు. "మరోలా అనుకోకండి. వాళ్ళని ఏడిపించాలనిపించింది" తనూ రహస్యంగా చెప్పాడు.

లాస్య పెదవులు మృదువుగా విచ్చుకున్నాయి.

ఆమె తల వంచుకునే ఆలోచిస్తూంది.

ఒంటరితనపు బడలికతో అందరిలో ఉన్నా ఏకాంతంగా కూర్చున్న భావంతో నలిగిపోతున్న తనకు బహుమతిలాంటి సన్నివేశం సృష్టించి ఇతడేం ఇంత అలజడికి కారణమవుతున్నాడు?

చీకటి గదిలో వున్న తన దగ్గరకు లేత ఎండ కిటికీలో నుంచి ఎగిరొచ్చిన గోరింకలా సమీపించి చిత్రమైన గుసగుసల భాషతో అలసిన గుండెపై అత్తరు, పన్నీరూ జల్లి అశాంతిని కలిగిస్తున్నాడేం?

"ఇక చాలు....వెళ్ళండి" అంది ఇది ఆఫీసని గుర్తుకొచ్చినట్టుగా.

వెళ్ళేవాడే....అదిగో అప్పుడు గుర్తుకొచ్చింది రాత్రి చంద్రహాసతో జరిగిన చర్చంతా.

ఇప్పుడు జరిగిందంతా కలలా అనుకోవడం యిష్టంలేదు.

పరాధీనమైన గుండెతో భిక్షువనిగా ఓ మూల కూర్చోవడంకన్నా మనసులోని మాటని ఆమెకు చెప్పి. బదులేమిటో తెలుసుకుంటే తప్ప గాంతి లేదు.

"నువ్వు కావాలి లాస్యా" అనే మంత్రాక్షరాలని జపించుకుంటూ

నేడు కాకుంటే రేపైనా ఓ వానచినుకు పడి మనసుని సేదదీర్చగలదన్న ఆశతో ఎదురుచూసే ఓపిక లేదు.

ఇన్నాళ్ళ నిక్షిప్తమైన వ్యూహ బహిర్గతమైంది నిన్నరాత్రే అయితే ఈ రాత్రిలోగా లాస్యతో ఆ విషయం చర్చించాలి.

అందుకే అన్నాడు ఆందోళన్ని అదిమిపెడుతూ-"

"మీతో మాట్లాడాలి లాస్యా!"

"మాట్లాడుతున్నారుగా?!"

"ఇదికాదు...." ఇప్పుడు పరిసరాల్ని గమనించలేదు సాగర్.

"ఇక్కడ కాదు....చాలా పర్సనల్‌గా డిస్కస్ చేయాలి, సో! మీరు నాతోబాటు హాఫ్ డే సెలవు పెట్టి వస్తున్నారు. దట్సాల్."

ఆమె కళ్ళలోకి చూడలేనట్టు వెంటనే లేచి తన సీటు దగ్గరికి వెళ్ళాడు.

లాస్య అతడి మాటలకి ఎంత పులకరించిందీ సాగర్‌కి తెలీదు. అదికాదు....ఎప్పుడూ దేనికైనా అభ్యర్థించి మాట్లాడటమే అలవాటున్న సాగర్ యీ రోజు హాఫ్ డే సెలవు పెట్టమని అడగలేదు....

ఆదేశించాడు.

శూన్య హృదిపై చిలికిన తుషార బిందువులా అనిపించిన సాగర్ గెలిచాడు.

ఆఫీసులో అంతా అప్రతిభులయ్యేట్టు లంచవర్ నుంచీ సాగర్, లాస్య లిద్దరూ కనిపించలేదు.

ఎక్కడికి వెళ్ళిందీ ఎవరికీ తెలీదు.

కాని....

ఎందుకు వెళ్ళిందో చంద్రహాసకి ఒక్కడికే తెలుసు.

* * * * *

"చెప్పండి" అంది లాస్య హుస్సేన్‌సాగర్ రెయిలింగ్‌ని ఆనుకుని నీటిలోకి చూస్తూ.

అంతవరకూ బాగానే వున్నాడు సాగర్ కానీ ఆమె 'చెప్పండి' అనేసరికి గొంతు తడారిపోయింది.

చాలా చెప్పాలనుకున్నాడు, చాలా మాట్లాడాలనుకున్నాడు యిక్క



డికి వచ్చేదాకా.

సన్నగా ప్రకంపించిపోతున్నాడు సమయం వచ్చేసరికి.

ఇప్పుడతడు వచ్చింది ఎవరి గురించో మాట్లాడటానికి కాదు. తన గురించి కేవలం తన జీవితానికి సంబంధించిన అతి ముఖ్యమైన విషయం చర్చించటానికన్న ఆలోచన అతడ్నెంత వుద్విగ్న పరిచిందీ అంటే నిశ్చలంగా నిలబడలేకపోతున్నాడు.

ఒకవేళ ఆమె కాదంటే....

నీలో ఏం చూసుకుని యిలా అడగ్గలుగుతున్నావని చీదరించుకుంటే....

దూరంగా పోలీసులు హుస్సేన్ సాగర్లోంచి ఓ శవాన్ని బయటికి తీస్తున్నారు.... ఆసక్తిగా చేరిన జనం నిశ్శబ్దంగా చూస్తున్నారు.... ఇదేమీ పట్టని నీటి మధ్యలో నిలబడ్డ బుద్ధుడు ఎండకీ వానకీ ఎంత యిబ్బంది పడాల్సి వస్తున్నదీ మననం చేసుకుంటున్నట్టు మౌనంగా వున్నాడు.

సాగర్ని మించిన టెన్షన్‌లో నలిగిపోతోంది లాస్య.

రమ్మని ఆదేశించిన సాగర్ చర్చించాలనుకుంటున్నదేమిటో ఆమె వూహించలేకపోతూంది.

అసలు సాగర్ ఇలాంటి సాహసాన్ని ప్రదర్శించడం ఆమెకి తెలిసీ యిదే తొలిసారి.

ఒకవేళ అతడు అడిగేది అతడికి మాత్రమే కాక తమ యిద్దరికీ సంబంధించింది అయితే ఏం జవాబు చెప్పాలో ఆమెకి తెలీని స్థితిలో వుంది.

"మీరు మాట్లాడ్డంలేదు" అంది యింకా దిగువ నీటిలోకి చూస్తూ.

"అవును.... చాలా వేడిగా వుంది కదూ."

"వేడి మూలంగానే మాట్లాడలేకపోతున్నారా?"

కన్ఫ్యూజన్‌లో ఎంత అవివేకంగా మాట్లాడిందీ బోధపడిపోయింది.

"కొంచెం ఇబ్బందిగా వుంది. అంతే!" ఘరేవో చెప్పాడు.

"వేడి మూలంగానా?"

హేండ్ కర్చీఫ్‌తో నుదుట పట్టిన స్వేదాన్ని తుడుచుకుంటూ

అన్నాడు సాగర్ "ఎండాకాలం అన్నాక వేడి మామూలేగా."

"అసలు ఎండా కాలం వేడిగా ఎందుకుంటుందంటారు?" ఏదో మాట్లాడాలని మాత్రమే కాక ఏం మాట్లాడతాడన్న ఉత్కంఠలో లాస్య కూడా ఏదేదో మాట్లాడుతోంది. "బహుశా ఎండాకాలంలో భూమి సూర్యుడికి దగ్గరగా వుంటుందనుకుంటాను."

"కాదు" టక్కున జవాబు చెప్పాడు సాగర్. "సూర్యుడికి భూమి దగ్గరగా వుండేది జనవరి రెండో తేదీన.... ఒకవేళ మీరన్నదే నిజమైతే జనవరిలో మనకి చాలా వేడిగా వుండాలిగా....అలా జరగకుండా సూర్యుడు దగ్గరగా వున్న సమయంలో మనకి చల్లగా వుండటానికి కారణం చలి కాలంలో పగటివేళ తక్కువై సూర్యకాంతిని ఎక్కువసేపు మనం పొందే అవకాశం లేదు కాబట్టి. పైగా ఆ కాలంలో సూర్యకిరణాలు నేల మీద వాలుగా పడుతుంటాయి."

చెప్పింది తనకు సంబంధం లేని విషయం కావడంతో మామూలు చురుకుదనాన్ని ప్రదర్శించాడు.

క్రీగంట గమనించింది లాస్య.... ఎందుకో అతడి జవాబు తనకే అన్వయించి మాట్లాడినట్టుగా అనిపించింది.

సూర్యుడికి చేరువైన భూమిలా అతడి సమక్షంలో. ఆమెకు అలజడి పెట్టే ఆందోళన వుండదు.... చాలా చల్లని ప్రశాంత వాతావరణంలో సం బడినట్టుగా వుంటుంది.... బహుశా అతడితో ఇలా గడిపే క్షణాలు చాలా స్వల్పం అయినందుకేమో. సూర్యకాంతిని ఎక్కువసేపు పొందని చలి కాలపు పగటిలా హాయిగా వుంటుంది.

"మరో ప్రశ్న అడగమంటారా?" అంది ముసిముసి నవ్వుని బిగపట్టుకుంటూ.

"దేనికి?"

"మీరు ఉత్సాహంగా జవాబు చెప్పేది అప్పుడేగా."

నీరుగారిపోయాడు. "అ! కాదు లాస్యా...."

"తెలుసు. మరి ఏదో మాట్లాడాలని తీసుకొచ్చి మౌనంగా దిక్కులు చూస్తారేం?"

క్షణం గొంతు పెగల్లేదు సాగర్‌కి "మాట్లాడేవాడ్నే లాస్యా! కా



ధైర్యం చాలటం లేదు."

"ఏం.... అలాంటి ప్రమాదకరమైన విషయాన్ని చర్చించబోతున్నారా?" ఆమె చెంపలు కెంపులయ్యాయి.

"ప్రమాదం అవునో కాదో యిప్పటికి నాకు తెలీదు."

"మరి తెలుసుకోవాలని ప్రయత్నించొచ్చుగా."

"ప్రయత్నిస్తాను" ధైర్యాన్ని కూడగట్టుకుంటూ అన్నాడు. "కాని ఒక్కమాట.... విన్న తర్వాత మీరు నన్ను...."

"చెప్పండి" లాస్య కూడా సన్నగా ప్రకంపిస్తూ అంది "కోపం తెచ్చుకోను."

"నేను మిమ్మల్ని...." తనకు తానే సమిథగా, తనకు తానే ఆజ్యం పోసుకుంటూ దహించుకుపోతున్న కొలిమిలా వున్నాడు సాగర్. "ఇష్టపడుతున్నాను."

ఆమె రక్త ప్రసరణం స్తంభించింది క్షణంపాటు. శరీరం అగ్నిగుండంలై సన్నగా వేడిని నింపుకుంటూంది. అయినా తేరుకుంటూ అంది "తెలుసు."

"అదికాదు లాస్యా.... మీరు సరేనంటే నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను."

సుషుప్తిలో ఒక విస్ఫోటనం.... మనోపత్ర శీర్షపు అంచు నుంచి రాలి పడబోతూ ఆగిన వెలుగురేఖ క్షణంలో ఘనీభవించింది. భస్మమైన ఆశల్లో నుంచి ఉవ్వెత్తున లేచిన ఉషోదయం సింధూరాంబరంలో ఒక్కటి వెంటనే తెగి నేలకి జారింది.... ఆమె చూసింది శిలువ మోయటానికి సిద్ధంగా వున్న క్రీస్తులా కనిపించాడు.

ఆమె చూపుల తాకిడికి ఏ గుండె అర పగిలిందో వుద్విగ్నంగా అన్నాడు "క్షమించండి లాస్యా.... నేను తప్పుగా మాట్లాడి వుండొచ్చు.... మీకన్నా పొజిషనులో అల్పుడ్ని. కాదనను. కానీ మిమ్మల్ని నిజాయితీగానే కావాలనుకున్నాను.... మీకు అంగీకారం లేకపోతే సారీ అని ఒక్క మాట చెప్పేసి వెళ్ళిపోండి.... అంతే తప్ప నన్ను అసహ్యించుకోకండి."

ఆమె తల వంచుకుంది.

అదీ అరక్షణంపాటే.

ఆ తర్వాత రైలింగ్‌ని అనుకుని వున్న చేతిని నెమ్మదిగా
బిగుసుకుని వున్న అతడి పిడికిలిని స్పృశించింది చెప్పని చాలా
నలకి అందమైన భాష్యంలా.
తేరుకున్నాడు సాగర్ "థాంక్స్!"
"ఇంకొక్కసారి ఆలోచించండి సాగర్.... కావాలంటే మీ
వాళ్ళతో డిస్కస్ చేయండి. ఎందుకంటే...." ఆమె గొంతు ధ్వని
కృతజ్ఞతాభారంతో. "నేను ఒక మగాడి నుంచి విడిపోయిన ఆడది
నవ్వేశాడు సాగర్. "నేను మిమ్మల్ని అడిగింది చాలా
చాకనే లాస్యా.... కాబట్టి మరోసారి ఆలోచించాల్సిన అవసరం
వాన వెలిసిన ప్రశాంతత యిద్దరిలో.
ఆ రాత్రి చంద్రహాసని కలుసుకున్న సాగర్
చెప్పాడు. అతడికి అన్నల్లేరు.... చిన్న చంద్రహాసని మించి ఆ
వుండరు.
"మనస్ఫూర్తిగా ఆనందిస్తున్నను త్రికరణశుద్ధిగా
దిస్తున్నాను సాగర్."
తాగిన మైకంలో చంద్రహాస నలిక తడబడుతున్నా
అన్నాడు తిలక్ కవితని గుర్తు చేసుకుంటూ...

"ఈ కాలంలో బ్రతుకు- ఈ ప్రపంచాన్ని ప్రతిఫలించ
ఇంటికున్న కిటికీలన్నీ తెరిచి అన్ని పవనాల్నీ ఆహ్వా
నువ్వు చెప్పేదేదైనా నీదై వుండాలి- నీలోంచి రావాలి
ఓంచుకుని రావాలి

మాటలు పేర్చటం కవిత కాదు మంత్రం తంత్రం అ
మళ్ళీ ఈనాడు చిత్రకవితల్నీ అయోమయ బంధాల్నీ
పునరుద్ధరించ

నిగ్రహ ప్రగ్రహాలు లేని భావాశ్వాలని బరిమీద వదల
అన్నా! కవిత్వం అంతరాంతర జ్యోతిస్సీమల్ని

విస్తరించాలి చైతన్య పరిధి
అగ్ని జల్లినా అమృతం కురిసినా



అందం ఆనందం దాని పరమావధి."

సాగర్ అబ్బురంగా చూశాడు.

రేపటి తన దాంపత్య జీవితం ఓ కవితలా అందంగా, ఆనందంగా వుండాలని తిలక్ కవితతో ఆశీర్వదించిన చంద్రహాసకి మనసులోనే కృతజ్ఞతలు తెలియ చెప్పి ఇంటికి బయలుదేరాడు వుత్సాహంగా.

రాత్రి భోంచేశాక నిద్రపోయేముందు తల్లిని పిలిచాడు.

ఎందుకో.... అమ్మకి అసలు విషయం చెప్పకుండా ఎలాంటి నిర్ణయమూ తీసుకోవడం అతడికిష్టంలేదు.

ఒక మధ్యతరగతి ఆడదానిలా ఆలోచించే అమ్మ లాస్య మీద వున్న ఆసక్తిని అతడు ముందే గ్రహించినా వాస్తవాన్ని దాయదలచుకున్నాడు.

"ఏమిట్రా?" అంది కొడుకు పక్కన కూర్చుంటూ.

చర్చని ఎలా ప్రారంభించాలో ముందు అర్థంకాలేదు.

అయినా లాస్య గురించి మాట్లాడటం ఉత్సాహంగా వుంది.

"లాస్య గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

అన్నపూర్ణమ్మ ముఖంలో రంగులు మారాయి. "ఆ పిల్ల కేంరా మహాలక్ష్మిలా వుంటుంది. అయితే....మీరు అన్నీ మాట్లాడేసుకుని ఒప్పందానికి వచ్చేసినట్టేనా?"

తలూపాడు తలవంచుకునే. "కానీ...."

"ఇంత మంచి వార్త చెవిన వేశావు యింకా మీమాంస దేనికిరా?"

"అది కాదమ్మా!"

ధైర్యాన్ని కూడగట్టుకున్నాడు. లాస్యకి ముందు జరిగిన పెళ్ళి మొదలుకుని, భర్త నుంచి విడిపోవడందాకా చెప్పాడు వివరంగా.

అన్నపూర్ణమ్మ నిశ్శబ్దంగా వుండిపోయింది.

"నేను ఆలోచిస్తున్నది నా గురించి కాదమ్మా! రేపు చెల్లి రోజా పెళ్ళికి ఇదేమన్నా ఆటంకమౌతుందేమోనని ఆలోచిస్తున్నాను."

ఏ కళనుందో వెంటనే తేల్చేసింది అన్నపూర్ణమ్మ- "ఆటంకమూ లేదు, అవకాయా లేదు. నువ్వలాంటిదేం మనసులో పెట్టుకోకు. ఒకవేళ మీ అక్కని మీ బావే హింసిస్తే చచ్చేదాకా మొగుడితోనే వేగమని నేనే

మన్నా అంటావా? ఇదీ అలాంటిదే! భర్త దుర్మార్గాన్ని లాస్య అంగీకరించకుండా విడిపోయింది. అంతేగా...."

తల్లి ఇంత సులభంగా అంగీకరిస్తుందని వూహించలేకపోయారు. ఒక్క తల్లేమిటి- పక్క గదిలోనుంచి వింటున్న రోజా కూడా వచ్చి తల్లికి వంతపాడినట్టుగా అంది "ఈ రోజుల్లో కూడా యింకా యీ అనుమానాలేమిటి అన్నయ్యా? విడాకుల్ని లీగల్‌గా తీసుకుందిగా....పైగా వదిన నాకు బాగా నచ్చింది."

ఆ రాత్రి ఆనందంతో నిద్రపట్టలేదు.

మరో వారానికల్లా లాస్యని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాడు సాగర్.

ఆ పెళ్ళికి పెద్దరికం వహించింది చంద్రహాసే!

ఆఫీసులో రెడ్డి, తదితరులకి యీ సంఘటన పెద్ద షాక్ కలిగించింది.

ఒంటరి ఆడదానిగా వున్న లాస్య ఇప్పుడు సాగర్‌కి చట్టబద్ధంగా భార్య కావడంతో సాధించటానికి అవకాశం చేజారిన రెడ్డి సాగర్, లాస్యలకి పెళ్ళయిన రోజు తప్పనిసరి ఆనందాన్ని నటిస్తూ అభినందించాడు.

పెళ్ళయిన మరునాటిరోజు హాస్టల్‌ని ఖాళీ చేసి అత్తవారింటికి వెళ్ళాలనుకున్న ఆమెకి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి లీనాని చూడగానే.

"ఏమ్....ఏమిటా కన్నీళ్ళు?"

లీనా గొంతు కూడా ఆర్ద్రమైంది.

"కోరుకున్న మగాడు, మారిన జీవితం ఎంత హేపీగా వెళ్ళాలి" ఆప్యాయంగా ఆమెని కావలించుకుంది లీనా. "అయితే ఒకందుకు నాకు బాధగా వుంది."

"దేనికి?" అనలేదు లాస్య. ఆత్రుతగా చూసింది.

"ఎందుకంటే నేను మగాడిగా జన్మనెత్తే అవకాశం లేకపోయినందుకు" జోవియల్‌గా నవ్వేసింది లీనా. "అవును లాస్యా! అందమూ, అణకువా వున్న ఆడపిల్లగా ఎంత ముద్దొస్తావో తెలుసా? అసలు నేను మగవాడినే అయ్యుంటే యీ అవకాశం సాగర్ దాకా వెళ్ళనిచ్చేదాన్నా.... ఇన్నాళ్ళూ కలిసి మనం ఒకే గదిలో వున్నందుకు ఏ అర్ధరాత్రో నిన్ను



బలవంతంగా రేప్ చేసైనా నిన్ను నా గ్రిప్‌లో వుంచుకునేదాన్ని. ఏం చేస్తాం....బెటర్ లక్ నెక్స్ట్ బర్త్."

తనకన్నా పెద్దవయసున్న లీనా పాదాలకి దణ్ణం పెట్టాలని వున్నా సహాయించుకుంది లాస్య. ఆ తర్వాత నీ బానిస బుద్ధిని మార్చుకో అని చిన్న రెక్కలిచ్చే లీనా గురించి భయపడింది.

అసలు లీనా ప్రోత్సాహమే లేకపోతే ఆమె ఇంతగా మారేదికాదు. పిరికితనంతో కుంచించుకుపోతున్న ప్రతిసారీ తోబుట్టువుకన్నా ఎక్కువగా ధైర్యం చెప్పింది.

తెగించిన ఆడపిల్లగా కనిపిస్తూనే సంఘపు కుహనా విలువలకి ఎదురొడ్డి షరాబుగా మాట్లాడి అణచివేతకు ఆవలి ఒడ్డున వున్న అందమైన తీరాల్ని దర్శింపచేసింది.

"వెళ్ళొస్తా లాస్యా....!" కళ్ళలోని తడి కనిపించకూడదనేమో ముఖాన్ని మరెటో తిప్పుకుంది లీనా. "నీకంటూ ఓ కొత్త గమ్యాన్ని ఏర్పరుచుకుని నిబ్బరంగా కోరిన లక్ష్యాన్ని చేరిన నువ్వు సుఖంగా.... వందేళ్ళు....వెయ్యేళ్ళు బ్రతకాలని కోరుకుంటున్నా...."

"ఎందుకు?" గభాలున లీనాని తన వైపుకి తిప్పుకుందామె. "నీ కళ్ళెందుకు తడవుతున్నాయి?"

ఉద్విగ్నంగా కళ్ళని తుడుచుకుంది లీనా. "ఆనందమే పిచ్చిముద్దూ! నేను సాధించలేనిది నువ్వు పొంది ఓ గూటికి చేరుతున్నందుకు సంబరం. ఏం...లీనా కూడా ఇలా మాట్లాడగలదా అని ఆశ్చర్యపోతున్నావా? మనకి పరిచయమైన స్వల్పకాలంలో ఎప్పుడూ నేను పురుష ద్వేషిగానో లేదూ మోరల్స్‌లేని ఆడపిల్లగానో కనిపించి వుంటానేమో తప్ప ఏ రోజూ నేను ఏమిటీ అన్నది, అసలెందుకిలా బ్రతకడాన్ని యిష్టపడుతున్నానూ అన్నది చెప్పలేదు కదూ! ఇప్పుడూ చెప్పేదాన్ని కాదుగానీ నా నుంచి దూరంగా మరో వ్యక్తికి చేరువగా వెళుతున్న నీ దృష్టిలో కొంచెం సానుభూతి సంపాదించుకోవాలనే స్వార్థం నన్ను తొందరచేస్తోంది లాస్యా! అందుకే ఇది అనవసరమైనా క్లుప్తంగా చెబుతున్నా....మళ్ళీ అవకాశం రాదు కదే...."

మనసులోని అలజడిని అధిగమించడానికి అరనిముషం వ్యవధి అవ

సరమైంది లీనాకి.

"లాస్యా....! నేను నిజానికి ఇప్పుడు నడుస్తున్న తోవలో అడు(గు) పెట్టింది కోరికలతో కాలిపోతూ కాదే! గతం స్మృతుల్ని కాల్చుకోవాల... నిజం లాస్యా! నేను మెసోఖిస్టుని. ఎదుటి మనిషిని కాల్చుకుతినే ఆన... దసు శాడిజమైతే సెల్ఫ్‌పిటీతో మనల్ని మనం కాల్చుకుంటూ ఆనందిం... దసు మెసోఖిజం! యస్....నేను అలాంటి మానసిక రుగ్మతతోనే బాల్యాన్ని గడిపాను.

డబ్బున్న కుటుంబంలో పుట్టాను నేను. అయినా పేదదానిగా పె... పాను. కారణం నాకు దొరకని ప్రేమ! తల్లిదండ్రుల నుంచి నేను పొంద... లనుకుంటూ పొందలేని ఆ ప్రేమని ఎంత డబ్బుంటే మాత్రం ఎలా గ... గలమే? రెండేళ్ళ వయసులోనే నాకు ప్రపంచం తెలీడం ప్రారంభ... పోయింది. ప్రేమించి పెళ్ళి చేసుకున్నారట అమ్మా నాన్నలు. కాని నా... అమ్మంటే అనుమానం.

ఎవరితోనో తిరుగుతుందని, అసలు నన్ను కన్నది కూడా వే... డికో అని అమ్మని నాన్న కొడుతుంటే, సిగరెట్స్‌తో నగ్నంగా వు... అమ్మ ఒంటిని కాల్చి ఆనందిస్తుంటే నేనూ ఏడ్చేదాన్ని ఓ మూల కూ... అమ్మ కూడా ఏడ్చేది. అలా జంట ఏడుపులతో ఎంతకాలం ఒకరికొ... బుజ్జగించుకున్నామో తెలీదు. కాని నాకు ఎనిమిదో సంవత్సరం వచ్చే... అమ్మ ఏడవటం మానేసింది.

నాకు ఆశ్చర్యమేసింది.

నాన్న మారిపోయాడా అంటే అలాంటి ఘోరం జరగలేదని... నాన్న టార్చర్‌కి బలౌతున్న అమ్మని చూస్తే అర్థమౌతూనే వుంది... అమ్మ ఎందుకు ఏడవటంలేదు? అలవాటుపడిపోయిందా అనుకున్నా... అలవాటుపడింది లాస్యా! నాన్న అనుమానించే అవినీతికి అమ్మ అ... పడింది. ఇష్టం వచ్చినట్టు మగాళ్ళతో తిరగడం మొదలుపెట్టింది కో... కాక తండ్రి మీద కసితో, తన మీద, తన దురదృష్టం మీద... నాన్న భ్రాంతిని నిజం చేయటం మొదలుపెట్టింది.

అదీ క్రమంగా నేను గమనించాను. ఎందుకో నాకూ ఏడు... దసు మానేసింది లాస్యా! అలా పెరిగాను పద్దెనిమిదేళ్ళదాకా. మ...



లేని ఇంటిలో అన్యోన్యతకి అర్థం తెలీని అమ్మా నాన్నల మధ్య ఒకరిమీద మరొకరికున్న ద్వేషంతో, ఎంత పతనానికైనా దిగజారగల నికృష్ట వాతావరణంలో పెరిగిన నేను కూడా వాళ్ళిద్దరిపైనా కసి తీర్చుకోవడానికి అబ్బాయిల్తో సంబంధం కోరుకున్నాను.

ఎస్....అలాగే నాశనమయ్యాను లాస్యా! ఆ నాశనాన్ని అసక పేరిగా మార్చుకోవడానికి నాకు కొన్ని ఆర్గ్యుమెంట్స్‌ని సృష్టించుకున్నాను. ఈ సోకాల్డ్ పవిత్ర సంఘంలో నా ప్రవర్తన క్షమించదగ్గది కాదని నాకు తెలిసీ కుంచించుకుపోయేదాన్ని! కానీ ఏదీ....ఎదురైన ప్రతి మనిషీ అపవిత్రుడే అని తెలిసిపోతుంటే, చెప్పే ప్రతి అంశమూ ఆచరించలేని పేలని మరొకరికి అంటగట్టడంలా అనిపిస్తే ఎలా మారను....? అందుకే సపోర్టు లేకపోయినా ఆకాశంలో శీర్షాసనం వేశానని చెప్పుకునే పిపివాదుల పీకవాల్లా బ్రతుకుతూ ఆ కంపు రాకుండా పెర్‌ఫ్యూమ్స్‌తో కాపాడుకునే సాంప్రదాయాల న్యాయస్థానాల ముందు ద్వారపాలకుల్లా నిలబడ్డ రోగ్స్‌ని చూస్తూ ఆనందంగా బ్రతికేస్తున్నాను. ఇక నా బ్రతుకింతే అని నాకూ తెలుసు. అయినా నో రిగ్రెట్స్! అయినా ఇదంతా చెప్పింది నీ దృష్టిలో నేను అణువంత ఎదగాలనేనే...."

లాస్య కళ్ళ నుంచి ధారగా కారుతున్న నీళ్ళని చూస్తూ ఎంత కలవరపడిందని- "అదిగో యిలా ఏడ్చే ఆడవాళ్ళంటే నాకు గిట్టదని నీకెన్నిసార్లు చెప్పాను లాస్యా!"

"నువ్వు ఏడుస్తున్నావుగా" ఉక్రోషంగా అంది లాస్య.

బిడలికగా కళ్ళు మూసుకుంది- "అవును లాస్యా! ఏడుస్తున్నాను. కానీ నా గురించి కాదు....నా రెక్కల కింద పావురాయిలా యింతకాలమూ ఒదిగిన ఓ చెలి నాకు దూరంగా వెళ్ళిపోతూందని అవును లాస్యా.... ఇంతవరకూ నాకూ తెలీదే....నేనూ సెంటిమెంటల్ ఫూల్‌నే....అది నువ్వెళ్ళిపోతున్న యీ క్షణంలో నాకు బోధపడింది....బాగా అలవాటు పడిపోయాగా, లాభం లేదు....మకాం ఎత్తేయాలి."

"అంటే....?"

"ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళిపోవాలి."

"వద్దు లీనా! నువ్విక్కడే వుండాలి....లేదూ అంటే నా దగ్గర

కొచ్చేయ్."

"అంటే మీ ఆయనకు నేను ఎసరు పెడతానని భయం లేదూ?"

"ఛ ఛ! అలా మాట్లాడకు."

తల వంచుకుంది లీనా.

విషాదపు క్రీనీడల్ని తాగి, యింతకాలానికి చీకటిని వాంఛి చే కుంటూ మాట్లాడిన లీనా ఆప్యాయంగా లాస్య చెంపల్ని చేతుల్లోకి తీ కుంది. "ఊరికే అన్నానే పిచ్చిముద్దూ....చూడూ....నాకంటూ ఇప్పటికై గమ్యం లేనిదాన్ని కాబట్టే దూరంగా ట్రాన్స్‌ఫర్ చేసుకుంటూ వెళ్తు నన్నాను."

"నేనున్నానుగా!"

దుఃఖం ఉవ్వెత్తున ఎగదన్నినట్టు గభాలున తల వంచుకుంది. పేళ అమ్మకానీ, నాన్నకానీ నేనున్నానంటూ ఏ ఒక్కరైనా హామీ ఇ ఇలా విడిగా బ్రతికే అవసరం వుండేది కాదన్న ఆలోచనే మెదిలింది లేక లాస్యలో నిజంగా ఓ తోబుట్టువులాంటి ఆత్మీయతనే చూసిందో ద్వుగా అంది "ఓ.కె లాస్యా! ఆల్ ది బెస్ట్."

లాస్య వెళ్ళిన రోజు రాత్రి లీనా ఏడుస్తూనే గడిపింది చిత్రంగా ఒంటరితనమంటే అర్థం యిప్పుడిప్పుడే అర్థమౌతున్నట్టుగా లీనాకి.

* * * * *

"థాంక్యూ లాస్యా!"

షిఫాన్ శారీలో రాయంచలా కనిపిస్తున్న లాస్యని చూస్తూ కంగా అన్నాడు సాగర్....బెడ్‌పై వున్న మల్లెలు అతడి లక్షల స్వ లకి ప్రతీకలై మనసుని మేఘాల్లో విహరింప చేస్తుంటే, గది యి వుంటేనేం పాలపుంతలో తేలిపోతున్నట్టుగా అనిపిస్తూంది.

లాస్య తల వంచుకుని చూస్తూంది.

ఇది తనకు తొలిరాత్రి కాదు అన్న భావం ఆమెను కుం చేస్తూందో, లేక రసహీనమైందనుకున్న జీవితం నీడలమాటు నుంచి కలల చాటునుంచి దివ్య హర్మ్యంలో అడుగుపెట్టిన అనుభూతి స్తూందో ఆమె గొంతు పెగలడం లేదు.



"మీరలా మౌనంగా వుంటే నాకు ఇబ్బంది" అన్నాడు ఆమెను స్పృశించే సాహసం చేయటానికి సంకోచిస్తూ.

"ప్లీజ్!" అర్థింగా చూసింది. "ఇకనుంచి మీరని అడ్రస్ చేయ కండి."

'హమ్మయ్య' పది నిమిషాల తర్వాత పెదవి విప్పింది. "చేస్తే...."

"ఆఫీసులో మీ సీనియర్‌నని గుర్తు చేస్తున్నట్టుగా వుంటుంది."

నవ్వేశాడు ఉల్లాసంగా- "సీనియరేగా!"

"కానీ యిప్పుడు నేను మీ భార్యని."

"అయితే మాత్రం గౌరవించకూడదా?"

జవాబు చెప్పడం కష్టంగా వుందామెకి. "విడాకులు తీసుకున్న ఆడ దాన్నని తెలిసి మీ జీవితంలో చోటిచ్చారు ఆ మాత్రం గౌరవం చాలు.... పైగా...."

"చెప్పండి."

"చెప్పండి కాదు."

లాస్య ఆ మాట ఎందుకందో బోధపడిపోయింది. నిజమే....ఓ బాస్‌లా ఆమెను అడ్రస్ చేస్తూ పోతే,మానసికంగా అటుంచితే, శారీరకంగా దగ్గర కావటం చాలా కష్టమౌతుంది.

"ఓకే లాస్యా....!" ఆమె భుజాలపై చేతులుంచి తన వైపుకి తిప్పు కున్నాడు...."నువ్వు అంటాను. సరేనా?"

లాస్య శరీరం జలదరించింది.

హృదయం ఉద్విగ్నమై ఉన్మత్త ప్రభంజనంలో కూరుకుపోతు న్నట్టుగా వుంది.

దేహం దాహపు చలి తుఫానులో చిక్కుకుని స్త్రీత్వపు పొలిమేరల్లో మంటలు రేపి నిశాంత నీహారకణమై పాడగా స్వాప్నిక సురవధూటిగా మనస్సు రస్తీరాలు వేసిన బాటగా గోలగా సౌందర్య మధూళిగా అగఫాలు విప్పుకుంటూ కవాటాలు తెరుచుకునే అద్భుత సౌధంగా అనిపించి కృత జ్ఞతగా అతడి గుండెలపై తల వాల్చింది.

అతడి చేతుల్లో పసికందుగా పైకి లేచి బెడ్ మీదికి చేరుకుంది.... శరీరం కంపిస్తూంది....

కానీ కదులుతున్న అతడి చేతుల స్పర్శకి చెంపలపై చిరుసిగ్గు పూలని పూయించుకుని, సందేహాల్ని కాదని అతడి సందిటలోకి బంధింప బడటానికి ఉద్రేకపడుతూంది.

అతడి కనురెప్పల నీడలు ఆమె భృకుటిని చేరి నుదుటిని స్వేదంతో నిండిన వర్షా సంధ్యగా....

చీకటి కోనల్లో వెదికే నిగూఢ రహస్యాల కోసమో అతడు కదుల తుంటే, రగులుకుంటున్న ఎర్రని ఆందోళనలా....తీగలు తెగినా మిగిలిన ఒక్క తీగతో ఎవరికీ వినిపించని ఏ స్వరాన్నో ఆలపించి అతడి నొసటపై రూపుదిద్దుకునే క్రొన్నెలవంకలా....కదిలే ఉషస్సులా కదలని ధనస్సులా స్తంభించిన విశ్వంలా పరుగులెత్తే భావాశ్వంలా....రావిచెట్టు కొమ్మన పెద్ద కున్న గూడులా ఆ గూటిలోని నవ్వులా పొగడపువ్వులా....పెటేల్మంటున్న అదృశ్య శృంఖలంలా కొత్త అంకంలా ధనుష్టకారంలా రాత్రిలా శరత్రా త్రిలా ఆమె అతడిలో యిమిడిపోయింది....

పది నిమిషాలలో ప్రపంచంలోకి వచ్చారిద్దరూ....

అలసటగా పక్కకి ఒరిగాడు సాగర్.

లజ్జగా ఆమె కళ్ళు మూసుకుంది

సాగర్ పెదవుల పాలభాగాన్ని తాకేయి అలసటగా. ఓరగా అర్ధ నిమీలితంగా చూసింది.

నిన్నగాక మొన్నదాకా అల్లరిగా, అందంగా మాట్లాడే ఓ ప[illegible] మగాడు యిప్పుడు తనను....కాదు తానే తనకు అంతా అయి ఈ క్షణం నుంచి అనంతమంతగా విస్తరించిపోయాడు.

ఆమె ఉద్విగ్నంగా కదిలి అతడి గుండెలపై తల వుంచింది.

"థాంక్స్!"

"దేనికి?" గుసగుసలా వినిపించింది అతడి కంఠం.

"నేనేమిటీ అన్నది తెలిసే నాకింత అదృష్టాన్నిచ్చినందుకు."

"పళ్ళు రాల్తాయి" అతడి గొంతులో బెదరని చిలిపితనం "నిజం.. సీరియస్‌గా అంటున్నాను."

"ప్రామిస్."

"ఎస్!"



గర్వంగా అనిపించిందామెకి. అతడలా దబాయించి మాట్లాడ్డం చాలా నచ్చింది.

ఇంకా అలా మాట్లాడితే వినాలని వుంది. "భార్యనైనాక తెలీక ఏదైనా మాట్లాడొచ్చు. చిన్నపిల్లని సరిపెట్టుకోవాలి. లేదా సరిదిద్దుకోవాలి."

"కానీ నువ్వు నా బాస్‌విగా."

"అయితే మాత్రం...." ఏదో అనబోయి ఆగింది.

"ఇక్కడ వుండేది క్రిందనేగా అంటావా?" రహస్యంగా అన్నాడు చెవిలో.

"ఛ ఛ....అలా మాట్లాడొద్దు."

"ఎలా అయితే బాగుంటుంది?"

"మంచి భర్తలా...."

"మంచి భర్తంటే?"

"భార్య మనసెరిగి మసలుకునేవాడు."

"మరి నీ మనసులో ఏముందో తెలీదుగా."

"తెలీకుండానే నన్ను మీ దాన్ని చేసుకున్నారా?"

"అవును "

"సిగ్గులేదు."

"నిజమే! అందుకే యిప్పుడు అర్జెంటుగా నీ మనసుని చెక్ చేయ బోతున్నాను" ఆమెను దిగువకి నెట్టాడు సున్నితంగా.

"మనసునా....ఎలా?"

"లోపలికి చూసి...." ఆమె బ్లౌజ్ హుక్స్ తీయబోయాడు....

ఆమె పెనుగులాడబోయింది కాని విఫలురాలైంది.

ఆ తర్వాత మరో పది నిమిషాలపాటు ఆ గదిలో గాలి గడ్డకట్టుకు పోయింది.

ఊర్పులతో, నిట్టూర్పులతో వేడి సెగలు రగిలి రగిలి కాలిన సుగంధాన్ని వెదజల్లుతూ యిద్దరూ చల్లబడ్డారు.

"ఐ లవ్యూ లాస్యా!" మగతగా అన్నాడు కళ్ళు మూసుకుని. "నువ్వు నా భార్యవి కావు....నా అదృష్టానివి."

"థాంక్స్" అనలేదు లాస్య. అనేదే కాని అతడిపై పేరుకున్న కృతజ్ఞత అందంగా వ్యక్తీకరించటానికి ఆ పదం చాలదు. అపొక్క కాదు ఏ పదాల్ని ఏర్చి కూర్చినా తన మనోభావాలకి అవి అద్దం పట్టవు.

ఆ రాత్రి ఎలా గడిచిందో ఆమెకి తెలీదు. ఆ రాత్రే కాదు మరో రెండు రోజులు ఆనందంగా గడిచిపోయిందామెకి.

ఇంతకాలమూ ఒంటరిగా బ్రతకటానికి అలవాటుపడిన ఆమె అన్నపూర్ణమ్మలో కేవలం అత్తయ్య మాత్రమే కాక ఓ తల్లి కనిపించింది. మరదలు రోజా చిలిపితనం, మొండివాడిలా కనిపించినా మరిది సుదర్శన్ మొహమాటం ఆమెను ఎంత ఆకట్టుకున్నాయి అంటే కేవలం మూడు రోజుల వ్యవధిలో ఆమె ఇంటిలో అందరికీ తలలో నాల్కయిపోయింది.

ఫ్యాక్టరీకి కలిసి వెళ్ళడం ప్రారంభించారు సాగర్, లాస్య ఒద్దనా.

అక్కడ ఎవరు ఏమనుకున్నా యిప్పుడు ఆమె పట్టించుకునే స్థితి లేదు. ముఖ్యంగా చంద్రహాస గారు చూపించే ఆప్యాయత ఆమెకు మరింత విశ్వాసాన్ని అందిస్తూంటే ఆమె చాలా మారిపోయింది.

సరిగ్గా ఓ వారం రోజుల్లో సాగర్ ని బలవంతం చేసి బల మోటర్స్ షోరూంకి తీసుకెళ్ళి కొత్త వెహికల్ ని కొంది.

అతను అవాక్కయిపోయాడు.

ఆ రాత్రి "నీ డబ్బుని యిలా తగలేయటం నాకు నచ్చడం లే" అన్నాడు బాధగా.

లాస్య కోపగించుకోలేదు. "మీ డబ్బు, నా డబ్బు అంటూ వేరు ఆలోచిస్తే నాకు ఒళ్ళు మండిపోతుంది. మీ ఆనందం నాకు ఆనం ప్పుడు నా ఆనందమూ మీకు ఆనందం కావాలి. ఇద్దరం కలిసి షేర్ కోవాల్సింది దాంపత్యాన్ని మాత్రమే కాదు....కష్టసుఖాల్ని కూడా" అం సుతిమెత్తగా మందలిస్తూ.

అతను జవాబు చెప్పలేకపోయాడు. ఆమె చెప్పింది థియరీ ప్రాక్టికల్ గా ఆలోచించి అంది. లాస్య రాకతో ఆ ఇంట చాలా ఆర్థికమైన యిబ్బందులు తొలగినట్టుగా బోధపడుతూనే వుంది. రోజా సుదర్శన్ లు మాత్రమే కాదు అమ్మ కూడా అన్ని విష



Sri Sai Auto
Trunk Road,
VARADAIAHPALEM.

లాస్యతోనే చర్చిస్తున్నారు.

అందరి తలలో నాల్కగా మారిన లాస్య ఆ తర్వాత నెల రోజులకే మరో పెద్ద షాకిచ్చింది.

ఒకరోజు రాత్రి సాగర్ లైబ్రరీకి వెళ్ళి తిరిగొచ్చేసరికి తల్లి ఆనందంతో చెప్పింది "ఇక యీ ఇరుకు కొంపలో వుండాల్సిన అవసరం లేదురా! దీన్ని ఎవరికైనా అద్దెకిచ్చి మనం అపార్ట్ మెంటుకి మారిపోదాం."

అర్థం కాలేదతనికి. "ఇంత అర్జెంటుగా అపార్టుమెంటుకి మారడమంటే మాటలా అమ్మా....అద్దెంత వుంటుందో తెలుసా?"

"నీ మొహంలేరా? నేను చెబుతున్నది మనం కొన్న అపార్టుమెంటు గురించి "

అతను విస్మయంగా చూస్తుండగానే చెప్పింది లాస్య "అవునండీ! రెండేళ్ళ క్రితమే నేను నారాయణగూడలో ఓ అపార్టుమెంటుకి అడ్వాన్సు యిచ్చాను ఓ లక్ష రూపాయలు నా పేర్న ఎల్ ఐ సి లో లోను తీసుకుని మొత్తం తీర్చేశాను. అపార్టుమెంటు కన్ స్ట్రక్షన్ పూర్తవడంతో బిల్డర్ డాక్యుమెంట్సు హేండోవర్ చేశాడు."

నిశ్శబ్దంగా వుండిపోయాడతను.

లాస్య ఒక్క తనని మాత్రమే కాక మొత్తం తన కుటుంబాన్నంతా అదృష్టవంతుల్ని చేస్తూంది.

పట్టలేని ఆనందంతో ఆ రాత్రి ఆమెను గుండెల పైకి లాక్కున్నప్పుడు అంది లాస్య "చాలా భయపడ్డాను."

"దేనికి?"

"నీ ఔదార్యంతో మమ్మల్నిలా ఇబ్బంది పెట్టకు లాంటి డైలాగుల్తో బెదిరిస్తారేమో అని."

గాలి అలలకి నెమ్మదిగా నర్తిస్తున్న ఆమె కురుల్ని సవరించాడు. "నిజంగా అనాలనిపించింది లాస్యా! కానీ నువ్వు బాధపడటం యిష్టంలేక నన్ను నేను నిగ్రహించుకున్నాను. నిజమే....నువ్వు చూపించింది నేనూహించలేని ఔదార్యం. ఇలా అంటున్నందుకు నన్ను అపార్థం చేసుకోకు. చిన్నతనం నుంచీ బాధ్యతలు తప్ప సుఖం తెలీదు నాకు. ఇంటిలో నా తోడబుట్టిన వాళ్ళకి ఏదో చేయాలని నేను నా సరదాల్ని, సంతోషాల్ని చంపు

కుంటూ బ్రతకటం అలవాటు చేసుకున్నాను. అసలు నేను యింతకాలం పెళ్ళి మాట తలపెట్టనిది కూడా నా వాళ్ళని ఇబ్బంది పెట్టలేకనే లాస్య! కట్టుకున్నవాడు తన సుఖాన్ని కాక బాధ్యతలంటూ ప్రతి క్షణమూ యిల్లే వాళ్ళ గురించి ఆలోచిస్తే ఏ అమ్మాయి భరిస్తుంది. అయితే...." నిట్టూర్పుగా ఆగాడు క్షణం పాటు. "దేవుడిచ్చిన వరంలా నువ్వు నా జీవితంలో అడుగు పెట్టావు. నేను అడగకుండానే నా కుటుంబ పరిస్థితుల్ని మార్చి నన్ను ఋణగ్రస్తుడ్ని చేస్తున్నావ్."

"షటప్!" చిరుకోపంగా అంది లాస్య. "ఇలాంటి మాటల్తో నన్ను ఇబ్బంది పెడితే వూరుకోను."

"ఏం చేస్తావ్?"

"బాసలా మీదకొస్తా!"

సాగర్ నరాలు జివ్వుమన్నాయి. "వెల్ కమ్!"

"అయితే ఒక షరతు."

"చెప్పు!"

"ఈ నెలాఖరుకి మనం మన అపార్టుమెంటుకి వెళ్ళిపోవాలి. దీ... మీరు అంగీకరించాలి."

"ఓస్ అంతేగా" కొంటెగా చూస్తూ అన్నాడు "గో ఎ హెడ్!"

ఆమె లైటార్పింది ఉత్సాహంగా.

పదిహేను రోజులపాటు ప్రతిరోజూ అపార్టుమెంటుకి వెళ్ళి అక్కడ కప్‌బోర్డ్స్ గట్రా చేయించిన లాస్య, సాగర్లు నెలాఖరు... అపార్టుమెంటులోకి దిగి సత్యన్నారాయణ వ్రతంతోపాటు గృహప్రవేశానికి స్నేహితుల్ని పిలిచారు.

అఫీసు స్టాఫంతా వచ్చి అభినందించారు.

అయితే లాస్య అన్నిటికీ మించి ఆనందించింది లీనా కూడా... దంతో.

రాత్రి పది గంటలదాకా వున్న లీనా వెళుతూ అన్న మాటలు... ఎప్పటికీ మరిచిపోలేనివి.

"నైతిక విలువలూ, పెళ్ళి పెటాకులపై సదభిప్రాయం లేని... కూడా నిన్ను చూసి అసూయపడేటంత ఆనందంగా కనిపిస్తున్నావే లా...



గుడ్....కీపిటప్....బీ హ్యాపీ ఫరెవ్వర్."

ఆ ఉత్సాహంలో అపార్టుమెంటులో చేరిన తొలి రాత్రిని అపురూపముగా పూర్తిచేసింది లాస్య.

ఒక వ్యథ నుంచి అందమైన కథగా మలుపు తీసుకున్న లాస్య జీవితము అలాగే కొనసాగితే యీ ప్రపంచానికేదో మేలు జరగకపోయినా కేవలం ఆటుపోట్లతో పయనించి చివరికి సముద్రంలో కలిసిన జీవనదిలా సంతృప్తి పడేదేమో.

కానీ కాలమే వెక్కిరించినట్టు ఆమె బ్రతుకు పెల్లువకి గండిపడింది విచిత్రంగా.

పటిష్టమైందనుకున్న ఆమె కలల గోపురం ఒక రాబందు గోళ్ళ వాడికి గాటు పడింది అందమైన బాష అసహ్యమైన ఆత్మఘోషగా మారిపోయింది.

* * * *

"హల్లో!"

సాయంకాలం ఫ్యాక్టరీ షిఫ్టు పూర్తవుతూన్న సమయాన సాగర్ సీటు దగ్గరికి వచ్చాడు రెడ్డి.

ఈ మధ్య కాలంలో రెడ్డి తన విషయంలోకాని, లాస్య విషయంలో గాని మర్యాదలు పాటించడాన్ని చూస్తున్న సాగర్ పూర్వంలా రెడ్డి మీద ద్వేషాన్ని ప్రకటించలేకపోతున్నాడు.

పైగా లాస్యకి తను దగ్గర కావటానికి రెడ్డి ఒకనాడు ప్రదర్శించిన ఆకతాయితనమే కారణమని నమ్మకంతో పరోక్షంగా తనకు మేలు చేసిన వ్యక్తిగా కూడా అనుకుంటున్నాడు.

"చెప్పండి" అన్నాడు సాగర్ ఎదురుగా వున్న సీటు చూపిస్తూ.

"ఈ రోజు నువ్వు నాకు పార్టీ ఇవ్వాలి సాగర్" అన్నాడు చనువుగా. "కుదరదూ అంటే కనీసం నేనిచ్చే పార్టీ అయినా నువ్వు తీసుకోవాలి."

హఠాత్తుగా యీ ప్రపోజలేమిటో అర్థం కాలేదు.

మౌనంగా చూస్తూన్న సాగర్‌తో అన్నాడు "నేనిలా అడుగుతున్నది ఉబుసుపోక కాదు సాగర్! నిజంగా నీతో ఓ అవసరం పడింది."

"ఏమిటి?" విస్మయంగా చూశాడు.

"అది చెప్పాలీ అంతే నువ్వు బార్‌కి రావాలి."

రెడ్డి వదిలిపెట్టేట్టు లేడు. అయినా ఇంకా వివరంగా తెలుసుకో [illegible] అనుకున్నాడు. "అయినా నాకు పెద్ద అలవాటు లేదు. అదేదో యిక్కడే [illegible] చెప్పేస్తే...."

"అంటే నన్నింకా నువ్వు క్షమించలేకపోతున్నావన్నమాట" గతాన్ని [illegible] గుర్తుచేస్తూ రెడ్డి మాట్లాడుతుంటే మొహమాటపడిపోయాడు సాగ[illegible] "ఇంతగా రిక్వెస్టు చేస్తున్నాను. కనీసం ఈ ఒక్కరోజు నా కోసం [illegible] శ్రీమతిని ఒప్పించలేవా సాగర్....అయినా చంద్రహాసగారితో [illegible] తప్పకుండా నీకు మందు కొట్టడం అలవాటేగా ప్లీజ్!"

కాదనలేకపోయాడు సాగర్....చాలా అవసరమేదో వుంటే [illegible] రెడ్డి అంతగా అభ్యర్థించడు. "ఓకే....మా ఆవిడ్ని యింటి దగ్గర [illegible] చేసి వస్తాను సాయంకాలం ఏడుగంటలకల్లా."

"థాంక్స్" కృతజ్ఞతగా అన్నాడు రెడ్డి— "నీ కోసం వెయిట్ [illegible] టాను."

ఎక్కడ ఏ బార్‌లో కలవాల్సిందీ చెప్పాడు రెడ్డి.

లాస్యతో బాటు సాయంకాలం యింటికొచ్చిన సాగర్ తను [illegible] డికి వెళ్ళేదీ చెప్పలేదు. రెడ్డితో వెళ్ళడమంటే లాస్య అంగీకరించ[illegible] తెలుసు. అందుకే గోప్యంగా వుంచాడు. పైగా లైబ్రరీకు వెళుతు[illegible] ఓ అబద్ధం కూడా చెప్పాడు.

సాయంకాలం ఏడుగంటలకల్లా 'బ్లూ ఫాక్స్' బార్‌కి [illegible] రెడ్డి.

అతను వూహించినట్టు రెడ్డి మిత్రబృందమేవరూ కనిపించ[illegible] మరింత ఆశ్చర్యపోయాడు. కేవలం తనకు మాత్రమే రెడ్డి పార్టీ [illegible] కిస్తానంటున్నదీ బోధపడలేదు.

అప్పటికే రిజర్వు చేసి వుంచిన ఓ టేబిల్ ముందు [illegible] రిద్దరూ. నట్ డూమ్ లైటింగ్‌లో బార్ సందడిగా వుంది.

"బ్రాండ్ ఏదో చెప్పు?"

సాగర్ మొహమాటపడుతూనే చెప్పాడు.



మొదటి పెగ్గు పూర్తయ్యేదాకా పిలిచిందెందుకో చెప్పని రెడ్డి మరో పెగ్గుకు ఆర్డరిస్తూ అన్నాడు- "మరేం లేదు సాగర్....నాకో ఫ్రెండున్నాడు. పెయింట్స్ డీలరు....మన ఫ్యాక్టరీ మెషినరీకి పెయింట్స్ వేయటానికి ప్రతి ఏడాదీ పెయింట్స్ కోసం టెండరు పిలవటం అలవాటని నీకూ తెలుసు ఆ టెండర్స్ చూసేది మీ శ్రీమతి లాస్య....నువ్వు నా ఫ్రెండుకి రికమెండ్ చేయాలి."

ఇలాంటి అవసరమేదో వుంటుందని కొద్దిగా వూహించినా అది లాస్యతో పనిబడే అవసరమని అనుకోలేకపోయాడతను. "కానీ ఆమెని అడక్కుండా ఎలా ప్రామిస్ చేయను?"

"నువ్వు ఆవిడ భర్తవి సాగర్! ఆమె నీ మాట కాదనదు."

"కానీ రూల్సు, రెగ్యులేషన్స్ నాకన్నా ఆమెకి ఎక్కువగా తెలుసు."

"పబ్లిక్ సెక్టార్సులో రూల్సేమిటి సాగర్....ఆమె ఎవరికి యివ్వాలీ అనుకుంటే వాళ్ళకి వస్తుంది. పెయింట్స్‌కి ఆవిడే ఇన్‌ఛార్జి...."

"ఇంతకుముందు సప్లయి చేసే వ్యక్తులున్నారుగా."

"కానీ అవి సబ్‌స్టాండర్డుగా వున్నాయని ఇన్స్‌పెక్షన్ డిపార్టుమెంటు ఇప్పటికే రెండో రిపోర్టు పంపింది. కానీ మన రేటుకి మరే పెయింటు కంపెనీ వాళ్ళు అంగీకరించకపోవడంతో వున్న సప్లయర్సుతోనే అడ్జస్టు అయిపోతున్నాం. ఆ విషయం లాస్యగారికీ తెలుసు."

"అది సరే" సందిగ్ధంగా అన్నాడు సాగర్. "మరి మీ ఫ్రెండుకి మన కంపెనీ యిచ్చే రేటు ఎలా గిట్టుబాటు అవుతుంది?"

"అదంతా మా వాడు చూసుకుంటాడు" చాలా పలుకుబడి గల వాడనుకుంటున్న రెడ్డి ఇంతగా ప్రాధేయపడుతుంటే విచిత్రంగా అనిపించింది. "పైగా ఈ మధ్యనే స్టేట్ డీలరు షిప్ తీసుకున్న మా ఫ్రెండ్ మందు కంపెనీలో అడుగుపెట్టడమంటూ జరిగితే ఆ తర్వాత రేటు పెంచే విషయంలో మేనేజ్‌మెంటుని కన్విన్స్ చేయగలనంటున్నాడు....ప్లీజ్ సాగర్....సుమారు పదిహేను లక్షల ఆర్డరు....మరోలా అనుకోకు. నువ్వు ఓకే చేయిస్తే అయిదు శాతం నీదవుతుంది."

సాగర్ రక్తప్రసరణ స్తంభించినట్టయింది.

అయిదు శాతం అంటే సుమారు డెభ్భై అయిదువేలు అని తెలి-సందుకు మాత్రమే కాదు లాస్య పొజీషను అంత పటిష్టమైందని అర్థ-మైనందుకు కూడా.

ఒకవేళ రెడ్డి పాతకక్షతో తనూ యిద్దర్నీ ట్రాప్ చేయటాని-కి ప్రయత్నిస్తున్నాడా.

"ఏమిటి ఆలోచిస్తున్నావు?" అడిగాడతను.

"అది కాదు రెడ్డీ! ఈ విషయంలో నేను మీకు ఎంతవరకూ సహ-కరించగలనో బోధపడడం లేదు."

"మీ శ్రీమతి తలుచుకుంటే అది అసంభవం కాదు."

"కానీ ఒప్పుకోవాలిగా."

"ఒప్పుకోదని తెలుసు సాగర్! అందుకే నీ సహాయం అడు-గుతున్నది. ఒకవేళ ఆమె అంగీకరించకపోయినా పర్చేజ్ మేనేజరుని గె-లయటం పెద్ద విషయం కాదు. కానీ ఒకే సెక్షనులో పనిచేస్తున్నాం కాబ-ట్టి ఆ లాభమేదో మీకే వస్తే బెటరు కదా అని."

సాలోచనగా వుండిపోయాడు సాగర్ చాలా సేపటిదాకా.

బాల్యంనుంచీ ఆర్థికమైన యిబ్బందులతో కోరికల్ని చంపుకుం-టూ బ్రతికిన తన జీవితాన్ని చాలా మార్చేసింది లాస్య....ఇప్పుడు ఆ-మె పొజీషను కూడా లాభసాటిగా మలుచుకోగల అవకాశం కనిపిస్తుంది.

సరేనంటేనేం....

అనకపోయినా అతను ఆగడు.

ఇందాక అతడన్నట్టు రెడ్డి ఏ స్థాయికైనా వెళ్ళగలడు

ఒకవేళ ఆమె కాదన్నా మరో పై అధికారిని కొనేసి తన పని-పించుకోగలడు. కరెప్షనన్నది దైనందిన జీవితంలో విడదీయలేని ఓ సాం-ప్రదాయంగా మారినప్పుడు ఎందుకు తిరస్కరించాలి.... మడి గట్టుకు కూర్చుంటే మాత్రం మరొకరు చేతుల్ని మైలపరుచుకోరని గ్యారం-టీ ఏమిటి....

ఆ క్షణంలో ఇంకా పెళ్ళి కావాల్సిన చెల్లెలు, చదువుకుంటు-న్న తమ్ముడు, ఎల్.ఐ.సి లోన్‌తో కొన్న అపార్టుమెంటూ, ఇంకా తీర్చుకోవా-ల్సిన కోరికలూ సీరియల్‌గా అతడికి గుర్తుకు రావడం అతడి తప్పు కా-



ఆకలి తీరేదాకా పాటించే విలువలు ఖచ్చితమైన అవకాశం చిక్కితే అన్న బ్రతుకు సూత్రానికి సాగర్ అతీతుడేం కాదు. ఈ ప్రపంచంలో అన్ని ఆనందాలకి మూలం 'డబ్బు' అన్న సత్యం ఇప్పుడే కాదు ఎప్పుడో గ్రహించిన సాగర్ మామూలు స్థితిలో అయితే కొంచెం విచక్షణ చూపించే వాడేకాని యిప్పుడు తాగి వున్నాడు. పైగా ఇప్పుడిప్పుడే సుఖాలన్నవి అర్థం చేసుకుంటున్నాడు. దానికి లాస్య సంపాదన కూడా తోడు కావటం అటుంచి ఎదగటానికి యిలాంటి ఛాన్సెస్ ఉపయోగించుకోవడం మనిషి ముఖ్య కర్తవ్యాల్లో ఒకటిగా భావించి "ఓకే" అనేశాడు.

అసలు యిలా ఆలోచించగలనని ఆ క్షణందాకా సాగర్‌కి తెలీదు.

మరో రెండు నిమిషాలలో దూరంగా ఓ టేబుల్ దగ్గరున్న ఓ వ్యక్తిని సంజ్ఞ చేసి పిలిచాడు రెడ్డి.

సుమారు అయిదడుగుల పదంగుళాల పొడవుతో అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తున్న ఆ వ్యక్తి వస్తూనే "హల్లో" అంటూ సాగర్‌ని పలకరించాడు.

అతడెవరో అర్థంకాక సాగర్ చూస్తుంటే పరిచయం చేశాడు రెడ్డి. "ఈయనే నా ఫ్రెండు శ్రీరాజ్....నీలిమా పెయింట్స్‌కి మన స్టేట్ డీలరు ...ఇంకా చాలా వ్యాపారాలున్నా పెయింట్స్ డీలరు షిప్‌ని యీ మధ్యనే తీసుకుని మన కంపెనీలో అడుగు పెట్టాలనుకుంటున్నాడు."

"ఎస్సర్.... ఐనీడ్ యువర్ హెల్ప్" సభ్యతగా అన్నాడు శ్రీరాజ్.

"ఇందాకే పిలిచేవాడ్ని సాగర్! కాని నీ జవాబేమిటో తెలీకుండా పరిచయం చేయడం నీకు ఇబ్బందిగా వుంటుందని ఇంతసేపూ ఆ టేబుల్ దగ్గర కూర్చోపెట్టాను....ఎనీహౌ....ఇక నీ పెర్మని నిర్మొహమాటంగా మాట్లాడచ్చు" రెడ్డి వివరించగానే సాగర్ చిరుగర్వంగా చూశాడు.

"మీ పని జరుగుతుంది" హామీ యిచ్చాడు సాగర్ దృఢంగా.

"ఎందుకంటే అప్రూవ్ చేయాల్సిన సీటులో వున్నది నా శ్రీమతే కాబట్టి."

"థాంక్యూ" మృదువుగా నవ్వాడు శ్రీరాజ్. "మీరు ఓకే చేయించండి. పర్చేజ్ ఆర్డరు వచ్చేట్టు చూడండి....ఫైవ్ పర్సెంట్ మీది."

మూడో పెగ్గు మైకంలో రక్తం రుచిమూసిన మృగంలా లేచాడు సాగర్ ...."ఓ.కె! కలుద్దాం."

"డ్రాప్ చేయనా?" అన్నాడు శ్రీరాజ్.

"అవసరం లేదు స్కూటరు వుంది" తూలుతున్నాడతను.

"కావాలంటే స్కూటరు మరెవరిచేతనైనా ఇంటికి పంపిస్తాను. కారులో మిమ్మల్ని ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను" శ్రీరాజ్ మరింత వినయంగా సభ్యతని పాటిస్తుంటే అతనికి శ్రీరాజ్‌పై చాలా గౌరవం ఏర్పడిపోయింది.

"నో ప్రాబ్లం....మీరు ఎందరు పంపించారా?" అడిగాడు సాగర్.

"పంపింది నేను ఒక్కడ్నే. ఎందుకంటే యిప్పుడు మీ కంపెనీకి సప్లై చేసే జాగృతి పెయింట్స్‌ని అక్కడ నుంచి కదపడం ఎవరికీ సాధ్యం కాదని మరెవరూ అటెంప్ట్ చేయలేదు."

"లీవిట్ టుమి సర్...." ఖంకంగా అన్న సాగర్ "ఎల్లుండి సాయంకాలం కలుద్దాం."

"ఇక్కడే" అన్నాడు నవ్వుతూ శ్రీరాజ్.

"ఓ.కె. మిస్టర్ శ్రీరాజ్!" రెడ్డి కరచాలనం చేస్తూ అన్నాడు శ్రీరాజ్‌తో "నేను చేయగలిగింది చేశాను. ఇక మిగతాది మీ ఇద్దరికీ సంబంధించిన విషయం. అంచేత నేనిక సెక్టారులోకి రాను."

నిజానికి శ్రీరాజ్ అనబడే ఆ వ్యక్తి రెడ్డికి పరిచయమైంది మరో స్నేహితుడి ద్వారా. ఇక్కడ రెడ్డి బాధ్యత శ్రీరాజ్‌కి ఓ రూట్ ఏర్పాటు చేయడందాకానే.

అంతే తప్ప అతడికి మరెలాంటి స్వార్థమూ లేదు.

అయితే రెడ్డికిగ్గాని, సాగర్‌కి తెలీదు శ్రీరాజ్ ఖచ్చితంగా ... తన్న విషయం.

ఒకవేళ తెలిస్తే పరిస్థితి ఎలా వుండేదో....

ఇప్పుడిప్పుడే వ్యాపార రంగంలో అడుగుపెట్టి అంచెలంచెలా పైకి ఎదుగుతున్న శ్రీరాజ్‌కి కనీసం సాగర్ ఎవరి ఖర్మో, ఎవరి ద్వారా తన పని నెరవేర్చుకోవాలనుకుంటున్నాడో తెలిసినా కొంచెం వెనకడుగు వేసేవాడేమోకాని యాదృచ్ఛికంగా అన్ని విషయాలూ మరుగున



పోయాయి ఈ క్షణందాకా....

అదే ట్రాజడీ.

* * * *

"మీరేం మాట్లాడుతున్నారో మీకు అర్థమవుతుందా" ఉద్వేగ్నంగా అంది లాస్య. అసలే లేగి వచ్చాడన్న చిరాకుతో వున్న లాస్యకి ఇంటిలో ఫ్యాక్టరీకి సంబంధించిన విషయం చర్చించడం నచ్చలేదు.

పైగా సాగర్ అడుగుతున్నది సామాన్యమైంది కాదు....

ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటుతో మంచి టెర్మ్స్ మెంటైన్ చేస్తున్న జాగృతి పెయింట్స్ ఆర్డర్స్‌ని క్యాన్సిల్ చేసి, మరెవరికో వచ్చేట్టు చేయమంటున్నాడు.

"రేపు మాట్లాడుకుందాం ముందు మీరు భోంచేయండి" కోపాన్ని దిగమింగుకుంటూ నచ్చచెప్పబోయింది.

నిజానికి డిన్నర్ కూడా పూర్తిచేసి వచ్చాడు. కానీ ఇప్పుడు కావాలనే పెట్టి చేస్తూ అన్నాడు "ముందు సిలిమా పెయింట్స్ వాళ్ళకి ఆర్డర్ ఇస్తానని మాటివ్వు."

"ఎవరు వాళ్ళు....వాళ్ళకీ మీకూ ఏమిటి సంబంధం?"

లాస్య యీ మాత్రం మెత్తబడటం నచ్చింది.

"బాగా తెలిసిన ఓ ఫ్రెండు యీ మధ్య ఆ కంపెనీ స్టేట్ డీలర్‌షిప్ తీసుకున్నాడు లాస్యా! సహాయం చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాడు."

నమ్మలేకపోయింది లాస్య. సాగర్ స్నేహాల గురించి ఆమెకు తెలీనిది కాదు. ఒక్క చంద్రహాసగారితో తప్ప మరెవరితోనూ అతను సన్నిహితంగా వుండడు.

"చూడండి!" నెమ్మదిగా అంది "అలాంటి సహాయం చేయటానికి నా స్థాయి చాలదు. మీకు చంద్రహాసగారు బాగా క్లోజుగా....ఆయన్ని అడగండి. ఆ సెక్షనుకి ఇన్‌ఛార్జి ఆయన... నేను అష్టరాల్ ఓ జూనియర్ పర్చేజ్ ఆఫీసర్ని మాత్రమే."

"కానీ యీ మెటీరియల్ డీల్ చేసేది నువ్వే."

"అయితే మాత్రం...." నిభాయించుకోలేకపోయింది "నేను అనుకున్నదంతా జరుగుతుందంటారా.... ఏళ్ళతరబడి కంపెనీతో లావాదేవీ

లున్న జాగృతి పెయింట్స్ ఆర్డరు క్యాన్సిల్ చేయడం అంత సుల… కాదు"

"ఎందుకని?" మొండిగా అన్నాడు.

"నన్నర్థం చేసుకోరేం! జాగృతి పెయింట్స్ సరైని కావనాలీ అం… వాళ్ళ మెటీరియల్ సబ్ స్టేండర్డ్ అని నిరూపించగలగాలి."

సబ్ స్టేండర్డు అంటూ ఇన్స్పెక్షన్ డిపార్ట్ మెంటులో రిపోర్ట్ రా… రుగా."

విస్మయంగా చూసింది లాస్య. మొత్తానికి చాలా వివరాలు సేక… చాకనే సాగర్ వాగ్యుద్ధానికి దిగాడన్నమాట.

"రాశారు నిజమే. అంతవరకే మీకు తెలుసు. కాని తర్వాత ప… శాంపిల్స్ పంపించి అవి ఆమోద యోగ్యమని నిరూపించుకుని ఇ… పెక్షన్ మేనేజరు కావాలనే ఆ రిపోర్టు రాసినట్టు వాళ్ళు ప్రూవ్ చే… కున్నారు. ఆ విషయం మీకు తెలీదు."

ఉక్రోషంగా నేలచూపులు చూస్తూ వుండిపోయాడు. సునాయాసంగా ఒప్పించగలననుకుంటే లాస్య చాలా రాద్ధాంతం చేస్తోంది. ఆమె … యుక్తిగల ఆఫీసరుగా తెలుసు. కానీ భర్త మాట కూడా కాదనగల… ఇప్పుడు అర్థమౌతూంది.

"సో... వీల్లేదంటావు?"

"ప్లీజ్!" అర్థింపుగా చూసింది.

"ఓ.కె! నీ మాటే నెగ్గించుకో" బెడ్ మీద ముసుగుదన్ని పడు… బోతుంటే చేయి పట్టుకుంది లాస్య- "ఈ రోజు ఏమైంది మీకు?"

"అర్థమైంది లాస్యా...." సాగర్ అసహనంగా రెచ్చిపో… "ఆఫీసులో సీనియర్ అయిన ఆడది భార్యయితే ఇంటి దగ్గర … బాస్ లా ప్రవర్తించగలదని బోధపడిపోయింది."

ఆమె కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

అతను ఇంత దారుణంగా మాట్లాడగలడని ఆమె ఊహించలే… అదికాదు....కొన్ని నిబంధనలకి, పరిస్థితులకి భిన్నంగా వ్యవహరించ… అసాధ్యమని తెలీనట్టు అతను కోపాన్ని ప్రకటిస్తుంటే మనసు … పోతూంది.



K.G.R. BOOK CENTRE
D 10/141 KATCHERI STREET,
SULLURPET - 524 121
NELLORE DT A.P.

"చెప్పండి! ఈ రోజు మీకు పార్టీ ఇచ్చిందెవరు?"

ఉద్రేకంగా పైకి లేచి కూర్చున్నాడు-

"అంటే....నేను ఎవరో తాగించిన మందుతో నిన్నిదంతా అడుగుతున్నానని నీ ఉద్దేశ్యం కదూ?"

ఖచ్చితంగా ఆమె అడిగింది అదే ఉద్దేశ్యంతోనే అయినా అంత ఖండితంగా చెప్పలేకపోయింది.

"సెలిమా పెయింట్స్ వాళ్ళ దగ్గర డబ్బులకి కక్కుర్తిపడి యిలా న్యూసెన్సు క్రియేట్ చేస్తున్నానని ఆలోచిస్తున్నావు కదూ?"

"సంతోషం" బలవంతంగా మొహాన్ని ప్రసన్నం చేసుకుంది.

"దేనికి?"

"మీరు క్రియేట్ చేసేదంతా న్యూసెన్సే అని మీకూ తెలిసినందుకు."

"షటప్."

తలుపు గడియపెట్టి వచ్చి అతడ్ని చుట్టేసింది "ఇంకోసారి అనండి" పెదవుల్ని అతడి పెదవులకి ఆనించి విష్పరింగ్ గా అంది.... "మీరలా అంటే నాకు చాలా బాగుంది."

మామూలుగా అయితే ఆమెను పైకి లాక్కుని అల్లరిపెట్టేవాడే. కానీ ఇప్పటి పరిస్థితి వేరు....సుమారు ముప్పాతిక లక్ష రాబడికి లాస్య అడ్డపడుతూంది. అదీ చాలా చిన్న కారణంగా.

అసలు అది సాధ్యమో, అసాధ్యమో అతడాలోచించడం లేదు సాగర్. ఆ క్షణంలో ఆమెకు తను భర్తనన్న విషయం మాత్రం గుర్తుచేసి తను అనుకున్నది జరిగితీరాలని ఆవేశాన్ని ప్రదర్శిస్తున్నాడు.

ఆమె చేతుల కదలిక అతడ్ని వివశుడ్ని చేస్తూంది. ఏ క్షణంలో అయినా ఓడిపోయేట్టున్నాడు.

బార్ లో రెడ్డి అభ్యర్థన, శ్రీరాజ్ సభ్యత జ్ఞప్తికొస్తూంటే ఉద్రేకంగా దూరం జరిగాడు సాగర్.

"ఏమైంది?" ఆమె ఫాల భాగంపై పేరుకున్న స్వేదం రగులుకుంటున్న ఆమె ఒంటి వేడిని బహిర్గతం చేస్తుంటే "ప్లీజ్!" ఉద్విగ్నంగా ఆహ్వానించింది.

"సారీ...."

బెడ్ మీద నుంచి పైకి లేచిన అతను నిట్టూర్పుగా రెండడుగు ముందుకేసి కిటికీ దగ్గర నిలబడ్డాడు.

"మిమ్మల్నే" ఎప్పుడు వచ్చిందో లాస్య అతడి భుజంపై తల నించి మృదువుగా పిలిచింది "రేపు మాట్లాడుకుందాం."

"నో....ఇప్పుడే తేలిపోవాలి."

ఆమె కళ్ళలోని అరుణిమని తడుపుతూ నీళ్ళు ఉబికాయి.

ఋషిలా నిశ్శబ్దంగా నవ్వగల సాగర్ అలసిన అస్తిత్వంలో కర్కశంగా కబళించే నిన్నటి శిలాజ్ఞాపకాల్ని చెరిపేస్తూ చెలిమిగా మాట్లా గల వ్యక్తి ఇప్పుడు హఠాత్తుగా రాతి మనిషిలా ప్రవర్తిస్తున్నాడు.

బ్రతుకు ఎడారిలో తోడుగా నడుస్తూ నిన్నటి అసురసంధ్యని మేసి ఆనందంగా అరుణోదయమంత హాయిని ఇవ్వగలడనుకున్న ఎందుకో ఈ రోజు ఏమరపు మరకల్ని గుర్తు చేస్తున్నాడు.

"ఒక్కమాట వింటారా?"

గొంతులో వెక్కిళ్ళని గుండెల్లో దాచుకునే ప్రయత్నం చేస్తు లాస్య.

"మీరు నన్ను తిట్టినా, కొట్టినా నా పరిధి చాలా చిన్నది...." తనను తాను తక్కువ చేసుకోటానికి వెనుకాడలేదు. "కాబట్టి నా కానిపని నన్ను చేయమని బలవంత పెట్టకండి."

"మొత్తానికి అసాధ్యురాలివి లాస్యా."

ఆమె మనసు ముక్కలైపోతుంటే ఆర్తిగా చూసింది.

"థ్యాంక్స్! ఇక జన్మలో నిన్నేమీ అడగను. ఇకనుంచి ఇం కూడా నీ సబార్డినేట్‌లానే పడుంటాను....సరేనా!"

మంచం మీద నుంచి ఓ దుప్పటి లాగి క్రింద పడుకున్నాడు.

ఆ రాత్రి ఆమె యిక నిద్రపోలేదు.

మోకాళ్ళపై తలానించుకుని కూర్చుంది కంటతడి పెట్టుకుం

అలా ఎంతసేపుందో ఆమెకే గుర్తులేదు.

తెల-తెలవారుతుండగా సాగర్ని తట్టిలేపింది ఏదో నిర్ణయించు దానిలా.



కనీసం అప్పుడయినా రాత్రి జరిగిందానికి అతడు బాధని ప్రకటిస్తా డనుకుంది.

కాని అతడిలో అలాంటి మార్పు ప్రకటించకపోయేసరికి చేయని తప్పుకి శిక్ష అనుభవించాలనుకున్న ఆడపిల్లలా అంది- "సరే! నాకు చేత నైనంత సాయం చేస్తాను. వీలైతే నా పరిధి దాటి మీకు సహాయం చేస్తాను- రేపే మీ ఫ్రెండుని కొటేషన్ సబ్మిట్ చేయమనండి."

అప్పుడు రిలాక్సయ్యాడు సాగర్.

గెలుపులాంటి వుద్వేగంతో అమాంతం ఆమెను దగ్గరకు లాక్కు న్నాడు.

ఆ తర్వాత ఆమె ప్రమేయం లేకుండానే ఆమెపై తనకున్న అధికా రాన్ని నిరూపించుకున్నవాడిలా శారీరకమైన కసిని తీర్చుకున్నాడు పుత్సా హంగా.

పెళ్ళయిన తర్వాత తొలిసారి సాగర్ గురించి భయపడింది లాస్య.

ఎందుకో సాగర్ కూడా అందరి మగాళ్ళలో ఒకడిలా అనిపించాడు ఆ క్షణంలో.

ఆ మరునటి రోజు సాగర్తోబాటు ఫ్యాక్టరీకి వెళ్ళిన లాస్య చాలా మౌనంగా వుండటాన్ని సాగర్ కూడా గమనించాడు కాని అంతగా పట్టించుకోలేదు.

అసలు పట్టించుకునే మూడ్‌లో లేడు.

చాలా సులభంగా డెబ్భై అయిదు వేల రూపాయల్ని కమీషన్‌గా సంపాదించబోతున్న ఆనందమో, లేక యిలాంటి చాలా వ్యవహారాలకి ఇది ప్రారంభం అనిపించినందుకు గర్వమో మధ్యాహ్నందాకా వుత్సాహ ముగా గడిపాడు.

లంచవర్‌కల్లా ఫ్యాక్టరీ రిసెప్షన్ దగ్గరకు వచ్చిన శ్రీరాజ్ కొటే షన్‌ని ఓ కవరులో సాగర్‌కి అందించాడు.

మధ్యాహ్నం రెండు గంటలకల్లా ఆ కొటేషన్‌ని ప్రోసెస్ చేసిన లాస్య స్పెసిఫికేషన్స్ రీత్యా నీలిమా పెయింట్స్, జాగృతి పెయింట్స్‌కి సమాన స్థాయికలది కాకపోయినా ధర తక్కువన్న ఒకే ఒక్క పాయిం టుపై సప్లయర్ని మార్చడం బెటరని పర్చేజ్ జాయింట్ జనరల్ మేనే

జర్‌కి ఓ కవరింగ్ లెటర్ని డ్రాఫ్టు చేసి పంపించింది.

పర్చేజ్ ఆఫీసరుగా లాస్య నిజాయితీ గురించి తెలిసిన జాయింట్ జనరల్ మేనేజర్ వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయమని ఆదేశం జారీ చేస్తూ సాయంకాలం నాలుగు గంటలకల్లా లెటర్ని లాస్యకి పంపించాడు.

ఇక మిగిలింది నీలిమా పెయింట్స్ డీలర్‌కి ఆమె మరుసటి రో పర్చేజ్ ఆర్డర్ పంపించడమే.

లాస్య అది కూడా పూర్తిచేసేదే కాని అప్పటికి జనరల్ షిఫ్ట్ పై పూర్తి కావడంతో ఆ కార్యక్రమాన్ని మరుసటి రోజుకి వాయిదా వేసిం

ఆఫీసులో ఓ మూల కూర్చుని లాస్య పడుతున్న శ్రమని గ నిస్తూన్న సాగర్ యింత సులభంగా లాస్య తను కోరింది నెరవేరుస్తుం వూహించలేకపోయాడు.

"థ్యాంక్స్ లాస్యా" అన్నాడు స్కూటర్ మీద యింటికి వస్తు దగా.

ఆమె జవాబు చెప్పలేదు.

ఒక నిజాయితీగల ఆఫీసరుగా తను చేసుకున్న ఆత్మ గ్రో గురించి ఆ రాత్రికి అతడికి చెప్పాలనుకుంది.

అదొక్కటే కాదు....

భర్తగా శాసించగల అవకాశమున్నా దాన్ని సక్రమంగా వి గించగలిగేది విచక్షణతో మాత్రమే అని నచ్చచెప్పాలనుకుంది.

ఏ స్వార్థంతో సాగర్ దేనికి సిద్ధపడినా గాని ఇకముందు ఇలా తన పరంగా జరగకూడదని ఆమె నిర్ణయించుకుని ఆ విషయాన్ని డికి అర్థమయ్యేట్టు సున్నితంగా, సుతిమెత్తగా వివరించాలనుకుంది.

ఆ పని చేసేదే....

అయితే ఇద్దరూ యింటికి వచ్చేసరికి బయట మారుతి కారు చింది.

ఆమె విస్మయంతో ఇంటిలోకి అడుగుపెడుతూ చూసింది స్వీటు పేకెట్‌తో కూర్చుని అన్నపూర్ణమ్మతో మాట్లాడుతున్న కుడ్ని.

వెనుక నుంచి చూడడంతో ముందు రియాక్ట్ కాని లాస్య

జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు
శాఖా గ్రంథాలయము, సూళ్లూరుపేట



పిలుపుతో వెనక్కి తిరిగిన శ్రీరాజ్‌ని చూడగానే పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడింది.

"ఈయనే శ్రీరాజ్ అని నా ఫ్రెండు....నీలిమా పెయింట్స్ డీలర్...."

సాగర్ యింకా చెబుతున్నా ఆమె వినడం లేదు.

ఆపాదమస్తకం కంపించిపోతూంది.

ఈ వ్యక్తి మీకు స్నేహితుడెలా అయ్యాడని అడగాలని మనసు ఉద్రేక పడుతుంటే క్రోధారుణ నేత్రాలతో సాగర్ని క్షణం చూసి ఆ తరువాత వేగంగా బెడ్ రూంలోకి పరుగుతీసింది.

ఆమె ప్రవర్తన అవమానంగా అనిపించిందో, లేక ఆమె ఆవేశములో పొగరే కనిపించిందో సాగర్ ముందు హతాశుడయ్యాడు. వెను వెంటనే గదిలోకి నడిచి "ఏమైంది?" అన్నాడు ఆమె పాటించిన సభ్యత గురించి వివరించాలనుకుంటూ "ఎందుకలా వచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్నావ్? అసలు నీ వుద్దేశ్యం ఏమిటి?"

మరిచిపోయిన ఏ దౌర్భాగ్యపు శోకమో సాగర్ నోటి నుంచి శ్లోకంలా వినిపించి ఆమె మెదడు కణాల్లోకి హెరాయిన్‌లా చొచ్చుకుపోతుంటే ఆవేశంగా అరిచింది- "చాలు....ఇక మాట్లాడకండి."

జంగ్లీగా నవ్వుతున్న శ్రీరాజ్ గురించి చాలా చెప్పబోయి ఆగిపోయింది లాస్య.

ఏ రహస్య సృష్టి సానువుల నుంచో ఉబికి కిందికి దొర్లుతున్న వంచన తుంపర్లు ఆమెను పెను తుఫానులో మిగిలిన ఒకే ఒక్క ప్రాణిగా మార్చుతుంటే....

గతం బురఖా చిట్లి వర్తమానం వ్యాధిగానో, తప్పుకుంటున్న సమాధిగానో రగిలి ఉఛ్వాస నిశ్వాసాల్ని సాబటేజ్ చేస్తుంటే....

నిండు కొలువులో వలువలు వొలిచాక నిస్సహాయంగా రోదించిన ద్రౌపదిలా చూసింది.

రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలిపోతున్న ఒక స్వప్నపు పంటలా గుండె ఘోష పెడుతుంటే యూదృచ్ఛికమైన వాస్తవాన్ని పాతి

పెట్టాలో, లేక తనకే నే అజ్యం పోసి తనే అంటుకోవాలో తెలీని ఆ
దయ్యింది.

ఆ మరుసటి రోజు ముందు రోజుని మించి కష్టపడిన లాస్య
సిలికా పెయింట్స్ ఆర్డర్ని క్యాన్సిల్ చేయించింది. మళ్ళీ జాగ్ర
పెయింట్స్ గొప్పతనాన్ని ఉటంకించి ఒక బరువు దించుకుంది.

ఇలా చేసింది ఎందుకో తెలీని సాగర్ అప్రతిభుడయ్యాడు.

చేసింది ఎందుకో తెలిసిన లాస్య మాత్రం అణువంత స్థిమి
పడింది.

సాగర్ని తాత్కాలికంగా బాధపెడితేనేం....

శ్రీరాజ్ అనే ఓ దుర్మార్గుడి బారి నుంచి తన కాపురాన్ని కాపా
కుంది.

అయితే....

సాగర్ తన స్నేహితుడని పరిచయం చేసిన శ్రీరాజే ఆమె మొది
భర్తని ఆమె చెప్పలేకపోయింది.

ఖచ్చితంగా అదే ఆమె పొరపాటు కాకపోయినా ఆమె స్థానం
నిలబడ్డ ఏ ఆడపిల్లకైనా దుర్దినం మొదలైంది యిప్పుడే.

* * * *

"సారీ!"

బిడియంగా తలవంచుకున్నాడు సాగర్-

"నేను అన్నమాట నిలపెట్టుకోలేకపోయాను."

"ఇట్స్ ఓ.కె."

నవ్వేశాడు శ్రీరాజ్. "మీ ప్రయత్నం మీరు చేశారు.... అగ్
సాధించారు కూడా.... బట్.... ఎంత మీరు భర్తయినా ఆఫీసులో మా
లాస్యకి సబార్డినేటే గా."

తన భార్యని అలా పేరు పెట్టి అడ్రస్ చేయడం సాగర్కి న
లేదు. కానీ తమాయించుకున్నాడు.

బహుశా శ్రీరాజ్ని ఆ విషయంలో మందలించేవాడేమో కానీ
సాగర్ మనసునీ గాయపరిచింది.

ఇంత జరిగినా కూడా శ్రీరాజ్ అతడ్ని మళ్ళీ బార్కి అహ్



కాదు. తన వలన ఏ ఉపయోగం లేదని తెలిసినా మళ్ళీ ఖరీదైన పార్టీ
ఇవ్వటానికి సిద్ధపడుతున్నాడు.

"ఏం కావాలి.... చెప్పండి" అడిగాడు శ్రీరాజ్.

బార్కి వచ్చింది ఊరికనే అనలేకపోయాడు సాగర్. పైగా ఈ
రోజు బాలా తాగి లాస్యకి మాంచి గుణపాఠం చెప్పాలనే మూడ్లో
ఉన్నాడు. అందుకే "మీ యిష్టం" అన్నాడు ఏదైనా వచ్చేది ఊరికనేగా
అన్న విషయం మననం చేసుకుంటూ.

"ఓ.కె! మీరు నేను కోరింది సాధించలేకపోయినా ఒక స్నేహి
తుడిలా నేను కోరినంత తాగాలనుకుంటున్నాను. మీరు కాదనకుండా నాకు
కంపెనీ యివ్వాలి."

"ఓ.కె!"

పీటర్స్కాట్ లార్జ్ ఆర్డర్ చేశాడు శ్రీరాజ్.

మొదటి రెండు పెగ్గులు తాగేదాకా మౌనంగా కూర్చున్న శ్రీరాజ్-
"మరో పెగ్గు తాగాలీ అంటే మీరు ముందు మీ ముందున్న మందు తాగాలి"
అన్నాడు నవ్వుతూ.

గటగటా తాగేసిన సాగర్ బాధగా అన్నాడు "ఇంకా తాగేవాడ్నే
శ్రీరాజ్గారూ! కాని ఇప్పుడు ఫెయిల్యూర్ మూడ్లో వున్నాను."

"నథింగ్ టు వర్రీ మిస్టర్ సాగర్! ఇలాంటివి నేను రొటీన్గా
తీసుకుంటాను కాబట్టి మీరు సీరియస్గా బాధపడొద్దు."

"అదికాదు సర్.... అసలు భార్యంటే...." సాగర్ మాటలు తడ
బడుతున్నాయి. అయినా కాన్షస్గా అన్నాడు "భర్త చెప్పింది వినాలా
వద్దా?"

నవ్వాడు శ్రీరాజ్. "ఇది పురాణకాలం కాదు మీ మాటలు మీ భార్య
త్రికరణశుద్ధిగా పాటించటానికి. పైగా మీ ఆవిడ మీకన్నా పొజిషన్లో,
క్వాలిఫికేషన్లో మీకన్నా ఎక్కువ."

నీకీ విషయం ఎలా తెలుసు అని అడగలేదు సాగర్. "బట్
సర్....! ఎంత చదువుకున్నదైనా అది నా దగ్గర అణకువగా పడుండాల్సిన
అవసరం" మైకంలో మాటలు తూలుతున్నాడు సాగర్.

"యూ ఆర్ రైట్.... కానీ అందరూ అలా పడుండరు."

"పడుండాలి."

"అదే నిజమైతే యీ రోజు మీ శ్రీమతి నా అర్డర్ కాన్సిల్ చేసిం చేది కాదు" నవ్వేశాడు శ్రీరాజ్. "కొందరు లేడీస్ భర్తని దాటివే చేయడం ఫెమినిస్ట్‌గా విజయం అనుకుంటారు.... ఆ నిజం మీరు అంగీ రించాలి మిస్టర్ సాగర్! అలా హర్ట్ అయినట్టు చూడకండి.... ఫ్రెక్ట్‌గా తున్నాను.... అసలు మీరు అడిగిందేమంత పెద్ద కోరిక....ధర్మ్యాన్ని ప్రపంచాన్ని శాసించే మారణాయుధమని తెలిసిన మగాడిగా ఓ చిన్న చేయమన్నారు.... అవునా?"

సాగర్ పిడికిలి బిగుసుకుంది.

"అలాంటివి కొందరు ఆమోదించరు.... అది దురదృష్టం.... హరణకి నాకేసే తీసుకుందాం.... నేను ఓ అమ్మాయిని ప్రేమించి చేసుకున్నాను" విభ్రమంగా చూస్తున్న సాగర్తో ఓ కథలా చెప్పుకుపోతు శ్రీరాజ్ "జీవితంలో ఏదిగి భార్యని సుఖపెట్టాలనుకున్న నేను...."

"చెప్పండి."

"తప్పని తెలిసినా మీలాగే కొన్ని అపసవ్యమైన మార్గాల్లో పెట్టాను....యూసీ.... పైకెళ్ళటానికి మెట్లెక్కడం తప్పనిసరి.... టానికి వుమన్ వైన్ వెల్త్ అనే మూడు సూత్రాలలో ఏదో ఒక లేదా అన్నింటినో ఆశ్రయించడం అవసరం. ఏమంటారు?"

"యూ ఆర్ రైట్."

"అలా నేను మూడు మార్గాల్నీ ఎన్నుకున్నాను.... అయితే దగా మరో ఆడదానితో సంబంధం పెట్టుకోవడం తప్పంది. అ అస్త్రాలుగా ఉపయోగించి ఎదగడం అమానుషం అంటూ నాతో కుని శాశ్వతంగా నాకు దూరమైపోయింది."

"సోవాట్."

"అనే నేనూ అనుకున్నాను. ఆ తర్వాత అంచెలంచెలా గాను.... అయినా ఆమెను మరిచిపోలేకపోయాను.... కారణం అంత అసాధారణంగా రియాక్ట్ అయ్యేది కాబట్టి" క్షణం ఆగి " దానికి మించి మాట్లాడుతున్నానూ అని మీరంటే నా టా స్తాను."



Trunk Road,
VARADAIAHPALEM.

"నోనో.... ఇట్స్నాట్సో...."

"ఉదాహరణకి యీ లెటర్ చూడండి.... నేను క్యాంప్‌లో ఉండగా నా భార్య నాకు రాసిన ఉత్తరం."

జేబులో ఉంచిన లెటర్ తీసి అందించబోతే సాగర్ అయిష్టంగా చేతుల్ని వెనక్కి తీసుకోబోయాడు. కానీ శ్రీరాజ్ విడిచిపెట్టలేదు "మీరు నా స్నేహితుడు కాదూ అని మీరంటే ఈ ఉత్తరాన్ని వెనక్కి తీసుకుంటాను."

అతడి మాటలకి సాగర్ చాలా కలవరపడిపోయాడు.

మందు ప్రభావం మాత్రమే కాదు, సొంత ఖర్చుతో మందు కొట్టించేవాడి మీద అప్పటంగా తాగుతున్నవాడికి ఆ క్షణాల్లో ఏర్పడే అసాధారణమైన వాత్సల్యమది.

"ప్లీజ్! మన మధ్య పరిచయం స్వల్పమే అయినా నన్ను చాలా ప్రభావితం చేసిన మంచి స్నేహితుడు మీరు చదవండి"

వెలుతురు మసకగా వున్నా పట్టి పట్టి కళ్ళు చిట్లించుకుని చదవటం మొదలుపెట్టాడు సాగర్.

"డియర్ శ్రీ....'

"ఇంకా ఎప్పుడొస్తారు.... ఒక్క రాత్రికైనా ఆ అనుభవం లేకపోతే నాకు నిద్రపట్టదని మీకు తెలుసు.... ఎలా వుండగలుగుతున్నారు డియ...."

బిడియంగా అనిపించిన సాగర్ మొహమాటంగా తల పైకెత్తాడు కానీ సూటిగా శ్రీరాజ్ కళ్ళలోకి చూడలేకపోయాడు.... పైగా యిప్పుడు చదువుతున్నది అతడి మాజీ భార్య లేఖనిపించడంతో మొత్తం చదవటానికి సంసిద్ధుడయ్యాడు.

"ఒంటరిగా గదిలో ఉన్నా ప్రతిక్షణమూ మీ తలపులతో ఎంత వేగిపోతున్నానో మీకెలా చెప్పను....మీ పెదవులు గుర్తుకొస్తుంటే వాటి స్పర్శతో రాత్రి కెంపులయ్యే నా చెంపలు బాధగా ఒత్తిగిలినప్పుడు తలగడ మెలిపడుతున్నంత బాధగా వుంది.

మీరు తెల్లవారేదాకా నన్ను కట్టుకోనివ్వకుండా కసిగా తీసిపారేసే మీ వేళ్ళ కదలికలని జ్ఞప్తికి తెస్తూ స్వరాలను ఆలపించే నా ఒంటిని

వీణగా మార్చుతూ ఏడి నీ ప్రియసఖుడెక్కడ అంటూ అరడి చేస్తూ ఆ
సటికి గురి చేస్తూంది.

అయినా మీకు సిగ్గులేదు.

మన తొలిరాత్రి నుంచే నన్ను యిబ్బంది పెట్టడం మీకు అల
వైంది కదూ....

మీరు కేంప్ నుంచి రాగానే ఓ రోజంతా మిమ్మల్ని నేల మీద
నా కసినంతా తీర్చుకోవాలనిపిస్తుంది.

భయంగా వుందా....

తప్పదు.... నన్ను ఇంతకాలం ఏడిపించిన మీకు అదే
శిక్ష.... ప్లీజ్.... తొందరగా రారూ.... పిచ్చిదాన్ని అనుకుంటున్నా
లేక పచ్చిగా నా కోరికని ఎక్స్‌ప్రెస్ చేస్తున్నందుకు సిగ్గులేనిదాన్ననుకుంటున్నారా....

జన్మ జన్మలకీ మీలాంటి భర్తే నాకు దక్కాలని కోరుకునే,

మీ

'లస్సీ'"

తల పైకెత్తిన సాగర్ "లస్సీ అంటే మీ శ్రీమతి ముద్దు పే
అన్నాడు.

"ఎస్...." సాలోచనగా అన్నాడు శ్రీరాజ్. "అలా అంత ప్రే
నా కోసం తపించిన నా భార్య ఆ తర్వాత నన్ను కాదని వెళ్ళిపో
మీకు ఆశ్చర్యంగా వుంది కదూ?"

"అవును...." ఉత్తరాన్ని అందించి తాగిన మత్తులో
అన్నాడు సాగర్ "ఆశ్చర్యంగా వుంది. పైగా చాలా చిన్న కారణా

"ఒటిక్ లేడీ" నవ్వేశాడు శ్రీరాజ్. "యస్ మిస్టర్ సాగర్.
చరిత్ర సృష్టించగలదు చరిత్రని రక్తపాతంగా మార్చగలదు."



"ఇప్పుడు ఏం చేస్తూంది? ఎక్కడుంది?"

దీర్ఘంగా నిట్టూర్చిన శ్రీరాజ్ "ఎక్కడుంటేనేం అక్కడైనా ఆమె సుఖపడాలని కోరుకుంటున్నాను" అన్నాడు నెమ్మదిగా.

"మీరు ఆమెను చాలా ప్రేమించారనుకుంటాను?"

"ప్రేమించాను కాబట్టే ఆమె రాసిన ఉత్తరాల్ని ఆమె నాకు మిగిల్చిన మధురస్మృతులుగా భావిస్తూ పెళ్ళి కూడా చేసుకోకుండా ఇలా వుండిపోయాను."

"విడిపోయి ఎంతకాలమైంది?"

చెప్పలేదు శ్రీరాజ్.

"కనీసం ఆ తర్వాతైనా ఆమెతో అపార్థాన్ని తెరుపుకోవడానికి ఎందుకు ప్రయత్నించలేదు?"

"బహుశా ప్రయత్నించేవాడ్నేమో! కానీ ఆమె చట్టరీత్యా నా నుంచి విడిపోయింది."

"విడిపోయినా మళ్ళీ ఆమెను భార్యగా మార్చుకోవచ్చు."

"ఒకవేళ అప్పటికే ఆమె మరెవరికైనా భార్యగా మారితే?"

ఉద్విగ్నంగా తలవంచుకున్నాడు శ్రీరాజ్. ఆ తర్వాత ఏమోషనల్‌గా ఓ పెగ్గు గడగడా తాగేసి మళ్ళీ ఆర్డర్ చేశాడు. "యస్....సాగర్! ఆమె ఇప్పుడు మరో వ్యక్తికి భార్య. పైగా ప్రేమించి అతడికి దగ్గరైందని తెలిసింది."

పకాల్న నవ్వాడు సాగర్. "నేను నమ్మను. అవును శ్రీరాజ్‌గారూ! మిమ్మల్ని ప్రేమించి పెళ్ళిచేసుకుని అంత అన్యోన్యంగా కాపురం చేసిన ఆవిడ ఇంకొక వ్యక్తిని ఎలా ప్రేమించగలదు? ప్రేమించిందన్నా అది ప్రేమే అని మనం ఎలా నమ్మగలం?" లాస్య గురించి క్షణంపాటు మరిచి అలా మాట్లాడటం అతని తప్పు కాదు. అంత మైకంలో వున్నాడు.

"అసలు ప్రేమంటే కాంట్రాక్ట్ బేసిక్‌లో భర్తల్ని అద్దెకు తీసుకుని ఆ తర్వాత ఒళ్ళుమండినప్పుడు వాళ్ళను విడిచిపెట్టటమే అయితే ప్రేమనే దానికి చరిత్రలో అంత అపూర్వమైన స్థానం ఎలా యివ్వబడింది?"

శ్రీరాజ్ తోడేలులా నవ్వాడు సాగర్‌కి కనిపించకుండా.

"మీరు పొరపాటుపడుతున్నారు సాగర్! అసలు ఎక్కడైనా ఏ

మగాడిని యిష్టపడినా సులభంగా గతాన్ని మరిచిపోగలదు. అంత సుఖంగా రాజీపడి ప్రేమలో ఇప్పటి భర్తను ఆనందంలో ముంచి..." తను ఆగాడు యిబ్బందిగా. "ఓ.కె! ఆ టాపిక్ వదిలేద్దాం. ఎందుకంటే ఆమె ఎవరూ అని అడిగితే మీకు నేను చెప్పలేను కాబట్టి....చెప్పి మిమ్మల్ని బాధపెట్టలేను కాబట్టి."

దిగ్భ్రాంతిగా చూశాడు సాగర్ అంత మత్తులోనూ.

ఏమిటి....

అతను ఏం మాట్లాడుతున్నాడు?

ఆమె గురించి ఇంకా మాట్లాడి తనను బాధపెట్టలేనూ అంటున్నాడా అంటే....

సాగర్ శరీరంలో రక్తం సలసలా కాగిపోతూంది.

కలల నవనీతాన్ని కాల్చే కొరకంచుల్లా ఆలోచనలు అతడ్ని ఉక్కిరిబిక్కిరి చేస్తూంటే-

పైకి లేవబోయిన శ్రీరాజ్‌ని చేయి పట్టుకుని ఆపాడు. "మీరు..."

"వెళ్దాం సాగర్! రేపు మళ్ళీ కలుద్దాం...." అనునయాన్ని అభినయించాడతను. "రేపే కాదు....మీరు కావాలీ అంటే మంచి స్నేహితుల్లా ప్రతిరోజూ కలిసి ఇలా మనసు విప్పి మాట్లాడుకుందాం. ఈ రోజుకి చాలు."

"నో...." ఆవేశంగా అన్నాడు సాగర్. "చాలదు....మీతో ఇంకా మాట్లాడాలి. అదికాదు" కంపించిపోతున్నాడు సాగర్. "అసలు మీ మా శ్రీమతి ఎవరో తెలుసుకోవాలనుంది."

ఆత్మీయంగా అతని చేతుల్ని పట్టుకున్నాడు శ్రీరాజ్. "వద్దు సాగర్! మన స్నేహానికి ఇబ్బందిని కలిగించే ఏ టాపిక్‌ని మనం చర్చించుకోవద్దు. ప్లీజ్...."

"లేదు. ఇప్పుడే మాట్లాడాలి" బాక్‌లో మిగతా టేబుల్స్ దగ్గరున్న కస్టమర్సంతా ఎవరి మాటల్లో వాళ్ళు నిమగ్నం కావడంతో ఖండితంగా, దృఢంగా అన్నాడు సాగర్ "లాస్యే....లాస్యే....ఒకనాటి మీ భార్య కదూ?"

శ్రీరాజ్ దిగ్భ్రమగా చూశాడో, అలా విభ్రమాన్ని నటించాడో



పట్టించుకోలేదతడు.

"వద్దు సాగర్! దయుంచి ఆ టాపిక్ మనం మాట్లాడుకోవద్దు."

ఆ జవాబులో వాస్తవమేమిటో అన్నది అర్థమైపోయింది. అంతకు మునుపే ఉత్తరంలో లాస్య రాసిన వాక్యాలు అతడి మనసు పొరల్ని చీల్చే మారణాయుధాలై అతడిని ఉక్కిరిబిక్కిరి చేశాయి.

ఆమె అంత పచ్చిగా రాయడం జుగుప్సగా అనిపించిందో, లేదా అటువంటి లాస్య ఇప్పుడు తన దగ్గర కూడా అంత నిజాయితీని నటించడము పేలవంగా అనిపించిందో ఆలోచించే శక్తిని కోల్పోయినట్టు హడావుడి పడిపోయాడు సాగర్.

"ఐ యామ్ సారీ!"

"దేనికి?"

"నేను మీకు ద్రోహం చేసినందుకు."

"మీరు నాకు ద్రోహం చేయడమేమిటి....?" ఉదార్యంగా అన్నాడు శ్రీరాజ్. "డోంట్ బి క్రేజీ మిస్టర్ సాగర్....! మీరు లాస్యని పెళ్ళిచేసుకున్నది నా నుంచి ఆమె విడిపోయాక. సో....ఇందులో ద్రోహం చేసే ప్రసక్తే లేదు. పైగా...." అతడిని యింకా బలంగా యింప్రెస్ చేశాడు శ్రీరాజ్. "మీరు పరొకరికి ద్రోహం చేయలేరు సాగర్....! అలాంటిది చేతకాని అమాయకులు మీరు."

"కానీ...." శ్రీరాజ్‌పై కోపం రావడంలేదు బాధని దిగమింగుతుంటూ ఉద్వేగంగా అన్నాడు "ఇదంతా నాకు ముందే ఎందుకు చెప్పలేదు?"

"ఈ రోజు కూడా చెప్పేవాడిని కాదు సాగర్" ఒక నిప్పురవ్వని రగిల్చి అది క్రమంగా దావానలం అవుతుందన్న సత్యాన్ని గ్రహించిన శ్రీరాజ్ యిప్పటికీ తను అతడి స్నేహితుడ్నన్న భ్రాంతిని కలిగిస్తూ మాట్లాడాలనుకున్నాడు. "కానీ నా కోసం ఒక ఫ్రెండుగా మీరు చేసిన సహాయం యీ రోజు ఎందుకు విఫలమై మిమ్మల్ని, నన్నూ బాధలోకి నెట్టేసరికి లాస్య పగతోనే యిదంతా చేసి వుంటుందనిపించింది.

అందుకే చెప్పాను. అదీ తప్పని నాకు తెలుసు. నేనిలా చెప్పడం అన్యోన్యంగా వున్న భార్యాభర్తల మధ్య యిది అనుకోని పరిణామాలకి

కారణమౌతుందని కూడా నేను గ్రహించగలను. అయినా ఒక మంచి మనసు, ఆలోచించగల శక్తి వున్న మీరు యిప్పటి మన చర్చతో లాస్యని యిబ్బంది పెట్టకూడదని చెప్పాను. అవును సాగర్! లాస్యే కాదు- ఆమె స్థానంలో వున్న ఏ ఆడదైనా ఇట్లాగే ప్రవర్తిస్తుంది. ప్రవర్తించి తీరాలి.

ఆసలు నేను మీ ఆఫీసుకి వచ్చేదాకా ఆమె మీ భార్యని వూహించలేకపోయాను సాగర్! తెలిసివుంటే మరో రూట్‌లో నేను టెండర్ కోసం ప్రయత్నించేవాడిని."

బిల్లు పే చేశాడు శ్రీరాజ్.

మౌనంగా ఇద్దరూ బయటికి నడిచాక సాగర్ ఇక ఇంటికి బయలుదేరేవాడే!

అప్పుడు అతని భుజంపై చేతి నుంచి అన్నాడు శ్రీరాజ్ ఒక అభ్యర్థనలా "మీరు నాకు మాటివ్వాలి."

"చెప్పండి."

"సహజమైన ఆవేశంలో కానివ్వండి లేదా ఇప్పటికీ ఆమె మనసులో దుర్మార్గుడిగా మిగిలిన నాకు గుణపాఠం చెప్పటానికైనా కానివ్వండి ఆమె యీ పని చేసింది. కాబట్టి ఆమెను మీరు అపార్థం చేసుకొని బాధపెట్టకండి. నా మూలంగా మీ అన్యోన్యత దెబ్బతింటే ఆ బాధ నేను బ్రతికినంతకాలమూ నన్ను దహించివేస్తుంది."

అతడి మాటల్లోని కాంట్రాడిక్షన్స్ కన్నా ఇప్పుడు అతడిలో సహృదయతని బేరీజు వేయటానికి ప్రయత్నిస్తే అది సాగర్ తప్పు కాదు.

లాస్య ఏం చేసినా కాని, తనకు ఎందుకు సహకరించకపోయినా కాని ఇప్పుడు బాధపడింది ఒక్కటే....ఆమె భర్తే సర్వస్వం అని నమ్మి ఒకనాడు శ్రీరాజ్‌కి అంతా అర్పించిన ఆడది!

ఒకవేళ శ్రీరాజ్ అనే వ్యక్తి పరిచయమే ఏర్పడి వుండకపోతే లాస్యని క్షమించగలిగేవాడేమోగాని అతడితో ఆమె ఎంత సన్నిహితంగా గడిపిందీ అక్షరాల రూపంలో అర్థంకావడంతో ఏహ్యంగా, అన్‌బేరబుల్‌గా కదిలిపోతూ స్కూటరు దగ్గరికి నడిచాడు.

"మీరు నాకు మాటివ్వలేదు."

శ్రీరాజ్ ఇంకా వెంటపడుతుంటే నచ్చలేదు సాగర్‌కి.



"ప్లీజ్ సాగర్! ఒకటి మాత్రం మీరూ నమ్మాలి. లాస్య మిమ్మల్ని ప్రేమిస్తుంది....గౌరవిస్తుంది. కాబట్టే మీరు అడగ్గానే కొటేషన్ నాకు అసుహంగా రికమెండ్ చేసింది. ఆ తర్వాత నేను ఆమెకు కనిపించడం నా దురదృష్టం. సో....జరిగింది మీరూ పీడకలగా మరిచిపోండి. ఆఫ్టరాల్ ఇట్స్ లైఫ్! ఎక్కడో ఎప్పుడో ఒక స్వార్థంతో కలిసిన యీ స్నేహితుడి కోసం మీ సుఖసంతోషాల్ని దూరం చేసుకోకండి. అదే....అదే నేను కోరుకునేది."

శ్రీరాజ్ వెళ్ళిపోయాడు....

పెళ్ళయిన రెండో నెల పూర్తికాకముందే అనుకోని ఓ వ్యక్తి పరిచయం సాగర్ ఆలోచనా సరళిని ఛిన్నాభిన్నం చేసి అతడిలో నిద్రపోతున్న ఏ వ్యూహాన్నో తట్టి లేపిన ఆ క్షణాల్లో సాగర్ మనఃస్థితి ఏమిటీ అన్నది అతడి స్థానంలో నిలబడ్డ వ్యక్తికి తప్ప అర్థంకానిది.

సాగర్ స్వతహాగా మంచివాడే.

కానీ మధ్య తరగతిమనిషి.

ఆలోచనల అంత్యక్రియలతో బ్రతుకును కాష్టంగా మార్చుకోవడం తెలిసినంత జ్ఞానం కూడా వున్నవాడు....మనో వ్యభిచారం అలవాటైన మధ్య విలువల సగటు జీవితంలో పాతికేళ్ళదాకా పవిత్రమైన నమ్మకాల్ని పెంచుకుని, మంచి ఆర్గ్యుమెంట్స్‌తో మాట్లాడగల సమర్థుడు

అందుకే....

కొన్ని గంటల క్రితం దాకా లాస్య ఒక అద్భుతమైన ఆడది అనుకున్న సాగరే యిప్పుడు బరితెగించిన ఆడదానిలా భావిస్తున్నాడు.

అలా అనుకోవటానికి కారణం ఉత్తరంలో అతడు చదివిన వాక్యాలు....

లాస్య జీవితం మరోమారు గతితప్పిన సత్యానికి సాక్ష్యం ఇప్పటి సాగర్ ఆలోచనలు.

* * * *

"ఇంత రాత్రయిందేం?"

రాత్రి పదకొండు గంటలు దాటాక యింటికి వచ్చిన సాగర్ కోసం ఆమె ఎంత నిరీక్షిస్తున్నదీ ఎరుపెక్కిన ఆమె కళ్ళే చెబుతున్నాయి.

తూలుకుంటూ నడిచిన సాగర్ షర్టు విప్పుతూ హేంగర్ ని అందుకున్నాడు.

ప్రతిరోజూ షర్టు విప్పాక లాస్యకి అందిస్తే ఆమె హేంగర్ కి తగిలించి రేక్ లో వుంచడం అనవాయితీ.

ఇంతసేపూ అతను వున్నది శ్రీరాజ్ తోనే అన్న భావం ఆమెను ఆందోళనలోకి నెడుతుంటే 'ఇలా యివ్వండి' అంది హేంగర్ ని తీసుకోబోతూ....

"నా పని నేను చేసుకోగలను లాస్యా!"

అతని దవడ కండరాలు బిగుసుకోవడం కనిపించింది.

"చేసుకోలేరని నేననలేదే" మృదువుగా నవ్వింది భయాన్ని అదిమిపెట్టుకుంటూ.... "భార్యగా నేనున్నది మీకు యిలాంటి సేవలు చేయటానికే."

"నిజమా!" అన్నాడు వ్యంగ్యంగా నవ్వుతూ.

సన్నగా కంపించింది లాస్య....అయినా నిబ్బరంగా అతడి షర్టు అందుకుని హేంగర్ కి తగిలించింది.

"యూ ఆర్ గ్రేట్ లాస్యా!"

దుఃఖోద్విగ్నంగా వుంది ఆమెను చూస్తుంటే....

ఆమె స్వహస్తాలతో రాసిన వాక్యాలు ద్వేషంతో సాగర్ ని ఉన్మాదిగా మార్చుతుంటే ఆమె ఎవరో అఘ్రాణించిన పువ్వుగా కొన్ని రోజులపాటు వ్యభిచారిలా మరో మగాడితో గడిపిన ఆడదానిగా అనిపించిన సాగర్ "మొత్తానికి నువ్వు ఎన్ని పాత్రలయినా నటించగలవు" అన్నాడు ఎగతాళిగా.

రేక్ దగ్గరకు నడవబోయిన లాస్య టక్కున ఆగింది....

"అంటే?" ఆమె కళ్ళనుంచి జివ్వున నీళ్ళు రాలాయి.

ఆమె కళ్ళల్లోకి చూడలేనట్టు గభాలున పక్కకి తిరిగాడు- "అదే లాస్యా!" శ్రీరాజ్ ని ఆమె ఎంత ఆరాధించింది, ఎంత పచ్చిగా అతడితో గడిపింది గుర్తుకొస్తుంటే- "ఆఫీసులో బాస్ లా, ఇంటి దగ్గర భార్యగా రెండు



పాత్రల్నీ అద్భుతంగా పోషించగలవంటున్నాను" అన్నాడు మాట మార్చుతూ.

నేలపై పడిన నీటిబొట్లు విద్యుద్దీపపు కాంతిలో ప్రతిఫలిస్తుంటే గొంతు పూడుకుపోయిందామెకి. "జరిగిందానికి నన్ను క్షమించండి."

ఎందుకు అలా చేసిందీ అసలు శ్రీరాజ్ ని చూడగానే ఆమె మనసు కలవరపాటుతో ఎంత ఆందోళన పడింది చెప్పాలనుకుంది....ఏ వ్యక్తి కర్కశత్వం మూలంగా తను ఒంటరిదై బ్రతుకు మానసాకాశాన్ని మరుభూమిగా మార్చుకుందో....నైతిక విలువలు లేని ఆ వ్యక్తి మళ్ళీ కనిపించగానే భర్త స్థానంలో నిలబడ్డ సాగర్ అలాంటి గాలానికి ఎర కాకూడదని ఎంత కలవరపడిందో చెప్పాలని మనసు తొందర చేస్తున్నా నిభాయించుకుంది.

మొండిగా చెప్పేదే.

కానీ....

భర్తగా తనమాట చెల్లి తీరాలని రెండు రోజుల క్రితం శాసించిన అతను యిప్పుడు ఏం చెప్పినా తనను అర్థం చేసుకోడని భయపడింది.

"భోంచేసి వచ్చారా?" అడిగింది ముక్తసరిగా.

ఇదే శ్రీరాజ్ అయితే బహుశా ఆ రోజుల్లో 'భోంచేయరూ' అంటూ అతడ్ని చుట్టేసి కళ్ళలో ప్రేమని నింపుకుని అర్ద్రితని ప్రదర్శించేదేమో.

మౌనంగా బెడ్ మీద పడుకున్నాడు సాగర్.

"ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు?" గొంతులోకి ఉబుకుతున్న దుఃఖం ఆమెను నిస్త్రాణకి గురి చేస్తూంది "ఇప్పుడేమైంది?"

ఒకవేళ శ్రీరాజే తనెవరన్నదీ అతడికి చెప్పి వుంటే సాగర్ కి అతడేమిటీ అన్నది యింకా వివరంగా తెలియచేయాలనుకుంటూంది. కానీ అతను మౌనంతో చాలా సాధిస్తున్నాడు.

ఉన్నట్టుండి ఉద్విగ్నంగా బెడ్ మీదినుంచి లేచాడు సాగర్.

క్రోధం....ఆవేశం....అసహ్యం....

రైలుకింద తలపెట్టి చావకుండా కాళ్ళు మాత్రం పోగొట్టుకున్నవాడిలా వుంది అతడి పరిస్థితి....

అదీ కాదు....

తన దగ్గర ఆమె ప్రవర్తించే పద్ధతిలో, శ్రీరాజ్ కోసం ఆమె ఎంత తపించిందీ జ్ఞప్తికి తెచ్చుకుని మరీ రియాక్టవుతున్నాడు.

నైటీలో ఆమె సింగారించుకున్న మృత్యువులా అనిపిస్తూంది.

అప్యాయతని లామినేషన్‌లా అతికించుకుని ప్రేమను నటించే వేశ్యలా కనిపిస్తూంది.

ఆమె అందమైన కళ్ళు, పెదవులు, చెంపలు, కంఠం... నిన్న రాత్రిదాకా ఊపిరి సలపని ఉద్రేకాన్ని అందించిన సౌష్ఠం అన్నీ మైలపడిన గతానికి సంకేతాలై అతడ్ని చిత్రమైన అలజడికి గురి చేస్తున్నాయి.

అతడిలో వేడి సెగలు....

బూడిదైన బ్రతుకు సుషుప్తిలో కాలిన స్వప్నాల అస్థికల్ని ఏరుకుంటూ గడిపే దౌర్భాగ్య స్థితి తనది అనుకున్నాడో, లేక కాలుతున్న దాంపత్యపు దండకారణ్యంలో ఆమెను కసితీరా అనుభవించి పగతీర్చుకోవాలనుకున్నాడో ఉద్వేగంగా ఆమె చీర చెరగుని అందుకున్నాడు.

లాస్య తత్తరపడింది....

మెరిసిపోతున్న ఆమె శరీరపు ఛాయని వెలుగులో చూస్తూ ఆమె గతంపై గెలుపు సాధించాలన్న లాలసత్వం....

ఆ క్షణంలో ఆమె తన భార్యలా కాక శ్రీరాజ్‌తో అక్రమసంబంధమున్న ఆడదానిలా అనిపించి ఉన్మాదిగా మారాడు.

"వద్దు."

వారించబోయింది.

వినలేదు సాగర్....

"మీరు తెల్లవారేదాకా నేను కట్టుకోకుండా లాగిపారేసే చీరపై వేళ్ళ కదలికల్ని జ్ఞప్తికి తెస్తూ స్వరాలను ఆలపించే నా ఒంటిని...."

ఒకనాడు శ్రీరాజ్ గురించి కాంక్షగా రాసిన పంక్తులు అతడి మెదడు పొరల్ని నులిమి గుండెల్లో కంకాళగీతాన్ని ఆలపిస్తుంటే ఒళ్ళు విరుచుకున్న మృగమయ్యాడు.

"మిమ్మల్నే!"

ద్వారం వైపు పరుగెత్తబోయింది జారిన కుచ్చెళ్ళని చేత బట్టుకుని.



కానీ ఓడిపోయింది....

కాళ్ళ మధ్య జారిన చీర సంకెలగా మారి గబాలున నేల పైకి కూలింది.

దబ్ మన్న చప్పుడు....

కెవ్వుమనబోయి ఆగింది లాస్య.

పాశవికంగా ప్రవర్తిస్తున్న సాగర్ కన్నా పక్క గదిలోని మరదలు, అత్తయ్యలు జ్ఞప్తికొచ్చి ఆమెను కలవర పరుస్తుంటే కళ్ళు నీటి కుండలయ్యాయి.

బ్లౌజ్ హుక్స్ తెగిపోయాయి దాంపత్య జీవితంపై సడలుతున్న నమ్మకంలా....

బ్రా ఊడిపోయింది ఆమె శరీరంలోని అంగంలా....

ఎరుపెక్కిన కళ్ళతో కదలించే క్రూరమృగంగా ఆమె నగ్న శరీరాన్ని ఆపాదమస్తకం చూశాడు సాగర్.

"పాడు చేష్టలు అనిపించినా ఆడదానిగా మీ సంపర్కం నాకెంతో ఆనందాన్నిచ్చిందీ...."

దేని విషయంలో లాస్య యిలా రాసింది....

రోషం, ఆవేశం, భగ్గుమని మండుతూ ఉబుకుతున్న కాంక్షల లావా అతడ్ని వివశుడ్ని చేస్తూంటే ఆమె మీదికి ఒరిగాడు వేగంగా.

పక్కకి జరిగిన లాస్య కంపిస్తూ అంది "నాకిష్టం లేదు."

"నేనా?"

"అదికాదు...." స్వేదంతో తడిసిన ఆమె శరీరం వణికిపోతుంటే ఆయాసపడుతూ అంది "ఈ రోజు ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు?"

క్లుప్తంగా కాదు....చాలా వివరంగా తెలుసుకోవాలనుకుంది. ఒకవేళ యిదంతా అతడి మాట చెల్లుబడి కానందుకు కోపమే అయితే అతడి పాదాలపై పడి క్షమార్పణలు చెప్పాలని ఆలోచించింది

సాగర్ జవాబు చెప్పలేదు.

నెమ్మదిగా ఊర్పుల్ని నిగ్రహించుకుంటూ మంచు ఖడ్గంతో కుత్తుకని కోసేటంత అనునయంగా ఆమెను చేతుల్లోకి తీసుకున్నాడు.

అది ఆప్యాయతో లేక భూతానికి అందిస్తున్న కౌగిలో ముంద... ఆమెకు అర్థం కాలేదు. ఆమె ఉచ్ఛ్వాసంపై విషపాత్రలా ఒరిగాడు. ... వానలా అనిపిస్తూ జల్లులా ఆమె నగ్న దేహాన్ని స్పృశిస్తూ ఆశని ఆహా... మగా భోంచేసే రాక్షస నిరాశలా....ఆల్కహాల్ ముసుగులో కనిపించని హాలాహలంలా....శవం గాయానికి కట్టు కట్టే తలారిలా....హింస సుడి మాట్లాడనని చెప్పి జూలు విదుల్చుకున్న సింహంలా....

నిశ్శబ్దంలో నిర్బంధిస్తూ....మహోపద్రవాన్ని సుస్నితంగా ... మంద్ర ధ్వనిలా....కాలంలా....శూలంలా....శోకంలా.... నాకంకా కం... ములా....రంపంలా....కోపంలా....శాపంలా.... మథనంలా....కథనం... కదిలి కదిలి....అలసి అలసి....

క్షణం ఉత్సాహంలో ఉత్సాహాన్ని వెనక్కి నెట్టి ఘర్షించిన మేదం... వర్షించి క్రీడా నృత్యంలో సిద్ధించిన ఏ మహా సంకల్పానికో సంతృప్తి చెంది నవ్వాడు. జానెడు తిరుగుబాటులో దోసెడు గెలుపులాంటి అను భూతితో.

ఆమె ముడుచుకుంది ముక్కలైన అస్థిపంజరంలా.

వికృతంగా నవ్వాడు "ఓ.కె!"

అసహ్యంగా చూడబోయింది. నిభాయించుకుంది దించిన తల పైకెత్తకుండా.

"మాట్లాడవేం....బాగుందా?"

కళ్ళ నుంచి ధారలు కడుతున్న కన్నీళ్ళు ఆమె గుండెల్ని మండిస్తు ఏ సత్యాన్నో సమాధి చేస్తూంటే....మరే స్వప్నాన్నో ప్రశ్నిస్తూంటే.... స్వర్గాన్నైనా ఓర్చి నరకంగా మార్చగల పౌరుషాన్ని అతడలా వ్యక్తీ కరిస్తూంటే ఏం జవాబు చెప్పాలో తెలీక యింకా అలాగే వుండిపోయింది.

"బాధగా వుందా?"

అప్పుడు ఆవేశంగా తల పైకెత్తి చూసింది క్రోధారుణ నేత్రాలతో "దేనికి?

"నీ సహకారం లేకపోయినా నీ మీద గెలుపు సాధించినందుకు"

విచిత్రంగా చూసింది "ఇది గెలుపా?"

"మరేమంటారు?"



"మానభంగం!"

ఉక్రోషంగా చూశాడు. ఎప్పుడో మైలపడిన ఒక ఆడది కన్నె పిల్లలా అలాంటి కలవరపాటుని ప్రదర్శించడం అసహ్యంగా వుంది. అందుకే నవ్వాడు ఎగతాళిగా. "మౌనభంగమా? మానభంగమా?"

"ఏమిటి మీరు మాట్లాడుతున్నది?"

ఆమె అలాంటి నిస్సహాయతని ప్రదర్శించడం ఆనందంగా వుంది. "తెలుసుకోవాలనుందా లాస్యా?"

"ఏమిటి?"

"ఒకనాటి నీ అనుభవాల గురించి."

ఆవేశంగా నిలదీయాలనుకుంటూనే ఆమె కళ్ళ నీళ్ళతో కంగారు పడుతూ అడిగింది "అంటే?"

"తెలుసుకోవాలనుంది లాస్యా! శృంగారంలో నేను మొదటా లేక నీ మొదటి భర్తా?"

దిగ్గున లేచిందామె.

జుగుప్సగా చూసి ఆవేశంగా ఒంటికి చీర చుట్టుకోబోయింది. కాని అవకాశమివ్వలేదు సాగర్ "నాకు జవాబు కావాలి."

ఒక్క ప్రశ్నతో కేవలం రెండు వాక్యాల నిడివితో ఒక జీవిత కాలపు విస్తృతి నుంచి పిపీలికమంతగా కుంచించుకుపోయిన వ్యక్తిలా అనిపిస్తుంటే అసహ్యంగా అంది "ఇంత హీనంగా మాట్లాడగలరని తెల్సుకున్నందుకు సిగ్గుపడుతున్నాను."

"ఏం?" అతడిలో శాడిజం జూలు విదుల్చుకుంది. "కొన్నాళ్ళ కాపురం తర్వాతనే నువ్వు విడిపోయావుగా?"

"ఎస్....విడిపోయాను" ఆయాసంతో కంపించిపోయింది. "ఎందుకంటే నేను కట్టుకున్నది ఒక షండాలుడ్ని అని తెలుసుకున్నాను కాబట్టి."

"షండాలుడే అయితే అతడ్నెలా ప్రేమించావ్?"

ఇప్పటి సాగర్ చర్చకి మూలం శ్రీరాజ్‌తో పెరుగుతున్న స్నేహమని అర్థమైన ఆమె యిక వెనుకాడలేదు. "నేను ప్రేమించింది అతడేమిటో అర్థం తెలియక ముందు."

8)

"తెలిసేదాకా అయినా సుఖంగా కాపురం చేశావుగా?"

"ఎందుకు....?" దుఃఖంతో బావురుమంది లాస్య. ఒక ఆడదా పట్టినందుకా లేక బ్రతుకు సహజీవనాన సుదూర తీరాలదాకా నడ నన్న నమ్మకం చెదిరి పోలియో వచ్చిన కాళ్ళతో యాత్ర మధ్యలో పోతున్నానన్న భావం కదిలినందుకో వెక్కిపడుతూ అంది "ఎందు నన్నిలా హింసించి ఆనందిస్తున్నారు మీరు....నేనేం తప్పు చేశానని! నుంచి విడిపోయిన ఆడదాన్నని మీకు ముందే చెప్పానుగా. నన్ను కావాలనుకున్నప్పుడు బాగా ఆలోచించి ఓ నిర్ణయానికి రండని మీకు సలహా యిచ్చానుగా. నేనేదో మీ నుంచి దాచి మిమ్మల్ని మోస ట్టు ఎందుకిలా నిలదీస్తున్నారు?"

ఎప్పుడో ఆవిరైన ఏ కన్నీటి బిందువులో ఆకాశానికి ఎగసి వసంత మేఘాంచలాన్నో తాకి బ్రతుకుని చిరునవ్వుల చినుకుల్ని వర్ష చేసిందీ అనుకుంటే ఎందుకు....ఎందుకిలా జరుగుతూందన్న విస్మయం వ్యథలో... అంతర్మథనంలో ఆమె కలవరపడుతూనే చేతులు జోడించి

"మీకు చేతులెత్తి దణ్ణం పెడతాను సాగర్! మీ రూపంలో అసరాని కోరుకున్న నన్ను ఇలాంటి మాటలతో యికముందు హింసించ కండి. మర్చిపోయిన గతాన్ని గుర్తుచేసి నేనింకా ఎందుకు బ్రతికున్నా అన్న ఆలోచన్ని రగిల్చి నన్ను నేను అంతం చేసుకునే పరిస్థితి నా కలిగించకండి....ప్లీజ్!"

బద్దలయిన గాలిబుడగలా అతడి పాదాల మీద వాలిపోయింది.

ఇంకా చల్లారని కసి అతడిలో. ఆమె దుఃఖం అపరిమితమైన దాన్నిస్తూంటే దూరం జరిగాడు. ఉత్సాహంగా వెళ్ళి బెడ్ మీద కున్నాడు.

ఎంత రాత్రయిందో తెలీదు.

ప్రశాంతంగా నిద్ర పోవాలని ప్రయత్నించాడు కాని ఎందుకో జడిగా వుంది.

అలా ఎంతసేపు అస్తిమితంగా గడిపాడో అతడికి గుర్తులేదు. మ్నగా నిద్రపోయి ఉలికిపాటుగా పైకి లేచాడు తెల తెలవారుతూండగా.

నేలపై కనిపించింది లాస్య ముడుచుకుని నిద్రలో కలవరిస్తూ



పసికందులా.

మగత చెదిరిపోయింది....కాదు....మనసు ద్రవించింది.

ఏం జరిగింది....

జ్ఞప్తికి తెచ్చుకోవాలని ప్రయత్నించాడు.

ఆ క్షణంలో అందంగా, హుందాగా కనిపిస్తూ ఆఫీసులో ప్రతిరోజూ మృదువుగా పలకరించిన లాస్య గుర్తుకొచ్చింది. స్వచ్ఛమైన స్ఫటికంలా మెరుస్తూ కనురెప్పలపై బరువుగా వాలిన గతపు నీలి నీడలతో ఉదయించే ప్రేమ పరాగంతో తన బ్రతుకు పుటల్ని తెలియచెప్పిన యువతి జ్ఞప్తికి వచ్చింది.

అతడి కళ్ళలో కోపపు చారలు చెరిగి వాటిపై నీళ్ళు పేరుకున్నాయి.

ఏమిటి లాస్య తప్పు?

తనేం మోసం చేయలేదే....

జరిగిందంతా చెప్పాక కూడా ఆమె కావాలని తను కోరి మరీ దగ్గ రయ్యాడే....మరి ఎందుకిలా హింసించాలనుకున్నాడు?

తన మాట నెగ్గించకుండా టెండర్ క్యాన్సిల్ చేసిందని ఆవేశపడ్డాడు తప్ప అసలు ఆమె స్థానంలో వున్న ఏ ఆడపిల్లయినా అలాగే ప్రవర్తిస్తుం ది.

అది కాదు....

సాగర్‌కి తెలుస్తూనే వుంది.

ఉత్తరంలోని లాస్య రాసిన వాక్యాలు అతడ్ని కలవరపరిచాయి. తనదీ అనుకున్న ఆడది మరొకడితో గడిపిన క్షణాలు స్ఫురణకి తెస్తూ అతడ్ని అలజడికి గురిచేశాయి.

అంతే....

తను లాస్యని అంతగా ప్రేమించినందుకే అలా రియాక్ట్ అయ్యాడా? లాస్య తప్పేముంది....తను చదివింది గతానికి చెందింది అయినప్పుడు ఇప్పుడు తనెందుకు అంతగా స్పందించాలి....

వేదన జ్వాలగా మారి అతడి గుండెల్ని మండిస్తుంటే నిస్సహాయ మగా, నిర్జీవ ప్రతిమలా నేలపై నిద్రపోతున్న లాస్యని చూసి తట్టుకోలేని సాగర్ ఉద్విగ్నంగా క్రిందికి దిగాడు.

ఖిడియం....సందిగ్ధం....

నెమ్మదిగా ఆమె భుజాలపై చేతులుంచాడు.

సన్నని కదలిక....

"లాస్యా!" ఆర్ద్రంగా పిలిచాడు.

ఇంకా ఏ పీడ కలల రాపిడికో ఆమె పెనుగులాడుతోంది నిద్ర లోనే.

"ని....న్నే" పెదవులతో ఆమె చెంపల్ని స్పృశించాడు.

లాస్య ఉలికిపాటుగా కళ్ళు తెరిచింది.

మరుక్షణం భయంతో వణికిపోయింది.

"సారీ!"

సాగర్ నేత్రాల నుంచి రాలిన నీటి బొట్లు ఆమె చెంపలపై ప ముందు విస్మయానికి గురిచేశాయి.

ఇది కలేమో అనుకుంది.

"నన్ను క్షమించు" మోచేతిని కళ్ళకి అడ్డంగా పుంచుకున్నా ఆమెకేసి చూడలేని ఖిడియంతో.

నిజమా....

లాస్య విస్ఫారితంగా చూసింది.

సుతిమెత్తని రెక్కల్ని చీల్చి విద్వేషంగా ఆడుకుంటున్న షిలా అనిపించిన వ్యక్తి ఇప్పుడు తన కోసం కంటతడి పెట్టుకుం న్నాడా....మరోసారి మనసుని హత్య చేసి దిగంతపు శూన్యంలో రేయగల మగాడికి తను భార్యనయ్యానా అని బాధపడిందే.... రక్తపు తుంపర్లతో పాదాభిషేకం చేసినా కరగని మనిషేం అని చేస్తూ తను కుమిలిపోయిందే....

అలాంటిది ఇప్పుడు ఇంత మార్పుని చూస్తుందేం....

"సుదీర్ఘమనుకున్న నా జీవితయాత్ర ముగిసి కోరని గమ్యం చేరుకుందని భయపడే క్షణాన....కనిపించని ఏ ధ్రువాలకు పారి ఏకాంతంలో తల దాచుకోవాలనుకుంటున్న సమయాన నా ప్రార్థన విన చిన దేవుళా....నేను నిర్భాగ్యురాలిని కానని నిరూపించి కోరగా రాన్ని చిలికించిన నీ ఉనికిని నమ్ముతున్నాను. కోరని ఒరిపిడిలో



ఆవరపడిన క్షణాలలో ఈ మనిషే నా సర్వస్వం అనుకునే అదృష్టాన్ని నా అందిస్తే చాలు. ఆనందంగా కాకపోయినా అశాంతిగానైనా సంతృప్తి పడతాను."

"ఏమైంది మీకు?" లాలనగా అతడ్ని అల్లుకుపోయింది.

అతడు నటించడం లేదు. జరిగిందానికి మనస్ఫూర్తిగానే బాధపడు తున్నాడని తెలియచెబుతున్న అక్షర తోరణాల్లా అతడి కళ్ళనుంచి రాలిపడు తున్న అశ్రువులు ఆమె చెంపల్ని తాకి ఆందోళనకి గురిచేస్తుంటే ఆ క్షణంలో అమ్మలా అతడ్ని లాలించాలనుకుంది.

"నేను బాధపడటంలేదు. ప్లీజ్" గోముగా అతడి జుట్టు సవరిస్తూ ఆర్తిగా అంది.

ఒక సజీవ స్పర్శ....కాంక్షనీహారాల ఆశా సూర్యోదయం.... వెన్నెలా, చలిగాలిలా, నిద్రలా, నిశ్శబ్దంలా....పెదవులతో అతడి ఫాల భాగాన్ని స్పృశిస్తూ....పశ్చాత్తాపపు ఎండమావిలో దహించుకుపోతున్న అతడ్ని బుజ్జగిస్తూ తమకంగా అతడ్ని అల్లుకుపోయింది.

సుతిమెత్తని స్వర్ణాక్షర సంకేతంలా స్పందించిన సాగర్ ధ్రువ సీమల మంచులా కరిగి మరిగి ఆనందాల అగరువత్తుల్ని వెలిగించే ప్రియ సఖుడై ఆమెకు సహకరించాడు.

ఇప్పుడితడికి ఆమె గతం గుర్తుకురావడంలేదు స్వప్నంలాంటి స్వగతం తప్ప.

* * * *

ఉదయం యిద్దరూ ఆఫీసుకి బయలుదేరబోతుండగా వచ్చారు సరిత, ఆమె భర్త సురేంద్ర.

ఎప్పుడో పెళ్ళి అయినప్పుడు చూసిన అతిథులు హఠాత్తుగా ప్రత్యక్షమయ్యేసరికి ఆనందంగా రిసీవ్ చేసుకున్న లాస్య సాగర్‌తో అంది. "ఈ రోజు నేను శలవు పెడతాను."

సాగర్ కాదనలేకపోయాడు.

పైగా రాత్రి జరిగిన సంఘటన యింకా అతడ్ని కలవరపెడుతూనే వుంది. కొన్ని గంటలపాటు లాస్యకి దూరంగా వుండాలనిపించడంతో అదీ గాకుండా ఓ స్నేహితుడి పెళ్ళికి హైద్రాబాద్ వచ్చిన సురేంద్ర మరునటి

రోజే వెళ్ళిపోతాననటంతో అక్కతో లాస్య ఓ రోజు సర్దాగా గడపాలని కున్నప్పుడు అభ్యంతర పెట్టలేకపోయాడు.

సాగర్ ఒంటరిగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

లాస్య అదోలా వుండటంతో ఏం జరిగిందో తెలుసుకోవాలని పించినా సరిత అడగలేకపోయింది.

ధైర్యం చేసి అడిగేదే కాని యింకా అంత చనువేర్పడలేదు.

లాస్య కోడలుగా ఆ యింట అడుగు పెట్టాక పట్టుమని పది రోజులైనా వుండే అవకాశమేర్పడితే లాస్య మనసుకి దగ్గరయ్యేదే. కానీ ఇదిగో ఆమె ఏమిటీ అన్నది తెలుసుకోటానికి యిప్పటికి వీలైంది.

లాస్యలో ఆఫీసరునన్న అహం లేదు.

ఇంటిలో అందరితో కలుపుగోలుగా వుండటం మాత్రమే కాదు చెల్లి తమ్ముళ్ళు కాలేజీకి వెళ్ళేదాకా అన్నీ తనే సమకూర్చింది. అక్కతే కాదు... అమ్మని అసలు కాలు కదపనివ్వడంలేదు.

పరిచయం స్వల్పమే అయినా 'అన్నయ్యగారూ' అంటూ సురేంద్రని ఆప్యాయంగా పిలవడంతో బాటు ఆయనకి స్నానానికి వేడినీళ్ళు ఏర్పాట్లు చేసింది. స్నానం చేసి రాగానే బ్రేక్‌ఫాస్టు ఏర్పాటు చేసింది సరిత, సురేంద్రలిద్దరికీ.

"కనీసం మా తిండైనా మమ్మల్ని తిననిస్తావా లాస్యా" అంది సరిత లాస్యపై పెరిగిన అభిమానంతో.

"పెట్టింది మీరు తినాలనేగా వదినా" అంది లాస్య.

"అది కాదు....చూస్తుంటే అందరి పనులూ స్వయంగా చేస్తున్నావ్ మా టిఫిన్ కూడా నువ్వే తినేసి మాకు శ్రమ తప్పించేట్టున్నావ్."

నవ్వేసిందామె అడపడుచు పరిహాసంతో.

"తినేది మీరొక్కరే అయితే తప్పకుండా ఆ పనిచేసేదాన్ని వదిన! పాపం మధ్య మా అన్నయ్య వున్నారుగా."

సరిత మాత్రమే కాదు లాస్య మాటలకి సురేంద్ర కూడా పకాల్న నవ్వేశాడు.

"మొత్తానికి యీ యింటికి మంచి కళొచ్చింది చెల్లెమ్మా..." సురేంద్ర సిన్సియర్‌గా అన్నాడు. "ఇంతకాలం వెళ్ళటానికేముంది అంటూ అత్తారింటికి రావటానికి సంకోచించిన నేను ఇక ఎప్పుడు రావాలంటే అప్పుడు రావొచ్చనే అభిప్రాయం మార్చేసుకున్నాను."



"ఇది మీ ఇల్లు అన్నయ్యా!"

"చంపేశావ్ లాస్యా! ఆ మాటనకమ్మా....మీ వదిన లాంఛనాల పేర యింటినీ లాక్కుందామనుకుంటున్నారా అంటూ మీద కలియబడుతుంది."

"చాల్లే వూరుకోండి" అంది సరిత బిడియంగా. "అక్కడికి నేనంటే మీరేదో హడలిపోతున్నట్టు సీను సృష్టించకండి."

"అయితే ఇక డిటైల్స్‌కి వెళ్ళొద్దంటావ్."

మంచి స్నేహితుల్లా సందడిగా మాట్లాడుకుంటున్న జంటని చూస్తూ ఆసటని మరిచిపోయిందామె. మనసు అట్టడుగు పొరల్లో నేను ఒంటరిని కాదన్న భావమే మెదిలిందో లేక అయిన వాళ్ళనందర్నీ దూరం చేసుకున్నా యిన్నాళ్ళకి అందరి ఆడపిల్లల్లాంటి అదృష్టవంతురాల్నని పించిందో మరో అరగంటకల్లా సరితని హడావుడి చేసి షాపింగ్‌కి తీసుకెళ్ళింది.

వైభవ్‌లో అడుగుపెట్టాకగాని సరిత వూహించలేకపోయింది.

లాస్య ఆమెను తీసుకువచ్చింది తనకు చీర కొనాలని.

"మీకు ఏ కలరు నచ్చిందో చెప్పండి వదినా!"

ముందున్న ఖరీదైన చీరల్ని చూసి సరిత సంశయిస్తుంటే బాధగా అంది లాస్య. "మీ తమ్ముడు యిస్తేతప్ప ఒప్పుకోరా వదినా!"

మనసు కలుక్కుమంది. "ఛఛ అది కాదమ్మా ...ఇంత ఖర్చులో నా చీరలెందుకా అని."

నవ్వేసింది లాస్య "అక్కడికి మీ చీరలు అన్నీ మేమే కొని పంపిస్తున్నట్టు మీరిలా బాధపడటం ఏం బాగోలేదు....ఎప్పుడో ఒకసారి పుట్టింటికొచ్చే ఆడపిల్లకి యీ మాత్రం చేయడం తప్పెలా అవుతుంది?"

సరిత జవాబుని ఆశించకుండా ఖరీదైన షిఫాన్ శారీని, మేచింగ్ బ్లౌజ్ పీస్‌ని కొని ప్యాక్ చేయించింది లాస్య.

సరితకిదంతా విభ్రమంగానే కాదు చిత్రంగా వుంది.

ఎప్పుడూ ఆర్థికమైన బాధలతో ప్రతిదానికీ సంశయించే ఇల్లా

యిప్పుడు చాలా మారిపోయింది.

ఒక ఇల్లేమిటి, ఇంటిలోని మనుషులూ, వాళ్ళ మొహాల్లో [...] అన్నింటికీ మించి సిటీలో సొంత ఫ్లాట్.

ఇదంతా లాస్య ఆ యింట అడుగుపెట్టాక వచ్చిన మార్పే అ[...] కోవటానికి అభ్యంతరమేముంటుంది.

పనిలో పనిగా రోజాకి, తమ్ముడికి కూడా బట్టలు తీసుకుంది లాస్య.

"ఎందుకింత ఖర్చు చేశావు" అంది సరిత యింటికి తిరిగి వచ్చే టప్పుడు.

"చూడండి వదినా....ఇది నా నిర్ణయం కాదు. ఆఫీసుకి వె[...] టప్పుడు మీ తమ్ముడుగారే చెప్పారు."

ఇది నిజం కాదని ఖండించలేకపోయింది సరిత.

అలా ఖండించటం తమ్ముడి సంపాదన గురించో లేక లాస్య సంపా దించే ఎక్కువ జీతం గురించో మాట్లాడినట్టుగా వుంటుంది.

"అది సరే....నువ్వేంటి అలా వున్నావు?" అడిగింది సరిత వు[...] ట్టుండి.

ఊహించని యీ చర్చకి కంగారుపడింది లాస్య. "ఎలా వున్నా[...] భలేవారే."

ఆటోలో కాక అడిగింది ఇంటిలోనే అయితే లాస్య తప్పు[...] య్యేవే....

నిన్నరాత్రి జరిగిన సంఘటనతో అంతగా నలిగిపోయుందామె.

"వాడు బాగానే చూసుకుంటున్నాడా?"

మరో ప్రశ్న....

"నిన్నే లాస్యా?"

మొహంలోని భావాలు కనిపించకుండా నవ్వేసింది లాస్య. "మీ[...] అలాంటి అనుమానం ఎందుకొచ్చింది వదినా....ఏరి కోరి నేనేమిటో [...] కాక భార్యగా నన్ను అంగీకరించిన మంచి మనిషి మీ తమ్ముడు."

సాగర్ గురించి ఆమెకి తెలుసు అక్కగా....తెలివైనవాడే కా[...] తనకన్నా తెలివైన అర్గ్యుమెంట్ చేసే వ్యక్తిని అంగీకరించలేని మొం[...] తనం చిన్నప్పటి నుంచీ సాగర్‌కి వున్నదే. పైగా అర్థాంతరంగా వచ్చి[...]



పిరిలా లాస్య అతడి జీవితంలో అడుగుపెట్టి ఇంటిని అంతా మార్చేసింది.

సాగర్‌లాంటి వాళ్ళు రియాక్టవటానికి అది చాలు....అది పేద రికం మూలంగా వచ్చిన అభద్రత కావచ్చు. లేదా అంతటికీ తనే కారణ మని అందరూ అనుకోవాలనే న్యూనతాభావం కావచ్చు. భర్త స్థానంలో వున్న సాగర్‌లు ఆదిలో కాకపోయినా క్రమంగా తనకన్నా ఎక్కువ చదువుకున్నా, లేదా ఎక్కువ సంపాదించే భార్యలపై అకారణంగా అజ మాయిషీ చలాయించి, తమ ఉనికే గొప్పదని నిరూపించుకోవాలనుకుం టారు....

తను ఎక్కువగా ఆలోచిస్తున్నానా?

సరిత అసహనంగా అనుకుంది. అది కూడా ఆమె తప్పుకాదు....ఆ ఇంటిలోని ప్రతి వ్యక్తి గురించి క్షుణ్ణంగా తెలిసిన ఆడపిల్ల అయినందుకో, లేక ఆ స్థాయి కుటుంబాల్లో జరిగే తంతు గురించి బాగా తెలిసినందుకో అలా ఆలోచించి అంది.

ఇంటికి రాగానే అన్నాడు సురేంద్ర-"మొత్తానికి బంగారు బాతులా మా చెల్లి దొరికేసరికి గట్టిగా దెబ్బ వేశావన్నమాట."

సరిత ఈజీగానే తీసుకున్నా లాస్య రియాక్టయింది. "లేదు అన్నయ్యా! వదిన వద్దంటూనే వున్నా నేనే బలవంతంగా కొన్నాను. పుట్టింటికొచ్చిన ఆడపిల్లకి పసుపు కుంకుమలు పెట్టడం ఆనవాయితీ యేగా."

లాస్య ముఖంలో ఏ భావం అతడ్ని కలవరపరిచిందో నొచ్చు కుంటున్నట్టుగా అన్నాడు- "సారీ చెల్లెమ్మా! నేను అన్నది నిన్ను బాధ పెట్టాలని కాదు....సరితని సాధించటం నాకు ఇష్టం కాబట్టి, సరితకీ నేనలా మాట్లాడ్డం ముచ్చట కాబట్టి అన్నాను టేకిట్ యీజీ."

"అయినా మీకు బుద్ధిలేదు" వాతావరణాన్ని తేలికపరుస్తూ అంది సరిత- "మా మరదలికి నేను టోపీ వేస్తాను లేదా చెవిలో పువ్వెట్టి కావా ల్సింది లాక్కుంటాను. మధ్యలో మీ బోడి సాధింపేమిటి....మీకు లేని బుద్ధి మీ చెల్లికైనా వున్నందుకు సంతోషించండి."

"ఓ.కె. ఓ.కె. సంతోషిస్తున్నాను. నాకన్నా మా చెల్లి ఔదార్యం కలదని అంగీకరిస్తున్నాను."

ఆ మధ్యాహ్నం లాస్య వంట చేసింది.

ఆమె అంత బాగా వంట చేయగలగడం కూడా సరితని ఆశ్చర్యంలోకి నెట్టింది. అదికాదు....సురేంద్ర కూడా లాస్య కొసరి కొసరి వడ్డిస్తుంటే అతిగా తిని అంతకుమించి ఆమెని అభినందించాడు.

ఆదరికగా బెడ్‌రూమ్‌కెళ్ళి రిలాక్స్ కావాలనుకుంటూ అన్నాడు సరితతో "అర్జెంటుగా ఓ పని చెయ్ సరితా...."

అర్థంకానట్టు చూస్తున్న సరితతో అన్నాడు ఆ రోజుకిదే ఆఖరి జోక్‌లా- "ఎలాగూ రేపటివరకూ వుంటాం కాబట్టి మా చెల్లి దగ్గర వంటలు అంత టేస్టుగా ఎలా చేయాలో కాస్త ట్యూషన్ తీసుకో....సిగ్గు పడకు."

సరిత కాదు లాస్య సిగ్గుపడిపోయింది.

సరిత నిజాయితీగానే అంది ఆమెని చూస్తూ- "దొరికిపోయావు లాస్యా....ఇక పూరెళ్ళాక కూడా నీ వంటల గురించి స్మరిస్తూ తప్పకుండా నా బుర్ర ప్రైరి చేసుకుంటాడాయన. నిజం....నీ ప్రిపరేషన్స్ అదిరిపోయాయి."

ఆ తర్వాత మరో అరగంటకల్లా తల్లి దగ్గరికి వచ్చింది సరిత.... అమ్మలో యిప్పుడు ఒకనాటి ఆందోళన లేదు. రేపెలా అన్న భయం లేదు....చాలా ప్రశాంతంగా వుంది.

"ఈ యింటికి కోడలు కాదమ్మా....సాక్షాత్తూ మహాలక్ష్మే తరలి వచ్చినట్టుగా వుంది" అంది అన్నపూర్ణమ్మ లాస్యని తలుచుకుంటూ.... "ఒక్క మాటలో చెప్పాలంటే నా కోడలు యీ ఇంటికి పెద్ద కూతురై పోయిందే. ఆఫీసులో పనిచేసి వస్తుందా....నిమిషం కూడా కూర్చోదు. ఇంట్లో బండెడుచాకిరీ నెత్తిన వేసుకుంటుంది. నన్నసలు పనులు ముట్టుకోనిస్తేగా... అందరికీ సేవలు చేసినంతకాలం చేశారత్తమ్మా....ఇప్పుడు యీ పనులు మాకు వదిలిపెట్టండి అంటూ నన్ను ప్రేమగా మందలిస్తుంది. అలసిపోయి వస్తావుకదే పిచ్చితల్లీ అంటే ఎంత కోపగించుకుంటుందని! నేనేదో సంపాదించి మీకు ధారపోస్తున్నట్టు మాట్లాడి నన్ను వేరుగా ఆలోచించకండి అత్తయ్యా అంటుంది. కట్టుకున్న నీ తమ్ముకొక్కడే కాదమ్మా లాస్య మూలంగా మేమంతా కూడా అదృష్టవంతులైపోయాం. ఏ జన్మలో



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAJAHPALEM.

చేసుకున్న పుణ్యమో ఇప్పుడు కోడలి రూపంలో యీ ఇంటికి తరలి వచ్చింది."

సరిత కళ్ళలో బాషతో వ్యక్తీకరించలేని భావాలకి ప్రతిరూపంగా నీళ్ళు తిరిగాయి.

నాన్నపోయిన దగ్గర్నుంచీ యింటి పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వుండేదీ ఆమెకు యిప్పటికీ గుర్తే. ఇరుకుగా వున్న కొంప, ఇరుకు జీవితాలు. ఖర్చుచేసే ప్రతి పైసా గురించి ఆలోచించడాలూ ఇప్పుడు లేవు.... పైగా ఆ చిన్ని కొంపని ఇప్పుడు అద్దెకిచ్చి, పెద్ద ఫ్లాట్‌లోకి వచ్చారు. అదికాదు సరితని మరింత ఆకట్టుకున్న విషయం....ఇల్లున్నది అమ్మ పేరున కాబట్టి వచ్చే అద్దె డబ్బులు అమ్మపేర్న బ్యాంక్‌లో వేయిస్తూంది లాస్య.

సమర్థురాలేకాక, సహృదయురాలైన ఆడపిల్ల లాస్య అనటానికి యింతకన్నా నిదర్శనం ఏం కావాలి.

లాస్య మీద పెరిగిన ఇష్టం సరితని ఎంత కదిలించిందీ అంటే యిక ఆమెని వదిలిపెట్టలేదు సరిత.

లాస్య వంట చేస్తుంటే తానూ సహకరించడం మొదలుపెట్టింది

"వదినా! మీరు యీ ఇంటికిప్పుడు గెస్ట్ మాత్రమే. ఇప్పుడు మీకన్ని సేవలూ చేయాల్సింది నేను" అంది లాస్య.

లాస్య మాటలూ, తెలివీ సరితని ఎంత ఆకట్టుకున్నాయని....

వంటలో ట్యూషన్ తీసుకోమని భర్త చెప్పిన మాటలకన్నా అందాకా ఆమె తెలివిని పంచుకోవాలని మనసు పువ్విళ్ళూరింది.

అందుకే రాత్రి ఏడు గంటల సమయంలో లాస్య బెడ్‌రూంలోకి వచ్చిన సరిత ఊహించుకోనట్టుగా లాస్య రేక్‌లో వుంచిన లైబ్రరీని చూసింది. కృష్ణశాస్త్రి మొదలుకుని సినారెదాకా చాలా కవితలు, అడవి బాపిరాజు నుంచి యిప్పటి కమర్షియల్ రచయితల్దాకా నవలలు కనిపించాయి.

ఇవన్నీ పెళ్ళిలో లాస్య ఆ యింటికి తరలించినవే అని ఆమెకు తెలుసు.

చదువుకోవడం వేరు, ఆ తెలివితో ప్రపంచాన్ని ప్రతిరోజూ చదివే

ప్రక్రియగా మార్చుకోవడం వేరు.

మారుతున్న సాంప్రదాయాల్ని సాంఘిక విలువల్ని జీర్ణించుకోవాలీ అంటే సమకాలీన సమాజంలోకి ప్రతిక్షణమూ చూడగలగాలి.

అలా చూడాలీ అంటే పుస్తకాలని మించిన సాధనాలు లేవని నిరూపిస్తుంది లాస్య.

వంట పనులు ముగిశాక భోజనాలు పూర్తయ్యాయి. కానీ సాగర్ జాడలేదు.

ఈ రోజు ఆలస్యమయ్యాడో, లేక ప్రతిరోజూ సాగర్ అంతే ఇదో సరితకి తెలీదు.

రాత్రి ఎనిమిది గంటలవుతుండగా లాస్యని అడిగింది సరిత....

"వాడింకా రాలేదు?"

"ఫ్యాక్టరీలో ఆలస్యమై వుంటుంది." ఆఫీసు అవర్స్ ముగిశాక ఫ్యాక్టరీలో ఆఫీసర్స్ తప్ప సాగర్ స్థాయి వ్యక్తులు వుండి చేయాల్సిన పనులుండవు. అయినా అబద్ధం చెప్పింది.

సరిత ఎంత గట్టిపిండమో అప్పటికే అర్థం చేసుకున్న లాస్య సాగర్ ఏ స్నేహితుల్తోనో తాగి ఆలస్యంగా వస్తాడని చెప్పలేకపోయింది.

అసలు తన దాంపత్య జీవితానికి సంబంధించిన ఏ రహస్యపుటల్నీ మరెవరూ చదవడం లాస్యకిష్టం లేదు.

"రోజూ వాడు ఎన్ని గంటలకి వస్తుంటాడు?" అడిగింది సరిత మళ్ళీ.

"అక్కడున్న పనిని బట్టి" టాపిక్ మళ్ళిస్తే తప్ప సరిత ఇంకా అదే చర్చతో యిబ్బంది పెడుతుందనిపించి "మీకు పుస్తకాలు చదివే అలవాటుందా వదినా?" అంది లాస్య.

"మరీ నీ అంతలా కాకపోయినా ఏదో కొద్దిగా అలవాటుంది లాస్యా!" సరిత నవ్వేసింది. "పైగా ఎప్పుడైనా ఏ నవలయినా చదవటానికి కూర్చుంటే చాలు మీ అన్నయ్యగారు అసూయతో మండిపోతుంటారు. చెట్టంత మనిషిని ఇంట్లో వుంటే నాకన్నా నీకా పుస్తకాలు ఎక్కువయ్యాయా అని చేతిలో పుస్తకాలు లాక్కుని...."

లాస్య చూస్తోంది ఆసక్తిగా- ఆ తర్వాత ఏం చేస్తారూ అని అడగ



టానికి మనసొప్పలేదు. అడిగి సరితని యిబ్బంది పెట్టడమూ యిష్టంలేదు-

"అంటే అన్నయ్యగారికి ఆఫీసు, ఇల్లు తప్ప మరే వ్యాపకాలూ లేవా?"

"లేవు లాస్యా! మహా అయితే నాతోబాటు సినిమాకి బయలుదేరతారు. ఫ్రెండ్స్ ఫంక్షన్స్‌కి పిలిస్తే నన్ను తీసుకువెళుతుంటారు అది తప్ప తాగుడు, పేకాటలాంటి అలవాట్లు అస్సలు లేవు."

"అదృష్టవంతురాలివి వదినా!" అసంకల్పితంగా అనేసిన లాస్య ఆ తర్వాత తను నోరు జారానని అర్థం చేసుకుంది- "అయినా అదీ అంత మంచిది కాదేమోగా?"

సరిత అర్థం కానట్టు చూసింది.

"అవును వదినా!" ఇప్పుడు సాగర్ విషయంలో సమర్థించుకోవటానికి తనకిష్టం లేకపోయినా ఒక గొప్ప థియరీ చెబుతున్నట్టుగా అంది లాస్య- "ఇరుగు-పొరుగు ఆడవాళ్ళతో స్నేహం సరిపోతుంది మనకి. కానీ మగవాళ్ళు అంతకుమించి సర్కిల్స్ డెవలప్ చేసుకోవాలి. తనకు గాని, తన కుటుంబానికి గాని అవసరమయ్యే చాలా పనులు సజావుగా జరగాలీ అంటే క్లబ్బులూ, పేకాటలూ మరీ అలవాటుగా కాకపోయినా కొంతవరకూ నెస్ససరీ ఏమో అనిపిస్తుంది నాకు. బహుశా ఆడది తిరిగి చెడుతుంది, మగవాడు తిరక్క చెడతాడు అన్నది యిందుకేనేమో?"

లాస్య వుద్యోగం చేయడంతోనేగాక బాగా చదువుకుని వుండటంతో ప్రతి విషయాన్నీ లోతుగా ఆలోచించడం అలవాలవాటై వుంటుందనిపించినా సరిత ఎందుకో యిప్పటి లాస్య ఆర్గ్యుమెంట్‌తో ఏకీభవించలేకపోయింది.

"అంటే...." ఒక మృదువైన తర్కంలా అంది సరిత- "ఇంటి పనులు, లేదా యింటి వాళ్ళకి అవసరమున్న చాలా వ్యవహారాలని సజావుగా చక్కదిద్దే మగాళ్ళు అంతా యిందాక నువ్వు చెప్పిన జాతికి చెంది వుండాలంటావు?"

లాస్య యిరుకున పడినట్టుగా చూసింది.

సరిత తను అనుకున్నంత దానికన్నా మొండిఘటమని బోధపడిపోయింది.

"నువ్వన్నదే నిజమైతే ఏ ఆడదానికీ సుఖమైన దాంపత్య జీవితం అంటూ వుండదు లాస్యా....పగలంతా ఆఫీసు, సాయంకాలం తాగుడూ,

ఫ్రెండ్స్ అంటూ తిరిగే మగాళ్ళు భార్యని సుఖపెట్టలేరు" అంది సరిత.

ఒప్పించడం కష్టమనిపించినా లాస్య వూరుకోలేదు -"భర్త ప్రతి క్షణమూ ఇంటిలో వుండటమే సుఖమైన దాంపత్య జీవితానికి నిర్వచన మంటే నేనూ అంగీకరించలేను వదినా! చాలామంది మగాళ్ళు బయట పెద్ద బడి కాని ప్రతాపాన్ని ఇంటి వాళ్ళ మీద చూపించటానికి, లేదూ అలాంటి అవుట్ లెట్స్‌కి వీలుపడేది తన కుటుంబ సభ్యులపైనే అన్న భావంతో ఇంట్లో వుంటూ వాళ్ళున్న ప్రతి నిమిషాన్ని నరకంగా మారుస్తుంటారు."

ఇది చాలా అరుదైన విషయంగా ఎక్కువ కుటుంబాలకి అన్వ యించతగ్గదిగా అనిపించింది సరితకి.

"అసలు మనం వ్యక్తులూ వాళ్ళ సుఖాలకి సంబంధించిన విలువల్ని వదిలి సంఘం గురించో, సమిష్టి కుటుంబంలోని సమస్యల గురించో మాట్లాడుకుంటున్నట్టుగా వుంది లాస్యా" సాలోచనగా చూసింది సరిత. ఇప్పుడు తను అడగబోతున్నది, చర్చించాలనుకున్నదీ లాస్య విజ్ఞానాన్ని పరీక్షించాలని కాదు.

తనకన్నా తెలివైనది లాస్య అని ఎప్పుడో రూఢీ పరుచుకున్న సరిత ఆమె నుంచి నిజాయితీగా కొంత వివరణని కోరింది.

ఇప్పుడున్న లాస్య పరిస్థితిలాంటిదే సరితది కూడా. ఆమె కూడా లాస్యంత, బాధ్యతతో అత్తారింటిలో వ్యవహరించాలి. తేడా అల్లా లాస్య ఉద్యోగం చేస్తుంది, సరిత చేయడంలేదు. అంతే.... అయితే లాస్యంత ఆనందంగా వుండలేకపోతూంది సరిత.

మెట్టినింటిలో తనకు చాలా సమస్యలు ఎదురయ్యేది అత్తమామల నుంచే అని ఆమెకి తెలుసు.

తనను అపురూపంగా చూసే భర్త వున్నాడన్న విషయాన్ని ఆమె అంగీకరిస్తుంది. కాని మనశ్శాంతి లేదు....ఏదో ఇన్ సెక్యూరిటీ...దీనికి కారణం ఉమ్మడి కుటుంబంలో ఏర్పడే ఒత్తిడో, లేక రాజీపడే మనస్తత్వ ముతో బ్రతకాల్సి వస్తున్నందుకు బాధో ఆమెకే తెలీదు.

"అసలు పెళ్ళయిన ఆడది మగాడి నుంచి కోరుకునేదేమిటి?" అడి గింది సరిత. తనకున్న సమస్యకి పరిష్కారం ఈ ప్రశ్న నుంచి వస్తే జవాబు అందిస్తుందన్న నమ్మకం లేకపోయినా అత్తమామల గురించి చర్చిం



చడం ఆమెకి యిష్టం లేదు.

లాస్య స్తబ్దంగా వుండిపోయింది చాలా సేపటిదాకా.

"సామాన్యంగా యిద్దరు ఆడవాళ్ళ మధ్య చర్చ జరిగేది మగాడి గురించయినా యిక్కడ మనం స్త్రీ మనస్తత్వం గురించి మాట్లాడుకుంటు న్నాం అని నాకు తెలుసు లాస్యా. ఇది అరుదైన చర్చగా నాకు తెలుసు. కాని నాకు జవాబు కావాలి."

సరిత వ్యక్తిగతమైన ఏ సమస్యకో యిలా జవాబు ద్వారా ఓదార్పు పొందాలనుకుంటుందని బోధపడిపోయింది లాస్యకి.

తను ఖచ్చితంగా ఏ జవాబు తెలీక మధనపడుతుందో యిప్పుడు సరిత కూడా అలాంటి ప్రశ్నే అడిగింది.

ఏం జవాబు చెప్పాలి....

ఎక్కడో పుట్టి పెరిగి, మరెక్కడికో కొత్త వ్యక్తిగా అడుగుపెట్టి వర్తమానంలో గతాన్ని చూసుకోలేక అలాంటి సందిగ్ధంలో యిమడలేక ఆలోచించే శక్తిగల ప్రతి ఆడపిల్లా మనస్తాపంతో నలిగిపోయిందనాలా, లేక యిలా ఆలోచించడమే ఆడదాని లక్షణమనాలా?

మెట్టినింటిలో అందరూ తన అభీష్టానికి అనుకూలంగా మసులు కోవడంకన్నా అందరికీ అనుకూలంగా ఒక్క వ్యక్తి మారిపోవడం నయ మన్నా అది కూడా ఖచ్చితమైన జవాబు కాదని తెలుసు.

"కొన్ని దశాబ్దాల క్రితం ప్రపంచ ప్రఖ్యాత మనస్తత్వ నిపుణుడైన ఫ్రాయిడ్‌కి వచ్చిన సందేహం కూడా యిదే వదినా! భర్త నుంచి అనికాదు అసలు ఆడది కోరుకునేదేమిటి అన్న అంశం అతడ్ని చాలా అంతర్మథ నానికి గురి చేసిందట. ఓ స్టేజిలో తనకు జవాబు తెలీదని అతడే అంగీక రించాడట....అయితే అతడు కనుగొన్న సైన్సుతోనే మరిన్ని పరిశోధనలు చేసిన మోడరన్ సైకాలజిస్టులు యిప్పటి ఆధునిక జీవితంలో బ్రతికే ఆడ వాళ్ళు ఏం కావాలనుకుంటారో గుర్తించారు."

క్షణం ఆగింది లాస్య.

"ఆడది కోరుకునేది కూడా యించుమించు మగాడు కావాలను కున్నదే...అధికారం, గుర్తింపు, డబ్బు, ప్రేమ, పెళ్ళి, పిల్లలు ఏదో సాధించాలన్న ఆలోచన యివే యిప్పటి స్త్రీకి యిష్టమైనవి అంటున్నారు

యిప్పటి మనస్తత్వ శాస్త్రవేత్తలు. అయితే ఖచ్చితంగా తాము కావాలనుకుంటున్నవి యివే అని ఆడవాళ్ళకి తెలియవట."

సరిత విస్మయంగా చూసింది.

"ఈ సమస్యని ఓవర్‌కమ్ చేయటానికి మగవాళ్ళకి కొన్ని సూత్రాల్ని స్థూలంగా తెలియచెప్పారు. ఖచ్చితంగా అర్డర్ అదే కాకపోయినా అటూ యిటూగా జవాబులు కరెక్టనిపిస్తుంది. పెళ్ళయిన ఆడది కాని, ప్రేమలో పడ్డ ఆడది కానీ మగాడు చేసే ప్రతి చర్యకి రియాక్టవుతుంది. అందులో అండర్ కరెంటుగా ప్రేమన్నది కనిపించకపోతే చిత్రమైన అశాంతికి గురవుతుంది. అదే ఆడదాని సైకాలజీ.... ఉదాహరణకి ఆడది ఆభరణాల్ని యిష్టపడుతుంది. ఆభరణాలు మాత్రమే కాక చీరలు, బహుమతుల్ని కోరుకుంటుంది.

అయితే తన స్థాయిని బట్టి ఆమె అడక్కుండానే ఏ వస్తువునైనా తెచ్చి యిచ్చే మగాడు ఆమె దృష్టిలో మంచి భర్త. తెచ్చి యివ్వటమే కాక కన్‌సర్న్ ప్రదర్శిస్తూ తనే ఆమెకు అలంకరించి ఆనందాన్ని ప్రకటించే భర్త, ఆమె దృష్టిలో మంచి ప్రేమికుడౌతాడు. ఈ ప్రక్రియలో భార్యని పర్సన్‌లా కాక, ప్రైక్‌లా భావించడమనే అంశం ఆమెకు చాలా సంతృప్తిని కలిగిస్తుందంటారు సైకాలజిస్టులు.

ఇక రెండో అంశం స్త్రీ అందానికి సంబంధించి.... అందంగా వున్న స్త్రీ భర్త తన అందం గురించి మాట్లాడాలని కోరుకుంటుంది. అంత అందగత్తెను కాదనుకునే అమ్మాయి ఇన్‌సెక్యూరిటీతో భర్తని ఆకట్టుకోలేకపోతున్నానేమో అని ఆందోళనపడుతూ వుంటుంది. పెళ్ళయిన కొత్తలోని ఫ్రెష్‌నెస్ క్రమంగా తగ్గిపోయే అవకాశమున్నప్పుడు తెలివైన భర్త ఆమె మనోభావాల్ని అర్థం చేసుకోవాలి. మనసులోనే అభిమానాన్ని, యిష్టాన్ని దాచుకోవడం మాత్రమే కాక అప్పుడప్పుడూ భార్యలో తనకు కనిపించే అందమైన అంశాల్ని మాటల రూపంలో వ్యక్తం చేయాలి. అందులో నిజాయితీ వుండాలి."

"ఒకవేళ భార్య అందగత్తె కాకపోతే....?" టక్కున అడిగింది సరిత.

"అందమంటే ఒకే నిర్వచనం వుండదు వదినా! ఓ భర్తకి భార్య



శరీరం ఛాయ యిష్టంగా అనిపిస్తుంది. మరో భర్తకి ఆమె సౌష్టవం నచ్చుతుంది. ఇంకొక భర్త భార్య నవ్వుని చూసి పులకించిపోతాడు. ఇంకొక భర్త ఆమె నాయకత్వాన్నో, అణకువనో అందంగా భావిస్తాడు. అంటే అందమన్నది చూసే కళ్ళని బట్టి నిర్ణయించబడుతుంది తప్ప ఖచ్చితమైన స్పెసిఫికేషన్స్ అంటూ వుండవుగా...."

"ఒకవేళ భార్యని అభిమానించినా భర్త కేరెక్టర్ లేనివాడైతే?"

"ఆ దాంపత్యాన్ని ఏ దేవుడూ కాపాడలేడు వదినా!"

"నిర్లిప్తంగా నవ్వింది లాస్య. "ఇప్పుడు మనం చర్చించుకుంటున్నది మంచి కేరెక్టర్ వున్న మగాడు కూడా భార్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అసలు ఆడది ఖచ్చితంగా ఏం కోరుకుంటుందీ అన్న అంశాల గురించి."

"చెప్పు...." మిగతాది వినాలన్న ఉత్సుకత ధ్వనించింది సరిత గొంతులో.

"స్త్రీ ఏ పని చేసినా నిజాయితీగా వుంటుంది. ఉదాహరణకి....భర్త కిష్టమైన వంట చేసిందనుకుందాం. అది భోంచేసి తన పని అయిపోయిందనుకోకూడదు భర్తనే ద్రోహి! భర్తని ఆకట్టుకోవటానికి పడ్డ ఆమె తపన్ని అర్థంచేసుకుని ఆ వంటని మెచ్చుకోవాలి. అలా ఆమెకు ఐడెంటిటీ స్టేటస్‌ని కలిగించాలి. అలాంటి కమ్యూనికేషన్‌లో భార్యకి ప్రేమ ధ్వనిస్తుంది."

ఇది ఇంచుమించు తన జీవితానికి అన్వయించుకునే పాయింటులా అనిపించింది సరితకి.

నిజమే....

భర్తనేవాడు ఆ మాత్రం అభిమానాన్ని ప్రకటిస్తే ఆడది మరింత మోహమైపోదూ!

క్లుప్తంగా మిగతా వివరాల గురించి మాట్లాడింది లాస్య.

"భార్య స్థానంలో వున్న స్త్రీ తన కుటుంబ సభ్యులపరంగానో, ఏదో విధంగానో ఓ సమస్య ఏర్పడిందనుకుందాం. అది ఆమె చర్చించేది భర్తతో మాత్రమే అయినప్పుడు, ఆమె దాని గురించి చెప్పేటప్పుడు భర్త అభిమానాన్ని ప్రదర్శిస్తే ఆమె తట్టుకోలేదు. భార్యాభర్తల మధ్య చర్చలో

సామాన్యంగా భర్త వినటంకన్నా సగం విని సలహాల నివ్వటానికి ప్రయత్నిస్తాడు. అదే ఆమెకు బాధ కలిగించే విషయమౌతుంది. బాధపడుతున్న భార్య నుంచి భర్తనేవాడు 'ఎమోషన్స్' టాస్ చేయాలి తప్ప పరిష్కారాలు గుప్పించి మాట్లాడకూడదు. అంటే మంచి భర్త మంచి శ్రోత కూడా కావాలి.

అలాగే మంచి భర్తగా గుర్తించబడాలీ అంటే భార్య నుంచి ప్రేమకు... రాలిగా అంగీకరించాలి. ఇంటి సమస్యలు పరిష్కరించడంలో మగాడికన్నా సహనంగల ఆడదే సమర్థురాలని ఒప్పుకుని ఆమెలోని ఇన్‌హెరెం... మెంట్స్' అవకాశం కల్పించి దాంపత్య జీవితంలో ఆమెకున్న సగం బలాన్ని ఆమోదించాలి. ఆమె అనారోగ్యం గురించి, మానసిక ఆరోగ్యం గురించి ఆలోచించగల 'బిలాంగింగ్‌నెస్'తో ప్రేమనీ, స్నేహాన్నీ ప్రదర్శించాలి. అన్నింటికీ మించి...." ఏదో చెప్పబోయిన లాస్య టక్కున ఆగింది.

"ఆగావేం?"

"ముఖ్యమైన విషయాల గురించి మాట్లాడేసుకున్నాం...." అంది లాస్య.

"దాంపత్య జీవితంలో సెక్స్‌కున్న ప్రాముఖ్యత గురించి చెప్పలేదు."

సరిత ఇలా అడగ్గలుగుతుందని వూహించలేకపోయింది లాస్య. అసలు ఆమె మాట్లాడబోయి ఆగిపోయింది ఆ విషయం గురించే అడా... చాలా విడియమనిపించిందేమో "ఇప్పుడు నేను చెప్పినవన్నీ నేను ఎక్కడో చదివిన విషయాలే వదినా!"

నవ్వేసింది సరిత. "నువ్వు చదివి చెప్పినా, ఆలోచించి చెప్పినా ప్రాక్టికల్‌గా ప్రతి అమ్మాయికి సంబంధించిన విషయాలే లాస్యా! ... కాలానికి నేనేమిటో నాకు తెలియడమే కాకుండా నా దగ్గర మావారెలా ప్రవర్తించాలో మావారికి చెప్పే అవకాశం కల్పించావు...." క్షణం ఆగి ... "సెక్స్ లైఫ్ గురించి చెప్పలేదు."

"దాని గురించి పెద్దగా చర్చించుకునే దేముంటుంది?" ఆ ... గురించి మాట్లాడటం యిష్టం లేనట్టు చర్చని ఆపాలనుకుంది.



Sri Sai Auto Xerox & ...
Trunk Road,
VARADARAJAPALEM.

సరిత పట్టువిడవలేదు. "నాకన్నా నువ్వు చిన్నదానివైనా నీతో చెప్పటానికి నేను సంకోచించను లాస్యా!" ఏదో గుర్తుచేసుకుంటున్నట్టుగా తల వంచుకుంది. "నాకు పెళ్ళయింది రెండు మూడేళ్ళ క్రితమే. పిల్లల్లేరు. నా భర్త కూడా నన్ను ప్రేమగానే చూసుకుంటారు. అయినా నాకు ఏ రోజూ దాంపత్య సుఖం మీద అంత ఆసక్తి వుండదు. లోపం ఎక్కడో నాకూ అర్థంకాదు. కానీ బెడ్ మీదకి వెళ్ళగానే ఆయన చేయి వేసేసరికి చిరాకుగా వుంటుంది. అలా అని అయిష్టం కూడా కాదు."

సందిగ్ధంగా చూసింది లాస్య.

ఇలాంటి వాటి గురించి తెలీని వ్యక్తుల విషయంలో సులభంగా మాట్లాడుకోవచ్చు.

"నాకు తెలిసినంత వరకూ ఏ భార్యయినా తన కిష్టమైన భర్త విషయంలో కూడా ఇలా ప్రవర్తించటానికి కారణం ఒకటే వదినా! పగలంతా దానిసలా ఇంటి పనులు చేసే ఆడది హఠాత్తుగా బెడ్ మీద సగభాగాన్ని షేర్ చేసుకోలేదు కారణం- శరీరం కూడా సహకరించదు కాబట్టి...."

మరింత వివరంగా చెప్పింది లాస్య.

"పగలు ఇంటి పనులతో లేదా మానసికమైన మరేవో సమస్యల్తో స్ట్రెస్‌కి గురవుతుంది. దానితో శరీరంలోని 'టెస్టోస్టెరోన్' లాంటి సెక్స్ హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. సెక్స్ కోరిక కలగకపోవటానికి కారణం యిదే నంటుంది సైన్స్"

"ఈ సమస్యనుంచి బయటపడటమెలా?" అంది సరిత. అంతకు మించి అడగలేకపోయింది. ప్రతి రాత్రీ తను యాంత్రికంగా భర్తకి లొంగిపోతుంటే అతనెంత అశాంతికి గురౌతున్నదీ ఆమెకు అర్థమౌతూనే వుంది. కారణం ఇంతవరకూ తెలీదు.

"మానసికమైన ప్రశాంతితో అంతా మామూలుగా మారిపోతుందంటావా?"

సరిత ముఖకవళికల్ని చూస్తుంటే ఈ సమస్య ఆమెకు సంబంధించిందే అని అర్థమైపోయింది లాస్యకి. అయినా తరచి అడగటం ఆమె అభిమతం కాదు. అన్యోన్యంగా వున్న యిద్దరు మరింత మంచి జంట కావటానికి సెక్స్ జీవితమూ గొప్ప అవకాశాన్నందిస్తుంది.

"అసలు ఇదో ప్రాబ్లమ్ కాదు వదినా! కాదూ అని తెలుసుకోవాలి అంతే భార్యాభర్త లిద్దరూ ఒక విషయం తెలుసుకోవాలి" దృష్టిని బయట చీకటిలోకి మరల్చుకుంటూ అంది లాస్య "రొమాన్స్ బిగిన్స్ ఇన్ ద కిచెన్ అంటారు సైకోథెరపిస్టులు. పంచుకోవడం ప్రాతిపదికగా తీసుకోవాల్సిన హెల్తీ మేరిటల్ రిలేషన్ షిప్స్‌లో ఇంటి పనులన్నీ భార్యవి మాత్రమే అనుకోకూడదు భర్త. వంటగదిలో అలసిపోతున్న భార్యకి సహకరించాలి. ఇంటి సమస్యల్లో సతమతమౌతున్న భార్య బాధ సగం పంచుకుంటూ ఆమెకు మానసికంగా దగ్గర కావాలి. కాఫీ చేయటమన్నది కేవలం భార్య డ్యూటీగానే భావించకుండా అవసరమైతే కాస్త డికాషన్ నీళ్ళు స్టౌ మీద వుంచటానికి భర్త ప్రిపేర్ కావాలి. ఇలాంటి షేరింగ్ మనస్తత్వం స్త్రీలో ఇన్ సెక్యూరిటీని పారద్రోలుతుంది. అతడి సెన్సాఫ్ బిలాంగింగ్‌నెస్‌కి మనసు పులకించి రాత్రి బెడ్ మీద అతడికి పూర్తిగా సహకరించేట్టు చేస్తుంది."

ఆ క్షణంలో తన జీవితం ఆమెకు గుర్తుకురావడం యాదృచ్ఛికం కాదు. అందుకే బడలికగా నవ్వేసింది. "అయినా ఇదంతా థియరీ వదినా! ప్రాక్టికల్‌గా వచ్చేసరికి ఇవేమీ సాధ్యం కావు."

"అంత సాధ్యంకాని పరిష్కారం కాదే?" అంది సరిత టక్కున.

"అసాధ్యం కాదు నిజమే! కానీ ఇవన్నీ మగాడూ తెలుసుకోవాలి."

"తెలియనప్పుడు మనం చెప్పుకోవాలి."

"వినే మనిషైతే ఓ.కె! కానీ ఏ ఆడదైనా సిగ్గు వదిలి భర్తకి మీద ఇలా ప్రవర్తించాలీ అని ఎలా చెప్పగలదు?"

"భర్త కోరగానే సిగ్గు వదిలి బెడ్‌రూంలో బట్టలు విడిచిపెట్టగలిగినప్పుడు యిలాంటి వివరాలు చెప్పటానికి ఎందుకు సిగ్గుపడాలి?"

"అలా మాట్లాడిన భార్య ఒక్కోమారు భర్త దృష్టిలో బరితెగించిన ఆడదయిపోతుంది."

"అప్పుడు నీ ఖర్మని క్లియర్‌గా చెప్పేయాలి" అంది సరిత. అన్నాక లాస్య మొహంకేసి చూసింది. ఎందుకు ఆమెలో ఇందాకటి వుత్సాహం లేదు?

అంటే....



లాస్య కూడా ఇదంతా థియరీ స్థాయిలో ఆలోచిస్తూ తనకు దక్కని ఏ సుఖం గురించో ఆలోచించి మథనపడుతుందా?

గోడకున్న డిజిటల్ వాచ్ రాత్రి పదిన్నర గంటల్ని సూచిస్తుంటే సరితకి తమ్ముడు గుర్తొచ్చాడు.

ఆమె సాగర్ ప్రసక్తిని తెచ్చేదే....

సరిగ్గా అప్పుడు గదిలోకి వచ్చాడు సాగర్.

అతడు తాగి వచ్చాడని బోధపడిపోయింది సరితకి.

"ఇంకా పడుకోలేదా అక్కా?" అన్నాడు ఖంగుతిన్న సాగర్ దృష్టి మరల్చుకుంటూ.

గట్టిగా నిలదీసేదే

కాని నిభాయించుకుంది.

"వెళ్ళొస్తాను లాస్యా!" అంది సరిత.... ఆ తర్వాత తమ్ముడితో మాట్లాడ్డం యిష్టంలేనట్టు భర్త నిద్రపోతున్న గదిలోకి నడిచింది.

సాగర్‌కి అక్క ప్రవర్తన అర్థమైపోయింది.... బాగా తాగి వచ్చిన తనను చూసే అవకాశం కల్పించటానికే లాస్య అంత సేపూ హస్కు వేసిందనిపించడంతో "పగలంతా శలవు పెట్టి మాట్లాడుకున్నది చాలక యింతసేపూ మా అక్కని యిక్కడ కూర్చోబెట్టావేం?" అన్నాడు సీరియస్‌గా.

"తనే వచ్చిందండీ" అంది నెమ్మదిగా. "భోంచేద్దురుగాని రండి" అంటూ లాస్య బయటికి కదలబోయింది. కాని సాగర్ ఆమెకు అవకాశం యివ్వలేదు.

ఆమె చేతిని పట్టుకుని నిషాగా నవ్వాడు. "ఇలారా."

"ఆకలిగా లేదూ?"

"ఉంది."

"మరి అన్నం పెట్టనివ్వండి."

"ఉన్న ఆకలి అదికాదు.... మరొకటి."

ఆమెను పైకి లాక్కోబోతుంటే విస్కీ వాసన గుప్పుమంది.

వొంతయ్యేటంత జుగుప్సగా అనిపించి గభాల్న చేతిని లాక్కుంది.

"ఏమైంది నీకు?"

"ఏం కాలేదు. ముందు భోంచేద్దురుగాని రండి."

"చేసే వచ్చాను."

లాస్య కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. "ఇంట్లో బంధువులున్నారే! వాళ్ళకి తెలిస్తే ఏమనుకుంటారు?"

"సీతా భయం అవసరం లేదు.... రేపు వాళ్ళకి నేను నచ్చచెప్పుకుంటాను ముందిలారా...."

లాస్య ఇష్టా యిష్టాలతో అవసరంలేనట్టు ఆమె చీర కుచ్చెళ్ళని అందుకున్నాడు.... బలంగా లాగాడు.

మగాడన్నవాడు ఎలా వుండకూడదో యిప్పుడు సాగర్ ఖచ్చితంగా అలా ప్రవర్తిస్తున్నాడు.

లాస్య తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా సాగర్ వినడం లేదు. ఆహారంగా దొరికిన కుందేలు పిల్లపై లంఘించే పులిలా ఆమె వెంట పడుతున్నాడు.

దూరంగా నెట్టాలనుకుంది.

అరిచి గట్టిగా బుద్ధి చెప్పాలనుకుంది.

కాని పక్క గదిలోనే సరిత భర్తతోబాటు వుందన్న విషయం ఆమెకు గుర్తుకొచ్చింది.

ఆమె సందిగ్ధత అతడికి అడ్వాంటేజ్ కాగా మరింత రెచ్చిపోయిన సాగర్ అయిదు నిమిషాల వ్యవధిలో లాస్యని వివస్త్రగా మార్చేశాడు.

ఆమె ప్రమేయం లేదు.

లాస్య సహకారం గురించి అతడు ఆలోచించడంలేదు.

మగాడినన్న అహంతో, మొగుడ్ని అన్న మేల్ ఛావనిజమ్‌తో నేల మీద బొంత పరిచి దాని మీద తనకిష్టం వచ్చినట్లు పొర్లుతున్నట్టు మూడు నిమిషాల వ్యవధిలో తన ఆవేశాన్ని చల్లార్చుకున్నాడు.

ఆ తర్వాత సాగర్ విజయగర్వంతో పక్కకి ఒత్తిగిలి వెల్లకిలా పడుకున్నాడు.... ఆయాసపడుతూ.

లాస్య కళ్ళ నుంచి దారకడుతున్న నీళ్ళు ఆమె చెంపల్ని తడుపుతూ నిస్సహాయంగా నేలపైకి జారుతున్నాయి.

ఏమైంది ఈ మనిషికి?



నిన్న ఒక ప్రళయాన్ని సృష్టించాడు.

ఆ తర్వాత తను బాధపడటాన్ని చూసి భరించలేక మంచివానిలా ఓదార్చాడు.... జరిగిందానికి పశ్చాత్తాప పడ్డాడే....

మళ్ళీ ఇంతలోనే యిలా ప్రవర్తిస్తున్నాడేం?

పెంచుకున్న నమ్మకాల చర్మాన్ని వలిచి అనాటమీతో ఆడుకునే ...సురిలా బాకులతో చీల్చుతున్నట్టు గడ్డిపువ్వుని హేళనగా నులిమినట్టు ...సరదుగా లొంగిన ఆరతనాన్ని ఉదార్తితో కాల్చి భస్మం చేస్తున్నట్టు ...లాంటి మెరుపువాడితో మలిచిన గతాన్ని మరీ మరీ గుర్తుచేస్తున్నాడేం?

ఉన్నట్టుండి పైకి లేచాడు. కసిగా ఆమె చెంపల్ని తన వైపు తిప్పు...న్నాడు.

ఆమె కన్నీళ్ళు అతడ్ని బాధించలేదు. మరింత అసహనానికి గురి...యి. "బాధపడుతున్నావా?"

గొంతు పెగలడంలేదు. అయినా జవాబుగా అంది "దేనికి?"

"మరోసారి నాలాంటి మగాడు నీ జీవితంలో అడుగు పెట్టినం...దుకు."

అతడి విశ్లేషణ నిజమే.... అయినా ఎలా అంగీకరించి అవునన...డం? "లేదు."

"అబద్ధం చెబుతున్నావ్!"

"నన్ను నమ్మండి."

"నువ్విలా ఏడవకపోతే నమ్మేవాడ్నే."

"నేను ఏడ్చింది అందుక్కాదు."

"మరి?"

జవాబు చెప్పలేదామె.

"ఇంతకన్నా గతం నయం అనిపించినందుకా?"

ఉద్విగ్నంగా పైకి లేచింది వెక్కిపడుతూ.... తోడేలులా నవ్వు...న్న అతడ్ని చూస్తుంటే భయంగా వుంది. కాలు తీసి కడుక్కున్నాక మళ్ళీ ...డ వాకిలిలో కూరుకుపోయినంత అసహ్యంగానూ వుంది.

"మాట్లాడవేం?" మృతగతం నొసట వీరతిలకం అద్దే ఒక ఉన్మాద ...పడిలా అన్నాడు "ఫర్వాలేదు. చెప్పు.... నాకన్నా నీ మాజీ భర్తే

నయం కదూ?"

"దయుంచి అలా మాట్లాడకండి."

"ఏం.... అప్పుడే అతడ్ని మరిచిపోయావా?"

ఏమిటీ.... తన శరీరాన్ని కాష్ఠంగా అంటించి చలి కాగాలని ప్రయత్నిస్తున్నాడేం?

"నిన్నే."

"ఎప్పుడో మరిచిపోయాను" మొహాన్ని చేతుల్తో కప్పుకుంది.

"అసంభవం లాస్యా! నువ్వు మరిచిపోలేవు.... పైగా తొలి అనుభవం తొంభయ్యేళ్ళదాకా గుర్తుంటుందని...."

"ఛీఛీ.... అసహ్యంగా ప్రవర్తించకండి."

నిగ్రహాన్ని కోల్పోయిన సాగర్ అమాంతం ఆమె జుట్టుని అందుకున్నాడు. "నటించకు లాస్యా.... నువ్వతడ్ని ఎంత ప్రేమించిందీ నాకు తెలుసు."

"ఏం తెలుసు మీకు...." దుఃఖంతో రొప్పుతూంది లాస్య. "ఏం తెలుసని యిలా మాట్లాడుతున్నారు.... అతడ్ని ప్రేమించి వుంటే యింకా అతనితోనే వుండేదాన్నిగా?"

"అతడు...." రెట్టించాడు సాగర్. "అ....త....డు....యింకా చాలా గౌరవాన్ని ప్రదర్శిస్తున్నావూ అంటే అతడ్నింకా మరిచిపోనట్టేగా" పిడికిలి బిగించి ఆమె మొహాన్ని తన వైపు తిప్పుకున్నాడు- "ఒకవేళ అతడ్ని నువ్వు ద్వేషించి వుంటే నువ్వు 'వాడు' అనేదానివి....అవునా!"

"నేను సభ్యత మరిచి మాట్లాడలేను."

"ఆహా....అలాగా!" వ్యంగ్యంగా నవ్వాడు-"నువ్వు సభ్యత మరిచిపోలేదా? నువ్వో సభ్యత గల ఆడదానివా....అయితే అతడితో చేసిన అసభ్య శృంగారాన్ని అందంగా డైరీలో ఎలా రాసుకున్నావ్? నేల మీద నువ్వు నగ్నంగా మారేక శారీరకంగా కలిస్తే ఎంత సుఖంగా వుంటేదీ."

"ఇక వినలేనట్టు ఆమె చెవులు మూసుకుంది.

అప్పటి ఆమె మానసికస్థితి ఆమె స్థితిలో వున్న ఆడపిల్లకి తప్ప అర్థం కానిది.

అతడిలా చెప్పగలిగినా గాని సాగర్ చెప్పేదంతా నిజమే....అవును



సమాధి అయిన గతం తప్పి అందులో చచ్చిన జ్ఞాపకాలు నరాల్ని పళ్ళతో కొరికి కుళ్ళిన శరీరాన్ని మాంసపు ముద్దగా పిడికిళ్ళతో లాగి దారుణంగా హింసిస్తున్నాడు.

"నో...." ఇంకా ఏదో జ్ఞప్తికి తెచ్చుకుంటూ అన్నాడు- "సెక్స్ అన్నది బెడ్‌రూంలో కాక, వంటగదిలో ప్రారంభం కావాలా....అక్రమ సందేశాన్ని నీ భర్తకు తెలియచేయగానే అతను వంటగదిలోనే నెరపిన శృంగారం ఆజన్మాంతం గుర్తుంచుకునేటంత గొప్పఅనుభూతిని మిగిల్చిందా! అతడితో ప్రతి కలయికా సరుగుడు చెట్ల నీడలలో విరుగుడు చేవతోటలలో....మునిమాపు వేళ రెండు నక్షత్రాలు ముద్దు పెట్టుకుంటున్నప్పుడు మునికాళ్ళ మీద నిలిచిన దేవతలు మనని అసూయగా చూసినప్పుడెంత అపురూపంగా వుంటుందని! తిలక్ అమృతం కురిసిన రాత్రిలోని కవితని గుర్తుచేసుకుంటూ పేజీలు నింపావా....అలాంటి నువ్వు ఇప్పుడు నాతో సిన్సియర్‌గా కాపరం చేస్తున్నావంటే నన్ను నమ్మమంటావా?"

కసిగా ఆమె జుట్టు వదిలాడు....కాడిజంతో నవ్వుతూ బెడ్ వైపు నడిచాడు.

అప్పుడు కదలింది లాస్య వేగంగా....

సాగర్ కూడా వూహించలేదు లాస్య అలా ప్రవర్తించగలదని—

ఆక్రోషంగా అతడి షర్టు కాలరు పట్టుకుంది. "చెప్పండి! ఇప్పుడు మీరు తాగింది ఎవరితో? మిమ్మల్నే. నాకు జవాబు కావాలి....వెంటనే చెప్పండి."

ఆమె కంఠం తీవ్రత క్రమంగా ఎక్కువవుతుంటే కంగారుపడ్డాడు సాగర్. "అరవకు...."

"అరుస్తాను. కేకలు పెడతా....ఇక నేను దేనికీ ఆలోచించను. ముందు చెప్పండి యింతసేపూ మీరున్నది ఎవరితో?"

"నీ మాజీ భర్తతో."

"సిగ్గుండాలి" కసిగా ఒత్తి పలికింది.

"దేనికి?"

"ఒక లోఫర్‌గాడితో మందు కొట్టటానికి."

"లోఫర్ కాదు....పెద్ద బిజినెస్ మాగ్నెట్."

"వాడు ఎంత గొప్పవాడైనా వాడ్ని ఛీ కొట్టి వదిలివెళ్ళిన భార్య డైరీని మీకు చూపించాడు. అంటే వాడు లోఫర్ మాత్రమే కాదు. సన్నాసి కూడా... వాడి దగ్గర మందు కోసం చేరిన మీరు అంతకన్నా నికృష్టులు."

"లాస్యా!"

"నన్ను మాట్లాడనివ్వండి మిస్టర్ సాగర్! మరోసారి మీరు వాడ్ని కలిసినా, అక్కడ నా గురించి మీరు చర్చించినా, నేను టాలరేట్ చేయను. అదికాదు...." ఆమె దుఃఖోద్విగ్నంగా కంపించిపోతూంది. "అసలు కట్టు కున్న భార్య గురించి ఎవరో ఏదో కూస్తే భరించిన మీరు...." మెదడు నరాలు చిట్లిపోయినంత బాధతో నేలపై కుప్పగా కూలిపోయింది. "అసలు మీరు నా భర్తేనా? లేకపోతే డబ్బుకోసమో, ఓ ఆడదాని అవసరం కోసమో నన్ను అంగీకరించిన వ్యక్తా."

లాస్య యిప్పుడు అందమైన ప్రతిమలా లేదు. అవనత మస్తకంతో అశ్రుతర్పణం చేస్తున్న ఆడతనంలా వుంది. మండుతున్న భూతకాలపు వేడికి సొమ్మసిల్లుతున్న తెల్లపావురంలా వుంది. ఎముకల కోసం కొట్లాడు కుంటున్న రెండు కుక్కల మధ్య మిగిలిన ఒకే శవంలా వుంది.

అలా ఎంతసేపు నిద్రకీ జాగ్రదావస్థకీ మధ్య కుమిలిపోతూ కూర్చుందో ఆమెకీ గుర్తు లేదు.

ఏదో అలికిడి అయినట్టుగా అనిపించటంతో తల తిప్పి చూసింది.

సమీపంలో కూర్చుని వున్నాడు సాగర్....

భయంతో కంపించింది.

మరోసారి అతడు తనను వేధిస్తే గుండె ఆగిపోయేట్టూంది.

అసలు యిక ఏ చిన్న రాపిడినీ తట్టుకునేట్టు లేదామె.

"సారీ!" అన్నాడు తల వంచుకుని....

విస్మయంగా చూసింది.

"చాలా నీచంగా మాట్లాడాను కదూ?"

అది పశ్చాత్తాపంలానే వున్నా నమ్మలేకపోయింది.

ఇలాగే నిన్న రాత్రప్పుడు అన్నాడు మళ్ళీ ఈ రోజు అదే పవాన్ని వల్లెవేస్తున్నాడు.

"నన్ను క్షమించు లాస్యా!"

Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADARAJAPALEM.



దుఃఖం పొర్లుకొస్తుంటే నిర్జీవంగా గోడకి జారిగిలబడింది.

సద్దుమణిగిన చీకటిరాత్రిలో నరకాన్ని తలపుకి తెచ్చే గది. ఆ గదిలో వెలుగుతున్న విద్యుద్దీపం. దాని దిగువగా ఎన్నో స్వప్నాలకి, ఆశలకి ఆలవాలమౌతుందనుకున్న బెడ్... దాని సమీపంలో ఫుట్‌పాత్‌పై భిక్షగత్తెలా కూర్చున్న తను. సమీపంలో నిన్ను మించి మృష్టి దొరకదన్నట్టు మొహం పెట్టుకుంటున్న సాగర్.

ఎంత అసహ్యంగా వుందని....

ఇంకా ఎలా భరించాలనుకుంటూంది.

పట్టుమని పది నెలల కాపరం చేయకముందే యింతటి హింసకి గురి చేస్తున్నాడే....

ఇతడితో ఎలా....

ఇప్పుడేం చేయాలి....

ఎందుకు తనిలా తొందరపడి మళ్ళీ రొంపిలోకి అడుగుపెట్టింది?

ఆమె ఆలోచిస్తూంది పిచ్చిదానిలా....

పోనీ ఈ జీవితాన్ని గతంలాగే నెట్టి మళ్ళీ ఒంటరిగా బ్రతకాలని ఎందుకు అనుకోలేకపోతూంది.

ప్రపంచానికి భయపడుతూందా....

ఏ మగాడితోనూ సవ్యంగా కాపరం చేయలేని ఆడదని పదిమందీ దూషిస్తుంటే తట్టుకోలేనని ఆందోళన పడుతూందా?

కరిగిపోతున్న స్వప్నాల చారికలు కన్నీళ్ళలా ఆమె చెంపల్ని చేరి తడి అవుతుంటే....ధూళికేగిన సంధ్యాకాంతిలా మనసు బీడువారి, మెదడు మొద్దుబారిపోతుంటే మౌనాన్ని వేడిగా నిట్టూర్చుతూ తెల్లవార్లూ గడిపింది.

సాగర్ కళ్ళలో భయం కనిపించిందే తప్ప బాధ లేదు.

అసలు అతడెందుకలా ప్రవర్తిస్తున్నాడో ఆమెకు అర్థం కాలేదు.

తెల్లవారాక లాస్య ఎప్పటిలా యింటి పనులు చేసుకుపోయింది పదిగంటలదాకా....

లాస్యలో ఏదో అనూహ్యమైన మార్పు కనిపించింది సరితకి. అడగాలని ప్రయత్నించి విఫలురాలైంది. జీవితం గురించి చదువుకున్న అనుభవంతో ఎడ్యుకేట్ అయిన ఆడది సరిత.

సాగర్‌కి సిగ్గుగా వుంది ఆమె ముందు నిలబడటానికి.

అది కాదు....లాస్య ఆ రోజు కూడా శలవు పెట్టి యింటిదగ్గర వుండటమే నయమని కూడా అనుకున్నాడు.

అతడు కోరలేదు. కానీ లాస్యే ఫ్యాక్టరీకి రాలేనంది. మరో రోజు శలవు ఇంటిమేషన్ యిమ్మని చెప్పింది సాగర్‌కి.

సాగర్ వెళ్ళాక ఇక నిభాయించుకోలేని సరిత లాస్యని నిలదీసింది-

"నీ కళ్ళెందుకలా వున్నాయి?"

ఆత్మీయతకి తట్టుకోలేని మనసు కళ్ళలో నీళ్ళను కమ్మింది కా... అవి కనిపించడం యిష్టం లేనట్టు తల తిప్పుకుని యింటిపనులు చేయటంలో నిమగ్నమైంది.

"నిన్నే లాస్యా! మాట్లాడవేం?"

"ఏం లేదు వదినా....!" బడలికగా నవ్వింది. "రాత్రి కంటిలో ఏదో నలకపడింది. అప్పటికీ మీ తమ్ముడు దాన్ని తీసేయాలని తెగ ప్రయత్నించాడు కాని పాపం వీలు పడలేదు."

చెబుతున్నది నిజంలా అనిపించలేదు.

నలకేపడిందో, లేక తమ్ముడే నలకగా మారి ఆమెని బాధపెట్టాడో తెలుసుకోవాలనుకుంటూ "నేను నీకు వదిన్ని మాత్రమే కాదు అక్క లాంటిదాన్ని లాస్యా! నాతో నిజం చెబుతావన్న నమ్మకంతో అడుగుతున్నాను" అంది బాధగా తల వంచుకుంటూ.

ఏ మూల నక్కి దాక్కున్నాయో పిచ్చి నీటి బిందువులు అనా... అయిన ఆడదానికి ఎవరున్నా లేకపోయినా మేం మాత్రం తోడుంటాం అంటూ గభాలున ముందుకు దూసుకొచ్చాయి.

అప్రయత్నంగా జారిన ఆ నీటి బిందువులు సరిత ఆలోచనలని సమర్థించే ఉదాహరణలు కావడం ఆమెకిష్టం లేదు. "చూశారా.... ఇప్పుడు వచ్చింది మాత్రం నిజం కన్నీళ్ళే" అంది లాస్య యిక దాచుకోలేక.

"ఎందుకో తెలుసుకోవచ్చా?"

"మీ ఆత్మీయతకి తట్టుకోలేక."

సరిత విస్మయంగా చూస్తూంటే అంది లాస్య- తనని తాను సమర్థించుకుంటూ "నిజం వదినా....మీకు తెలుసుగా నేను జీవితంలో చె...



...న్న ఆడదాన్ని కొన్ని నెలలపాటు అంతర్మథనంతో నలిగిపోతూ అనాథలా బ్రతికినదాన్ని. సరిగ్గా అలాంటప్పుడు మీ తమ్ముడు నేనున్నానంటూ ముందుకొచ్చి నాకు ఆసరాగా మారాడు. అదిగో అప్పుడు తొలిసారి కన్నీళ్ళు వచ్చాయి. ఆ తర్వాత నేను ఒక వ్యక్తికి భార్యని మాత్రమే కాదు ఈ ఇంటిలో అందరూ అపురూపంగా ప్రేమించే అదృష్టవంతురాల్నని తెలిసింది- నిన్నటినుంచీ మీ మాటలు వింటుంటే. మళ్ళీ ఇప్పుడు కన్నీళ్ళు వచ్చాయి. ఆనందభాష్పాలంటారే....ఆ టైపులో."

సరిత ఇక రెట్టించలేదు.

లాస్య చెబుతున్నది నిజం కాదని తెలుసు.

కానీ ఆమె రహస్యంగా తనలో తాను సమాధి చేసుకుంటున్న ...న్ని ఆమె సహకారం లేకుండా తెలుసుకోవడం తన అభీష్టం కాదనుకుంది.

"ఈ రోజెందుకు ఫ్యాక్టరీకి వెళ్ళలేదు" టక్కున అడిగింది.

"మొదటిది మీరు వెళ్ళేది ఈ రోజు కావడం. రెండోది ఎప్పుడో నాకు వర్కింగ్ వుమెన్స్ హాస్టల్లో రూమ్మేటు అయిన ఓ స్నేహితురాలికి ఒంట్లో బాగోలేదని తెలియడం...."

అసంకల్పితంగా అనేసిన లాస్య నిజానికి లీనా దగ్గరికి వెళ్ళేది కాదు. కానీ ఇంటిలోనే వుండే సరిత వూరుకునేట్టు లేదు.

ఏదోలా నిజం కక్కించేట్టుంది.

అంతటి ప్రభావాన్ని చూపుతూందామె.

అందుకే నిజంగానే లీనాని కలుసుకోవాలనుకుంది.

లీనా ఆఫీసుకి వెళ్ళేది పది గంటలకి కాబట్టి తొమ్మిది గంటలకల్లా వుమెన్స్ హాస్టల్‌కి బయలుదేరింది.

* * * *

"మై స్వీట్ డార్లింగ్" లాస్యని చూడగానే ఆనందంతో అక్కున చేర్చుకుంది లీనా. "ఎన్నాళ్ళకెన్నాళ్ళకి....సో....ఈ ఫిల్త్రీక్రీచర్ నీకింకా గుర్తుందన్నమాట."

"బాగున్నావా" అడిగింది లాస్య.

"నా సంగతి అటుంచు. నువ్వెలా వున్నావు... మీ వారు, కొత్త

యిల్లు, ఉమ్మడి కుటుంబంలో దాంపత్యం....అంతా ఓకేనా?"

"బాగుంది" క్లుప్తంగా అంది లాస్య.

"లేదు లాస్యా....నువ్వు నిజంగా హేపీగా లేవు.

లీనా వున్నట్టుండి యిలా మాట్లాడ్డంతో ఉలిక్కిపడింది.

అసలు ఏం చూసి అలా అందో ఆమెకి అర్థం కాలేదు. ముందు జోక్ చేస్తుందేమో అనుకుంది గాని లీనా మళ్ళీ సీరియస్‌గానే అంది.

"ఒకవేళ నువ్వు హేపీగానే వుంటే నా దగ్గరికి వచ్చేదానివి కాదు లాస్యా! ఒకవేళ వచ్చినా మీ వారితో కలిసి జంటగా రావడంలాంటి పనిచేసేదానివి. మాటవరసకైనా మీ యింటికి ఆహ్వానించేదానివి."

ఎందుకు వచ్చానా అనిపించింది ముందు లాస్యకి... ప్రతిదాన్ని ఎగ్జాగరేట్ చేసి మాట్లాడతావు."

"డోంట్ హైడ్ మై డియర్ స్వీట్ లేడీ.... ఫేస్ మనసుకి ఇండెక్స్ అన్న సూత్రాన్ని నేను అంగీకరించను. కానీ ఇప్పుడు నిన్ను చూస్తుంటే తప్పకుండా ఆ సూక్తి నిజమే అనిపిస్తుంది. కావాలంటే ఓసారి డ్రెస్సింగ్ టేబిల్ ముందు నిలబడి నిన్ను నువ్వు చూసుకో."

"మరేదన్నా మాట్లాడు లీనా!"

"ఏం....నిజం వినటానికి భయంగా వుందా లాస్యా....నేను అబద్ధం చెప్పడంలేదే....ఒకనాడు నీ జీవితం గురించి దిగులు మాత్రమే కనిపించేది నీలో....ఇప్పుడు మొత్తం ప్రపంచంలోని విషాదమంతా నీలో కనిపిస్తోంది. నా అనాల్సిస్ తప్పయితే చాచి నా చెంపమీద కొట్టు. లే
అంటే నాతో ఇక జన్మలో అబద్ధం చెప్పే సాహసం చేయక."

తల వంచుకుని కూర్చున్న లాస్యలో ఏ మార్పు ఆమెను అంత సంచలనానికి గురిచేసినాగాని ఆవేశంగా లేచింది లీనా.

కిటికీలోనుంచి బయటికి చూస్తూ నిలబడింది.

"నేను ఏ తర్కంతో యిలా మాట్లాడుతున్నదీ ఆలోచిస్తున్నా
లాస్యా!"

లాస్య ఖండించలేదు. ఒకవేళ ఖండించి వుంటే మౌనంగా ఉం
దేమో గాని ఆమె అలాంటి ప్రయత్నం చేయకపోవటంతో తన నమ్మ
నిజమన్న నిర్ధారణకి వచ్చి అప్పుడు ఉద్విగ్నంగా వెనక్కి తిరిగింది.



"చాలా సింపుల్ సైకాలజీ గురించి నేను మాట్లాడుతున్నాను లాస్యా....ఎస్....దేవుడ్ని నమ్మే మనిషికి కష్టమొస్తే దేవుడ్ని తలుచుకుంటాడు. లేదూ మొర పెట్టుకోటానికి దేవుడి గుడికి వెళతాడు. మాటలు రాని పసికందు తనకి బాధ కలిగితే అమ్మకి వినిపించేట్టు గట్టిగా ఏడుస్తాడు. అయిన వాళ్ళున్న ఆడపిల్ల అత్తారింట అరడికి గురైతే అమ్మా నాన్నల దగ్గరికి వచ్చి కంటతడి పెట్టుకుంటుంది. ఇదంతా కమ్యూనికేషన్ సిస్టమ్‌లో భాగమే లాస్యా....కాని నీకెవరూ లేరు నేను తప్ప. అందుకే బాధతో నలిగిపోయిన క్షణంలో నేను గుర్తుకొచ్చుంటాను. నేనెలాంటి దాన్నయినా ఆఫ్టరాల్ నీ శ్రేయస్సుని కోరే మంచి అక్కలాంటి దాన్ని కదూ."

అప్పుడు రాలిపడింది లాస్య కళ్ళనుంచి ఓ నీటిబొట్టు. కాదు ఆమె మాటలు, ఆప్యాయత లాస్యని దారుణంగా ఓడించాయి.

"సారీ" అంది లీనా. వెను వెంటనే లాస్యని అక్కలా అక్కున చేర్చుకుంది. ఏం జరిగిందే....ఎందుకా కన్నీళ్ళు....ఐ హేటిట్ లాస్యా! పబ్లిక్ సెక్టార్‌లో ఆఫీసరుగా పనిచేస్తూ నువ్వే యిలా కంటతడి పెట్టుకుంటే ప్రపంచంలో ఏ ఆధారమూ లేని స్త్రీ జాతి సూయిసైడ్ చేసుకు చచ్చిపోతుంది....చెప్పు....నువ్వు నన్ను మీ ఇంటికి ఓ రోజయినా పిలవకపోయినా పట్టించుకోని నేను యిప్పుడు నీ బాధేమిటో చెప్పకపోతే మాత్రం తట్టుకోలేను. ప్లీజ్!"

లాస్య ఇక నిగ్రహించుకోలేకపోయింది.

సాగర్ అపురూపంగా చూసిన క్షణాలు మొదలుకుని శ్రీరాజ్ తిరిగి రంగప్రవేశం చేయటం మొదలుకుని నిన్న రాత్రి జరిగిన సంఘటనదాకా దాచుకోకుండా అంతా చెప్పింది.

అయిదు నిమిషాలపాటు నిశ్శబ్దంగా వుండిపోయింది లీనా....అది విశ్లేషణ కిచ్చిన విరామం కాదు. లాస్య దుఃఖం నుంచి తేరుకోవటానికిచ్చిన గడువు....

"ఆ తర్వాత ఏం చేయాలో ఆటుంచితే అసలు ముందు నీ దాంపత్య జీవితం గురించి రెండు నిమిషాలు మాట్లాడతాను లాస్యా....నువ్వు చెప్పిందాన్ని బట్టి చూస్తే నీ భర్త సాగర్ నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాడు. ఇకముందు కూడా ప్రేమిస్తాడు....కాకపోతే....హి ఈజె మిడిల్ క్లాస్

సూడో యింటలెక్చువల్....ఇక్కడ నేను సూడో అన్న పదం వాడింది అతడు ఆచరించని అతడికున్న పరిజ్ఞానాన్ని దృష్టిలో వుంచుకునే లాస్యా...."

లాస్య తల పైకెత్తలేదు. లీనా చెబుతున్నది ఆసక్తిగా వింటోంది.

"ఈ ప్రపంచంలో శీలమన్న పదం గురించి అమితంగా రియాక్టయ్యే విచిత్రమైన వర్గం మధ్యతరగతి లాస్యా....నైతికతన్నది అన్ని వర్గాలకీ అవసరమైందని అంగీకరిస్తూనే అది ముఖ్యంగా వాళ్ళకే పరిమితమని భావిస్తుంటారు. ఉదాహరణకి ఓ బాగా డబ్బున్న అమ్మాయికి పెళ్ళికి ముందే కడుపైందనుకుందాం. చాలా యీజీగా తీసుకున్న తల్లిదండ్రులు గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ చేయిస్తారు. అదే మరీ స్లమ్ లో పుట్టి పెరిగిన పేదపిల్లకి కడుపైతే ఓ పంచాయితీ పెట్టి కడుపు చేసిన వాడికి అయిదు కుండల కల్లు జరిమానాగా వేసి రడీగా వున్న మరో మగాడికి ఆమెను కట్టబెడతారు."

క్షణం ఆగింది లీనా.

"ఇక చిక్కల్లా మధ్యతరగతి ఆడపిల్లతోనే లాస్యా....అలా కడుపైన ఆడపిల్లని చూసి కన్న తల్లిదండ్రులు ప్రపంచంలో జరగరాని ఘోరం జరిగినట్టు గుండెలు బాదుకుంటారు. నిప్పుని నీటితో కడిగే సాంప్రదాయంలో బ్రతికిన ఏకైక జాతిలా, వీలైతే మూక వుమ్మడిగానో లేక ఆ అమ్మాయి మాత్రమే ఆత్మహత్య చేసుకుని చచ్చేదాకానో వెంటాడి వేధిస్తారు. ఎప్పుడో యిలా జరగడం కాదు. యిప్పటికీ మధ్య తరగతి జనం ఆలోచించేది యిలానే....దీనికి కారణం మిడిల్ క్లాసులో ఆలోచనకే కలవరపడటానికి తేడా తెలీదు కాబట్టి. అలా బ్రతకడం వాళ్ళ దురదృష్టం లాస్యా....అందుకే ఆలోచించి పరిష్కారం వెదకరు....కలవరపడుతూ ప్రతి పొరపాటుకీ ప్రాణాలు తీసుకుంటారు. ఖచ్చితంగా మీ ఆయన కూడా అదే కేటగిరీకి చెందిన మనిషి."

కంక్లూడ్ చేసింది లీనా.

"అందుకే ఒకనాడు నీ మీద సానుభూతి చూపించిన సాగర్ ఆలోచనకన్నా కలవరపడటానికే ఎక్కువ టైం స్పేర్ చేసిన నీ సో కాల్డ్ భర్త నీ మీద సానుభూతితో నిన్ను భార్యను చేసుకున్నాడు. బహుశా



కాలం ఇలాగే గడిచిపోతే అది ప్రేమగా మారేదేమో కూడా. కానీ ఇంతలో నీ మాజీ భర్త కాకతాళీయంగా సీనులోకి వచ్చాడు. నీతో తనకున్న శారీరకమైన అనుభవం గురించి చిలవలుపలవలుగా చెప్పేసరికి యిప్పుడు తన భార్య సెకెండ్ హేండ్‌గా భావించిన సాగర్ మందులో ఫస్ట్ హేండ్ అనుభవాల గురించి ఆలోచించి రెచ్చిపోతున్నాడు. మందు దిగాక మళ్ళీ నా మీద ప్రేమను ప్రకటిస్తున్నాడు."

"అదికాదు లీనా! అసలు ఏ భర్తయినా మరో మగాడు తన భార్య గురించి మాట్లాడితే రియాక్టవాలిగా?"

"అవాలి. కానీ సబ్‌కాన్షస్‌గా ఈమె ఎవరో వదిలితే నాకు భార్య అయిన ఆడదనే ఫీలింగ్ సాగర్‌కి మొదటి నుంచీ వుంది. అందుకే శ్రీరాజ్‌ని చాచి చెంప పగలగొట్టలేకపోతున్నాడు. పైగా మందు కోసం కలుస్తున్న నెపంతో శ్రీరాజ్‌కి దగ్గరై నీ గురించి యింకా వినాలనుకుంటున్నాడు."

ఉద్విగ్నంగా చూసింది లాస్య.

లీనా ఆర్గ్యుమెంటు అసంబద్ధంగా అనిపించలేదు. సాగర్‌కి కావాల్సింది మందే అయితే ఆ మాత్రం అవకాశం తన సంపాదనతోనూ సాధించగలడు. కంపెనీయే ముఖ్యమైతే చంద్రహాస దగ్గరికీ వెళ్ళగలడు.

కానీ అతడికి కావాల్సింది శ్రీరాజ్ ద్వారా తన గురించి నీచంగా వినడం.

"సో....ఇప్పుడు నీ భర్త ఓ న్యూరోసిస్‌తో బాధపడుతున్నాడని నువ్వు అంగీకరించాలి లాస్యా. అదీ క్రమంగా సైకోసిస్‌గా మారకముందే ఏం చేయాలో నువ్వు తేల్చుకోవాలి. లేదూ అంటే అప్పటికి నువ్వు నువ్వుగా మిగలవు."

లాస్యలో చలనం లేదు. సాగర్ నిజంగా ఇలా ఆలోచించడాన్ని అలవాటుగా మార్చుకుంటే తనేం చేయాలి? ఎలా అతణ్ని మార్చుకోవాలి? అసలు మార్చన్నది సాధ్యమేనా?

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

"ఏం చేయాలో పాలుపోవడం లేదు.

10)

"ఈ బోడి సమస్యకి తల బద్దలు కొట్టుకోవాల్సిన అవసరం లేదు లాస్యా! ఇష్టం లేకపోతే విడిపోయి బ్రతుకు."

"కానీ...."

"మళ్ళీ నలుగురి ముందూ తలెత్తుకుని బ్రతకడమెలా అంటావు.... అంతేగా? పిచ్చి లాస్యా! నీ జీవితం గురించి ఆలోచించాల్సింది నువ్వేనే. ఎవరో ఏదో అనుకుంటారన్న బాధతో కుమిలిపోతే జన్మలో సుఖపడవు."

"నేను నీ అంత ధైర్యవంతురాల్ని కాను."

"ఇక్కడ కావాల్సింది ధైర్యం కాదు.... నీ జీవితాన్ని నువ్వు ప్రేమించుకోవడం. అది సాధ్యం కాకపోతే క్రమంగా నువ్వు స్కిజోఫ్రెని యాక్‌గా మారిపోతావు. అప్పుడు నీ ఆలోచనా సరళిలో అనూహ్యమైన మార్పు....నీ మీద నీకే కసి....లేదూ నీ చుట్టూ వున్న ప్రపంచం మీద ద్వేషం పెరిగిపోతుంది. అప్పుడు హఠాత్తుగా నాలా మారిపోయినా నువ్వు ఆశ్చర్యపోనవసరం లేదు

ఉద్విగ్నంగా చూసింది.

"నేను నిన్ను భయపెట్టడం లేదు లాస్యా! ప్రోబబిలిటీస్ గురించి మాట్లాడుతున్నాను. దాంపత్య జీవితంలో సెక్స్ అన్నది ఓ భాగమే తప్ప సెక్సే దాంపత్యం కాదని నేనూ నమ్ముతాను. కానీ సాగర్‌లాంటి డెల్యూషన్‌లో బ్రతికే వ్యక్తి క్రమంగా నిన్ను గతం గురించి అవమానించడం సెక్స్‌లో నీ మాజీ భర్తకన్నా గొప్పవాడ్నని నిరూపించుకోవడం కోసం నీ మీద రకరకాల సెక్స్ పరమైన దాడులతో నిన్ను హింసించి ప్రతి కలయికా నీ ఓ గెలుపుగా అన్వయించుకోవటానికి ప్రయత్నిస్తాడు. అలా నీకు మానసికంగా మరింత దూరమై నీ మనసు మరో దారిలోకి వెళ్ళటానికి కారణమవుతాడు. ఖచ్చితంగా ఇలాగే జరిగి తీరుతుందని నేనడంలేదు లాస్యా! జరిగే అవకాశముందంటున్నాను".

"నేను సాగర్ నుంచి కోరుకునేది సెక్సే అయితే అప్పుడు అలాంటి ఫ్రస్ట్రేషన్‌కి గురయ్యే అవకాశముంది లీనా!"

తను పతనం కావడం గురించో లేదా గాడితప్పి ప్రవర్తించటం గురించో లీనా అంత కాన్ఫిడెంట్‌గా మాట్లాడుతుంటే లాస్య భరించలేక పోతూంది "ఐ నీడ్ హిజ్ కంపెనీ."



జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు
శాఖ గ్రంథాలయము. సూళ్ళూరుపేట

"అంగీకరిస్తాను లాస్యా! కానీ ఆ నిజాన్ని సాగర్ అంగీకరించా లిగా" లాస్య ఆందోళన్ని అర్థం చేసుకున్నట్టుగా అంది లీనా. " 'విన్ అట్ వాటర్' అనే ఓ లేడీ సెక్స్ థెరపిస్ట్ ఆ మధ్య అక్రమ సంబంధాల పట్ల కూరుకున్న స్త్రీల మీద ఓ సర్వే జరిపింది లాస్యా! అందులో డెభ్భై అయిదు శాతం స్త్రీలు భర్త సెక్స్ పొటెన్షియాలిటీ గురించి గొప్పగా మాట్లాడవాళ్ళే. కొందరు స్త్రీలు ప్రియుడు ఇంపోటెంట్ అయినా అతడిని వదిలిపెట్టలేమని కూడా తేల్చి చెప్పారట. దీనికి కారణం ఏమిటో తెలుసా?"

లాస్య విభ్రమంగా చూస్తూంది.

"పెళ్ళి ద్వారా ఒక ఆడది ముఖ్యంగా కోరుకునేది టెండర్‌నెస్ వెర్బల్ కమ్యూనికేషన్. భర్తనేవాడు మానసికంగా స్నేహితుడు కావాలి, మార్గదర్శకుడు కావాలి....తన బాధని వినాలి.... తన భావాన్ని షేర్ చేసుకోవాలి....చివరికి సెక్స్‌లో కూడా మానసికంగా అతడు తనలో ఐక్యమౌతున్నట్టుగా వుండాలి. ఇదీ 'విన్ అట్ వాటర్' థియరీ. ఖచ్చితంగా ఇది నిజమే అంటాన్నేను. ఎందుకంటే సెక్స్ అన్నది స్త్రీ ఆడదానికి పెళ్ళితో ప్రాప్తమయ్యే అనుభవం కాదు కాబట్టి. సుఖానికి సెక్స్ మాత్రమే కారణమైతే పెళ్ళిదాకా ఎందుకు....అది బయటా దొరుకుతుందిగా. అంతకుమించినదేదో దొరకాలి. అందుకే పెళ్ళిని కోరుకుంటుంది స్త్రీ. కాబట్టే దాంపత్యం మనసుని గాయపరిచినా....అహాన్ని కించపరిచినా ఆడది పేషనేట్‌గా ప్రవర్తించే అవకాశాన్ని కుంచింప చేస్తూంది. ఆ స్థితిలో భార్యలు ....చేయగలిగేది మూడే "

ఒక విశ్లేషణలా చెప్పుకుపోతూంది లీనా.

"మొదటిది నా బ్రతుకింతే అని రాజీ పడుతూనే బ్రతకడం....లేదా చావడం. మానసికంగా బలహీనురాలైతే చావడం...." ఆగింది లీనా. "....నువ్వే దారి ఎన్నుకోవాలనుకుంటున్నావ్?"

పది సెకెండ్ల మౌనం తర్వాత అంది "నువ్వూహించని మరో దారి."

"అంటే?"

"సాగర్‌ని నేను మార్చుకుంటాను లీనా! చావటమో, విడిపోవటమో, రాజీపడటమో కాదు ... నన్ను నిజంగానే ఇష్టపడే సాగర్‌ని

పూర్తిగా నా మనిషిగా మార్చుకుంటాను. అది అంత సులభం కాదని తెలుసు....అయినా సాధిస్తాను."

"ఆల్ ది బెస్ట్" అంది లీనా వెంటనే.

చాలా విమర్శిస్తుందనుకున్న లీనా అంత సులభంగా టాపిక్‌ని ముగించడం ఆమెను విస్మయానికి గురిచేసింది.

"అలా ఆశ్చర్యపోకు లాస్యా! నేను నిజాయితీగానే నీకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే నీ సహనం మీద నాకు నమ్మకం వుండటం. రెండోది సాగర్‌కి నువ్వంటే ఇష్టమున్న నిజాన్ని నేను అంగీకరించటం. ఎస్ లాస్యా! సాగర్‌కి నువ్వంటే నిజంగా అభిమానమే. కాబట్టే శాడిస్ట్‌లా ప్రవర్తించాక తన తప్పు తెలుసుకుని నిన్ను బుజ్జగించాలని ప్రయత్నిస్తున్నాడు."

లీనా తొలిసారి తను నమ్మని నిజాన్ని నిజమంత నమ్మకంగా చెప్పింది.

లీనా దృష్టిలో సాగర్ ఓ అవకాశవాది. కేవలం ఆర్థికమైన ఇబ్బందుల నుంచి గట్టెక్కటానికి సానుభూతి పేరిట ఓ అవకాశంగా భావించి లాస్యని భార్యని చేసుకున్నాడు. ఇప్పటికీ అతడి ప్రవర్తన దృష్ట్యా సానుభూతినే ప్రదర్శించగలుగుతున్నాడేమో తప్ప అది ప్రేమ కాదు.

ప్రేమనే అనుభవం గురించి ప్రాక్టికల్‌గా తెలుసుకునే అవకాశం లీనా కింత వరకూ రాలేదు.

అయినా ఆమెకు అవగాహన వుంది.

ప్రేమంటే యథాతథంగా అంగీకరించడం.... లోపాల్ని క్షణికంగా మరిచిపోవటం కాదు. ప్రేమంటే ఒప్పందం కాదు శాశ్వతమైన ప్రాతిపదికపై తిరిగి తీసుకోలేనంత పటిష్టంగా మనసు యివ్వటం.

సాగర్‌తో లీనాకి పరిచయం లేకపోయినా లాస్య చెప్పిందాన్నిబట్టి అతడంటే ఆమెకిలాంటి అభిప్రాయం ఏర్పడిపోయింది.

కేవలం రాజీ పడటానికి సిద్ధపడే లాస్య అతడ్ని మార్చుకుంటానన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని ఆమె బలంగా నమ్మినా ఆ విషయంపై యిక చర్చించదలుచుకోలేదు.

చర్చిస్తే లాస్య యింకా మానసికంగా బలహీనురాలౌతుంది.



అది లీనాకి యిష్టం లేదు.

జీవితానికి అర్థం నమ్మకాల పునాదులపై నిర్మించుకున్న భవంతిలో బ్రతికినంతకాలమూ ప్రశాంతంగా బ్రతకడమే అయితే అందుకు లాస్యని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలనుకుంది. అంతే....

"ఓ.కే! ఒకసారి మీ శ్రీరాజ్ ఎడ్రసు నాకివ్వు. పోయేలోగా ఓ మంచి గుణపాఠం చెబుతాను."

ఆ చివరి వాక్యానికి అర్థం స్ఫురించని లాస్య "పోవడమేమిటి?" అంది.

నవ్వేసింది లీనా యథాలాపంగా. "ముందే చెప్పేదాన్నే....! కానీ ఇంతసేపూ నాకు అవకాశం దొరకలేదు. నేను వైజాగ్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను."

అప్రతిభురాలిగా చూసింది లాస్య.

అది బాధో లేక దారులు వేరైనా ఆలోచనాసరళిలో వైవిధ్యమున్నా చాలా కాలం కలిసి వున్న ఓ ఆత్మీయురాలిని దూరం చేసుకుంటున్నందుకు ఆందోళనో లాస్య దిగులుగా చూసింది.

"ఇక్కడ బోర్ కొట్టిందే లాస్యా....! అందుకే గాలి మార్పుగా వుంటుందని ప్లేస్ మార్చేస్తున్నా. అయినా నాకంటూ ఫలానాచోట వుండాలని రూలేముంది! బ్రతికినంతకాలమూ నాకు తోచినట్టు, నా కిష్టమైనచోట గడపటం నా ప్రిన్సిపుల్‌గా! అందుకే వెళ్ళిపోతున్నాను వచ్చే వారమే.... అయినా నువ్వేమిటి అలా అయిపోతున్నావు?"

మనసులోని బాధని వివరంగా చెప్పలేకపోయింది లాస్య. అందరూ వున్నా ఎవరూ లేని వ్యక్తుల్లా బ్రతుకుతున్నారు యిద్దరూ.

కానీ తనకంటూ ఓ చిన్న మజిలీ ఏర్పడింది.

అది మంచి కాని, చెడు కాని తనకిప్పుడు కొన్ని బాధ్యతలున్నాయి.

లీనాకి అలాంటి బాదరబందీ లేదు. అయినా ఆమె ఒంటరిదన్న భావం లాస్యని బలంగా కదిలించింది.

"మాట్లాడవేం?"

"నువ్వెక్కడున్నా సుఖంగా వుండాలని కోరుకుంటున్నాను."

నవ్వేసింది లీనా.

"ఎందుకు నవ్వుతున్నావు?"

"నేనీ మధ్య తెలుగు బాగా చదవగలుగుతున్నాను" అంది లీనా.

"అయితే?"

"నిన్ను చూస్తుంటే శ్రీ శ్రీ గారి ఖడ్గ సృష్టిలో ఓ గేయం గుర్తొచ్చింది."

లాస్య ఏమిటీ అని అడక్కముందే చెప్పింది లీనా.

"ఎక్కడ ఎప్పుడు
ఎవరైనా చెప్పరు ఈ చిక్కు విప్పరు
ఆరంభం ఎక్కడ
అంతం ఎప్పుడు
ఎందుకీ నొప్పులు....ఏమిటీ చప్పుడు
లక్షలు లక్షలు
యక్ష ప్రశ్నలు అన్నీ తప్పులు
ఏ చోట జననం
ఏ పూట మరణం
ఈ లోపున ఎన్నెన్ని పడరాని తిప్పలు...."

ఆగింది లీనా. ఇంకా ఆశ్చర్యం నుంచి తేరుకోని లాస్యని చూస్తూ "నిన్న శ్రీరాజ్ అడ్రసు అడిగాను" అంది మరోసారి గుర్తుచేస్తూ.

"వద్దు....నువ్వు కలవొద్దు."

"ఓ బ్రేక్‌లో పెట్టి వెళతానే."

"అంత అవసరం లేదనుకుంటాను" అంది లాస్య నిశ్చలంగా.

"నీ యిష్టం" అంది లీనా చివరగా.

లీనాకి తెలీదు అప్పటికే శ్రీరాజ్ విషయంలో తనేం చేయాలో లాస్య నిర్ణయించుకుందని.

*   *   *   *

సాయంకాలం ఆరు గంటలు కావస్తోంది....

భర్తతో బాటే స్టేషన్‌కి బయలుదేరింది సరిత.

ఆ రోజు వెళ్ళకపోయి వుంటే రాత్రికి లాస్యని, సాగర్‌లనీ కూర్చోబెట్టి చాలా మాట్లాడాలనుకుంది.



ఉదయం ఓ గంటసేపు స్నేహితురాలి దగ్గరికి వెళ్ళి వచ్చిన లాస్య సరితతో సాయంకాలందాకా సర్దాగానే వుంది తప్ప సరితకి సంతృప్తిగా అనిపించలేదు.

లాస్య ఆనందాన్ని నటిస్తూంది తప్ప నిజంగా ఆనందంగాలేదని ఆమెకి అర్థమౌతూనే వుంది.

అయినా గట్టిగా నిలదీసి విషయాన్ని రాబట్టలేకపోయింది.

అందుకే సాగర్‌తోనే వివరంగా మాట్లాడాలనుకుంది.

సాగర్‌తోబాటు లాస్య కూడా తోడుగా రాబోతుంటే కావాలని వారించింది సరిత....

లాస్య వుంటే తను మాట్లాడాలనుకుంటున్న దానికి వీలు పడదు.

సరిత వెళ్తుంటే లాస్య కళ్ళలో మెరిసిన తడి ఆమెను ఎంత బలంగా కలవరపరిచిందీ అంటే స్టేషన్ ముందు ఆటో దిగగానే "నీతో మాట్లాడాలి" అంది సాగర్‌తో.

సరిత భర్తకి ఏదో సంజ్ఞచేసి సాగర్‌ని ప్లాట్‌ఫారంపై ఓ మూలకి తీసుకు వెళ్ళింది.

ఇబ్బందిగా చూశాడు సాగర్.

లాస్య చెప్పి వుండదని తెలుసు. కానీ ఏదో అనుమానం....

"లాస్య ఎందుకలా వుంది?" అడిగింది సూటిగా.

"ఎలా వుంది" అన్నాడు తొట్రుపడుతూ.

"నీకు నిజంగానే తెలీదా?"

ఇంటిలో అందరికన్నా సాగర్ ఎక్కువ అభిమానించేది, గౌరవించేది సరితనే.

బహుశా వయసుని మించిన పెద్దతనాన్ని ప్రదర్శించడం అలవాటు గలదని అనిపించడాన్నేమో అమ్మకన్నా సరితకే ఎక్కువ భయపడుతుంటాడు.

సాగర్ నుంచి జవాబు రాకపోయేసరికి సరితే చెప్పడం ప్రారంభించింది-

"నిన్ను నేను దండించటానికి నిన్ను పెంచి, పోషించే తల్లిని కాను. ఒకవేళ తల్లినైనా మందలించే వయసు కాదు నీది. లాస్య నాకేదో

చెప్పిందని ఆలోచించకు.... ఆమె చెప్పదు. తను చీరకొని అది నువ్వే కొనమన్నావని చెప్పి నీ గౌరవాన్ని కాపాడే ఆడపిల్లే తప్ప నీ దౌర్భాగ్యపు అలవాట్ల గురించి కామెంట్ చేసే సంకుచితత్వంగలది కాదు.... ఇలా అడుగుతున్నందుకు నన్ను నువ్వు అపార్థం చేసుకున్నా అభ్యంతరం లేదురా. కానీ నువ్వంటే నాకు అభిమానమే కాదు ప్రాణం కూడా...." సరిత కళ్ళు చెమ్మగిల్లాయి.

"నాన్న పోయాక ఇంటి బాధ్యత తీసుకున్న నువ్వు మా అందరి కోసమూ రేయింబవళ్లూ ఎంత శ్రమించిందీ యిప్పటికీ నాకు గుర్తే. అలాంటి నువ్వు ఓ ఇంటివాడివైనందుకు ఆనందించాను. భర్త నుంచి విడిపోయిన ఆడదని తెలిసీ సహృదయంతో లాస్యని పెళ్ళి చేసుకున్నందుకు ఆ రోజే అభినందించాను కూడా. అసలు లాస్యకి ఆ చిన్న కళంకమే తప్ప ఎంతమంచి ఆడపిల్ల.... అయినా అది కళంకమెలా అవుతుందిరా. ఒకవేళ మీ బావగారు కర్కోటకుడిలా ప్రవర్తించి ఇవ్వాల్సిన లాంఛనాల కోసం తల్లిదండ్రులతో బాటు మొండిగా వ్యవహరించి, నన్ను హింసిస్తే ఏం చేసేవాడివి.... విడాకులు తీసుకునే వాడివి. వయసులో వున్న నేనేదో అన్యాయమైపోతున్నానని బహుశా ఇంకో పెళ్ళికి నన్ను ప్రిపేర్ చేసే వాడివి కూడా. అవునా?"

"ఇప్పుడిదంతా దేనికి?" అన్నాడు తల వంచుకునే.

"నువ్వేదో లాస్యని హింసిస్తున్నావని కాదురా! అక్కగా నా భయంతో నేను మాట్లాడుతున్నాను. ఒక మంచి భార్య మాత్రమే దొరక లేదు. లాస్య మన ఇంటిలో ఓ దేవతలా అడుగు పెట్టింది. కోడలి స్థానం నుంచి యింటి యజమానురాలి స్థానానికి ఎదిగి నీ బాధ్యతల్ని తను షేర్ చేసుకుంటూ తన సంపాదనంతా యింటికి పెట్టుబడి పెడుతూ నిస్వార్థంగా అందరినీ ఉద్ధరించాలని ప్రయత్నిస్తోంది."

"నేనేం లాస్యని...." బాధగా వున్నా అబద్ధం చెప్పాడు- "తక్కువగా చూడటంలేదే."

"నువ్వు చెప్పనవసరం లేదు సాగర్! ఆమెను ఎంత ప్రేమగా చూస్తున్నావో నిన్న నీ ప్రవర్తనతోనే అర్థమైంది.

ఉలిక్కిపడ్డాడు సాగర్.



"నిన్న నువ్వు అర్థరాత్రిదాకా ఫ్యాక్టరీలో పనుండి వుండిపోయావంది లాస్య. నిజమే అనుకున్నాను. కాని రాత్రి నువ్వు తాగి వచ్చాక బోధపడింది పెళ్ళయ్యాక నువ్వెంత బాధ్యతారహితంగా తయారయ్యావో."

లాస్య జరిగింది చెప్పలేదన్న విషయం అర్థం కావడంతో తేరుకున్నాడు. "పెళ్ళికాక ముందు అప్పుడప్పుడూ పార్టీలకి వెళ్ళడం నాకు అలవాటేగా?"

"కాని పెళ్ళయ్యాక విధిగా మారాలి తమ్ముడూ.... కనీసం ఎక్కడికి వెళుతున్నదీ చెప్పకపోయినా, భార్య అనుమతి తీసుకోవాలన్నది రూలు కాకపోయినా, ఇంట్లో బంధువులున్నప్పుడైనా నీ పద్ధతి మార్చుకోవాలి. ఊరినుంచి వచ్చిన మమ్మల్ని చూసిన లాస్య శలవు పెట్టింది. నువ్వేమో ఫ్యాక్టరీ నుంచి అటే వెళ్ళి ఏ పార్టీలోనో సెటిలై అర్థరాత్రి యింటికి వచ్చావ్.... నేను సరే.... బావగారేమనుకుంటారన్న యింగితమైనా నీకు అవసరం లేదూ.... ఆయన నా భర్త మాత్రమే కాదురా.... నీ బరువు బాధ్యతల్ని చూసి బాధపడి తల్లిదండ్రులకి తెలీకుండా నీకు డబ్బిచ్చి మన యింటి పరువు కాపాడిన దేవుడు."

"సరే.... తప్పయిపోయింది" అన్నాడు గొంతు తడారిపోతుంటే.

"చివరగా ఒక్క మాట సాగర్...." మనసులోని దిగులుకు అక్షరరూపం యిస్తున్నట్టు అంది సరిత "లాస్య గతం ఏమన్నా కానీ మానసికమైన గాయంతో మరో ఆసరాని దక్కించుకున్నానని ఆనందపడుతున్న ఆడపిల్ల. ఆమె కంటిలో కన్నీళ్ళు చిందితే అది మన కుటుంబానికి మంచిది కాదు. ముఖ్యంగా నీకు.... అది గుర్తుంచుకో.... ఇదంతా ఎందుకు చెబుతున్నానూ అంటే లాస్యలో ఏదో మార్పు నాకు కనిపించింది కాబట్టి.... గుర్తుంచుకో....."

ప్లాట్‌ఫారం పైకి ట్రైన్ రావడంతో సరిత కదిలింది.

మరో పది నిమిషాలలో అక్కా, బావలు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళిపోయారు.

బడలికగా వుంది.

సరిత చెప్పిన మాటలు బలంగా పనిచేశాయని కాదు. అసలు రాత్రి నుంచీ అతడు మానసికంగా చాలా కృంగిపోయాడు.

ఆఫీసులో అందంగా, హుందాగా కనిపించిన లాస్యతో పరిచయం మొదలుకుని పెళ్ళి నుంచి నిన్నటి సంఘటనదాకా జరిగింది మననం చేసుకుంటూ ఓ అరగంట స్టేషన్‌లో ఓ బెంచీపై కూర్చున్నాడు.

బాధగా వుంది.

తాగాలని వుంది.

శ్రీరాజ్ వుంటున్న ఫ్లాట్ నాంపల్లి స్టేషన్‌కి దగ్గర్లోనే.

వెళ్ళాలని మనసు చాలా వుద్రేకపరిచింది

కాని వివేకం వారించింది.... అతడితో కలిసి తాగటం, తాగిన మైకంలో అతడు గతం గురించి, కోల్పోయిన దాంపత్య జీవితం గురించి మాట్లాడుతూ ఉత్తరాలనూ, డైరీలనూ చూపించి బాధపడుతుంటే ప్రతి విషయాన్నీ మనసులో దాచుకుని ఇంటికెళ్ళాక లాస్యపై అసహ్యంతో విరుచుకుపడటం ఇప్పుడు ఏవగింపుగా అనిపించింది.

అసలు తన భార్య గురించి మరో మగాడు మాట్లాడుతుంటే ఎలా భరించగలుగుతున్నాడు తను?

తాగనప్పుడు ఇలా ఆలోచించే తను తాగిన మైకంలో అతణ్ని వారించలేక, ద్వేషించలేక ఉక్రోషానంతా లాస్యపై వెళ్ళగక్కుతున్నాడేం!

అది క్షణికమైన వివేచనో లేక శాశ్వతంగా వచ్చిన మార్పో అతడికి తెలీదు. రాత్రి ఎనిమిది గంటలకల్లా యింటికి వచ్చాడు.

లాస్య ఎదురొచ్చింది.

అది సాగర్ తాగి రానందుకు ఆనందంగా వుంది.

"రిజర్వేషన్ ప్రాబ్లం లేకుండా వెళ్ళారా?" అంది మామూలుగా.

సూటిగా ఆమె కళ్ళలోకి చూడలేకపోయాడు. "రిజర్వేషన్ ఓ.కె. అయింది" అన్నాడు గొణుగుతున్నట్టుగా.

ఆ తర్వాత బెడ్‌రూంలోకి వెళ్ళిపోయి దాక్కోవాలన్నంత ఆరాటంగా వుంది. కాని అవకాశమివ్వలేదు లాస్య.... ఆప్యాయంగా అతడి తల నిమిరి "ఏమిటీ ఒళ్ళు వేడిగా వుంది. డాక్టరు దగ్గరికి వెళ్దామా?" అంది నిజాయితీగా.

"మా ఇంట్లో అందరివీ వేడి శరీరాలు వదినా" గదిలో చదువుకుంటున్న రోజా వచ్చింది. "అమ్మ చెప్పింది.... అందుకే చలికాలంలో కూడా

Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAJAHPALEM



అన్నయ్యతో బాటు తమ్ముడిదాకా మేమంతా ఓన్లీ సైజు ఫర్నేసుల్లా వుంటాం."

లాస్య మృదువుగా అంది- "ఒళ్ళు వేడిగా వుండటానికి వేడెక్కటానికీ తేడా వుంటుంది రోజా!"

"ఆ రెండోది పెళ్ళితో తప్ప అర్థంకాదనుకుంటాను." రోజా జోకులా అనేసరికి ఫకాల్న నవ్వేసింది లాస్య.

"మొత్తానికి నీకూ వయసొచ్చేసిందని మాకు గుర్తుచేస్తున్నావు."

గదిలోకి వెళ్ళబోయిన రోజా టక్కున ఆగింది. "ఛఛ! నేనప్పుడే పెళ్ళి చేసుకోను వదినా.... నీలాగా బాగా చదువుకోవాలి.... నీలాగ ఓ ఆఫీసరు ఉద్యోగం సంపాదించాలి.... ఆ తర్వాత పెళ్ళి."

"అదేం?" అడిగింది లాస్య.

"అలా అయితే మొగుడనే ప్రబుద్ధుడికి అవసరమైనప్పుడు బుద్ధి చెప్పొచ్చుగా!"

సాగర్ మొహం వివర్ణం కావడం గమనించిన లాస్య వెంటనే అంది రోజాతో "పెళ్ళి చదువుకో."

"అర్థమైంది వదినా!" అంది రోజా దిగులుగా.

"ఏమిటీ!"

"నేను కాస్త ఓవర్‌గా మాట్లాడానని."

"నీకదే అలవాటేగా" గదిలో నుంచి సాగర్ తమ్ముడు గొంతు వినిపించింది.... "ఉన్న ఛాన్సొస్తే చాలు నీ తెలివిని ప్రదర్శించాలని ఉబలాటపడుతుంటావు."

"నువ్వు నోర్మూసుకుని చదవరా పుణ్యముంటుంది" అన్న పూర్ణమ్మ కేక పెట్టేసరికి సుదర్శన్ నోరు మూతబడిపోయింది.

బెడ్‌రూంలోకి అడుగుపెట్టింది లాస్య. అప్పటికే మోచేతిని కళ్ళపై వుంచుకుని బెడ్ మీద పడుకుని వున్నాడు సాగర్.

మనసు ద్రవించింది.

అతణ్ని చూస్తుంటే జరిగిందానికి బాధపడుతున్నట్టుగా అనిపించింది.

అదికాదు.... ఈ రోజు మళ్ళీ తాగి వస్తాడనుకుంటుంటే తాగితే

శ్రీరాజ్‌ని 'వాడూ' అనడం చాలా ఊరట కలిగించింది.

శ్రీరాజ్‌ని ఆమె ఇప్పుడు ద్వేషిస్తూందన్న ఉదాహరణ ఆమె మాటల్లో ధ్వనిస్తుంటే మిడిల్ క్లాస రిలీఫ్‌తో సంతృప్తిగా చూశాడు.

"వాడు మనిషే అయితే విడిచిపెట్టిన ఆడదాన్ని యింకా ఎందుకు గుర్తుంచుకుంటాడు. పైగా పనిగట్టుకుని అవి మీకే ఎందుకు చూపిస్తాడు అసలు మీరైనా అదంతా ఎలా టాలరేట్ చేయగలుగుతున్నారు?"

ఆమెలో ఆవేశం క్రమంగా ఉధృతమైంది.

"పరాయి ఆడదాని గురించి మాట్లాడే ఏ మగాడ్నయినా భరించలేని వ్యక్తిలా నా గురించి ఆఫీసులో రెడ్డిలాంటి వాళ్ళు కామెంట్ చేస్తుంటే రియాక్టయ్యేవారే. ఇప్పుడు మరో మగాడు మీ భార్య గురించి నీచంగా మాట్లాడుతుంటే ఎలా భరించగలుగుతున్నారు....మీకు బాధనిపించడం లేదూ?"

ప్రతిమాటా అతడ్ని తూటాలా తాకుతుంటే తొట్రుపడ్డాడు సాగర్. "నీ గురించి నీచంగా మాట్లాడితే వాడి చెంప పగలగొట్టేవాడ్ని లాస్యా! కానీ తను బాధపడుతుంటే...."

"ఇక మాట్లాడకండి" క్రోధావేశంతో ఆమె కంపించిపోయింది. "అసలు ఏం మనిషి మీరు....బాధపడుతూ అయినా ఒక ఆడదాని కాప రంలో నిప్పులు పోస్తుంటే పైగా వాడు నిజంగా అంత కుమిలిపోయే మనిషే అయితే మీకు చూపించేవాడా....విషం తాగి చచ్చేవాడు. లేదా తప్పయిందని మన పెళ్ళికి ముందే వచ్చి నా పాదాలమీద పడి క్షమార్ప ణలు చెప్పుకునేవాడు. నిజానికి వాడి వుద్దేశ్యం అది కాదు....నేను సుఖంగా వుండకూడదు....మన మధ్య స్పర్థలు మొదలవ్వాలి. మీరు నన్ను ద్వేషించి విడిచిపెట్టాలి. అదీ వాడి టార్గెట్....అప్పటిదాకా వాడు నిద్రపోడు. దాని కోసం మీతో స్నేహాన్ని నటిస్తాడు. ఇంకా నేను బెడ్ మీద వాడితో ఏం చేశానో చెప్పి మీ వీక్ మైండ్ మీద ప్లే చేసి మిమ్మల్ని తాగించి...."

"ఆపెయ్. అతను చూపించిన ఆధారాలు అబద్ధాలు కాదు."

"దట్స్ రైట్!" అర్థోక్తిగా అంది లాస్య. "మీకు అన్నింటికన్నా ఆ ఆధారాలు ముఖ్యం. మనం సుఖంగా బ్రతకడంకన్నా అప్పటి నా సెక్స్ జీవితాన్ని తెలుసుకుని మీకు మీరుగా దహించుకుపోతూ నన్ను



ప్రశాంతి లేకుండా చేయటం మీకు అవసరం...." లాస్య కళ్ళనుంచి జలజలా నీళ్ళు రాలుతున్నాయి. "అయినా పెళ్ళయి కొన్ని నెలలు కాపురం చేసిన ఆడది భర్తతో శారీరకంగా కలిసి బ్రతకదా....అదేమన్నా అసాధారణమైన విషయమా....నేనేం మడిగట్టుక్కూచున్నానని మీతో అన లేదే. ప్రేమించి పెళ్ళి చేసుకున్న మనిషితో అందర్నీ కాదని వచ్చిన నేను అతడు నికృష్టుడని తెలిశాకనే విడిచిపెట్టానన్నానే అలాంటప్పుడు పనిగట్టు కుని మీరు నా సెక్స్ లైఫ్ గురించి వాడితో కలిసి మాట్లాడుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటి....మీకు మాత్రం జుగుప్సగా అనిపించడం లేదూ!"

లాస్య వెక్కిపడిపోతూ కూర్చుంది.

అలా ఎంతసేపు వుందో ఆమెకే గుర్తు లేదు.

"సారీ" అన్నాడు సాగర్ ముందు.

వెనువెంటనే పశ్చాత్తాపపడుతున్నట్టుగా ఆమె చెంపల్ని నిమురుతూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

"నిజమే...."

రుద్ధమైన గొంతుతో అన్నాడు- "ఇదంతా నా పొరపాటు. అతడికి నేనే అవకాశం యిచ్చాను. నన్ను క్షమించు."

ఇక ఎప్పటికీ ఆ విషయం మాట్లాడనట్టుగా స్థిరంగా అన్నాడు.

అంతకన్నా ఆశ్రయం దొరకనట్టు అతడి గుండెలపై వాలిపోయింది లాస్య.

ఓ ఆడది....

ఇక్కడిది కాదు మరెక్కడిదో అని అందరూ పుట్టుకతోనే నిర ...ంచే 'ఆడ'పిల్ల....ఈడకాదు ఆమె మరేడదో అని సంఘం మాత్రమే ...డు, కన్నవాళ్ళు తోడబుట్టిన వాళ్ళు సైతం అనుక్షణం పేరు పెట్టి గుర్తు ...సే 'ఆడ'ది.

ఆ నిశ్శబ్దంలో నుంచి నెమ్మదిగా సాగర్ రగులుకున్నాడు.

పగిలిన అగ్నిపర్వతపు లావాలా ఉద్రేకాన్ని ప్రదర్శిస్తూ ఆమెను ఆక్రమించుకుంటున్నాడు.

అది కోర్కె కూడా కాదు.

బాధపడే ఆడదాన్ని సంతృప్తిపరచటానికి మార్గం సెక్సు మాత్రమే.

అని భావించే ప్రతి మగాడిలో ప్రజ్వరిల్లే అహంలాంటి ఆలోచన. అంతకు మించి శ్రీరాజ్‌కన్నా తనే శృంగారంలో దిట్టనని నిరూపించుకోవాలనే తపన.

నిజానికి లాస్య మూడ్‌లో లేదు.

అయినా సహకరించింది ఇన్‌సెక్యూరిటీగా.

అతడ్ని ఆకట్టుకోగల ఆయుధం తన దేహమే అయితే అందుకు తన సంతృప్తికన్నా అతడికి పూరట నందించటమే యిప్పటి తన ధ్యేయంగా భావించి అల్లుకుపోయింది.

ముఖ్యంగా ఆ క్షణంలో ఆమె ఆలోచిస్తున్నదొక్కటే.

అతడ్ని మార్చుకోవాలి.

దానికోసం అతడు అడగనిదైనా యివ్వాలి.

ఎంత చదివినా ఆర్థికంగా ఎంత నిలబడ్డా ఆమె ఆలోచించటానికి కారణం ఆమె యిక్కడిదైనా 'ఆడ'ది.

* * * *

ఆ మరునటి రోజునుంచీ మరింత మారిపోయింది లాస్య.

అది....

ఏ క్షణంలో తన బ్రతుకేమౌతుందోనన్న భయం కావచ్చు లేదా తను బ్రతికేది అతడి కోసమే అన్న భావాన్ని అతడిలో కలిగించాలన్న ఆలోచన కావచ్చు. మునుపటికన్నా ఎక్కువ అతడి సేవలకి ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం మొదలుపెట్టింది.

ఉదయం లేవగానే బెడ్‌కాఫీ ఎప్పుడూ యిచ్చేదే అయినా ఇప్పుడు అతడు తాగేదాకా పక్కనే కూర్చుంటూంది. ఒక్కోమారు బుజ్జగించి తనే తాగిస్తూంది.

ఇంట్లోవాళ్ళకి ఇంప్రెస్ చేయటానికి వాళ్ళ బాధ్యతల్నీ నెత్తిన వేసుకున్న లాస్య 'రోజా' ఏ వోణీ కట్టుకోవాలి, మరిది సుదర్శన్ ఏ బట్టలు తొడుక్కోవాలీ తనే నిర్ణయించి (వాళ్ళ అభీష్టం మేరకే) అందర్నీ తయారుచేయడం మొదలుపెట్టింది.

ప్రతి నిముషమూ 'అత్తయ్యా' అంటూ అన్నపూర్ణమ్మని పలకరిస్తూ ఆమె స్నానానిక్కూడా నీళ్ళు పెట్టి వంటా వార్పులో ఏ కూర



వండాలో, ఏది చేయాలో ఆమెను అడుగుతూ తలలో నాల్కగా మారిపోయింది.

అది నటనే అయితే తెలుసుకోగలిగేవారేమో.

కానీ చాలా నిజాయితీగా చేసుకుపోతూందంతా.

ఇంటిపనీ, ఆఫీసు పనితో చాలా అలసిపోతున్నా లాస్య పట్టించుకోవడం లేదు. అందరూ యిష్టపడేట్టు బ్రతకటమే ఆమె ధ్యేయమైపోయింది.

ఒకవేళ సాగర్ ఎప్పుడైనా తన గురించి అయిష్టతని ప్రకటిస్తే కోసం యింటిలో వాళ్ళయినా తనకు అండగా నిలబడాలనుకుంటూంది లాస్య.

లాస్యలోని మార్పు గమనించిన సాగర్ నిజంగానే ఆనందించాడు.

అప్పుడప్పుడూ అలాంటి భార్య దొరకడం తన అదృష్టమని కూడా అనుకోవడం మొదలుపెట్టాడు.

అహం చాలాదాకా సంతృప్తి పడుతుంది.

వారం పదిరోజులపాటు సాగర్‌కిగానీ, ఇంట్లో వాళ్ళకిగానీ ఊపిరి తిరగనివ్వలేదు లాస్య.

సాగర్ చేత తాగుడు మానిపించాలని ఖచ్చితంగా సాయంకాలం అయ్యేసరికి అతడ్ని యింటిపట్టునే వుండేట్టు చేయాలని సినిమాలకి బలవంతంగా తీసుకువెళ్ళింది. ఓ నాలుగు రోజులపాటు 'వి.సి.ఆర్.'ని అద్దెకి తెచ్చి ఇంట్లో వీడియోకేసెట్లతో అందర్నీ ఆనందపరిచింది.

ఆ తర్వాత మరో నాలుగు రోజులకి వి.సి.ఆర్. కొనేసింది. బ్యాంక్ బేలన్స్ తరిగిపోయింది. అయినా ఆమె బాధపడలేదు. తను ఆ యింటి మనిషినని నిరూపించుకోడానికి కృషి చేయడమే ధ్యేయంగా శ్రమించింది.

అయితే....

మానసికమైన బంధం బలపడటానికి ఇవి ఖచ్చితమైన మార్గాలు కావని ఆమె తెలుసుకోలేకపోయింది.

అది నిరూపించే సంఘటన జరిగింది పదకొండో రోజున.

సాయంకాలం ఆఫీసు టైం పూర్తవుతుండగా సాగర్‌ని కలుసుకున్నాడు రెడ్డి. "ఈ మధ్య మరీ మారిపోయావ్ సాగర్...." అన్నాడు.

అది మామూలు ప్రశంసే అయితే నవ్వేసి వూరుకునేవాడే!

"ఈ రోజు నా బర్త్‌డే" అన్నాడు రెడ్డి.

ఇంత కాలంనుంచి కలిసి పనిచేస్తున్నా ఏ సంవత్సరమూ యిలా పుట్టినరోజు గురించి చెప్పని రెడ్డి యీ రోజు ప్రత్యేకించి చెప్పగానే అభినందనగా అన్నాడు "హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే."

"ఈ రోజు నాకున్న ముఖ్యమైన స్నేహితులకి పార్టీ యిస్తున్నాను. నువ్వూ రావాలి" రెడ్డి అభ్యర్థనగా అన్నాడు.

సాగర్ నరాలు ఉవ్వుమన్నాయి.

సుమారు పదకొండు పన్నెండు రోజులుగా మడికట్టుకుని కూర్చున్నాడు. ఒకటి రెండుసార్లు మధ్య శ్రీరాజ్ పార్టీకి పిలిచినా వెళ్ళడం మానుకున్నాడు.

అలాంటిది యీ రోజు మనసు లాగుతోంది.

అయినా నిగ్రహంతో "లేదు రెడ్డీ....! ఈ మధ్య మానేశాను...." అన్నాడు లాస్య మీద జాలి అనిపించి.

అది మరెవరిపైనో జాలికన్నా అతడిలో నిజంగా వచ్చిన మార్పే అయితే సాగర్ జవాబు మరోలా వుండేది.

రెడ్డి ఆ విషయం గమనించాడు. "ఈ మధ్య మానేశావేమోగాని.... పూర్తిగా కాదుగా?" రెచ్చగొడుతున్నట్లుగా అన్నాడు.

"అహఁ....పూర్తిగా మానేద్దామనే నిర్ణయించుకున్నాను...." సరిపోతున్న బింకాన్ని బిగపడుతూ అన్నాడు "నిజం రెడ్డీ!"

"సంతోషం సాగర్! పెళ్ళన్నది నీలో ఇంత మార్పు తీసుకొచ్చినందుకు ఆనందంగా వుంది. కానీ నా పుట్టినరోజు వచ్చేది ఏడాదికి ఒకసారి...."

"కావచ్చు. కానీ...."

"పోనీ లాస్యగార్ని రిక్వెస్ట్ చేసేదా?"

రెడ్డి అలా అనడంతో మరింత గర్వమనిపించింది. ఆఫీసులో తనకన్నా పొజిషన్‌లో వున్న రెడ్డి అంతకన్నా ఉన్నత స్థానంలో వున్న తన



Sri Sai Auto Xerox & Book Lin
Trunk Road,
VARADAJAHPALEM.

భార్యని అడుగుతాననటం వుత్సాహంగా అనిపించింది.

"చెప్పు సాగర్....! నీ విషయంలో ఏ నిర్ణయమైనా తీసుకునేది మేడమ్ అయితే అడగటానికి నాకు అభ్యంతరం లేదు."

షాక్ మనిపించింది రెడ్డి స్టేట్‌మెంటు.

ఆమెను రిక్వెస్టు చేస్తాననటం ఓ.కె! కానీ తన విషయంలో ప్రతిదీ నిర్ణయించేది లాస్యంటె సమంజసంగా లేదు.

"ఇంత చెప్పాక కూడా కాదూ అంటే నీ యిష్టం."

రెడ్డి ఆ తర్వాత తన సీటుకి వెళ్ళిపోయాడు. ఆ తర్వాత అతని స్నేహితులు సూరి తదితరులు పార్టీ ఎక్కడో, ఎంత గ్రాండ్‌గా యివ్వబోతున్నదీ వచ్చి చెప్పారు. రెడ్డి బాధపడుతున్నాడని కూడా అన్నారు వాళ్ళు.

ఆలోచనల్లో మునిగిపోయాడు సాగర్ కన్వీనియంట్‌గా.

తను మందు మానేయాలనుకున్నాడు సరే....

కానీ ఇప్పుడు పిలిచింది రెడ్డి.

చాలా పలుకుబడీ, పరపతీ వున్న ఓ మినిస్టరు అల్లుడు.

పైగా తన ముఖ్యమైన స్నేహితుల్నే పిలుస్తున్నానన్నాడు.

అంటే తనని మంచి స్నేహితుడిగా భావించాడు.

నిన్నగాక మొన్నటిదాకా అతడి ప్రవర్తన ఎలా వున్నాగానీ.... ఇప్పుడు తనను ప్రాధేయపడి మరీ పార్టీకి పిలిచాడు.

నిజమే....

బర్త్‌డే అన్నది వచ్చేది ఏడాదికి ఒకసారి.

అలాంటప్పుడు వెళితేనేం?

అదీగాకుండా ఒకే ఆఫీసులో పనిచేసే వ్యక్తుల మధ్య అనవసరమైన అపార్థాలు చాలా అనర్థాలకి కారణమైపోతాయి.

అందుకే వెళ్ళాలి.

దానికి లాస్య అనుమతి తీసుకోవాల్సిన అగత్యం లేదు.

ఈ తాగుడన్నది లాస్య కన్నా ముందు తన జీవితంలోకి అడుగు పెట్టింది.

అఫ్టరాల్ ఓ పార్టీ కోసం ఇంతమంది స్నేహితుల్ని ఎందుకు బాధ

పెట్టాలి?

అంతే....వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు.

ఒక వ్యసనానికి బానిసైన మనిషి అప్రయత్నంగా వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవడానికి ఇన్ని కోణాల్లో ఆలోచించడం అనవాయితీ అను కోలేదు సాగర్.

కేవలం తను మాత్రమే ఇంత లోతుగా విశ్లేషించుకుని ఓ నిర్ణయానికి వచ్చినట్టు ఓ అందమైన ఆర్గ్యుమెంటుతో బలంగా బుజ్జగించు కున్నాడు.

ఆ సాయంకాలం ఎక్కడికి వెళుతున్నదీ లాస్యకి చెప్పలేదు సాగర్.

తను భర్తని అన్న విషయం ఒక్కటే జ్ఞాపకం వుంచుకుని రాత్రి ఏడుగంటలకల్లా క్రిస్టల్ బార్‌లో అడుగుపెట్టాడు.

అప్పటికే రెడ్డితోపాటు సూరి, మరో ఇద్దరు ఆఫీసు మిత్రులూ సాగర్ కోసం ఎదురుచూస్తున్నారు. అందరూ తనని చీఫ్ గెస్టులా భావించి మాట్లాడుతుంటే పులకింతగా వుంది.

'పీటర్ స్కాచ్'కి ఆర్డరిచ్చాడు రెడ్డి.

ఖరీదైన డ్రింక్....సొంత డబ్బుల్తో అయితే అసలు సాధ్యంకానిది. అందుకే అందరితో హస్కు వేస్తూ ఉత్సాహంగా మళ్ళీ యిలాంటి అవకాశం దొరకదన్నంత ఆర్తిగా మూడు పెగ్గులు తాగేశాడు.

పార్టీ మాంచి పట్టులో వుండగా వినిపించింది "హల్లో సాగర్...."

నిషాగా తల తిప్పి చూసిన అతను ఉలిక్కిపడ్డాడు ఎదురుగా నిలబడిన శ్రీరాజ్‌ని చూడగానే.

ఈ రోజెందుకో ఉక్రోషంగా అనిపించింది.

పైగా శ్రీరాజ్ అలంకరణ, అందం సాగర్‌ని చాలా అసూయకి గురి చేసింది.

అంత అందంగా ఉండబట్టే లాస్య అతడ్ని ప్రేమించి వుంటుంది. ఆ తర్వాత అతడికి భార్యగా మారి చాలా రాత్రులు పచ్చిగా అతడితో గడిపి....

"మీరు మాట్లాడటంలేదు" శ్రీరాజ్ చనువుగా అన్నా వినిపించుకోలేదు ఆలోచనల్లో కూరుకున్న సాగర్.



అసలు శ్రీరాజ్ అందంగా, ఆకర్షణీయంగా వుండకపోతే, లాస్య అతడికి భార్యయి ఆ తర్వాత విడిపోయి వుండకపోతే....

ప్రెష్‌గా తనకి భార్యయ్యేది.

ఫస్ట్ హేండ్ కన్యగా తనని బాధపెట్టకుండా సుఖంగా కాపురం చేసేది.

ఇక్కడ బాధపెడుతూ కాపురం చేస్తున్నది తనే అన్న విషయం స్ఫురించలేదతనికి.

తాగిన మైకంలో అక్కడికి లాస్యే శ్రీరాజ్‌ని మరిచిపోలేక అతడి తలపులతోనే నలిగిపోతూ తనతో కాపురం చేస్తున్నట్టు సంఘర్షణకి లోనౌతున్నాడతను.

సడన్‌గా లాస్య మీద ద్వేషం రగిలిపోయింది మళ్ళీ. మరో పెగ్గు సోడా పోసుకోకుండానే తాగేశాడు.

"మిమ్మల్నే చూస్తారూ" పట్టుకుని కుదిపాడు శ్రీరాజ్.

"ఏమైంది సాగర్?" రెడ్డి పలకరించాడు.

సాగర్ తేరుకున్నాడు. తన మనసులోని భావాన్ని అందరూ చదివేస్తున్నారేమో అనిపించి బిడియంగా చూశాడు.

"మీరు...." అసూయని దిగమింగుకుంటూ చూశాడు శ్రీరాజ్‌ని. "ఇలా వచ్చారేమిటి?"

ఈ పార్టీ నిజానికి తనే ఏర్పాటు చేసిందని చెప్పలేదు శ్రీరాజ్.

రెడ్డి బృందంతో ముందే మాట్లాడి తనను తప్పించుకు తిరుగుతున్న సాగర్ అనే ఓ మిడిల్ క్లాస్ హిపోక్రటీని యింకా రెచ్చగొట్టి లాస్యని సాధించటానికి రెడ్డి బర్త్‌డే అనే ఓ నాటకంతో అతడ్ని రప్పించాడు శ్రీరాజ్.

"దూరంగా టేబుల్ దగ్గర డ్రింక్ తీసుకుంటూ కేజువల్‌గా చూశాను. మీరంతా కనిపించారు....ఇలా వచ్చాను" అన్నాడు శ్రీరాజ్ అది క్లాస్ని సభ్యతతో కప్పిపుచ్చుతూ-"నేను ఫోన్ చేసినా మీరు సరిగ్గా మాట్లాడటం లేదు" అంటూ సాగర్‌కి అభిముఖంగా కూర్చున్నాడు.

"ఏమైంది? ఆర్యూ ఓ.కె.?" సాగర్ చేతిని పట్టుకున్నాడు శ్రీరాజ్.

ఏదో పాముని స్పృశించినట్టు గభాల్న చేతిని వెనక్కు లాక్కున్నాడు సాగర్.

అదే చేతితో ఒకనాడు లాస్యని స్పృశించి వుంటాడు. లాస్య నగ్నంగా వున్న శరీరాన్ని, శరీరంలోని ప్రతి అవయవాన్నీ సున్నితంగా ఆ చేతితోనే తాకి, ఆమెను మూడ్‌లోకి రప్పించి, పిచ్చి పిచ్చిగా డైరీ రాసుకునేటంత మైకంలోకి లాగి అనుభవించి వుంటాడు.

"సారీ! నేను వెళ్ళేదా?" అన్నాడు శ్రీరాజ్ లేవబోతూ.

వెళితే బాగుండు అనుకుంటూ "అదేమిటీ!" అనేశాడు సాగర్ అసంకల్పితంగా—"రెడ్డి పార్టీ యిది."

"అఫ్‌కోర్స్! కానీ మీరేమిటి అలా వున్నారు?"

'నీ మూలంగానే' అనేకన్నా నువ్వు మైలపరిచి విడిచిపెట్టిన నీ లాస్య మూలంగా అంటే సంతృప్తి పడేవాడు. కానీ ఇంకా అతడు తనను తాను మరిచిపోయేంతగా తాగలేదు.

"నా వలనేమన్నా పొరపాటు జరిగిందా సాగర్‌గారూ?" శ్రీరాజ్ ఇంచుమించు క్షమార్పణలు చెప్పుకుంటున్నట్టుగా మాట్లాడాడు-

"అయితే చెప్పండి వెళ్ళిపోతా."

అక్కడ లాస్య....ఇక్కడ శ్రీరాజ్ ఇద్దరూ తన కోపానికి అందోళన పడుతున్నారన్న భావం సాగర్ అహాన్ని సంతృప్తి పరిచినా యింకా ఇంకా అతడు బాధని ప్రకటిస్తే చూడాలనుంది.

"మీలో ఒక మంచి స్నేహితుడ్ని చూసుకున్నవాడ్ని సాగర్!" శ్రీరాజ్ సబ్మిసివ్‌గా అన్నాడు- "మీరలా ముభావంగా వుండి నన్ను బాధ పెట్టకండి."

సాగర్లోని మార్పుకి కారణం తెలిసినా తెలీనట్టుగా అడిగాడు రెడ్డి- "మీరిద్దరూ చాలా క్లోజ్‌గా వుండే స్నేహితులే....ఇప్పుడేమైంది?"

ఏ చర్చ కోసం ఇంతసేపూ ఎదురుచూశాడో ఇప్పుడు దానికి 'లీడ్' దొరికినట్టుగా అన్నాడు శ్రీరాజ్- "మీ ఆఫీసులో అడుగుపెట్టేదాకా లాస్య సాగర్‌గారి భార్యని నాకు తెలీదు రెడ్డీ! తెలిసుంటే సాగర్ సహాయం కోరేవాడ్ని కాదు."

"లాస్యగారు సాగర్ భార్యయితే మాత్రం మీ స్నేహానికి అది అడ్డ



మేమిటి? తన పాత్ర పోషణకి సిద్ధపడ్డాడు సూరి.

"మీకు తెలీదు....లాస్య వదిలిపెట్టిన మొదటి భర్తని నేనే."

అంతా విస్మయాన్ని నటిస్తుంటే సాగర్ మెదడు నరాలు చిట్లిపోతున్నట్టుగా వుంది.

"ఎస్! లాస్యని నేను కాదు, లాస్యే నన్ను వదిలిపెట్టింది."

"ఆశ్చర్యంగా వుంది" అన్నాడు రెడ్డి

"తప్పు లాస్యది కాదు రెడ్డీ! ఒక రకంగా లాస్యే నాతో అడ్జస్టు కాలేకపోయింది" బాధని అభినయించాడు- "ఎందుకంటే లాస్య చాలా అభిమానవంతురాలు కాబట్టి."

చికాగ్గా వుంది సాగర్‌కి.

ఇంతమంది తనముందు లాస్య గురించి మాట్లాడుతుంటే అసహనంగా అరవాలనుంది.

అరిచేవాడే, కానీ రెడ్డి మరో పెగ్గు అందించాడు.

ఈసారి సోడాతో అవసరం లేకుండా కాన్‌సెంట్రేటెడ్ డ్రింక్‌ని గడగడా తాగేశాడు సాగర్.

ఛీ....

లాస్య మీద జుగుప్స పేరుకుపోయింది.

అసలు ఆడదన్నాక మగాడ్ని ఎందుకు వదిలేయాలి?

వదిలేస్తే మాత్రం....

ఖచ్చితంగా తననే ఎందుకు ట్రాప్ చేయాలి?

అసలు ఒక మగాడితో కాపురం చేసిన ఆడదీ మరో మగాడి పక్కన పడుకోవాలీ అంటే ఎంత గుండె నిబ్బరం కావాలి.

నిబ్బరంతో పనేముంది. బరితెగిస్తే చాలు.

ఎస్! లాస్య బరితెగించిన ఆడదే. కాకపోతే అతడితో ప్రతిక్షణమూ అంత అపురూపంగా గడిపినట్టు డైరీల్లో రాసి అతన్ని విడిచిపెట్టేది కాదు. ఇప్పుడు తనతోనూ బెడ్ మీద అంతగా రియాక్టవుతూ సెక్స్‌లో పాల్గొనేది కాదు.

"మీది ప్రేమ వివాహమనుకుంటాను."

శ్రీరాజ్‌ని ఎవరడిగారో గుర్తుపట్టలేకపోయాడు సాగర్. క్రమంగా

అతను మగతలోకి జారిపోతున్నట్టుగా వుంది. అయినా ఏకాగ్రతగా వింటున్నాడు. ఒక వేశ్య గురించి, తనకు సంబంధం లేని ఆడదాని గురించి ఎవరో మాట్లాడుకుంటుంటే వింటున్నట్టు అసక్తిని ప్రదర్శిస్తున్నాడు ఇంకా తాగుతూ.

"ఎస్! లాస్య, నేనూ ప్రేమించుకున్నాం. నా కోసం లాస్య తన వాళ్ళందర్నీ కాదని వచ్చింది...."

"అంత ఘాటు ప్రేమ ఎలా విఫలమైంది?"

సాగర్ ప్రస్తుత స్థితి అర్థమైన సూరి కూడా వ్యంగ్యంగా మాట్లాడటం ప్రారంభించాడు.

"నేను అందగాడ్ని అనేవారు కొందరమ్మాయిలు. మాటకారిననేవాళ్ళు మరి కొందరు. అనటమే కాదు నా వెంటపడేవారు అది నచ్చేది కాదు లాస్యకి. నాలో లేనిది వాళ్ళలో ఏముందంటూ లాస్య తిరగబడేది. అఫ్‌కోర్స్! షి యీజ్ అల్టిమేట్....సెక్స్‌లో నాకు తెలిసి సమవుజ్జీగల ఆడది వుండదు."

ఉన్మాదిలా మారిన సాగర్ భరించలేకపోతున్నాడు. అయినా ఇంకా అక్కడే వుండాలని వుంది.

లాస్య గురించి ఇంకా విని ఆమెను ద్వేషించటానికి సరిపోయినంత మెటీరియల్‌ని పోగు చేయాలనిపిస్తుంది.

"మరి ఒకరినొకరు అర్థం చేసుకోకుండా పెళ్ళిదాకా ఎందుకెళ్లారు?" రెడ్డి అడిగాడు.

"తప్పనిసరై."

శ్రీరాజ్ జవాబుతో క్షణం వూపిరి బిగబట్టాడు సాగర్.

"ఇట్సాల్ పాస్ట్."

"లేదు....మీరలా సస్పెన్స్‌లో పెడితే మేం భరించలేం" సూరి ఒక అసాధారణమైన ప్రేమ కథని వింటున్నట్టు రియాక్టయిపోతున్నాడు. "తప్పని సరై అన్నారు....అదేమిటో చెప్పాలి."

రెడ్డి కూడా సూరికి సపోర్ట్‌లా జోక్యం చేసుకున్నాడు. "మీ యిద్దరిలో ఆలోచనలు అంతగా కలవనప్పుడు పెళ్ళెలా చేసుకున్నారు?"

"అప్పటికే లాస్య నెల తప్పింది కాబట్టి."



ఛళ్ళున పగిలింది నేలపై పడిన లిక్కర్ గ్లాసు. "సా....రీ...." అంటూ పదాల్ని కూడబలుక్కుంటున్నాడు సాగర్-

"చేయి జారిపోయింది."

"అంటే కాలుజారిన ఆడదని అర్జెంటుగా పెళ్ళి చేసుకున్నారా?"

"ఎస్! అఫ్‌కోర్స్! ఆ తర్వాత అప్పుడే పిల్ల లెందుకని అబార్షన్ చేయించేశాను కూడా."

"లేకపోతే సాగర్ ఈ పాటికి అయిదారేళ్ళ రెడీమేడ్ సన్‌కి తండ్రయ్యేవాడన్నమాట."

సూరి అవహేళన ఇంకా పూర్తికానే లేదు. గభాల్న అతడి షర్టు కాలరు అందుకున్నాడు సాగర్. "బాస్టర్డ్....ఏంట్రా కూశావ్....నాకు రెడీమేడ్ సన్...."

సాగర్ అలాంటి బలాన్ని ప్రదర్శించగలడని రెడ్డి వూహించలేదు.

సూరిని నేలపైకి విసిరి పైకి లేవబోతుంటే డొక్కలో తన్నాడు. ఉన్నట్టుండి బార్లో వాతావరణం మారిపోయింది.

పూనకం వచ్చినట్టు సూరిపై కలియబడ్డ సాగర్ని రెడ్డిగాని, శ్రీరాజ్ గానీ ఆపలేక విఫలమౌతుంటే బార్ మేనేజరు బేరర్సుతోబాటు పరుగెత్తుకొచ్చాడు.

తాగి వున్న కస్టమర్సు వినోదంలా చూస్తుంటే అవసరానికి మించి తాగిన కొందరు వ్యక్తులు ఎథిక్స్ గురించి మాట్లాడుతుంటే సాగర్‌ని బయటికి లాక్కుపోయారు బార్ సిబ్బంది.

పార్టీ అర్థవంతంగా ముగిసిపోయింది.

బయట చీకటిలో నిలబడ్డ సాగర్ యింకా సూరిని తిడుతూనే వున్నాడు. నచ్చచెప్పబోయిన రెడ్డిని దూరంగా నెట్టాడు. తాగిన మైకంలో అతదేం మాట్లాడుతున్నాడో అతడికి గుర్తులేదు.

"నా పెళ్ళాం ఎలా పోతే మీకెందుకురా....అసలు మీరంతా లం...."

కారువైపు నడవబోయిన రెడ్డి యిక చేయి చేసుకునేవాడే....

వారించాడు శ్రీరాజ్. "మనం కోరింది పూర్తయ్యింది. వాడ్ని

సాధించటానికి రేపటినుంచే బోలెడన్ని రోజులుండగా, ఈ మినిట్‌లోనే యింతకుమించి రియాక్ట్ కానవసరంలేదు....అతడి సంగతి నాకు వదిలి పెట్టండి."

ఒక పథకం అద్భుతంగా అమలు జరిగిపోయింది. మానసికంగా బలహీనుడైన ఓ మధ్య తరగతి వ్యక్తిని తిరుగులేని ఆయుధంగా మలచుకున్న సంతృప్తితో శ్రీరాజ్ సాగర్ దగ్గరికి వచ్చాడు.

"ప్లీజ్ సాగర్....!" క్షమార్పణలా అన్నాడు. "జరిగింది పొరపాటే అయితే అందులో నా ప్రమేయమూ వుంది. అసలు తాగిన మైకంలో నేను అంతా చెప్పాల్సింది కాదు....ఆ పొరపాటే దీనికంతటికీ కారణం."

"నన్నొదలండి" ఆసరా యివ్వబోయిన శ్రీరాజ్‌కి దూరంగా జరిగాడు-"నన్ను వెళ్ళనివ్వండి."

"సారీ! మిమ్మల్ని యీ స్థితిలో వదిలిపెట్టను. మీకేమన్నా అయితే లాస్య నన్ను క్షమించదు."

"నేను పోతే మరొకడు."

ఉద్విగ్నంగా అనేశాడు సాగర్.

తనింత మానసికంగా నలిగిపోవటానికి, యీ రోజు స్నేహితులతో యిలా కొట్లాడటానికీ కారణం లాస్యే అని తీర్మానించుకుని, ఆమె గురించి నీచంగా మాట్లాడటానికీ వెనుకాడలేదు సాగర్.

"అవును శ్రీరాజ్! కొంతకాలం మీరు, ఆ తర్వాత నేనూ, నా తర్వాత యింకొకడు."

"ప్లీజ్! ఆవేశంలో మీ భార్య గురించి మీరలా మాట్లాడొద్దు."

"అది భార్య కాదు. బిచ్....అందుకే పెళ్ళికి ముందు కడుపు చేయించుకుంది" ఇంకా గొప్ప ఆధారం దొరికిన సేడిస్టిక్ సేటిస్‌ఫేక్షన్.

తూలిపడబోయిన సాగర్‌ని కారులోకి బలవంతంగా నెట్టి మరో పది నిమిషాలలో అతడి ఫ్లాట్ దాకా తీసుకొచ్చాడు.

"జరిగింది మరిచిపోండి."

మరిచిపోకూడదని యింతా చేసిన శ్రీరాజే యిక మరిచిపోదన్న నమ్మకంతో సాగర్‌ని వదిలి వెళ్ళిపోయాడు.

ఇంట్లోకి అడుగుపెడుతుంటే నరకంలా అనిపించింది.



రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో యింటికి వచ్చిన సాగర్ ఏ పరిస్థితుల్లో వున్నదీ అర్థమైన లాస్య ఆందోళనగా చిరిగిన చొక్కాని, చెంపలపై అయిన గాయాన్ని చూస్తూ "ఏమైంది?" అంది తత్తరపాటుగా.

సాగర్ మాట్లాడలేదు. తూలుతూ నేలపైకి జారిపోతుంటే ఆసరా యిచ్చింది-"మిమ్మల్నే! ఇంతలా తాగారేం? ఎవరితో గొడవ పడ్డారు?"

ఆవేశంగా లాస్యని దూరంగా నెట్టాడు. కాదు బలంగా ఆమెను నేలపైకి విసిరాడు. "చెప్పు....నీకు పెళ్ళి కాకముందే కడుపైంది కదూ?"

ఆమె కళ్ళలో జివ్వున నీళ్ళు తిరిగాయి.

తాగిన ప్రతిసారీ తన గురించే నీచంగా మాట్లాడే సాగర్ యీ రోజు ఎక్కువ తాగి మరేదో నింద వేస్తున్నాడు.

మరో కాళరాత్రి మొదలైనట్టనిపించింది "ఎవరన్నారలా?" ఆయాసపడుతూ అడిగింది.

"అన్నదెవడైతేనేం? అది నిజమా కాదా అది చెప్పు."

"అబద్ధం."

"కాదు నిజం."

"మీకెలా చెప్పేది?" బావురుమంటూ కుప్పలా కూలిపోయింది. "ఏం చెప్పి మిమ్మల్ని నమ్మించేది? ఎందుకు నన్నిలా హింసిస్తున్నారు?"

వెక్కిపడుతున్న లాస్యని చూస్తుంటే జాలి వేయడంలేదు. చాలా మభ్యపెట్టి, తనను మోసం చేసిన ఆడదానిలా భావించి ఛీత్కారంగా అన్నాడు-"నీకు అర్జెంటుగా శ్రీరాజ్‌తో పెళ్ళయింది నువ్వు నెల తప్పినందుకే కదూ?"

గాయపడ్డ కుందేలు పిల్లని సర్దాగా హింసిస్తూ భోంచేయాలనుకునే సింహంలా పక్కన పెటిలవబోతుంటే రోషంగా జరిగింది.

"పాతివ్రత్యాన్ని నటించకు."

"ఎస్! పతివ్రతను కాను." ఉద్వేగంగా అంది లాస్య. "చెడిన ఆడదాన్ని. ఒక మగాడితో కులికి, అతడితో సంతృప్తి పడక దూరమై మీకు భార్యనయ్యాను....సరేనా. మీకు ఆనందంగా వుందా" దుఃఖంతో తలకొట్టుకుంది. "ఎందుకండీ! నన్ను ప్రతిరాత్రి ఎందుకిలా సాధించి చంపుతున్నారు? నేను ఏదీ దాచకుండా మీతో చెప్పానే. చెప్పాకనే మీకు భార్య

నయ్యానే. ఇప్పుడు గర్భవతిని కూడా అయ్యానని మీరు అంటుంటే నేను ఏ దేవుడికి మొరపెట్టుకునేది? ఏ సాక్ష్యాలతో యిది అబద్ధమని నేను నిరూపించేది?"

"అంటే నీకు కడుపు కాలేదంటావ్?"

"దయుంచి యిక మాట్లాడకండి...." ఓ హెచ్చరికలా అంది. "ఒక వేశ్యవాటికనుంచి తెప్పించుకున్న అతడానిలా నన్ను ట్రీట్ చేసి, నన్ను మానసికంగా చంపకండి....ప్లీజ్!"

హిస్టీరిక్‌గా కంపించిపోతూ తల బాదుకుంటుంటే సాగర్ మైకం విరిగిపోయింది.

అదికాదు....లాస్య యిక తనను క్షమించలేనంతగా ఎమోషనలైజ్ అవుతూందని అర్థం కాగానే కంపించిపోయాడు. "అది కాదు లాస్యా! శ్రీరాజ్ అలా అన్నాడు. దానితో సూరి, రెడ్డి ఇద్దరూ ఏదో కామెంట్ చేస్తే తట్టుకోలేక సూరిమీద కలియబడ్డాను. అసలు అది నిజమని నేను నమ్మలేదు. కానీ శ్రీరాజ్ చెప్పేసరికి...."

సాగర్ తల పైకెత్తి చూసేసరికి లాస్య సమీపంలో లేదు.

దూరంగా శవంలా నేలమీద సొమ్మసిల్లి పడిపోయి వుంది

వెంటనే ఆమెను ఓదార్చాలనుకున్నాడు కాని, ధైర్యం చాలలేదు.

ఎన్ని గంటలు గడిచిందో లాస్యకే తెలీదు. స్పృహలోకి రాగానే ఆత్రంగా చూసింది.

అంతా నిశ్శబ్దంగా వుంది

గోడవార్న నిద్రపోతూ కనిపించాడు సాగర్.

దుఃఖం తెరలు తెరలుగా పొంగి ఆమెను వివశురాల్ని చేస్తుంటే, కనిపించని దేవుడికో, స్తంభించిపోతున్న కాలానికో మొరపెట్టుకుంటున్నట్టు నిస్త్రాణగా చూస్తూంది నీరవ నిశీథిలోకి

"ఎందుకే కాలమా! తుఫానులో చెట్టుకొమ్మకి మిగిలిన ఆఖరి ఆకులాగ రాలిపోవాలనుకుంటే మళ్ళీ శీతల స్వర్గ సీమలాంటి చిన్న ఆసరాని నాకెందుకు అందించావు....నా చెంపల మీద కన్నీటి చారికలు యింకా ఆరకముందే ఓ అవకాశం అందించినట్టు నటించి చారికల స్థానంలో ఏసిడ్ మచ్చల వర్తమానాన్ని ఎందుకు మిగిల్చావ్....అలసిపోయిన నేను అందిన



వడిలిని వెచ్చని పాన్పుగా కాకపోయినా ఆదమరిచి కాసేపు నిద్రించే కటిక నేలగానైనా మార్చక నా చిన్ని బ్రతుకు పుస్తకం పుటలపై రక్తపు మరకల్ని ఎందుకు అద్దుతున్నావు..గతంలోనైనా కూరుకుపోయి బ్రతికేదాన్నే. ఎవరికీ వినిపించని విపంచికలా బ్రతుకు రాగాన్ని ఆలపించుకుంటూ అలా రాలిపోయేదాన్నే. ఇప్పుడు నేను పతితనో, పవిత్రురాలినో తేల్చుకోవాల్సిన ఐడెంటిఫికేషన్ పేరేడ్‌లో నిలబెట్టి నన్నెందుకు ఆరడి పెడుతున్నావు.... రేపు అంటేనే భయంగా వుందే....కళ్ళలో ఉబుకుతున్న అశ్రువుల అక్షరాలు నన్ను గుడ్డిదాన్ని చేస్తుంటే ఏం చేయను....ఎలా బ్రతకను?"

తెల్లవార్లూ కుమిలిన లాస్య తెల తెలవారుతుండగా నిర్ణయించుకుంది ఏం చేయాలో....

* * * *

"నువ్వా!"

దభేల్న ద్వారం తెరుచుకుని లోనికి వచ్చిన లాస్యని చూసిన శ్రీరాజ్ ముందు అదిరిపడ్డాడు.

వెను వెంటనే నవ్వుతూ "వెల్ కమ్!" అన్నాడు ఆపాదమస్తకం కాంక్షగా చూస్తూ- "ఆఫీసుకి వెళ్ళలేదూ?"

"లేదు....నీతో తేల్చుకుందామని యిలా వచ్చాను."

"ఎప్పుడో తేల్చుకున్నావ్‌గా?"

"తేల్చుకున్నాను మిస్టర్ శ్రీరాజ్!" దృఢంగా అంది- "కానీ అక్కడ మునిగినవాడివి యిక్కడెందుకు తేలావో అడగటానికి వచ్చాను."

"నన్ను కాదన్న నువ్వు సుఖంగా బ్రతకడం ఇష్టపడను లాస్యా! అందుకే ఓ ఆధారం కోసం చూసి చూసి మానసికంగా బలహీనుడైన నీ ప్రెజెంట్ మొగుణ్ణి తెలివిగా ట్రాప్ చేశాను."

లాస్య పిడికిళ్ళు బిగుసుకున్నాయి. "నువ్వు మోసగాడివి మాత్రమే అనుకున్నాను....డాఫర్‌వి కూడా."

"లాస్యా!"

"అలా పిలవకు....నీలాంటి ఓ పింప్ నా పేరు ఉచ్చరించటాన్ని నేను సహించను."

"చూస్తుంటే నీ పొగరింకా తగ్గినట్టు లేదు."

"ఆత్మాభిమానాన్ని పొగరుగా ఆలోచించే నీ మూర్ఖత్వం గురించి నేనిప్పుడు మాట్లాడదలుచుకోలేదు శ్రీరాజ్! కానీ ఇప్పటికైనా నా దారిలోకి రావటం మానెయ్."

"ఒన్ మేన్స్ మీట్ ఈజ్ అదర్ మేన్స్ పాయిజన్ అన్న సామెత విన్నావా లాస్యా? తెలుగులో దీని అర్థం....ఒకడికి ఆహారం మరొకడికి విషం అని. అంటే నీ భర్త మానసికంగా కృంగి దాంపత్య జీవితాన్ని విషంగా భావిస్తే అది నాకు ఆనందకరమైన విందుగా మారుతుంది లాస్యా!"

"దాన్నే యింకోలాగ అన్వయించుకోవచ్చు శ్రీరాజ్! పరాయి సొత్తుని విషపూరితంగా భావించి దూరంగా వుండకపోతే ఒకనాటికి నువ్వు విందు అనుకుంటున్నది విషాహారంగా మారుతుందని కూడా...."

"తెలివైనదానివి!"

"తెగువ గలదాన్ని కూడా అని నిరూపించుకునే అవకాశమివ్వకు."

"అవకాశమివ్వకూడదనుకుంటే నువ్వో పని చేయాలి."

నిశ్చలంగా చూసింది.

"ఎస్ లాస్యా!! వారానికి ఒక్కరోజు....కనీసం ఒక్క గంట నువ్వు నాతో గడపాలి. అప్పుడు నేను నీ భర్తకి దూరంగా వుంటాను. నీ దాంపత్యపు జీవితంలో జోక్యం చేసుకోకుండా నీ దారిన నిన్ను వదిలి పెడతాను.

ఆమె ఆవేశంగా విరుచుకు పడలేదు. అసహ్యంగా చూసింది. రాబందులా పొడుచుకు తినటానికి శవంగా మారమని అర్థించినట్టనిపించి "ఎంత దురదృష్టవంతుడివి శ్రీరాజ్! భర్త స్థానం నుంచి యిప్పుడు విటుడి స్థాయికి దిగజారి బ్రతకాలనుకుంటున్నావా?" అంది అవహేళనగా.

"నో....నువ్వు మరెక్కడా సుఖపడటం ఇష్టపడక ఇలా మాట్లాడుతున్నాను."

"చాలు శ్రీరాజ్! నీ మీద నేనెంత గెలుపు సాధించానో తెలుసుకోవటానికి ఇప్పటి నీ పరిస్థితి చాలు. అయితే ఒకటి గుర్తుంచుకో! నీకు భయపడో లేక నా దాంపత్య జీవితం గురించి మోజు పడో నీకు లొంగే అవకాశం లేదు. అంతకన్నా ఒంటరిగా బ్రతకటాన్ని ఇష్టపడతాను. నిన్ను కటకటాల వెనక్కి పంపటానికి కృషి చేస్తాను."



"అదంత సులభం కాదు."

"బుల్‌షిట్! సులభం కానిది ఇప్పటి నా స్థితి నుంచి నేను జరగకూడదని ఆలోచించినప్పుడే. కానీ నేను అడదాన్నయినా దేనికైనా సిద్ధపడగలదాన్ని అనుకుంటే నువ్వెంత....నాకున్న చదువుతో, తెలివితో నీ మీద పగ సాధించగలను.... నన్ను మాట్లాడనియ్.... ఇప్పటికీ మించిపోయింది లేదు....మర్యాదగా నీ డ్రామాని కట్టిపెట్టు."

"నో....నిన్నింకా సాధిస్తాను.... సాగర్‌ని యింకా అదుపు చేసి నిన్నింకా హింసిస్తాను."

"దెన్ గో ఎ హెడ్!"

"ఇప్పటికీ మించిపోయింది లేదు లాస్యా! నా ప్రపోజల్‌ని అంగీకరించు. వారానికి ఒక్క గంట నాతో గడపటానికి ప్రిపేర్ కా. ఎలాగూ ఇంత దూరం వచ్చావు కాబట్టి వెంటనే ప్రారంభంలా నాతో...."

"యూ బాస్టర్డ్!"

లాస్య చేతిలోని వాలెట్ మిస్సైల్లా దూసుకుపోయి అతడి చెంపక్కి తాకింది వేగంగా.

అంతే....నరాలు జివ్వుమన్నాయి. శ్రీరాజ్ ఫాలభాగం బొప్పి కట్టింది.

లాస్య స్వాభిమానంతో మాట్లాడటమే తప్ప యిలాంటి తిరుగుబాటు ధోరణి ప్రదర్శించగలదని యీ క్షణం దాకా వూహించని శ్రీరాజ్ తొలిసారి కంగారుపడ్డాడు ఆమె వేగంగా వెళ్ళిపోతుంటే.

అయితే లాస్య విసిరిన వాలెట్ తన దగ్గరే వుండటం ఒక మంచి ఆధారమనిపించిందేమో నవ్వాడు ఆడించబోయే మరో ముఖ్యమైన అంకంలోని సాగర్ పాత్రని ఆలోచించుకుంటూ.

అయితే....

ఆవేశంగా మెట్లు దిగుతున్న లాస్య చూడలేదు ఓ మూల కారిడార్లో నిలబడి వున్న చంద్రహాసని.

ఒక స్నేహితుడ్ని కలవాలని అక్కడకు వచ్చిన చంద్రహాస విస్మయంగా ఆమెను గమనించాడు.

లాస్య బయటికి వస్తున్న ఫ్లాట్ ఎవరిదో తెలుసుకోకుండా వుండ

లేకపోయాడు.

అప్పుడు సమయం ఉదయం ఏడున్నర కావస్తోంది.

* * * *

ఆ రోజు కూడా లాస్య ఆఫీసుకి రాలేదు.

మధ్యాహ్నందాకా తన పనిలో బిజీగా వున్న చంద్రహాస లంచవర్లో సాగర్ని అడిగాడు "మీ ఆవిడకేమైంది?"

"ఒంట్లో బాగోలేదనుకుంటాను సర్" అన్నాడు సాగర్. ఉదయమే బయటికి వెళ్ళిన లాస్య సాగర్ ఆఫీసుకి బయలుదేరుతుండగా యింటికి వచ్చింది. ఆమె ఆఫీసుకి వచ్చే సూచనలేమీ కనిపించక పోవడంతో ఒంటరిగా ఆఫీసుకి బయలుదేరాడు.

"ఈ మధ్య చాలా లీవులు పెడుతూంది."

సాగర్ జవాబు చెప్పలేదు.

జవాబు చెబుతాడని ఆశించాడు చంద్రహాస.

ఈ మధ్య సాగర్, లాస్యల మధ్య దూరాన్ని గమనించిన చంద్రహాస పూర్వం ఒకటి రెండుసార్లు అడగాలనుకున్నాడు కానీ మనసంగీకరించలేదు. రెడ్డితో, సూరితో సాగర్ చాలా స్నేహంగా వుండటాన్ని చూశాడు. అది ఏదన్నా అనర్థానికి దారితీసే అవకాశముందని హెచ్చరించాలనుకున్నాడు కూడా. అయితే సాగర్ అవకాశం ఇవ్వడం లేదు. ఈమధ్య మందులో కంపెనీ ఇవ్వటానికీ రావడం మానేశాడు.

ఒక మనిషిలో మార్పుని గమనించడం ప్రారంభిస్తే ఆలోచన్లు చైనులా కొనసాగి ఎన్ని కోణాలదాకా విస్తరించేదీ జీవితంలో అనుభవజ్ఞుడైన చంద్రహాసకి తెలీనిది కాదు.

అందుకే సాగర్ తన దగ్గరికి రాకపోవడం మొదలుకుని శ్రీరాజ్ అనే స్నేహితుణ్ని రెడ్డి ద్వారా సంపాదించుకోవటం గురించీ.... అదే శ్రీరాజ్ ఫ్లాట్‌కి ఈ రోజు లాస్య వెళ్ళడం గురించి.... అసలీ మధ్య లాస్యలో కనిపించే నిర్లిప్తత గురించి గజిబిజిగా ఆలోచించి ఓ క్రమం కోసం ప్రయత్నిస్తూంటే సూరి దొరికాడు.

సూరి రెడ్డిని మందు కోసం ఆశ్రయించే స్నేహితుడు మాత్రమే కాక అవకాశవాదని తెలుసు. అందుకే కొన్ని వివరాల్ని అతడినుంచి సేక



రించాలని ప్రయత్నించాడు చంద్రహాస.

మామూలుగా అయితే సంకోచించేవాడేమో. కానీ నిన్న రాత్రి సాగర్ చేయి చేసుకోవడంతో చాలా ఉక్రోషంగా వున్నాడు. అందుకే శ్రీరాజ్, లాస్యల బంధం గురించి....ఇప్పుడు ప్రతి రాత్రీ సాగర్ శ్రీరాజ్‌తో మందుకు సెటిలై లాస్యని హింసించటందాకా చెప్పాడు.

చంద్రహాస స్తబ్ధుడైపోయాడు.

ఇంత కథ జరిగేదాకా తనకు తెలీకపోవడం ఆయనకి బిడియంగా వుంది. పైగా అతడు ఆఫీసులో లాస్యకీ, సాగర్‌కి కూడా పెద్ద దిక్కులాంటి మనిషి.

వెంటనే సాగర్‌ని అడిగేయాలనుకుంటూ నిగ్రహించుకున్నాడు.

అయితే జరుగుతున్నదానిలో ఎవరి పాత్ర ఎంతో తెలియచెప్పే సంఘటన ఆయనకి తారసపడింది అదే రోజు.

షిఫ్ట్ పూర్తి కావటానికి మరో అరగంట వుందనగా రెడ్డి సాగర్ని పలకరించి "నిన్న రాత్రి జరిగిందానికి చాలా బాధపడుతున్నాను" అన్నాడు.

చంద్రహాస వినడం లేదన్నంత ధీమాగా మాట్లాడుతున్నాడు రెడ్డి.

అతడు పక్కనే రేక్ దగ్గర నిలబడి వుండటాన్ని గమనించక పోవడంతో "అసలు మీ ఆవిడ టాపిక్ రావాల్సింది కాదు" అని కూడా అన్నాడు రెడ్డి.

"అదంతా మరిచిపోదాం" సాగర్ ముభావంగా అన్నాడు.

"ఉన్నట్టుండి ఓ పాకెట్‌ని అతడి ముందుంచిన రెడ్డి "ఇది మీ ఆవిడదేనా?" అన్నాడు.

"నీ దగ్గరికెలా వచ్చింది?" సాగర్ భృకుటి ముడివడింది.

"మరోలా అనుకోకు....ఇందాక నేను శ్రీరాజ్ దగ్గరికి ఏదో పని మీద వెళ్ళాను. అక్కడ టేబుల్ మీద కనిపించింది. పూర్వమిది నేను మీ శ్రీమతి చేతిలో చూసి వుండటంతో శ్రీరాజ్‌కి తెలీకుండా రహస్యంగా తీసుకొచ్చాను."

సాగర్ మొహంలో రంగులు మారటాన్ని గమనించిన రెడ్డి శ్రీరాజ్ అదృష్టం ప్రకారం మరో అందమైన పథకాన్ని అమలు చేయగలుగుతున్న

ఆనందంలో అన్నాడు "చూస్తుంటే శ్రీరాజ్ కూడా సామాన్యుడిలా అనిపించడం లేదు సాగర్! బహుశా బ్లాక్‌మెయిల్ చేసి రప్పించుకుంటున్నదేమో! ఎంతైనా స్నేహితుడివి కాబట్టి ఓ మాట నీ చెవిన వేయాలనిపించింది...."

ఒంట్లోని రక్తం సలసలా కాగుతుంటే వాలెట్ తెరిచి చెక్ చేశాడు. అందులో హేండ్ కర్చీఫ్, కొన్ని నోట్లు.... మొత్తానికి అది లాస్యదే అని నిరూపిస్తూంటే ఆవేశంగా లేచాడు సాగర్.

పొద్దుట లాస్య ఎక్కడికి వెళ్ళిందో అర్థమైంది.

సాగర్ అనబడే ఓ బలహీనుడ్ని ఉపయోగించుకుంటూ జరుగుతున్న నాటకం అర్థం చేసుకున్న చంద్రహాసకి రోమాంచితమైంది. రెడ్డిని అక్కడే ఎడా పెడా రెండు వాయించాలనుకుంటూ తమాయించుకున్నాడు. షిఫ్ట్ కాగానే "ఓసారి యింటికిరా" అన్నాడు చంద్రహాస సాగర్ని చూసి.

వెళ్ళాలని లేదు.

అయినా అంగీకరించాడు.

చంద్రహాస ఎందుకు పిలిచిందీ అర్థమై వుంటే జాగ్రత్తపడేవాడే కానీ ఏమీ తెలియనంత మామూలుగా ఆహ్వానించాడు చంద్రహాస.

* * * * *

"ఈ రోజు నువ్వు నాతో చాలాసేపు స్పెండ్ చేయాలి సాగర్" అన్నాడు చంద్రహాస సాయంకాలం అయిదున్నరకే బాటిల్ ఓపెన్ చేస్తూ.

సాగర్ జవాబు చెప్పలేదు. తల వంచుకుని నేల చూపులు చూస్తున్నాడు.

"మీ ఆవిడతో ఏదన్నా ప్రోగ్రాం వుందా?" అడిగాడు చంద్రహాస మొదటి పెగ్ సిప్ చేస్తూ.

"ఉంది" అనబోయి ఆగిపోయాడు సాగర్. అసలు ఆడదయ్యుండీ అలాంటి సాహసం లాస్య ఎలా చేయగలిగిందో అతడికి అర్థం కావడం లేదు. "ఉన్నా మీ కోసం క్యాన్సిల్ చేసుకుంటాను."

"థాంక్స్!" అన్నాడు చంద్రహాస.

కేవలం పది నిమిషాల వ్యవధిలో రెండు పెగ్గులు బలవంతంగా తాగించిన చంద్రహాస కావాలనే అన్నాడు- "ఈ రోజు ఉదయం మీ



శ్రీమతి కనిపించింది."

సాగర్ కళ్ళలో ఎరుపు జీరలు పేరుకున్నాయి.

"ఎక్కడని అడగవేం?"

"చెప్పండి."

"శ్రీరాజ్ అనే నీ స్నేహితుడి ఫ్లాట్‌లో నుంచి బయటికి వస్తూ." అంటే.... వాలెట్ అప్పుడే వదిలేసి వుంటుందన్న మాట.

"ఆ తర్వాత మరో పది నిమిషాలకి శ్రీరాజ్ కనిపించాడు నుదుటికి ప్లాస్టర్ అంటించుకుని."

విస్మయంగా చూశాడు సాగర్.

"అది లేటెస్ట్‌గా తగిలిన దెబ్బలా లాస్య కొట్టినదే అని కూడా అనిపించింది."

కంపించిపోతున్నాడు సాగర్.... దెబ్బ ఎలా తగిలిందా అన్న విషయం గురించికాక చంద్రహాస కూడా అంతా తెలిసినట్టు మాట్లాడుతుంటే ఆందోళనగా వుంది.

"ఏమిటి ఆలోచిస్తున్నావు.... ప్రపంచానికంతటికీ తెలిసాకనే భార్య రహస్య జీవితం గురించి భర్త గ్రహించగలిగేది అన్న పాయింట్ గురించా?"

నిజమే! ఇప్పుడు తన పరిస్థితి ఖచ్చితంగా అలాగే వుంది.

"ఒక రకంగా జరిగిన పొరపాటులో నేనూ భాగస్వామినే కదూ?" అన్నాడు చంద్రహాస మళ్ళీ "అవును సాగర్! నిజమేగా.... ఒక మంచి స్నేహితుడిగా లాస్యకి దగ్గరకమ్మని అడిగాను.... ఆమె మనసుకి నచ్చిన మగాడివి నువ్వే అని పరోక్షంగా నిన్ను ప్రోత్సహించాను కూడా. అవునా?"

"ఎస్సర్!" మందుతో గొంతు మంట, వాలెట్ అందిస్తున్న గుండె మంట జాయింట్‌గా సాగర్‌కి మత్తెక్కించాయి. "అందుకే లాస్యకి నేను దగ్గరయ్యాను.... పెళ్ళిదాకా వెళ్ళాను. కాని అది సామాన్యురాలు కాదని తెలుసుకున్నాను."

"అంటే తిరుగుబోతులా అనిపించిందా?"

"లేదు. లాస్య ఓ సెక్స్ మానియాక్‌గా బోధపడింది."

"ఇంత హఠాత్తుగానా?"

"నా యిష్టం" అన్నాడు రోషంగా.

ఆమె అడ్డుకోలేదు. మౌనంగా చూస్తూ వుండిపోయింది. అదే సాగర్ని మరింత కోపానికి గురిచేసింది.

తన అవసరమే లేనట్టు ప్రవర్తిస్తున్న లాస్య సామాన్యురాలు కాదు. ఒకేసారి ఎంతమంది మగాళ్ళతోనైనా కాపరం చేయగల ఆడది.

లాస్య ఇప్పటికి శ్రీరాజ్ని కోరుకుంటూందని అతడు అనుకోవడం లేదు. బాధంతా ఒకనాడు శ్రీరాజ్తో ఆమె సుఖంగా కొంతకాలం కాపరం చేసిందనే.

అయినా లాస్య గురించి నీచంగా ఆలోచించాడు. అలా ఆలోచించటం చిత్రమైన పొరటకి గురి చేస్తుంటే ఆ రాత్రే వైజాగ్ బయలు దేరాడు.

మరునటి రోజు సాయంకాలానికల్లా వైజాగ్లోని సరిత యింటికి వచ్చాడు.

"హల్లో!"

గొంతు అపరిచితంగా వున్నా మనిషినెక్కడో చూసినట్టుగా వుంది.

పొరపాటున సరిత యింటికి కాక మరో యింటికి వచ్చానా అనుకుంటుంటే "కంగారుపడకండి. మీరు వచ్చింది మీ సిస్టర్ యింటికే.... నేనీ మధ్యనే యిక్కడకి ట్రాన్స్ఫర్ చేయించుకుని వచ్చినదాన్ని. పేరు లీనా" అంటూ పరిచయం చేసుకుంది లీనా.

జీన్స్లో మోడరన్గా, సెక్సీగా, ఛాలెంజింగ్గా అనిపించింది లీనా.

మనసులోని నిస్త్రాణంతా చెరిగిపోయినట్టనిపించి తనను తాను మరిచి చూస్తున్న సాగర్ సరిత రాకతో దృష్టి మరల్చుకున్నాడు.

"ఏరా.... ఇదేనా రావడం? ఓ ఉత్తరం ముక్కయినా రాయొచ్చుగా. లాస్యేదీ...." సీరియల్గా ప్రశ్నిస్తూంటే తన మొహంలోని భావాలు కనిపించకుండా జాగ్రత్తపడ్డాడు సాగర్.

"హఠాత్తుగా బయలుదేరాల్సి వచ్చింది అక్కా....కంపెనీ పని మీద. ఓ వారం పది రోజులుండాల్సి రావచ్చు. ఇంట్లో అంతా ఏమయ్యారు"



న్నాడు టాపిక్ మార్చుతూ.

"మీ బావగారు ఆఫీసు నుంచి యింకా రాలేదు. మిగతా మా అత్తా మలు, మరదళ్ళు తిరుపతెళ్ళారు నిన్ననే."

అంటే ప్రశాంతంగా వుంటుందిక....

"స్సో" లీనా పైకి లేస్తూ అంది సరిత- "రేపు మనం పిక్చరుకి వెళు న్నాం."

సరిత "చూద్దాం" అంది తప్ప ఒప్పుకోలేదు.

"పాపం మీ తమ్ముడు అలసిపోయి వచ్చినట్టున్నాడు. కబుర్లు ప్పుకోండి."

'ఫర్వాలేదు మీరూ వుండండి' అనబోయాడు కాని ధైర్యం చాల డు.

"మీలో మీరు ఏదో మాట్లాడాలనుకుంటున్నారు" అంది లీనా చను గా.

సాగర్ ఉలికిపడ్డాడు. ఆమె తన మనసు చదివేసినందుకు.

"ఆవిడతో పెట్టుకోకురా....గుండెల్లోకి దూరి ఆలోచనల్ని చదు స్తుంది" అంది సరిత విభ్రమంగా చూస్తున్న సాగర్తో.

"కాస్త పరిచయం కానివ్వండి. ఆ విషయం మీ తమ్ముడికీ అర్థ మయ్యేట్టు చేస్తా. బై."

లీనా వెళ్ళిపోయింది.

ఇష్టమైన చినుకుల జల్లులా అదృశ్యమైన లీనా గురించి ఆలో స్తుంటే అంది సరిత- "లాస్యకి హాస్టల్లో రూమ్మేటు....ఇక్కడే కలెక్ట రేట్లో జాబ్....మంచి కంపెనీ... నార్త్ఇండియన్ కాబట్టి కాస్త ఫాస్ట్."

ఆ చివరి వాక్యం నచ్చింది సాగర్కి.

ఆ రాత్రి సాగర్ చాలా రోజుల తర్వాత ప్రశాంతంగా నిద్ర పోయాడు లాస్యని కాక లీనాని తలుచుకుంటూ.

*   *   *   *

పగలు చాలా బోర్గా గడిచింది సాగర్కి.

వచ్చింది ఆఫీషియల్ పనిమీద అని యింటిలో చెప్పిన సాగర్ చాలసేపు బయట గడపటం తప్పనిసరై ఉదయమే చిత్రాలయాలో

మార్నింగ్‌షోకి వెళ్ళాడు.

'బ్లూ లాగూన్' సినిమాలోని బ్రూక్ షీల్డ్‌ని చూస్తుంటే లీనలా అనిపించింది చూస్తున్నంతసేపు. కాకపోతే కాస్త వయసు తేడా.

సాయంకాలం కావస్తుండగా ఇంటికి వచ్చింది లీనా.

అప్పటికే డ్రెస్ అయిన సాగర్ బయటికి వెళ్ళటానికన్నట్టు సిద్ధంగా వున్నాడు.

సరితని చూస్తూ చిరుకోపంగా అంది లీనా- "ఏమిటి మీరింకా తయారుకాలేదు?"

"చిన్న ప్రాబ్లం" సరిత చెప్పింది నొచ్చుకుంటున్నట్టుగా. "మా వాళ్ళ ఫ్రెండు కూతురు బారసాలట....రాత్రి ఎనిమిది గంటలకి వెళ్ళాలి."

డిసప్పాయింటయింది లీనా. "ఓకే...."

"కావాలంటే...." క్షణం ఆగి అంది- "రేపు వెళదాం."

"మనకు మూడొచ్చినప్పుడే ఏదన్నా జరగాలి. పోనీ మీ తమ్ముడు ఫ్రీ అయితే...."

సరిగ్గా అలాంటి అవకాశం కోసమే ఎదురుచూస్తున్నాడు సాగర్. "నాకంటూ పెద్ద పనేం లేదు....మీరు సరేనంటే నేను కంపెనీ ఇస్తా."

వీడికింత ధైర్యమెక్కడది చెప్మా అన్నట్టు ఆశ్చర్యంగా చూసింది సరిత.

"నా భయం ఒక్కటే. వెంటనే రెస్పాన్స్ ఇచ్చింది లీనా. "మీరు నన్ను తట్టుకోగలరా అని."

సాగర్ మొహం వివర్ణమైపోయింది. ఉద్దేశ్యం ఏదన్నాగానీ లీనా యిలా మాట్లాడ్డం ఆనందంగా వుంది

"అవును సరితగారూ....పక్కనున్నంతసేపూ చాటర్ బాక్స్ ఇండియాలా నేను ఏదో మాట్లాడుతూనే వుంటాను. మీ బ్రదర్ భరించగలడా అని."

"ఆ విషయంలో వాడూ తక్కువేం కాదు."

"దెన్ ఓకే" భుజాల్ని ష్రగ్ చేసింది లీనా.

మరో అయిదు నిమిషాలలో లీనాతో బాటు సాగర్ బయటికి నడి

"ఏ పిక్చరు కెళదాం?" అన్నాడు.



లీనా అదోలా నవ్వింది. ఆమె తీరే అంతో లేక అలా కాంక్షగా నవ్వగలగడం ఆమెకు మాత్రమే సాధ్యమైన అలవాటో ఒంటిలో విద్యుత్తు ప్రవహించినట్టయింది.

"పిక్చరు కెళదాం అన్నది మీ అక్కగారితో."

"మరి నాతో?'

"ఎక్కడికైనా."

లీనా మాటలు చిత్రంగా అనిపించాయి.

"బీచ్‌కి వెళదామా?" అన్నాడు.

"గుడ్ ఐడియా...."

ఆటోలో కూర్చున్నారిద్దరూ....ఇరవై నిమిషాల ప్రయాణం. గతుకుల రోడ్డుపై ఆటో కుదుపులకి లీనా శరీరం ఒంటికి తాకుతుంటే చాలా ఆహ్లాదంగా వుంది నిన్న లీనా వెళ్ళాక అక్క విశ్లేషణ కరెక్ట్ అనిపించింది. ఆడా మగా తేడా తెలీకుండా ప్రవర్తించే ఆడపిల్లలా వుంది.... మామూలుగా అయితే లాస్య స్నేహితురాలైనందుకు గౌరవించేవాడేమో. కానీ లాస్య మీదున్న ద్వేషం లీనా గురించి తక్కువగా అంచనా వేసేట్టు చేసింది.

ఆటో డబ్బులు కూడా తనే పే చేసింది లీనా.

అసుర సంధ్యాసమయంలో అనంతందాకా విస్తరించిన బంగాళాఖాతం మనస్సు గనిలో నిద్రలేచే ఆగ్నేయాలోచనల్ని రెచ్చగొడుతున్నంత విశాలంగా వుంది.

వ్యక్తిత్వాన్ని శూలాలతో పొడుస్తున్నట్టు కెరటాలు ఎగిసిపడి ఒడ్డును తాకుతున్నాయి.

ఇసుక తిన్నెలపై ఆడుకుంటున్న పిల్లలు అక్కడక్కడా జంటలు సముద్రగర్భంలోకి జారిపోతున్న ఎరుపు సూర్యుడు లీనా సమక్షంలో ఆజ్యంలా మండుతున్న మనసు....

"మీరేం మాట్లాడటం లేదు" నడుస్తూ అంది లీనా.

"ఆలోచిస్తున్నా"

"ఏమిటి" మునిపంట క్రింది పెదవిని నొక్కిపెడుతూ చూసింది.

"ఏం మాట్లాడాలా అని."

"మీకు మాంచి ఐక్యూ వుందని చెప్పింది లాస్య. నిజాయితీగానే అంది లీనా. "సో....ఓ టాపిక్ దొరకటం కష్టం కాదు."

గ్రేషియస్ అండ్ ఇంట్రెస్టింగ్ కేరెక్టరుగా నేను మీకు గుర్తుండాలీ అంటే ఏం మాట్లాడాలీ ఖచ్చితంగా ఎప్పుడు మాట్లాడాలీ అన్నది ముందే నిర్ణయించుకోవాలీ అంటాడు న్యూయార్క్ కమ్యూనికేషన్ కన్సల్టెంట్ మిస్టర్ లాలీ ఛోక్...."

అది విస్మయమో, అభినందనో మృదువుగా అంది- "యూ ఆర్ స్మార్ట్" కానీ తొలిసారి పరిచయంలో చాలామంది బిడియంతో కుంచించుకు పోతుంటారంది కాస్మో పోలిటన్ మేగజైన్ చీఫ్ ఎడిటర్ హెలెన్ బ్రౌన్."

"మీలాంటి తెలివైన అమ్మాయిలకీ సూత్రం వర్తించదు"

"ఇప్పటికి అర్థమైంది."

"ఏమిటి?"

"లాస్య మిమ్మల్ని ఎందుకు యిష్టపడిందో."

తమ చర్చలో లాస్య రిఫరెన్స్ అదే పనిగా దొర్లడం అతడికిష్టం లేదు. "సరే....మీరు యింతవరకూ పెళ్ళెందుకు చేసుకోలేదు?"

ఇది ఆమె వూహించని ప్రశ్న. "బహుశా మీలాంటి స్మార్ట్‌గై యింతవరకూ తారసపడనందుకేమో."

అతడి వ్యక్తిత్వాన్ని బట్టి ఒక ఆడది యిలా మాట్లాడటం అంగీకరించలేడు కాని లీనా మాత్రం అలా కేజువల్‌గా మాట్లాడటం ఆనందంగా వుంది. "తారసపడరు మిస్ లీనా....పరిచితుల్లో మనం వెదుక్కోవాలి"

"కరెక్టే. కానీ అలా వెదుక్కున్నాక ఆ మనిషికి అప్పటికే పెళ్ళి అయిందని తెలిస్తే...."

ముచ్చెమటలు పోశాయి సాగర్‌కి. లీనా తనను వుద్దేశించి అలా అందేమో అని కూడా అనుకున్నాడు. "ప్రేమంటే కళ్ళముందు స్థిరంగా వున్న రాయిలాంటిదీ కాదు....రోజూ ప్రిపేర్ చేసుకోవాల్సిన యిష్టమైన బ్రెడ్‌లాంటిదీ, అయిపోయిందని సరిపెట్టుకోకూడనిదీ అంటుంది ది లేటాఫ్ హెలెన్ రచయిత్రి ఉర్సులా లెగిన్."

"ఓ.కె. అలా సరిపెట్టుకోను.... కానీ మీ అంతగా ఇంటరాక్ట్



చేయాల్సిన మగాడు దొరకాలిగా"

"అక్కడికి ప్రపంచంలో వున్న మగాడ్ని నేనొక్కద్నే కాసు ఫకాల్న నవ్వేసింది. "భయంగా వుందా?"

"దేనికి?"

"లాస్యకి నేను అన్యాయం చేస్తానని"

"మీరు చాలా ధైర్యంగా మాట్లాడతారు" అన్నాడు సాగర్. మామ లుగా అయితే అలా మాట్లాడం బరితెగించిన ఆడదాని లక్షణం అతడి వు శ్యంలో.

"నిజంగా మీలాంటి డేరింగ్ వుమెన్ని చూడడం నాకు తొలిసారి.

"అంటే నా మీద మీకు యిష్టమేర్పడిపోయిందన్నమాట" ఇసుకలో కూర్చుంది వుత్సాహంగా.

సాగర్ నరాలు జివ్వుమంటున్నాయి లీనా ఎత్తుల్ని చూస్తుంటే.

"కాని దురదృష్టవశాత్తూ నేను మీ ఫ్రెండుకి భర్తని."

"నో ప్రాబ్లెం" ఇంకా మొండిగా మాట్లాడింది. "ఒక్క మండితే సీ దాంపత్యానికి ఎసరు పెడతానే అంటూ ఒకటి రెండుసార్లు జోక్ చేశాను లాస్యతో."

"లాస్య రియాక్ట్ కాలేదా?"

"ఎందుకవుతుంది? నేనేమిటో లాస్యకి తెలుసుగా."

"అంటే?"

"కావాలనుకుంటే నేనే మగాడితోనైనా వెళ్ళగలనని, నేను కన్యని కానని లాస్యకి తెలీని విషయం కాదు."

తేనె పూసిన చురకత్తితో కాంక్షల పొరల్ని సర్జరీ చేస్తున్న అను భూతి. ఏకత్వంలో ద్వంద్వంలా బ్రతుకు ప్రవాహపు పొరలలో తాత్కా లికమైన ఆనందాలను తప్ప, శాశ్వతత్వాన్ని నమ్మని ఆడపిల్లలా, సాంప్ర దాయాల ట్రాజెడీ ముసుగుల్ని చూసి పరిహసించే ఫెమినిస్టులా చాలా నిబ్బ రంగా, నిర్మొహమాటంగా తెలియచేస్తుంది లీనా.

"సో! నో ప్రాబ్లెం అంటారు" అన్నాడు సాగర్.

"ఏమిటి?"

టక్కున అడిగేసరికి అతడి గొంతు తడారిపోయింది.

సకాల్న నవ్వింది లీనా. "మొత్తానికి ఒకనాడు నేనూహించినట్టు మీ
రింకా మధ్యతరగతి షెల్లో నుంచి పూర్తిగా బయటపడలేదు సాగర్."

ఎప్పుడలా పూహించింది, ఏ సందర్భంలో అని అడిగే ఓపికలేదు
సాగర్లో. తదేకంగా చూస్తున్నాడు లీనాని. అంతకుమించి ఆమె లోపలకు
చూడాలని ప్రయత్నిస్తున్నాడు.

"ఎందుకు భయపడతారు సాగర్! ఇంత ఫ్రీగా మాట్లాడుతున్న
నన్ను చూసి మీ మనసులో ఏముందో చెప్పటానికి సంకోచిస్తారేం? నేం
కన్నెపిల్లని కాదే. ఆ మాట ముందే చెప్పానే. చెప్పాగా అంటే అర్థం
మీతో ఎలాంటి ఇంటిమసీకైనా సిద్ధమనేగా....మరెందుకు సందర్భంలో నలిగి
పోతారు?"

"అదికాదు లీనా...." ఉత్సాహంగా వుంది. కాదు ఆమెను దగ్గరకి
తీసుకుని నలిపేయాలన్నంత వుద్విగ్నంగా వుంది. "మీరు సిన్సియర్‌గా
అంటున్నారో, లేకపోతే జోక్ చేస్తున్నారో అర్థం కాలేదు. అసలు ఇలాంటి
విషయాలు యింత స్వల్ప పరిచయంలో మాట్లాడుకోవటం చిత్రంగా అని
పించి నమ్మలేకపోతున్నాను."

"దట్స్ రైట్!" భావరహితంగా అంది లీనా- "ఎస్ మిస్టర్
సాగర్! మీరు బ్రతుకుతున్న ప్రపంచానికి లీనాలు అంతగా పరిచయం
లేదు. ఉన్నా అలాంటి ఆడపిల్లని వేశ్యగా ఆలోచిస్తారే తప్ప, సంస్కా
రం గల ఆడపిల్లగా అనుకోరు. బట్ అయామ్ డిఫరెంట్. మనసులో
ఒకటీ బయటికి ఒకటీ మాట్లాడే హిపోక్రసీ నాకు అలవాటు లేదు. ఎందు
కంటే ఐ లవ్ టు లివ్....ఐ లవ్ ఎంజాయింగ్ మై లైఫ్....అందుకే
మీరంతా కంగారుపడుతుంటారు."

"ఐ కుడ్ అండర్ స్టేండిట్" ఇప్పటికి జీర్ణించుకున్నాడు సాగర్.

"సో! యూ లైక్ టు హేవ్ సమ్ ఫన్" సీరియస్‌గా అడిగింది
లీనా- "సంకోచమంటే నాకు గిట్టదు సాగర్. నాకు తెలుసు ఇప్పుడు మీరు
లాస్య గురించి ఆలోచిస్తున్నారు. కానీ ఈ ప్రోసెస్‌లో నేనేం లాస్యకి
అన్యాయం చేయడంలేదు. మీ నుంచి నాకు, నా నుంచి మీకు కొంత రిక్రి
యేషన్ అన్న భావం తప్ప ఇదో నేరంగా నేను భావించడం లేదు....
నేను మిమ్మల్ని యిష్టపడ్డాను. ఇష్టపడ్డ మనిషితో నేను బెడ్ షేర్ చేసు



కుంటానని లాస్యకు తెలుసు. కాకపోతే మీరు గిల్టీగా ఫీలవనవసరం లేదు."

"నో!" అరుదైన ఇలాంటి అవకాశం చేజారిపోవటం ఇష్టం లేనట్టుగా అన్నాడు- "నాకలాంటి ఫీలింగ్ లేదు. ఉండదు."

"దెన్ ఓ.కె! ఎప్పుడు, ఎక్కడ మీరే చెప్పండి" సూటిగా విషయానికి వచ్చేసింది.

అదికాదు....లీనా మొహంలో కూడా కోరిక స్పష్టంగా కనిపిస్తోంది అతడికి. అరిగిపోయిన సాంప్రదాయాల కవితల్ని వల్లెవేసే సొసైటీకి భిన్నముగా బ్రతకడంకన్నా జీవించడంలో ఉన్న ఆనందమేమిటో తెలిసిన ఆడపిల్లలా అనిపిస్తోంది.

ఎక్కడ....

ఇలాంటి అనుభవం లేని సాగర్ యిప్పుడు పూరుకాని పూరిలో ఆమెతో ఎక్కడ గడపాలో అర్థంకాక ఆలోచిస్తున్నాడు.

"ఓ పని చేద్దామా?"

ఇప్పుడు ఆమె ఏం చెప్పినా వినటానికి సిద్ధంగా వున్నాడు.

"రేపు మధ్యాహ్నం మా యింటికొచ్చేయండి" ఆమె వుంటున్న ఫ్లాట్ అడ్రస్ యిచ్చింది. "నేను హాఫ్‌డే సెలవు పెట్టి వస్తాను."

"నేను మార్నింగ్ షోకి వెళ్ళి...."

"నూన్‌షోకి డైరెక్టుగా వచ్చేస్తారా" అంది ఆకతాయిగా నవ్వేస్తూ.

'అదికాదు....మా సిస్టర్‌కి తెలీకుండా జాగ్రత్తపడాలిగా."

"దట్స్ రైట్!" తల పంకించింది లీనా. "ఆమెకి తెలియడం నాకూ ఇష్టం లేదు. ఎందుకంటే యిక్కడ నాకున్న ఒకే ఒక్క స్నేహితురాలిగా ఆమెను నేను మిస్ చేసుకునే అవకాశం వుంది కాబట్టి. అలాగే....మధ్యాహ్నం ఒంటిగంట రెండు గంటల మధ్య మా ఫ్లాట్‌కి వచ్చేయండి."

ఇప్పుడే అయితే ఇంకా బెటరు అనబోయాడు కాని ధైర్యం చాలలేదు. లీనాలాంటి ఆడపిల్ల దగ్గర ఎంతవరకూ అవసరమో అంతే మాట్లాడాలి.

లేదూ అంటే అవకాశం చేజారిపోతూంది.

ఆ రాత్రి సాగర్‌కి నిద్ర పట్టలేదు.

బావతో పది గంటలదాకా హస్కు వేసి వెళ్ళి గదిలో పడుకుని

త్రి ఒంటిగంటదాకా అటూ యిటూ పొర్లుతున్నాడు.

లీనాది అందం కాదు. మౌన ప్రవాసంలోకి నెట్టే జ్వాలా శిఖరం
ని ఆకర్షణ ఆమెది. వియోగ నిరీక్షణ క్షణ ప్రతీక్ష చెంది ఎగిసి ఎగిసి
గిలిపోదుననిపించే విరహ తోరణం. అది ఛాయ కాదు- మిసిమి మబ్బుల
లి ముసుగు కప్పుకున్న సూర్యకిరణ కాంతుల ప్రాగ్దిశా సుందరి వర్ణ
శ్లేషణం... ఆమె నవ్వితే రాత్రిని రంపంతో కోసినట్లు వుంటుంది. ఆమె
స్నేహం మనసుని కవోష్ణంగా మండించే పరిపూర్ణ సుందర సుమం....
ఆమె చూపులు చిరు చీకటి నక్షత్ర కాంతిలో కలిసి అలిసిపోటానికి రమ్మని
వాల్ చేసే నిట్టూర్పుల ఝరులు.

ఇద్దకంగా వుంది.

వెంగగా వుంది.

రాత్రికీ పగలుకీ మధ్య యింత దూరముందని తొలిసారి తెలుసు
న్నట్టుగా వుంది సాగర్‌కి.

*   *   *   *   *

"వెల్‌కమ్!"

ద్వారం తెరిచిన లీనాని చూస్తూ రెప్ప వేయలేకపోయాడు సాగర్.

ఆమె ఇప్పుడు జీన్స్‌లో లేదు.

అప్పటికే ప్రిపేరైనట్టు నైటీలో వుంది.

ట్రాన్స్‌పరెంట్‌గా మొత్తం అందం బహిర్గతమౌతుంటే గొంతు
తడారిపోతూంది.

"కూర్చోండి" అంది సోఫాని చూపిస్తూ.

స్వప్నంలోలా కూర్చున్నాడు రెప్పలార్పకుండా.

"జాగ్రే! తినేస్తున్నారప్పుడే" ఫ్యాన్ గాలికి ఎగురుతున్న ఆమె
కురులు గిరి శిరస్సుపై నుంచి దూకి మళ్ళీ తన చోటికి చేరుకునే నీటి
పాయల్లా అనిపించాయి. "చెప్పండి....ఏం తీసుకుంటారు?" అంది.

"హోటల్లో భోంచేసి వచ్చాను."

"తొందరగా వున్నట్టుంది?"

"ఎస్...." ఆమెను సమీపించబోయాడు.

"నో...." లీనా గొంతు సీరియస్‌గా వినిపించింది. "ఎవ్విరి థింగ్



షుడ్ బి సిస్టమేటిక్."

కర్రాటగా మారిపోయాడు సాగర్.

అతడి సమీపంలో కూర్చుంటూ అంది "నేనిలా ఆలోచించడం
మీకు తప్పుగా అనిపించినా ఐ కాంట్ హెల్ప్ మిస్టర్ సాగర్! ప్రతీదీ
ఎంజాయ్ చేయడం అలవాటు నాకు. మీతో మాటలు, మీ ఆలోచనలు, మీ
బాడీ లాంగ్వేజ్, మీ ఫోర్ ప్లే ఎవ్విరి థింగ్ నేను ఆస్వాదిస్తాను. అంతే
తప్ప ఎంజాయ్‌మెంటు అంటే రెండు శరీరాల కలయికనే ప్రిన్సిపుల్‌ని
నేను అంగీకరించను."

ఈ థియరీ చికాకుగా అనిపించింది.

లీనా ఇప్పుడు ఓ ఆడదానిగా కాక ఇలాంటి వ్యవహారాల్లో చేయి
తిరిగిన వ్యక్తిలా అనిపించింది.

"మీరు మాట్లాడ్డంలేదు" గుర్తు చేసింది.

"వింటున్నా."

"కోపమొచ్చిందా?"

"అ్వే...."

"నేను సిన్సియర్‌గానే అంటున్నాను సాగర్! సెక్స్ నాకు కొత్త
కాదు. మీకూ తొలిసారి కాదు. అలాంటప్పుడు మనమెందుకు తొందర
పడాలి? ప్రతి క్షణమూ అందంగా, ఆనందంగా పలుచుకోవడం తప్పు
కాదుగా?"

"నిజమే...."

"అంత పొడిగా జవాబులిస్తున్నారేం?"

"రాత్రి నిద్రపట్టలేదు. డల్‌గా వుంది."

"దెన్ రేపటికి పోస్ట్‌పోన్ చేసుకుందామా?"

"వద్దు" తొట్రుపాటుగా అన్నాడు.

నవ్వేసింది కవ్వింపులా "భార్య తప్ప మరో అమ్మాయితో మీకిది
తొలి అనుభవమనుకుంటాను?"

బిడియంగా తలవంచుకున్నాడు. "అవును."

"కానీ నాకు...." ఏదో సంఖ్య చెప్పబోయి ఆగింది. "ఏమిటీ....
అడగాలని క్యూరియస్‌గా లేదా?"

"తెలుసుకోవాలనిపించలేదు."
"అంటే మీరు నా ప్రజన్స్‌ని ఎంజాయ్ చేయలేకపోతున్నా
నా?"
"మీరు చాలా చిత్రంగా మాట్లాడతారు."
"లాస్య కూడా ఇలానే అనేది. పైగా నేను అప్పాయింట్లో ఎలా
ండ్ చేసేదీ చెబుతుంటే చిరాగ్గా మొహం పెట్టేది."
"అంటే...." ఇబ్బందిగా చూశాడు. "మీరు ప్రతీదీ లాస్యకి చెప్పే
నా?"
"ఎందుకు చెప్పను! రెండు నాల్కల నీతులు నాకు తెలీవు సాగర్!
న్నా బయటికి వాగేస్తాను. అంతెందుకు రేపు ఎప్పుడైనా లాస్య ఎదురు
తే సెక్స్‌లో మీ సుప్రీమసీ గురించి కూడా నిర్మొహమాటంగా మాట్లా
స్తాను."
సాగర్ నుదుట స్వేదం పేరుకుంది.
"ఏం చెప్పకూడదా?"
"అంత అవసరమా?"
"ఎందుకు కాదు! మన ఆనందాన్ని మరొకరితో పంచుకోవడం
తప్పెలా అవుతుంది?"
"తప్పని కాదు లీనా! లాస్య నా భార్య."
"సో వాట్! నేనూ స్నేహితురాల్నేగా?"
"ఓ.కె" ఇక ఆర్గ్యూ చేయలేనట్టుగా టాపిక్‌ని కట్ చేశాడు.
లీనా పైకి లేచింది. ఆమె కదలికే గదంతా పెర్‌ఫ్యూమ్ నింపినట్ల
యింది.
నైటీ జిప్‌ని కొద్దిగా దిగువకి లాగి ఆహ్వానంలా చూసింది.
మరో అరక్షణంలో ఆమెను పైకెత్తుకుని బెడ్ రూమ్‌లోకి ఎత్తుకు
పోయేవాడే!
"ఒక్క క్షణం" అంది లీనా.
అసహనంగా నిలబడ్డాడు.
"నాదో పిచ్చి ఆర్గ్యుమెంట్‌గా మీకు అనిపించినా నాకు అభ్యంతరం
లేదు సాగర్! ఒకవేళ...."



Sri Sai Auto Xerox & Book Links
Trunk Road,
VARADAIAH PALEM.

"చెప్పండి."
"మీతో అనుభవం నాకు చాలా ఆనందమనిపించిందనుకుందాం....
అసాధారణమైన ఎక్సైటసీతో మీరు నాకు పదే పదే కావాలనిపించే మూడ్
నాకు వచ్చిందనుకుందాం. అప్పుడు నాకు కావాల్సినప్పుడల్లా మీరు దొర
కాలి."
"ఓ.కె!"
"అంటే నేనెప్పుడు పిలిస్తే అప్పుడు పైజాగ్ వస్తుంటారా?"
"యస్...."
"పెళ్ళి మీద నాకు నమ్మకం లేదు సాగర్! నా ఆలోచనల మీద
నాకు గురి ఎక్కువ. అందుకే సిన్సియర్‌గా అడుగుతున్నాను. ఒకవేళ
మీరు నాకు శాశ్వతంగా కావాలీ అని నేననుకుంటే...."
"నేను సిద్ధమంటాను."
"మరి లాస్య?"
"నాకు నా ఆనందమే ముఖ్యం లీనా...." ఆమె మాటల్ని రిపీట్
చేశాడు. "ఒకవేళ లాస్యకి తెలిసినా, ఆమె కాదన్నా ఐ కేర్‌లెస్...."
"స్ప్లెండిడ్" నవ్వింది లీనా.
ఎత్తైన గుండెలు కదిలేట్టు, ఆమె ఒంపులు అతడి గుండెల్లో బాకుల్లా
గుచ్చుకునేట్టు నవ్వింది.
ఒక కొత్త శోధనలో విజయం సాధించిన సైంటిస్ట్‌లా తనకు తెలి
సిన సంపుటంలో నుంచి ఇప్పుడే మరేదో వినూత్న విషయాన్ని అర్థంచేసు
కున్న ఆడదానిలా, కాగుతున్న రాగిణిలా, విరాగిణిలా పడీ పడీ నవ్వింది.
"ఎందుకలా నవ్వుతున్నారు?" ఆమె భుజంపై చేయి వేశాడు తమ
కంగా.
పట్టించుకోలేదు లీనా. "ఓ జోక్ గుర్తుకొచ్చింది."
"ఏమిటి....?" సాగర్ చూపులు సగం కనిపిస్తున్న ఆమె వక్షాన్ని
స్పృశిస్తున్నాయి ఆమెను పట్టించుకోవడంలేదు ఆమె పొంకాన్ని తప్ప....
అయినా పరామర్శలా అన్నాడు "చెప్పండి."
"ఓ పదేళ్ళ పిల్లాడు బయటినుంచి అయిదు రూపాయల నోటొకటి

తీసుకొచ్చి తల్లి కిచ్చాడట. దొంగతనం చేశావా అని అడిగింది. లేదూ అన్నాడు ఎవరిదో పోయింది పాపం అని కూడా చెప్పాడు. పోయిందని నీకెలా తెలుసునా అంటే- అతనింకా అక్కడే వెదుక్కోవడం నేను చూశా నుగా అన్నాడట! అలా వుంది మీ పరిస్థితి."

పూర్తిగా ఆమె చెప్పింది వింటే రియాక్ట్ య్యేవాడేమోగానీ సాగర్ వినలేదు.

అప్పటికే నిగ్రహాల సంకెళ్ళు తెగినట్టు చేతిని ఆమె గుండెలపైకి జాపాడు.

"స్టాపిట్...."

గది ప్రతిధ్వనించిపోయింది.

లీనా ఇప్పుడు మామూలుగా లేదు. పూనకమొచ్చిన యువతిలా ఆయాసపడుతూంది "హౌ డేర్ యూ టచ్ మీ?" కర్కశంగా అడిగింది.

భయం కాదది...ఆందోళన....మరో అడుగు ముందుకేస్తే ఆమె నిలువునా చీరుతున్నంత సంసిద్ధతతో కూడిన ఎక్సైట్మెంట్.

"ఏమైంది మీకు?"

"చెప్పనా...." అప్పటికే స్వేదంతో తడిసిన లీనా ఉద్విగ్నంగా రెండడుగులు ముందుకేసింది. "నువ్వేమిటో, నువ్వెంత హిపోక్రిట్వో అర్థమైంది. ఎస్ మైడియర్ యంగ్మాన్! నువ్వు ఓ చిత్రమైన క్రీచర్వి! పిచ్చి ఆలోచనల రొచ్చులో బ్రతకడాన్ని యిష్టపడే విజ్ఞానంగల అజ్ఞానివి! నీ అంత క్షుద్రుడూ, వ్యర్థుడూ, పాపిష్టి కింకరుడూ మరొకరుండరు.... అందుకే కాళ్ళకింద పగిలే నత్తగుల్లలాంటి నీతుల్ని వల్లిస్తూ భార్యని హింసిస్తావ్. నీకు నీ భార్య కాని ఆడది వేశ్య కావాలి. అలా వేశ్యలా నీ పక్కన వాలితే అది నీ స్వేచ్ఛంటావ్. అదే నీ భార్య ఇప్పుడు నిజాయితీగా వడున్నా, ఎప్పుడో ఆమె కాపురం చేసిన మగాడితో ఎలా కులికిందో గుర్తు చేసుకుని కుమిలిపోతావు.

నీ మనసుకి పట్టిన లెప్రసీ గురించి నీకు ఆలోచన వుండదు. కానీ భార్య అందమైన నడుమూ, భుజాల మధ్య వెడల్పయిన వీపూ, సున్నితంగా వున్న శరీరాన్ని స్పృశిస్తూ నువ్వు ఎంజాయ్ చేయడం మానేసి, అంతకుముందు అవన్నీ మాజీ మొగుడు ముట్టుకున్నవే గదా అని వాటిని



మైలపడిన శరీరభాగాలని రెచ్చిపోతూ ఆమెను కృంగదీస్తావు.

ఇప్పుడు నీ భార్య నిజాయితీతో నీకు పనిలేదు. అప్పుడెప్పుడో వాడు అనుభవించిన ఘట్టాల్ని వూహించుకుంటూ చిక్క శల్యమైపోతావ్. ప్రపంచంలో ఫ్రాయిడ్ స్థానమేమిటో క్లింటన్ హెయిల్ పై దండయాత్ర ఎంత దారుణమో మాట్లాడతావ్. కానీ నీ కళ్ళముందు నీ మూలంగా కంట తడి పెట్టుకుంటున్న ఆడదాన్ని హింసించడంలో ఎంజాయ్మెంటుని పొందగలుగుతావ్!

నేనెంతమందిలో తిరిగినా నన్ను అంగీకరిస్తావు. అవసరమైతే వుంచుకుంటావు. కానీ యీ బురదగుంటకన్నా నీ భార్యే పవిత్రురాలంటే అంగీకరించలేవు. నీ అవసరం కోసం నువ్వు సానుభూతి ప్రదర్శించగలవు. నీకనుకూలమైన ఆర్గ్యుమెంట్స్తో లాస్యల్ని వంచించి పెళ్ళాలుగా మార్చుకోగలవు. నీ యింటి పబ్బాన్ని గడుపుకోటాన్ని పల్లిగ్గా ఆమెకు ఓ జీవితాన్నిచ్చినట్టు భ్రమ కలిగిస్తావు. చీకటి గది శాడిస్టవై భార్యని నరక కూపంలోకి నెట్టగలవు.

నీకు శేరెత్తరు లేకపోయినా ఫర్వాలేదు. కానీ శేరెత్తరుకి మూడు పేరులాంటి లాస్యల్ని విలాసంగా అసాసినేట్ చేస్తావు. పైగా నీకు జనరల్ నాలెడ్జి జాస్తి. అందుకని అవసరమైతే నాలాంటి ఆడదానితో సంబంధం పెట్టుకుంటావు....అనక నన్ను నీ కోసం ఆరాధించే రాధలా భావిస్తూ, నీకు నువ్వు కృష్ణుడివైపోతావు. నీకున్న నీ తెలివి కృష్ణనామమంత పవిత్రంగా భావించగలవు....నీ నీచత్వాన్నీ, అసహ్యాన్నీ, అపవిత్రాన్నీ మాటల మంత్రపు నీళ్ళు జల్లి, ఓ ఆధ్యాత్మిక వాదిలా అందర్నీ మభ్య పెడతావు....అసలు నువ్వు మనిషివి కాదు. ఫ్రాగ్, కాక్రోచ్, బీస్ట్...."

"లీనా!" అరిచాడు సాగర్ ఆవేశంగా.

"ఏం....?" అలసటగా ఆగింది లీనా. "ఇదంతా నాకెలా తెలుసని ఆశ్చర్యంగా వుందా? నీ గురించి ముందే నేను తెలుసుకున్నాను మిత్రమా! లాస్యతో నిన్న ఫోన్లో మాట్లాడి, నీ రాకకి కారణాన్నీ గ్రహించాను. అందుకే నిన్ను రెచ్చగొట్టాను. నీలో ఏ రేంజ్ పిచ్చి వుందో తెలుసుకోడానికి నిన్ను బీచ్కి తీసుకెళ్ళాను....నీ పతనాన్ని నీ వాళ్ళకి తెలిసేట్టు ప్రోగ్రాంని ఫిక్స్ చేశాను."

"అంటే?" కంపించిపోయాడు సాగర్.

"నే చెబుతాన్రా" వినిపించింది సమీపంలో....సరిత నిలబడి వుంది.

ఈ సన్నివేశం కోసమే యింతసేపూ ఎదురుచూస్తున్నట్టు పక్క-
లో నుంచి వచ్చి ఆవేశంగా సాగర్ షర్టు కాలరు పట్టుకుని ఎడాపెడా
పలపై వాయించింది.

"నికృష్టుడా!" సరిత కళ్ళ నుంచి నీళ్ళు రాలుతున్నాయి. "ఇప్పటికి
సిందిరా....నీ మూలంగా ఓ ఆడపిల్ల ఎంత హింసకి గురవుతుందో
ప్పటికి బోధపడింది. నీకు ఓ కేరెక్టరు అవసరంలేదు. కానీ కేరెక్టరు
న్న లాస్య గతం గురించి నువ్వు మాట్లాడతావు....అదికాదురా....
స్య పెళ్ళయిన ఆడదని ముందే నీకు తెలుసే....అక్కడికి ఆమె
వ్వుతూ తప్పు చేస్తున్నట్టు అప్పటి రోజుల్ని తలుచుకుని నువ్వు కుమిలి
వడమేమిట్రా....ఛీ! అసహ్యంగా వుంది. కాదు....నీలాంటి హీనుడికి
డబుట్టినందుకు సిగ్గుగా వుంది. పోరా....పోయి లాస్య కాళ్ళమీద పడి
క బుద్ధిగా వుంటానని లెంపలు వేసుకో....నీ కోసం, మన కుటుంబం
సం అహోరాత్రులు శ్రమించే ఆ ఆడదాని విలువేమిటో అర్థం చేసుకుని
మించానూ అనేదాకా కాళ్ళు వదలకు. వెళ్ళు....పోరా...."

సాగర్ తల వంచుకుని నిలబడిపోయాడు చాలాసేపటిదాకా....
క్క-ముందు ఇలా యింత దారుణంగా దొరికిపోయినందుకు బాధగా వుంది.
డు. తన మీద తనకే అసహ్యం వేస్తుంది.

ఆ క్షణంలో లీనా మాటలే అతడి ఆలోచనా సరళిలోని లోపాల్ని
త్తి చూపించాయో, లేక అక్క- దుఃఖమే కదిలించిందో నిర్లిప్తంగా కళ్ళు
మూసుకున్నాడు.

నిన్నటి ఆలోచనల అణువులు చీలిపోతున్న భావం....

"గుండె కణాలు పగిలి కొత్త వూపిరి పురుడు పోసుకుంటున్నట్టుగా
ుంది. ఆత్మావలోకనం లాంటి స్థితిలో లాస్యని గుర్తు చేసుకున్నాడు.

అసురసంధ్యలాంటి నెత్తుటి రూపంతో మోడుగా, బీడుగా, జాలిలా,
లిలా, బెదురుకళ్ళతో బ్రతుకుతున్న ధర్మంలా, క్లేశాన్ని మనసులో దాచు
న్న శబ్ద కోశంలా, వ్యథలాంటి కథలా, చితికిన స్మృతిలా, భ్రాంతిలా,
భ్రాంతిలా, వేదాన్ని ఆవిష్కరించుకున్న కవితల వెతలా కనిపిస్తుంది.



జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు
శాఖా గ్రంథాలయము, సూళ్ళూరుపేట

కల్లోల దాంపత్య సాగరంలో ఒడ్డు తెలీని ఆజన్మ నావికుడిలా
కొన్ని నెలలు గడిపిన సాగర్ ఆ క్షణంలోనే జ్ఞానోదయమైనట్టు కదిలాడు
ఆవేశంగా.

* * * *

ఉదయం ఏడు గంటలకల్లా సికింద్రాబాద్ స్టేషన్ చేరుకుంది
ట్రైన్....

బడలికగా కాదు ఉత్సాహంగా దిగాడు సాగర్ సూర్యుడి వేడి కిర
ణాలు గుండె ఆలోచనల్ని ఆవిరి చేస్తున్న మంటల్లా అనిపించాయి. అయినా
ఆనందంగా వుంది. నిన్న యిసుకపై చేసిన సంతకాన్ని కాలమే చెరిపి,
కొత్త రూపమిచ్చినట్టు వసంతానికి అర్థం యీ క్షణమే తెలిసినట్టు ఆటో
స్టాండ్ వైపు నడుస్తుంటే ఎవరో పలకరించారు.

తన ఆఫీసులో పనిచేసే వ్యక్తే....

ఎవర్నో రిసీవ్ చేసుకోటానికి స్టేషన్‌కి వచ్చాడు.

"ఇదేనా రావడం" అన్నాడతను. ఊరెళ్ళడం ముందే తెలిసి
నట్టుగా....సాగర్ జవాబు చెప్పేంతలోనే అన్నాడు...."నీకు తెలుసా!
శ్రీరాజ్ అని మన ఆఫీసుకి అప్పుడప్పుడు వచ్చేవాడే పెయింట్స్ డీలర్!
అతడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు."

విభ్రమంగా చూశాడు సాగర్- "దేనికి?"

"ఎవరో అమ్మాయిని రేప్ చేశాడట."

సాగర్ స్థాణువై పోయాడు.

"నిజానికిఆ అమ్మాయి ప్రోస్టిట్యూటేనట. ఫ్లాట్‌కి తెచ్చుకున్నాడో,
లేకపోతే ఆమె వచ్చాక యిలా నాటకమాడిందో అంతా అయిపోయాక
శ్రీరాజ్ దగ్గరికి జాబ్ కోసమని వెళితే, తనను నాశనం చేశాడంటూ పోలీస్
కంప్లయింట్ యిచ్చిందట....అసలిదంతా చంద్రహాసగారు పథకం అను
కుంటున్నారు రెడ్డి వాళ్ళు. ఎంతైనా చంద్రహాసగారు బాగా ఇన్‌ఫ్లూయెన్స్
వున్న మనిషి....చేసే వుంటారు. కానీ ఆయనకి, శ్రీరాజ్‌కీ మధ్య గొడ
వేమిటో నాకు అర్థం కావడం లేదు."

ఆ తర్వాత అతడేం చెప్పిందీ వినలేదు సాగర్.

ఆటోలో కూర్చున్నాక రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

శ్రీరాజ్‌కి తగిన శాస్తే జరిగింది. బహుశా లాస్య మీద సాను ూతితో చంద్రహాస నిజంగానే చేయించి వుంటాడు.

శ్రీరాజ్ బాస్టర్డ్! లేకపోతే లాస్య మీద యింతగా ఎందుకు కక్ష డతాడు....తన బలహీనతతో ఎందుకు ఆడుకుంటాడు.

మంచుకొండల్లో అడుగుపెట్టి చల్లని ప్రశాంత జీవితంలో నూరేళ్ళు తకాలనుకున్న లాస్యకీ, తనకీ మధ్య చిచ్చురేపి దాంపత్య జీవితానికి ప్పంటించాడు.

హి డిజర్వ్స్ సిట్....

మనసుకిప్పుడు ఆహ్లాదంగా వుంది.

నోరున్నా, నోరు లేనిదానిలా మూగదైన లాస్యపై ప్రేమ ద్విగుణీ తమైపోతూంది.

పిచ్చిది లాస్య.

క్షమించమని ఒక్క మాటంటే చాలు....నిన్నటి తన వెకిలితనాన్ని, చమైన మాటల్ని క్షమించేసి గుండెలపై వాలిపోతుంది.

శూన్యంలా, దైన్యంలా బ్రతికిన నిన్నటి రోజులు మరిచిపోయి అర వ్వుల తరంగంలా తనను చుట్టేసి ఆనందబాష్పాలని చిలికించి నిన్నటి కార్చిచ్చుని ఆర్పేస్తుంది.

చంద్రహాసపై అభిమానం పెరిగిపోయింది.

లీనా, సరితలు తనను కాపాడిన మహోన్నతుల్లా అనిపిస్తున్నారు.

పది నిమిషాలలో ఇంటికి చేరుకున్న సాగర్ ఇంట్లో అడుగుపెడు నే 'లాస్యా!' అని పిలిచాడు.

వెను వెంటనే షాక్ తిన్నట్టు నిలబడ్డాడు.

“ఏదీ! లాస్యెక్కడ....డ్యూటీకెళ్ళిందా.... ఇంకా టైం కాలేదే” ాగర్ గొణుగుతుంటే రోషంగా ముందుకొచ్చింది అతడి తల్లి అన్న ర్ణమ్మ.

“ఇప్పటికి నీకు తీరికైందట్రా” అంది కళ్ళలో నీళ్ళు కుక్కు ంటూ....“వూరెళ్ళావు సరే....మాతో చెప్పకుండా వెళ్ళటానికి మేమంతా చ్చామట్రా?”

లాస్య ఏమైందో మాట్లాడకుండా యీ సోది అతడికి నచ్చలేదు....



“అది కాదమ్మా అసలు....”

“ఫ్యాక్టరీ పనిమీద వెళ్ళావురా....కాదనను. కానీ పెళ్ళాం గురించి ఆ మాత్రం ఎందుకు తెలుసుకోలేకపోయావు?”

“ఏమిటమ్మా! అసలు విషయం చెప్పవేం?”

అప్పుడు అంది అన్నపూర్ణమ్మ. “మీ ఆవిడకి బెంగుళూరు ట్రాన్స్‌ఫరైపోయిందిరా....”

పక్కలో బాంబు పడ్డట్టు అదిరిపడ్డాడు.

“హఠాత్తుగా ఆర్డరు వచ్చిందటన్నయ్యా” రోజా కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. “వెంటనే రిపోర్టు ఇవ్వమన్నారట...అందుకే బయలుదేరింది ఇందాక చంద్రహాసగారు వచ్చి తీసుకెళ్ళారు. బెంగుళూరు డైరెక్టు బస్సుందటగా.”

కంపించిపోయాడు సాగర్. గొంతు పిడచ కట్టుకుపోతూంది.... గుండెలో బాధ ఎగదన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే వేగంగా బయటికి పరుగెత్తాడు.

ఒక శాప విమోచనం తర్వాత మారిన మనిషిగా తిరిగొస్తే యిదేం ఇలా జరిగింది....

బస్టాండుకి చేరుకున్నాడు పన్నెండు నిమిషాలలో.

జనంతో రద్దీగా వుంది.... వరుసగా నిలబడ్డ బస్సులతో అంతా కోలాహలంగా వుంది.

పూనకం వచ్చినట్టు పరుగు తీశాడు.... ముందు ఎంక్వైరీ దగ్గరికి, ఆ తర్వాత బెంగుళూరు బస్సు నిలబడ్డ చోటుకి.

అదృష్టం....ఇంకా పది నిమిషాల టైముంది.

అర నిమిషం వ్యవధిలో బెంగుళూరు బస్సున్న చోటుకి వచ్చాడు. లాస్య నిలబడి వుంది చంద్రహాసతో మాట్లాడుతూ.

సాగర్ శరీరం స్వేదంతో తడిసిపోతుంటే ఒక్కంగలో ఆమెను సమీపించాడు “లా....స్యా!”

లాస్య మాత్రమే కాదు చంద్రహాస కూడా నిర్విణ్ణుడైనట్టుగా చూశాడు.

“ఏమిటి....ఈ ట్రాన్స్‌ఫరేమిటి?”

లాస్య జవాబు చెప్పలేదు.

"కార్పొరేట్ ఆఫీసు నుంచి వచ్చిన ఆర్డరు" చంద్రహాస అన్నాడు. "ఉద్యోగమన్నాక యిలాంటివి తప్పవుగా."

"లేదు...." అస్థిమితంగా కదిలిపోయాడు సాగర్. "ఇది వచ్చిన ట్రాన్స్‌ఫర్ కాదు....బలవంతంగా తెప్పించుకున్న ట్రాన్స్‌ఫరై వుంటుంది చెప్పు లాస్యా....ఇది నిజం కదూ?"

చుట్టూ వున్న జనం గురించి పట్టించుకోవడం లేదు సాగర్. చాలా ఆందోళన పడిపోతున్నాడు.

"మాట్లాడు లాస్యా.... నా మీద కోపంతో నువ్వు కావాలని...."

"భలేవారే...." అర్థోక్తిగా అంది కాని కళ్ళలో నీళ్ళని దాచుకోలేకపోయింది. "నేను కావాలని ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడమేమిటి? అక్కడ ఓ పర్చేజ్ ఆఫీసరు వాలెంటరీగా రిటైర్మెంట్ తీసుకున్నాడట...."

"తీసుకుని వుంటాడు....నిజమే! నీకది అవకాశమై వుంటుంది కదూ" ఆర్తిలా....అభ్యర్థనలా గొంతు పూడుకుపోతుంటే ఉద్విగ్నంగా ఆమె చేతులు పట్టుకున్నాడు. "నేనన్నదే నిజం....నువ్వు కాకపోయినా నీ కళ్ళలో నీళ్ళు ఆ విషయం చెబుతున్నాయి."

"నన్ను నమ్మండి" తల వంచుకుంది బాధగా.

"లాస్యా....ఒక్కమాట చెప్పనా...." మాటలు తడబడిపోతూంటే ఇక చెప్పే అవకాశం రాదేమో అన్నంత ఆందోళనగా అన్నాడు "నేను మారాను....నిన్నటిదాకా ఓ బ్రూట్‌లా, అవకాశవాదిగా, రాస్కెల్లా ప్రవర్తించిన నేను యిప్పుడు మారాను....మారిపోయి తిరిగొచ్చాను....ఇక నిన్ను పువ్వుల్లో పెట్టుకుని పూజించుకుంటాను. నన్ను నమ్ము....ఇది క్యాన్సిల్ చేయించుకో."

"కష్టం సాగర్" చంద్రహాస నిర్లిప్తంగా అన్నాడు. "ఇందాకా వచ్చాక ట్రాన్స్‌ఫర్ ఆగదు. ఆగాలీ అంటే ఆమె జాబ్ రిజైన్ చేయాలి."

"చేసినా నాకు అభ్యంతరం లేదు. నేను సిన్సియర్‌గా అంటున్నాను. కావాలీ అంటే నేనింకా కష్టపడతాను. పార్ట్ టైం జాబ్స్ చేసైనా లాస్యని సుఖపెడతాను."

లాస్య యిబ్బందిగా కదిలింది. ఆమె మనసు ఆమెను కలవరపెడు



తూంటే తనకు తాను దోషిలా మాట్లాడుతూన్న అతడి ముందు నిలబడటం కష్టంగా వుంది. ఇక బావురుమనేదే.

బస్‌లో కండక్టరు బెల్ మోగించాడు బయలుదేరటానికి సూచనగా.

లాస్య కదలబోయింది.

"ప్లీజ్ లాస్యా!"

పసి పిల్లాడిలా అర్థిస్తున్న సాగర్‌ని చూస్తుంటే జాలిగా వున్నా ఆగలేదు.

వెళ్ళిపోయింది అతడు చూస్తుండగానే....

బస్సు బయలుదేరింది. తనను వదిలి వెళుతున్న తల్లిదండ్రుల కోసం మారాం చేసే బిడ్డలా బస్సు దగ్గరికి పరుగెత్తబోతుంటే బలంగా పట్టుకున్నాడు చంద్రహాస. "సాగర్...."

"సర్....మీరైనా చెప్పండి సార్! నేను దుర్మార్గుడ్ని....ఒప్పుకుంటున్నాను. మీరైనా ఆపండి...."

"పరిస్థితులు చేతులు దాటిపోయాయి సాగర్! ఇప్పుడు నేను కూడా నిస్సహాయుడ్ని."

సాగర్‌ని చూస్తుంటే అతడి మనసూ ద్రవించింది.

అయినా నిమిత్తమాత్రుడిలా నిశ్శబ్దంగా నిలబడ్డాడు

ఆ తర్వాత లాస్య అతడికిమ్మన్న ఓ కవరిచ్చి మౌనంగా వెళ్ళిపోయాడు.

నిశ్చలంగా వుండిపోయాడు సాగర్.

కలల అంతస్తులు కళ్ళముందే కూలిన సాక్ష్యంలాంటి వర్తమానములో చేతనాచేతనాల మధ్య చిత్రమైన స్థితిలో మూగవాడిలా నిలబడిపోయాడు.

అలా ఎంతసేపున్నాడో అతడికే గుర్తులేదు.

బడలికగా ఓ బెంచీ మీద సెటిలై అప్పుడు కవరు తెరిచాడు వణుకుతున్న చేతులతో.

"ప్రియమైన మీకు....

శ్రీవారికి అంటూ అడ్రసు చేసేదాన్నే కాని మీరు నన్ను అసహ్యించుకుంటారుగా. అందుకే సాహసించలేకపోయాను.

నిజమే....నేను కావాలనే ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను. అలా మిమ్మల్ని సాధించాలని కాదు.... మీకు మనశ్శాంతిగా బ్రతికే అవకాశమివ్వాలని. అయినా నాతో మీరేం సుఖపడ్డారు....ఎప్పుడూ వేదనేగా.

అందులో నా తప్పెంతుందో నాకు ఖచ్చితంగా తెలీదు. తెలిసుంటే కరెక్ట్ చేసుకునేదాన్నే. మీకు గుర్తుందా....ఒకసారి మీరే అన్నారు—మనిషి పవర్‌తోకన్నా పేషెన్స్‌తోనే ఎక్కువ సాధించగలడని. అందుకే నేను పేషెన్స్ వక్కే మొగ్గాను. మీకు దూరం కావాలనుకున్నాను. నీకిది అలవాటేగా అన్నది మీ ఆలోచన కావచ్చు.

కానీ ఏం చేయను....

కొన్ని జీవితాలింతేనేమో కదూ!

ఏ జన్మలో ఏ పాపం చేశానో తొలిసారి ఒక దుర్మార్గుడికి దగ్గర అయ్యాను. నిజాయితీగా నా పాత్ర నిర్వహించాలని ప్రయత్నించి లాభం ఏమిటి. ఆ తర్వాత మళ్ళీ మరో ఆసరా కోసం నేను దేవుడ్ని అర్థించ లేదు. అయినా మీకు దగ్గరయ్యే అవకాశం కలిగించాడు. నిజమే....మీతో మాట్లాడుతుంటే నా బ్రతుకెంత నిరర్థకమైందీ అనిపించింది ఆదిలో. అది క్రమంగా మీకు చేరువ కావాలనే ఉన్మాదానికీ గురిచేసింది. ఎన్ని నిద్రలేని రాత్రుల్ని మీ తలపుల కోసం వెచ్చించి వుంటానో మీరు వూహించి వుండరు.

మీ ఆలోచనలు ప్రభాత మలయానిలంలా అనిపించేవి. మీ మాటలు నా బ్రతుకు నిశ్శబ్ద నిశిధ దేవాలయంలో ప్రతిధ్వనించే దీపాక్షరాలై నన్ను మైమరపించేవి. అందుకే నేను పూజకి పనికిరాని పువ్వునని తెలిసీ గుండెలపై కాకపోయినా మీ పాదాల దగ్గర పడుండే గడ్డిపువ్వుగానైనా అణువంత చోటు కోసం ఆరాటపడ్డాను.

ఒక చదువుకున్న ఆడదానిగా యిలా ఆలోచించటం, ఇంత దీలగా బ్రతుక్కోసం అర్థించడం నేరమే. ఆర్థికమైన ఇబ్బంది లేకుండా నా కాళ్ళ మీద నిలబడగలిగిన నేను ఇలా హీనంగా నన్ను నేను చిత్రించుకోవడం దారుణమని యీ శతాబ్దపు చివరి దశలోని ఆడదానిగా నేనూ అంగీకరిస్తాను. కానీ ఏం చేయను....ఒంటరిగా బ్రతకలేనని మనసు ఆందోళన పడుతూంటే, శ్రుతి కలవకుండా గొంతు పెగలదని ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తూంటే



నా మనస్తత్వరీత్యా నేన
తొలిరాత్రి ఎంత
బ్రతుకులోని అ
మధుశ్రుతిలోనో విలీనమైన
కిరణాల తాకిడిలాంటి మీ
ఏ పచ్చని మైదానంలోనో
ఏదీ....నిన్నటి ఆ క
నడవాలనుకున్న వినీల విహ
తీరంలో పిచ్చుక గూడు కట్టు
గుండెలపై వాలిపోవాలనుకున్న
ఒక రాక్షసుడి పదఘట్ట
పానీయం నిండిన నా బ్రతుకు పా
ఆడదానిగా నిలబెట్టింది.

ఇందులో మీ తప్పెంతో నేను వి
గొప్ప వ్యక్తిత్వం యిలా కుంచించుకుపోయిం
దంలేదు.

మీరు వూరు వెళ్ళాక ఆలోచించాను. మీరు లీనాని కలుసుకున్న విషయాన్ని గ్రహించాను. మీరు మారిన మనిషిగా తిరిగి వస్తున్నారని లీనా చెప్పినా ఆమోదించలేకపోయాను.

అందుకే మీకు దూరంగా వెళ్ళిపోతున్నాను. తిరిగి రావాలని మీరు అంటే నా దగ్గర జవాబు లేదు. ఒకనాడు చట్టరీత్యా విడిపోయిన నేను ఇప్పుడు మనసురీత్యా మీకు దూరంగా కావాలనుకున్నాను. ఇందులో సుఖముందని కాదు....నాకు సుఖముండదని ఖచ్చితంగా నాకు తెలియబట్టి.

అయితే....

ఇదే నా ఆఖరి నిర్ణయం కాదు....

ఎప్పుడో ఏ రోజునో శూన్యాలయం వంటి నా గుండె గుడిలో మీరు వసంతపు గాలి అలలా తిరిగి రావొచ్చు. అది ముసుగేసుకున్న గ్రీష్మం కాదని నాకు అనిపించవచ్చు...బహుశా ఆ రోజు నేను మీకు గరవుతానేమో అంతవరకూ మీకు దూరంగా వుండాలనుకుంటున్నాను.

నిజమే....నేను కావాలనే ట్రాన్స్‌ఫర్ చూడకుండా బ్రతుకు
మిమ్మల్ని సాధించాలని కాదు.... మీకు మనశ
మివ్వాలని. అయినా నాతో మీరేం సుఖపడ్డారు..

అందులో నా తప్పేంతుందో నాకు ఖచ్చి కావాలని అడిగినా
కరెక్ట్ చేసుకునేదాన్నే. మీకు గుర్తుందా....ఒకప్పుగా ఒప్పుకోను
పవర్‌తోకన్నా పేషెన్స్‌తోనే ఎక్కువ సాధి వుండాలి.
పేషెన్స్ పక్కే మొగ్గాను. మీకు దూరం కాగా ఆలోచించాలి....ఆ ఎడ
బేగా అన్నది మీ ఆలోచన కావచ్చు. ం కలుద్దాం మళ్ళీ.

కానీ ఏం చేయను....

కొన్ని జీవితాలింతేనేమో కదూ! ఇప్పటికింకా మీ

ఏ జన్మలో ఏ పాపం చేశానో తా లాస్య
అయ్యాను. నిజాయితీగా నా పాత్ర నిర ని వుండిపోయాడు సాగర్.
ఏమిటి. ఆ తర్వాత మళ్ళీ మరో అ
లేదు. అయినా మీకు దగ్గరయ్యే అయినా తప్పదు.
మాట్లాడుతుండే నా బ్రతుకె దుకోటానికి యీ మాత్రం గడువు కావాలి
... ప్పుడు తనలోని మార్పు తాత్కాలికమే కావచ్చు.

టాగూర్ గీతాంజలిలోని వాక్యాలు అతడి స్మృతిపథంలో మెదిలాయి బాధాకరంగా.

"నా ప్రయాణం అతి దీర్ఘమైంది. తొలి వేకువలో బయలుదేరాను. లోకాల చీకటి బాటలో అనేక గ్రహ నక్షత్రాలపై నా జాడ వదులుతూ ప్రయాణం చేశాను.

ప్రియా....

అత్యంత సన్నిహితంగా నీ చేరువకి చేర్చే పథం అతి దీర్ఘమైంది. పథికుడు తన వాకిలి చేరుకునేదాకా ప్రతి తలుపు తట్టాలి. కడకు గర్భాలయం చేరుకోటానికి బాహిరమైన ప్రపంచాలన్నీ పరిభ్రమించాలి."

దోషిలా నడుస్తున్నాడు సాగర్ కడిగిన ముత్యమై, బ్రతుకు సత్యమై.

—: అయిపోయింది :—

Sri Sai Auto Xerox & Book Links
VARA...